సంపాదకుడు,

కోసూరి రంగయ్య,

నర్సాపురం, పశ్చిమ గోదావరిజిల్లా.

ముద్రితము:- సీతారామా ముద్రాక్షరశాల, నర్సాపురం.

పోషకులు.



మ. రా. రా. శ్రీ శ్రీరాజా శ్రీనివాస అప్పారావు బహద్దరువారు,
కపిలేశ్వరపురం జమీందారువారు, నూజివీడు.

,, శ్రీరాజా వెల్లంకి సీతారామారావు బహద్దరువారు,
పోలిశెట్టిపాడు జమీందారువారు, తిరువూరు.

,, శ్రీరాజా వెంకటాద్రి అప్పారావు బహద్దరువారు,
ఈయ్యూరువగైరా యెస్టేట్ల జమీందారువారు,
నూజివీడు.

,, జుబ్దతుల్ ఉమరాస్, శ్రీరాజా యినుగంటి రాజగోపాల వెంకటనరసింహారాయనిం బహద్దరువారు.
కొల్లంపూడి A. 2, అన్నదేవరపేట, పరిక్కలంక వగైరా యెస్టేట్ల జమీందారువారు, శనివారపుపేట, యేలూరు.

,, రావుసాహేబు గుత్తా వెంకయ్య చౌదరిగారు,
భూస్వాములు, పాండురంగసినీమా మేనేజింగు ప్రొప్రయిటరు, యేలూరు.

,, యర్రమిల్లి నారాయణమూర్తిగారు, బి.ఏ.,బి.యల్.,
అడ్వొకేటు, నర్సాపురం.

,, వల్లూరి వెంకటాద్రిపుగారు, బి. ఏ., బి. యల్.,
అడ్వొకేటు, నర్సాపురం.

,, శ్రీపాద రామమూర్తిగారు, బి. ఏ.,
అడ్వొకేటు, నర్సాపురం.

,, గ్రంధి వెంకటరెడ్డిగారు, బి. ఏ., బి. యల్.,
వకీలు, నర్సాపురం.

,, తులసి సుబ్బారావుగారు, ఎక్సైజు సబుయినస్పెక్టరు
నరసాపురం రేంజీ, నరసాపురం.

,, గుడిమెట్ల శ్రీరామ వేంకటాచలస్వామిగారు, భూస్వాములు
మచ్చిపురి, నరసాపురం.

,, కొప్పర్తి రామచంద్రరావుగారు, భూస్వాములు,
సీతారాంపురం.

,, పెన్మెత్స సోమరాజు, దాట్ల రామరాజుగార్లు,
డిస్ట్రిక్టుబోర్డు కంట్రాక్టర్సు, మిల్లుఓనర్సు,
భూస్వాములు, నరసాపురం.

,, దాకర్ల సత్యబ్రహ్మానందంగారు, భూస్వాములు,
యూనియన్ బోర్డు ప్రెసిడెంటు, నరసాపురం.

,, యాతం వెంకన్నగారు, తాలూకాబోర్డు మెంబరు,
భూస్వాములు, వర్తకులు. నరసాపురం.

,, కోసూరి వెంకటరెడ్డిగారు, నేటీవుడాక్టరు,
నరసాపురం.

,, కోసూరి వెంకటలింగంగారు, ఎల్. యూఫ్.
డ్రిస్సుమెన్, తాడేపల్లిగూడెం.

,, వస్తాదు వెంకటస్వామిగారు, భూస్వాములు,
నేటీవ్ డాక్టరు, నరసాపురం.

,, బెజవాడ కోటిలింగంగారు, భూస్వాములు,
యేలూరు.

,, బోళ్ళ సుబ్బారావుగారు, తాలూకాబోర్డు మెంబరు,
టెంపిల్ కమిటీ ప్రెసిడెంటు, భూస్వాములు
పాలకొల్లు.

,, నున్న నారాయణస్వామి చౌదరిగారు,
భూస్వాములు, రాజోలు.

,, శింగంశెట్టి సుందరంగారు, భూస్వాములు,
నరసాపురం.

మ. రా. రా. శ్రీ బెజవాడ పెదంత్రయ్యగారు, భూస్వాములు,
నేలటూరు.

,, జవ్వాది లక్ష్మయ్యగారు, యూనియన్‌బోర్డు ప్రెసిడెంటు, తాలూకాబోర్డు మెంబరు, డిస్ట్రిక్టుబోర్డు మెంబరు, లేంపుమార్టిగేజిబ్యాంకు ప్రెసిడెంటు, సెకండరీ యూత్యాకేషనలు కౌన్సిల్ మెంబరు, భూస్వాములు, పెనుగొండ.

,, సత్తి కాపిరెడ్డిగారు, రైసుమిల్లు కంట్రాక్టరు,
మారుటేరు.

,, కోసూరి నారాయణస్వామిగారు, భూస్వాములు,
లంకర్లు, నరసాపురం.

స హా యు లు.

మ. రా. రా. శ్రీ ప్రయాగ సూర్యవరప్రసాదరావుగారు,
భూస్వాములు, నరసాపురం.

,, డాక్టరు, కోసూరి శ్రీరామమూర్తిగారు,
యల్. యం. పి. తిరువూరు.

,, డాక్టరు, కోసూరి వనమరాజుగారు, యల్. యం. పి
బంటుమిల్లి, బందరు తాలూకా.

,, డాక్టరు, కోసూరి ఆదినారాయణగారు,
ఎల్. యం. పి., నరసాపురం.

,, మానెం వెంకటరత్నంగారు, భూస్వాములు,
నరసాపురం.

,, మానెం శేషయ్యగారు, సబుమేజస్ట్రీటు,
రాజోలు.

,, అంబటి వెంకటస్వామిగారు, భూస్వాములు,
నరసాపురం.

రా. శా. శ్రీ మానెం సాంబయ్యగారు, డిస్ట్రిక్టుబోర్డు మెంబరు,
భూస్వాములు, నరసాపురం.

,, అతికారి చిన్న వెంకటస్వామిగారు, భూస్వాములు,
నరసాపురం.

,, జక్కం వెంకటస్వామిగారు, భూస్వాములు,
వర్తకులు, రుస్తుంబాదా.

,, మానెం కృష్ణమూర్తిగారు, భూస్వాములు,
వర్తకులు, పెనుగొండ.

,, బుష్టిగ వెంకన్నగారు, భూస్వాములు,
వర్తకులు, నరసాపురం.

,, రవుతుల చిన్న కొండలరావుగారు, నేటివు డాక్టరు
నరసాపురం.

,, కొండూరి నారాయణరావుగారు, ప్రొప్రయిటర్
శ్రీ వేణుగోపాల రైసుమిల్లు, మేలూరు.

,, కాకరాల సత్యనారాయణమూర్తిగారు, సత్యవ
గ్రామమున్సబు, భూస్వాములు, పెదపాడు

,, ముల్లపూడి సత్యనారాయణబ్రహ్మంగారు,
భూస్వాములు, వట్లూరు.

పీఠిక.

స్త్రీలకు స్వాతంత్ర్య మొసంగుట సర్వదా హానికరంబని మన చరిత్రకారులు లిఖించియుండిరి. మఱియు నయ్యది యదార్థవిషయము. కాని, యాధునికకాలమందలి నూతన సంఘసంస్కరణోద్ధారకు లీ విషయమును స్వీకరింపనొల్లరు. మన దేశమందలి స్త్రీలు బాగుగ నాంగ్లభాష నభ్యసించి విశ్వవిద్యాలయమందలి హాఫ్ డిగ్రి (Half Degree) కైన నర్హులు కావలయుననియుఁ బాశ్చాత్యపరిధావనము వంటి దుస్తులను ధరించి పరపురుషులతోఁ (వారెవ్వరైనను) జేతఁ జేయి కలపి గాలిసికాపనకేగవలయుననియు వారుకోరుచుందురు. యూరపు-అమెరికాదేశపు స్త్రీలకెట్టి స్వాతంత్ర్యసభ్యతలు గలిగియుండెనో యట్టివియే యిచటి స్త్రీలకుఁ గూడ నలవడవలయునని, మన సంఘసంస్కర్తల యభిప్రాయము. అట్టిస్వాతంత్ర్య సభ్యతలవలన గలిగెడు లాభము స్వల్పమనియు హానియధికమనియు వారు తలంచుటలేదు. ఇట్లనుటచే, స్త్రీలు విద్యార్హులుగారని మా యభిప్రాయముగాదు, వారి కవశ్యము విద్యగఱపవలయును. కాని, యూరపు - అమెరికాదేశ స్త్రీలకుఁగల యట్టి స్వాతంత్ర్యము వారికిలభింపఁగూడదు. అట్టిస్వాతంత్ర్యమువలన గలిగెడు విపత్పరంపరలు వార్తాపత్రికాపాఠకులకు విదితంబగు విషయమేకదా!

ప్రస్తుత మీ నవలయందు "లవంగలత" యను నొక స్త్రీచారిత్రము లిఖింపఁబడెను. పాఠశాలయందు లభించు శిక్షణాదృష్టి నామె సుశిక్షితయైయుండినను, వ్యర్థాడంబరములగు సంస్కరణజాలములందుఁ జిక్కిన కతంబున నామెయందు శీలము మున్నగు స్త్రీ సులభ సద్గుణం

మ. రా. శ్రీ. శ్రీ మానం సాంబయ్యగారు, డిస్ట్రిక్టుబోర్డు మెంబరు,
భూస్వాములు, నరసాపురం.

,, అతికారి చిన్ని వెంకటస్వామిగారు, భూస్వాములు,
నరసాపురం.

,, జక్కం వెంకటస్వామిగారు, భూస్వాములు,
వర్తకులు, రుస్తుంబాదా.

,, మానెం కృష్ణమూర్తిగారు, భూస్వాములు,
వర్తకులు, పెనుగొండ.

,, బుడ్డిగ వెంకన్నగారు, భూస్వాములు,
వర్తకులు, నరసాపురం.

,, రవుతుల చిన్ని కొండలరావుగారు, నేటివు డాక్టరు,
నరసాపురం.

,, కొంమూరి నారాయణరావుగారు, ప్రొప్రయిటరు,
శ్రీ వేణుగోపాల రైసుమిల్లు, యేలూరు.

,, కాకరాల సత్యన్నారాయణమూర్తిగారు, సత్యవోలు
గ్రామమున్సబు, భూస్వాములు, పెదపాడు.

,, ముల్లపూడి సత్యన్నారాయణబ్రహ్మంగారు,
భూస్వాములు, వట్లూరు.

పీఠిక.



స్త్రీలకు స్వాతంత్ర్య మొసంగుట సర్వదా హానికరంబని మన చరిత్రకారులు లిఖించియుండిరి. మఱియు నయ్యది యదార్థవిషయము. కాని, యాధునికకాలమందలి నూతన సంఘసంస్కరణోద్ధారకు లీ విషయమును స్వీకరింపనొల్లరు. మన దేశమందలి స్త్రీలు బాగుగ నాంగ్లభాష నభ్యసించి విశ్వవిద్యాలయమందలి హాఫ్ డిగ్రి (Half Degree) లైన నర్హులు కావలయుననియుఁ బాశ్చాత్యపరిధానము వంటి దుస్తులను ధరించి పరపురుషులతోఁ (వారెవ్వరైనను) జేతఁ జేయి కలపి గాలిసికారునకేగవలయుననియు వారుకోరుచుందురు. యూరపు-అమెరికాదేశపు స్త్రీలెట్టి స్వాతంత్ర్యసభ్యతలు గలిగియుండెనో యట్టివియే యిచటి స్త్రీలకుఁ గూడ నలవడవలయునని, మన సంఘసంస్కర్తల యభిప్రాయము. అట్టిస్వాతంత్ర్య సభ్యతలవలన గలిగెడు లాభము స్వల్పమనియు హానియధికమనియు వారు తలంచుటలేదు. ఇట్లనుటచే, స్త్రీలు విద్యార్హులుగారని మా యభిప్రాయముగాదు. వారి కవశ్యము విద్యగఱపవలయును. కాని, యూరపు - అమెరికాదేశ స్త్రీలకుఁగల యట్టి స్వాతంత్ర్యము వారికిలభింపఁగూడదు. అట్టిస్వాతంత్ర్యమువలన గలిగెడు విపత్పరంపరలు వార్తాపత్రికాపాఠకులకు విదితంబగు విషయమేకదా!

ప్రస్తుత మీ నవలయందు "లవంగలత" యను నొక స్త్రీచారిత్రము లిఖింపఁబడెను. పాఠశాలయందు లభించు శిక్షణాదృష్టి నామె సుశిక్షితయైయుండినను, వ్యర్థాడంబరములగు సంస్కరణజాలమందుఁ జిక్కని కతంబున నామెయందు శీలము ముఖ్యముగ స్త్రీ సులభ సద్గుణం

ములఁ బూర్ణాభావము గలదు. మఱియు నామె మితిమీఱిన స్వాతంత్ర్యప్రియయునై యెట్టి యాపదలను మానసిక క్లేశములను ననుభవింపవలసివచ్చెనో, యా విషయ మీ చిన్నపొత్తమందు లేఖకురాలు "లవంగలత" తన స్వీయచారిత్రము మూలమున వివరించుటకుఁ బ్రయత్నించినది. మా ప్రియపాఠక పాఠికలు దీనివలన గొలఁది గొప్పయుపదేశమును బడయఁగలరని మా విశ్వాసము.

ఇది "లవంగలత" యను నొక హిందీనవలయొక్క స్వాతంత్ర్యానువాదము. హిందీప్రపంచమం దీనవల కధికాదరము గలుగుటఁ గాంచి మేము దీని నాంధ్రీకరించుటకు సాహసించితిమి. ఈనవలను భాషాంతరీకరించి ప్రచురించుటకు శీఘ్రముగను సహర్షముగను ననుజ్ఞ నొసంగిన హిందీభాషానువాదకులు శ్రీయుత ప్యారేలాల్ గుప్త మహాశయున కనేక ధన్యవాదములు.

నర్సాపురం, పశ్చిమగోదావరిజిల్లా,
28 ఆగస్టు 1926 సం॥రం.

అనువాదకుఁడు.

విషయసూచిక.



1.	ప్రాక్కథనము	1— 7
2.	నూతన సదస్యుఁడు...	8— 19
3.	ఆశానిరాశలు	19— 31
4.	నాప్రణయాకాంక్షుఁడగు రమేశచంద్రుఁడు ...	31— 42
5.	అధోపతనము	42— 52
6.	నా సిగపూవైనను వాడలేదు	52— 62
7.	తల్లి మరణము	62— 80
8.	దారుణ నిరాశ	80— 98
9.	పాపమూర్తి ప్రత్యక్షము	98—109
10.	పయోముఖ విషకుంభము	110—123
11.	నాశోచనీయావస్థ	123—143
12.	ఢిల్లీదర్బారు	143—159
13.	ప్రాయశ్చిత్తము	159—186



రాఁబోవు అనుబంధము,

సలీమా బేగము

ఈనవల చిన్నదైనను గరుణారసప్రధానమై చరిత్రాత్మకమై విరాజిల్లుచుఁ బాఠకమహాశయుల కమితానందము ను గూర్చుచున్నది. వెల:—చందాదారులకు రు 0-8-0

ఇతరులకు రు 0-12-0

శ్రీ

లవంగలత

లవంగలత చారిత్రము.

మొదటి ప్రకరణము.

ప్రాక్కథనము.

ప్రతి మానవునకు సుఖాసక్తి పొడమియుండుట సహజము. ప్రతిమానవుఁడు తన బుద్ధ్యనుసారము సుఖవంతుఁడగుటకుఁ బ్రయత్నించును. సూక్ష్మదృష్టితోఁగాని స్థూలదృష్టితోఁగాని పరిశీలించిన మానవుఁ డొనరించు సమస్తకార్యములు సుఖమును గోరియే పాటుపడుచుండినటుల బోధింపకమానవు. కాని, సుఖమనఁగ నర్థమేమి? ఎట్టి ప్రయత్నమువలన సుఖసంపత్తి చేకూరును? అట్టిపరిశ్రమకై యుత్కృష్టమార్గ మెయ్యది? ఈవిషయముల విచారణ మిక్కిలి కొలఁదిమంది మాత్రమే సేయుదురు. ప్రజలు సుఖానుభవమునకయి పాటుపడియెదరు. కాని ప్రపంచకపూర్ణానుభవము గలుగకుండుటచేతను, నహంభావమువలనను, నజ్ఞానకారణంబునను, వారలెద్దానిని సుఖమార్గముగఁదలంచియనుగమింతురో యయ్యది తఱచు దుఃఖరూపనగరమునకుఁ గొనిపోవును. మఱియు నెవరొకమా ఆదుఃఖరూపనగరంబునఁ బ్రవేశింతురో వారు మరల నెన్నివిధంబులఁ గృషి సల్పినను నెన్నిమాఱులు వివేకరూపంబగు విమానముపై నారూఢులయి పైకెగసినను వారలా విమానముపైఁ గొంతకాల మిటునటు భ్రమణమొనరించి తుదకానగర

సీమయందే వచ్చి దిగుదురు. అటులనే నాస్థితియుఁ దొడరెను. అధిక సుఖప్రాప్తికై నాసంసారరథమును గమ్యస్థానమునకుఁ జేర్చుటకు నధికాతురితతో నడిపితిని. కాని నారథాశ్వములు మోహపరవశలయి వేఱొండు మార్గమునఁ బట్టి పోయెను. నేను మఱియొక స్థానమునకుఁ బోయి చేరితిని.

తమ ప్రమాదజనితంబగు విపత్తిచే నెవరికధోగతి సంభవించునో వారలు తమ యదృష్టమును మిక్కిలి దూషించుకొనియెదరు. కాని వారి యదృష్టమం దణుమాత్రమును దోషములేదు. నేనప్పుడప్పుడు నాశోచనీయావస్థకై నాభాగ్యమును నిందించుచుండెడిదానను. అందు నాభాగ్యదోషమేమికలదు? అది నానమస్తప్రమాదములవలన గలిగిన పరిణామము. నిజమును యోజించిచూడ నేను చేతులార నా యధోగతి నామంత్రించుకొంటిని. తత్కారణంబున నేను దురంత దుఃఖమనుభవింపవలసియుండిన నాశ్చర్యమేమి కలుగగలదు?

నాపేరు లవంగలత. ఈనామము నాజన్మాభిదానముకాదు. నేను పెద్దదాననై జ్ఞానముగలిగిన పిదప నాతలిదండ్రులుకాని పతిగాని ప్రేమాతిశయంబున బెట్టినపేరునుగాదు. కీర్తిలోలనై స్వయముగ నేనే యీనామమును బెట్టుకొంటిని. ఈనామధేయ మెప్పుడు ధరించితినో యపుడందులకై నాకెంతయో యభిమానము గలుగుచుండెడిది. కాని నాకీప్రపంచానుభవము గలుగుచుండినకొలఁది నేనీపేరు బెట్టుకొనుట యందు మిక్కిలి పొరపడితినని పశ్చాత్తాపమునొందసాగితిని. "లవంగలత" యీనామమెంత మనోహరమైనది! అటులయిన నేను కురూపినా? కాదుకాదు. నేను మిగుల సౌందర్యవతిని, సౌందర్యమునుగూడ లజ్జింపజేయు సుందరాకృతి నాకుఁ గలదు. ఆహా! నాకట్టి సౌందర్యమాపరమేశ్వరుఁడు ప్రసాదింపకుండిన నాకిట్టియధఃపతనమేలకలుగును?

నాజన్మస్థానము నాగపురము. నాజనకుని నామము పద్మనా

ఘుఁడు. తల్లి ఉమ. నాతండ్రిగారొక సుప్రసిద్ధులగు వకీలు. వారు న్యాయవాదివృత్తివలన నధికధనమునుగూడఁబెట్టియుండిరి. ప్రఖ్యాతియు బాగుగ గడించియుండిరి. వారు వ్యావహారికమందు సుప్రసిద్ధులయి యుండినను లోకప్రియులు కారు. సంసారప్రపంచమందు యశము నార్జింపవలయునను కుతూహలము వారికిమెండు. నాతండ్రి గారందుల కష్టాలు. తదర్థమై వారధికప్రయత్నములు గావించియుండిరి. కాని యనేక విషయములయందు వారి వర్తనము లోకమున కత్యంత భిన్నమై యుండుకతన లోకప్రియులగుటకు మాఱుగఁ దిరస్కారపాత్రులైరి. పాలకపాలితుల సాయంబున కీర్తిమకుటమును సంపాదించులాలసతో వారు తమప్రయత్ననౌకను నడిపించిరి. కాని యది వారి దుష్ప్రవర్తనా ప్రచండమారుతోద్ధతి భూధరప్రహతియై భిన్నభిన్నంబులయ్యెను. వారి విద్యాధ్యయన మపూర్వమైనది. వారికి స్థిరబుద్ధిలేదు. నాతండ్రి గారనేక గ్రంథముల నవలోకించుచుండెడివారు. సభాసమితులయం దుపన్యాసముల నొసంగుచుండెడివారు. వాదప్రతివాదముల నొనరించుచుండెడివారు. అన్యులకుపదేశమొసంగుటయందు మిగుల దక్షులు. కాని, వారు తమప్రవర్తనము నిర్దుష్టముగఁ జేసికొనఁజాలరైరి. నాతండ్రిగారు తొలుతనుండియుఁ బ్రాచీనపద్ధతుల ననుసరించు వికారులుగారు. పాశ్చాత్యదేశమందలి నూతనతేజమందు వారిశిక్షాదీక్షలు జరిగియుండెను. తత్కారణంబున, "ప్రాచీనపద్ధతులు దుష్టంబులు, నవీనాచరణంబులు శ్రేష్ఠంబు"లను మతము ననుసరించువారు.

మజ్జననీ జనకులస్థితి మిగుల విరుద్ధమైనది. వారిరువురి స్వభావములు ద్వివిధములు. కాని మాయింట గృహకలహము లేశమయినను లేదు. నాజననియందలి సహనశీలతయే దీనికి ముఖ్యకారణము. నాతండ్రిగారివలె తల్లి చంచలమతి కాదు. నాతండ్రిగారివలన నేయనుచిత కార్యమేనియుఁ దొడరిన నాతల్లి యావిషయమున నధికమేమియు

బలికెడిదికాదు. ఆమె మిక్కిలి చతురురాలు, కడుంగడుయుక్తి చాతుర్యంబుల వారిప్రతివాదముచు వారిమనస్సునకు సూచింపఁజేసెడిది. నా తండ్రిగారు సంస్కర్తలయియుండినను నాతల్లి యాచారవిచారములన్నియుఁ బ్రాచీనపద్ధతి ననుసరించియే యుండెడివి. ఇంతియగాక నాతల్లి యందు మఱియొక విశేషముగలదు. ప్రాచీనపద్ధతులనుండి దుష్టములను బరిత్యజించుటయందును నూతన విచారములనుండి శిష్టములను స్వీకరించుటయందును నామె యెన్నఁడు వెనుకందులాడెడిదికాదు. ఆమె మిగుల నుదారప్రకృతిగలది. ఆమె యాచరణము మిక్కిలి పవిత్రమైనది. విశుద్ధమైనది. ఆమె మిగులఁ గర్తవ్యదక్షురాలు. కర్తవ్యవిరహితుల నామె మిగులఁ దృణీకరించుచుండెడిది. తండ్రిగారివలె నామె మాత్సర్యశీలయు మతాగ్రహియుఁగాదు. ఆమె స్వభావమత్యంతశాంతసమ్మితాప్రియుక్తమయినది. స్త్రీసులభంబులగు సమస్త సద్గుణంబు లామెయందు సంపూర్ణ రూపంబున సమావేశములయి యుండెను.

ఆసమయమున నేను మిక్కిలి లేఁబ్రాయముననుంటిని. తత్కారణంబున నాకన్ని విషయంబులు బాగుగ జ్ఞప్తియందు లేవు. నాకు దాదా పెనిమిదేండ్ల ప్రాయంబున బొంబాయినగరంబున గొందఱు విద్యాధికులు బ్రహ్మసమాజమును స్థాపించిరి. బొంబాయి నగరమందలి విద్వాంసులెవ్వఁడీనూతనసంస్థను వెడలించుచుండిరో దానియొక్క స్వల్పావృత్తి నాగపురమందును దప్పక వెలువడుచుండును తన్నియమానుసారము బొంబాయినగరమున బ్రహ్మసమాజము నెలకొల్పఁబడిన తోడనే దానియొక శాఖ మఱుసటి వారమున నాగపురమందును దెఱవఁబడెను. సమాజకార్యము లతియుత్సాహముతో జరుగనారంభమాయెను. సంసారప్రపంచమందుఁగల సమస్తధర్మముల నుండి యుత్తమతత్త్వంబుల నెంచి సంఘీభవింపఁజేసి యొక నూతనమత

ప్రచారము జేయుటయే యీసమాజముయొక్క ముఖ్యోద్దేశ్యము. దీనియందు సమస్తధర్మములయందలి యుత్తమతత్త్వముల యేకీభావ ముండినను దీనిని బ్రహ్మధర్మముయొక్క స్వరూపములోనికిఁ గొనివ చ్చుటకుఁ గొన్నితత్త్వములను సమాజసంస్థాపకులు స్వయముగ రచి యించుకొనిరి.

ఎందులకై యీసమాజము సమస్తధర్మములనుండి యుత్తమత త్త్వంబుల స్వీకరించెనో యాయభిప్రాయమునుగొని సర్వసాధారణుల పై నీసమాజముయొక్క విలక్షణపరిభావము తప్పక విస్తరింపవలసి యుండెను. కాని యటులొనకూడుటకు మాఱుగ నీసమాజము గొప్ప గొప్ప విద్వాంసుల పరిహాసమున కొకవిషయమయ్యెను. సమాజసం స్థాపకుల యాత్మోన్నతిలాలసకంటెఁ బ్రతిష్టసంపాదనాసక్తి యందలి ప్రబలతయే దీనికి ముఖ్యకారణము. యశోభివృద్ధిగలుగు నీవిషయ మును నాతండ్రిగారు వ్యర్థముగఁ బోసియుడు. సమాజసంస్థాపనమైన తత్క్షణమే నాతండ్రిగారుకు సామాజికులైరి. మఱియు సమాజోన్నతి కయి సభాసదులను వృద్ధిపఱచుట కవిరామపరిశ్రమ జేయఁదొడంగిరి. హిందూమతమందలి పెక్కు తత్త్వములపై నీనూతనధర్మముయొక్క విలక్షణకటాక్ష మధికముగఁగలదు. నాతండ్రిగారాకటాక్షముల మిగుల మనోహరంబగు భాషయందు సమర్థించుచుండెడివారు. కాని గృహమందు నాజనని యొనరించు వ్రతములను బూజలను నిలువఁజాల రైరి. నాతండ్రిగారు బ్రహ్మసామాజికులు. తల్లి ప్రాచీనవిచారముల ననుసరించు హిందువు. నేను ప్రతిరవివారము నాతండ్రిగారి వెంట సమాజమందిరమున కేగుచుండెడిదానను. మఱియు నిట గృహమందుఁ దల్లితోపాటు తులసీబృందమునకుఁ బ్రదక్షిణ జేసెడిదానను. అయినను సామాన్యముగ బ్రజలు నన్ను సామాజికురాలననియే తలంచెడివారు వాస్తవమందు నేనా సమయంబున సామాజికురాలనో ప్రాచీనా

చారములననుసరించు హిందూబాలికనో నిశ్చయించుకొని యుండలేదు. నేనా సమయమున నజ్ఞానబాలికను.

మజ్జననీ జనకులకు నే నేకపుత్త్రికను. తత్కారణంబున వారిరువురకు నాపై నధిక వాత్సల్యము గలదు. నాపాలన పోషణలయందు వారెట్టి కొఱంతయు గలిగించియుండలేదు. నాకెనిమిది వత్సరముల ప్రాయము వచ్చినతోడనే నన్నుఁ జదివించుటకొక స్వతంత్రయుపాధ్యాయినిని నియమించిరి. నాతల్లి ప్రాచీనపద్ధతుల ననుసరించు హిందూమహిళయైనను నావిద్యాభ్యాస విషయమున నామె నాతండ్రిగారి కెట్టి తొందరయుఁ గలుగఁజేయలేదు. ఆమె పరిశుద్ధాంతఃకరణంబుల నన్నొక విదుషీమణిగాఁ జూడఁగోరుచుండెను. కాని నాకెట్టిపద్ధతిని విద్యగఱపఁబడుచుండెనో యయ్యది యామెకు రుచింపకుండెను. బాలురకుపయుక్తంబగు శిక్షణాపద్ధతి ననుసరించి బాలికలకు విద్యగఱపుట వారిభవిష్యజ్జీవనమునకు హితకరము గాఁజాలదని నాతల్లి పలుమాఱులు నాతండ్రిగారికి సూచించుచుండెడిది. కానివా రామెపలుకు లెట్టులాలింతురు? నాతల్లిమాటలను పరిహాసోక్తులుగఁ ద్రోసివేయుచుండెడివారు. మఱియు నామె సంకీర్ణహృదయయగు హిందూమహిళయనియుఁ దలంచుచుండెడివారు. నిజమును యోజింప నాతల్లిపలుకులే యథార్థములు. స్త్రీలు విద్యాభ్యాసమొనరించు నగత్యముగలదు. కాని పురుషులపద్ధతి ననుసరించిగాదు. పురుషులపద్ధతి ననుసరించి స్త్రీలకు శిక్షాప్రదానమొనరించిన వారియందలి లజ్జావినయశీలాది యుత్తమప్రకృతిగుణము లడుగంటిపోవును. కావున గృహిణీపదమునకు సర్వదాయోగ్యంబగు శిక్షణమే వారికొసంగవలయును.

నాకుఁ బదిరెండేండ్లు ప్రాయముగతించుసరికి హిందీశిక్షణము బరిసమాప్తినొంది యింగ్లీషు చదువు ప్రారంభమయ్యెను. అప్పటినుండి నామానసిక దైహికపరిస్థితు లెటుల పరివర్తనమునొందెనో యది

నాకు బాగుగ జ్ఞప్తియందుఁగలదు. నేనధిక సౌందర్యసంపన్నురాలనగుట నన్ను మంచిమంచి దుస్తులతో నలంకరించు నభిలాష నాతండ్రిగారి కధికముగఁ గలదు. నాయుడుపులు తఱచుగా హిందూస్థానియాంగ్లేయ పద్ధతులకు మధ్యస్థముగ నుండెడివి. మడమలెత్తైన బూటులు (Boots) పట్టు మేజోళ్లు, బనారసు చీరె, బుట్టీసముఖమలు జాకెట్టు, చుట్టు జాలరుగల పట్టుగొడుగు, నేత్రములకు సువర్ణపుటాంకితంబగు సులోచనము, నడుమునకు సుందరంబగు వస్త్రుశౌమ్ము, దానియందొక చిన్న బంగరువాచి, ముఖమున వంకరబొట్టు, కేశకలాపము పయిఁ బచ్చని యాకులతోఁగూడిన గులాబిపువ్వు, నావెంట పుస్తకములను గొనివచ్చుట కొకసేవకుఁడు, యిట్టివిధంబులగు వైభవంబులతోఁ బ్రతిదినము పాఠశాలకుఁ బోవుచుండెడిదానను. నేను స్వతస్సిద్ధంబగు సౌందర్యసంపన్నను. అందుపయి విలువయు నందమునుగల యుడుపులను నిరంతరము ధరించుచుండుటచే మార్గమున నేగుసమయంబున బ్రజలదృష్టి సహజముగ నావైపునకాకర్షింపఁబడుచుండెడిది. ఆసమయంబునఁ బెక్కుజను లనింద్యంబై యతులనీయంబగు నారూపరాశి ప్రశంసఁ జేయుచుండెడివారు. స్వల్పవయస్కనగుటచే నామానసంబున లోకులప్రశంస యెట్టి పరిణామమును గలిగించియుండలేదు. పరమేశ్వరుఁడట్టి ముగ్ధావస్థ నాజీవితాంతము దనుక స్థిరముగ నుంచియుండిన నాకధోపతనమేల కలుగును!

క్రమముగ నావయస్సు వృద్ధినొందినకొలఁది సౌందర్య సంబంధమగు విచారములు నామనస్సునందుఁ బ్రవేశింపఁ దొడంగెను. నావృత్తి విలాసిని యయ్యెను. ఈశ్వరదత్తంబగు సౌందర్యము-పితృసహవాసమువలన గలిగిన విలాసప్రియత్వము-అనుకూలసంపత్తిగలస్థితి—యీత్రివేణీసంగమందవిచారపూర్వకముగ హర్షితమతినై మునిఁగిపోయితిని. అది త్రివేణీసంగము గాదనియు వైతరణీనదియనియు నాకపుడు తోఁచదయ్యెను.

చారముల ననుసరించు హిందూబాలికనో నిశ్చయించుకొని యుండ లేదు. నేనా సమయమున నజ్ఞానబాలికను.

మజ్జననీ జనకులకు నే నేకపుత్రికను. తత్కారణంబున వారిరువురకు నాపై నధిక వాత్సల్యము గలదు. నాపాలన పోషణలయందు వారెట్టి కొఱంతయు గలిగించియుండలేదు. నాకెనిమిది వత్సరముల ప్రాయము వచ్చినతోడనే నన్నుఁ జదివించుటకొక స్వతంత్రయధ్యాపికను నియమించిరి. నాతల్లి ప్రాచీనపద్ధతుల ననుసరించు హిందూమహిళయయినను నావిద్యాభ్యాస విషయమున నామె నాతండ్రిగారి కెట్టి తొందరయుఁ గలుగఁజేయలేదు. ఆమె పరిశుద్ధాంతఃకరణంబుల నన్నొక విదుషీమణిగాఁ జూడఁగోరుచుండెను. కాని నాకెట్టిపద్ధతిని విద్యగఱపఁబడుచుండెనో యయ్యది యామెకు రుచింపకుండెను. బాలుర కుపయుక్తంబగు శిక్షణపద్ధతి ననుసరించి బాలికలకు విద్యగఱపుట వారిభవిష్యజ్జీవనమునకు హితకరము గాఁజాలదని నాతల్లి పలుమాఱులు నా తండ్రిగారికి సూచించుచుండెడిది. కానివారామెపలుకు లెట్టులాలింతురు? నాతల్లిమాటలను పరిహాసోక్తులుగఁ ద్రోసివేయుచుండెడివారు. మఱియు నామె సంకీర్ణహృదయయగు హిందూమహిళయనియుఁ దలంచుచుండెడివారు. నిజమును యోజింప నాతల్లిపలుకులే యదార్థములు. స్త్రీలు విద్యాభ్యాసమొనరించు యాగత్యముగలదు. కాని పురుషులపద్ధతి ననుసరించిగాదు. పురుషులపద్ధతి ననుసరించి స్త్రీలకు శిక్షాప్రదానమొనరించిన వారియందలి లజ్జావినయశీలాది యుత్తమప్రకృతిగుణము లడుగంటిపోవును. కావున గృహిణీపదమునకు సర్వదాయోగ్యంబగు శిక్షణయే వారికొసంగవలయును.

నాకుఁ బదిరెండేండ్లు ప్రాయముగతించుసరికి హిందీశిక్షణము బఃసమాప్తినొంది యింగ్లీషు చదువు ప్రారంభమయ్యెను. అప్పటినుండి నామానసిక దైహికపరిస్థితు లెట్టుల పరివర్తనమునొందెనో యది

నాకు బాగుగ జ్ఞప్తియుండుఁగలదు. నేనధిక సౌందర్యసంపన్నురాలన గుట నన్ను మంచిమంచి దుస్తులతో నలంకరించు నభిలాష నాతండ్రి గారి కధికముగఁ గలదు. నాయుడుపులు కేవలముగా హిందూస్థాని యాంగ్లేయ పద్ధతులకు మధ్యస్థముగ నుండెడివి. మఖమలుతోడైన బూటులు (Boots) పట్టు మేజోళ్లు, బనారసు చీర, మస్లిన్షేపను జాకెట్టు, చుట్టు జాలరుగల పట్టుగొడుగు, నేత్రములకు సువర్ణపలకాలంకృతంబగు సులోచనము, నడుమునకు సుందరంబగు వస్త్రశాలు, దానియందొక చిన్న బంగరువాచి, ముఖమున వంకరబొట్టు, కేశకలాపము పయిఁ బచ్చని యాకులతోఁగూడిన గులాబిపూవు, నావెంట పుస్తకములను గొనివచ్చుట కొకసేవకుఁడు, యిట్టివిధంబులగు వైభవంబుతోఁ బ్రతిదినము పాఠశాలకుఁ బోవుచుండెడిదానను. నేను స్వతస్సిద్ధంబగు సౌందర్యసంపన్నను. అందుపయి విలువయు నందమునుగల యుడుపులను నిరంతరము ధరించుచుండుటచే మార్గమున నేగునసమయంబున బ్రజలదృష్టి సహజముగ నావైపునకాకర్షింపఁబడుచుండెడిది. ఆసమయంబునఁ బెక్కుజను లనింద్యంబై యతులనీయంబగు నారూపరాశి ప్రశంసఁ జేయుచుండెడివారు. స్వల్పవయస్కనగుటచే నామానసంబున లోకులప్రశంస యెట్టి పరిణామమును గలిగించియుండలేదు. పరమేశ్వరుఁ డట్టి ముగ్ధావస్థ నాజీవితాంతము దనుక స్థిరముగ నుంచియుండిన నాకధోపతనమేల కలుగును!

క్రమముగ నావయస్సు వృద్ధినొందినకొలఁది సౌందర్య సంబంధమగు విచారములు నామనస్సునందుఁ బ్రవేశింపఁ దొడంగెను. నావృత్తి విలాసిని యయ్యెను. ఈశ్వరదత్తంబగు సౌందర్యము-కుత్సితసహవాసమువలన గలిగిన విలాసప్రియత్వము-అనుకూలసంపత్తిగలస్థితి—యీత్రివేణీసంగమందు విచారపూర్వకముగ హర్షితమతినై మునింగిపోయితిని. అది త్రివేణీసంగము గాదనియు వైతరణీనది యనియు నాకపుడు తోఁచదయ్యెను.

రెండవ ప్రకరణము.

నూతన సదస్యుఁడు.

నా నిజనామము సరస్వతి. ఈమధురనామముతో నాతల్లి పిలిచినపుడు పసపులేకుచుఁబోయు నాకోమల కరంబుల నామెను గంఠాలింగనము జేసుకొనుచుండెడిదానను. ఆమె నన్ను తన యొడిలోనికిఁ దీసికొని యతిగారాబంబున నాచెక్కిళ్లిలు ముద్దుఁ గొనుచుండెడిది. ఆహా! ఆబాల్యావస్థయు నజ్ఞానావస్థయు నెంత సుఖమయమైనవి? నే నెపుడు బాల్యావస్థను బరిసమాప్తిపఱిచి యాంగ్లభాషను నభ్యసింపఁ గడంగితినో యపుడు నాకు "సరస్వతి" యను నామము మిక్కిలి రోఁతగ దోపసాగెను. సిగ్గుజనింపఁ జేయుచుండెను. ఆసమయంబుననే నాంగ్లమందు మూఁడవతరగతిలోఁ జదువుచుంటిని. నాతోడి చెలిమికత్తియలెంద ఱాతరగతియందుఁగలరో, వారినామములన్నియు వేఱ్వేఱుగ సుందరములై యుండునవి. సరోజిని, సులోచన, శశిబాల, ఇందిర, తరులత మున్నగు నామములమధ్య సరస్వతియను నామము మిక్కిలి ప్రాచీనముగను కర్ణకఠోరముగను దోఁపసాగెను. సరస్వతియను నామము నాకు రుచింపకుండినను దానిని మార్చుకొను సంకల్పము నాకెన్నఁడు గలుగలేదు. ఒకనాఁడు మాయధ్యాపికను మఱియొక స్థానమునకుఁ బరివర్తించిరి. ఆమె స్థానమునకొక యైరోపియా యధ్యాపిక యరుదెంచి మాకు విద్యగఱుప నారంభించెను. వచ్చినతోడనే యామె నారూపురేఖావిలాసంబులనుగాంచి మాతరగతియందుఁగల యితర బాలికలకంటె నన్నధికముగఁ బ్రేమింపసాగెను. ఆపై నన్ను తన సమీపమునకుఁ బిలిచి, "నీపేరే"మని ప్రశ్నించెను. "సరస్వతి"యని బదులు పలికితిని. నానామమాలించినతోడనే స్నేహపూర్వకంబగు తిరస్కా

భావంబుతో, "సీ: నీనామము మంచిదికాదు. నిన్నునేను లవంగలత యని పిలుచుచుందు" ననెను.

అధ్యాపికపలికిన యావచనంబుల నాలించి "ఏమి! నా నామము నిజముగ నంత చెడ్డదైనదా?" యని యోజింపసాగితిని.

ఆనాఁడు సాయంకాలము పాఠశాలనుండి యింటికిఁ బోయిన తోడనే నేను నాతండ్రిగారి కచ్చేరీచావడిలోని కేగితిని. మఱియు నచట నలంకరింపఁబడియుండిన యొక బిల్లోరియద్దమున కెదురుగ నిలుచుంటిని. ఆదర్పణము మిగులఁ బెద్దది. దానియందు నాయాపాదమస్తక ప్రతిబింబము దృష్టిగోచరంబయ్యెను. నేను మిగుల సౌందర్యశాలినని పెక్కురవలన వినియుంటిని. కాని, యిప్పటివఱకు నా సౌందర్యవిమర్శన మెన్నఁడుఁ జేసికొనియుండలేదు. నాఁడధ్యాపికమహాశయి వాగ్బాణంబులఁ బ్రపీడితనయి, దర్పణమందు నాప్రతిబింబమును జూచుకొని—నా సౌందర్యమును నిరీక్షించుకొని నేనధికవిస్మితనైతిని. పరమేష్ఠి నాకిట్టి సుందరస్వరూపమును బ్రసాదించియుండ నాతలిదండ్రులు నాకు సుందరనామ మేల యిడరైరని విచారించితిని. తత్క్షణమే స్వనామసంస్కరణ మొనరించుకొనుటకు నిశ్చయించుకొంటిని. సారం
గసరస్వతియను నామము చెడ్డదైనది కాకున్నను మాయధ్యాపికామహాశయురాని
న "లవంగలత" యను నామము నాకధికప్రియమైన నాయంతరంగమున నం
గలతయను నామముపై నాకుఁ బ్రీతి. వివాహపరీక్ష మంతకఠినమై
వృత్తి కారణంబున నామాసుచుంటిని. కాని, యెపుడు తత్సంబంధంబ
చంచలమయ్యెను. నేను పదయింపఁ దొడంగెనో యపుడావిషయము
ననై యుంటిని. అంత స్క్రయాటంకములు చూపట్టసాగెను. సాధా
చెను. నేను చింతాగ్రస్తశీలవయోవిద్యాసంపదలను జూచి వివాహాలో
యుదాసీనతతో నుంటి ందర్యవయోసంపత్తులయందలి దృష్టి నావిషయ
వికదా?" యని నన్ను . తత్కారణంబునఁ బురుషులందఱు నాకుఁ

నేను కొంచెము ఖేదసూచక స్వరంబుతో:—
"ఆః అన్నియుఁ గ్రమముగ జరుగుచున్నవి. కాని, నాయనగారు! నా తరగతియందలి బాలికలందఱు నా నామపరివర్తనముకై ప్రయత్నించు చున్నారు. అధ్యాపికయు సరస్వతియను నామ మశిక్షితకుటుంబ మగుంచునని పలికియున్నద"ని పలికితిని.

నాతండ్రిగారు నవ్వుచు—నీనామము సుందరమయినది కాకుంట నిక్కువము. కాని, నీకిష్టంబగు నామమెయ్యది? యని నన్నుఁ బ్రశ్నించిరి.

"లవంగలత" అధ్యాపికయు నాసఖులు నీనామమునేవివరించిరి.

ఈనామము సుందరమైనది. నేఁటినుండి నిన్ను లవంగలతయని పిలుచుచుందును.

ఇవ్విధంబున బలికి నాతండ్రిగారు తత్క్షణమే యధ్యాపికపేర నొకజాబువ్రాసి నాకొసంగి, మఱుసటిదినము పాఠశాల కేగినపిదప దాని నా మెకొసంగుమని నాతోఁజెప్పిరి. పాఠశాలయందు నా నామము లవంగలతయని పరివర్తనమొనరించుట కందువ్రాయఁబడి యుం[illegible] ఇట గృహమునందెల్లరతోడను నన్ను లవంగలతయని పిలుచు
తరు[illegible] చాలును! ఇట్టివిధంబున నేనొక్క దినంబుననే
ప్రాచీనముగను [illegible] బరిత్యజించి లవంగలతనైతిని. నేనప్పటి
మము నాకు రుచింపకుండినను [illegible]రనామమునకు యోగ్యంబగునట్టు
క్షుఁడు గలుగలేదు. ఒకనాఁడు మా[illegible]పసాగితిని. శరీరమును బరి
నకుఁ బరివర్తించిరి. ఆమె స్థానమునకొక [illegible]భరణంబుల నలంకరించు
రుదెంచి మాకు విద్యగఱుప నారంభించెను. [illegible]జగతియందు వేఱొకటి
నారూపురేఖావిలాసంబులనుగాంచి మాతరగ[illegible]నియమములు సన్నగిల్ల
లికలకంటె నన్నధికముగఁ బ్రేమింపసాగెను. [illegible] మున్నగు ప్రతికార్య
ముఁనకుఁ బిలిచి, "నీపేరే"మని ప్రశ్నించెను. నేనధిక శ్రద్ధఁబూనితిని.
పలికితిని. నానామమాలించినతోడనే స్నేహ[illegible]

నాఁటి నుండియు సర్వకార్యములయందుఁగూడ సేవకుని యావశ్యకము నాకుఁ గలుగసాగెను.

అంతవఱకు నాతల్లికి నాయందనేక యాశలుగలవు. నాయం దొప్పుచుండిన శాంతస్వభావము —శుద్ధాచరణము —పవిత్రవ్యవహారము — సుశీలత — విద్యాప్రేమ—నిరుపమాన సౌందర్యరాశుల ప్రశంస నలుదెసల వ్యాపించుననియు, నాయశస్సౌరభమువలనఁ బట్టణమంతయు సుగంధమయంబగుననియు నాతల్లి తలంచియుండెను. కాని, అకటా! ఆమె యాశలన్నియు గగనకుసుమంబులయ్యె. నాసంస్కారశకటము నాతండ్రిగారివెంటఁ బరుగిడుచుండుటఁగాంచిన నాటఁ గోలె నావలన గలుగుసుఖాసక్తి నామె విడిచివైచెను. అత్యంతఖేదపూరిత మనంబుతో నామె గృహకృత్యములయందు దత్తచిత్తయయి మెలఁగసాగెను. నాకుఁ బదునైదవయేడు ప్రాపించినంతనే నాతల్లి నా వివాహవిషయమున నాతండ్రిగారితో సంభాషించెను. మెట్రిక్ ప్యాసు చేసినగాని లవంగలతకు వివాహము గాఁజాలదని వారు నాతల్లితో స్పష్టముగఁ జెప్పివైచిరి. నాఁటినుండియు నామెమిక్కిలి నిరాశాచిత్తయయి నావివాహవిషయమున నాతండ్రిగారితో మరల నెన్నఁడుఁ బ్రసంగించి యుండలేదు. నాతల్లి నావివాహ ప్రస్తవమున మౌనమూని యుండినను యావనోన్ముఖినగుఁ గారణంబున నాయంతరంగమునం దీవ్రశ్న పలుమాఱులు పుట్టుచుండెడిది. వివాహప్రశ్న మంతకఠినమైనదికాదని నేనంతదనుకఁ దలంచుచుంటిని. కాని, యెపుడు తత్సంబంధంబగు యోజన నామనస్సునందుదయింపఁ దొడంగెనో యపుడావిషయమును దర్కించుటయందుఁ బెక్కుయాటంకములు చూపట్టసాగెను. సాధారణముగఁ బ్రజలు కులశీలవయోవిద్యాసంపదలను జూచి వివాహాలోచననేయుదురు. నేను సౌందర్యవయోసంపత్తులయందలి దృష్టి నావిషయమ్మాలోచింప దొడంగితిని. తత్కారణంబునఁ బురుషులందఱు నాకుఁ

దిరస్కార పాత్రులఁగఁ దోఁచసాఁగిరి. వివాహమొనరించుకొని స్వాతంత్ర్యమును గోల్పోవుటకంటె యావజ్జీవ మవివాహితదశ యందుగడపుటయే శ్రేయోదాయకమని నేనప్పుడప్పుడు తలంచుచుండెడిదానను. కాని, యాసమయంబున నే—నసఁబోలు విలాసిని, యటులొనరించుట కష్టసాధ్యమనియు నాకుఁ దోఁచుచుండెడిది.

ఎపుడు నాకాయువ్యకలిక దినదినము బ్రవర్ధమానము గాఁదొడంగెనో, యక్కాలంబున మాబ్రహ్మధర్మసమాజముయొక్క యష్టమవార్షికోత్సవ ముపస్థితంబయ్యెను. ఆసమాజమును స్థాపించి నాఁటి కెనిమిదేండ్లు గతించినను దాని కణుమాత్ర మున్నతియుఁ గలుగదయ్యెను. మఱియుఁ బ్రజల దృష్టి కదిహాస్యాపాత్రమును నయ్యెను. ఇంతియ కాదు. తొలుత నవకథకోత్సాహముతో సామాజికులయ్యిరో వారి మానసంబులఁగూడ సమాజవిషయమున నధిక యుదాసీనత వ్యాపించెను. వ్యవస్థాపకులయందలి ప్రతిభాచైతన్యతాభావములే దీనికి ముఖ్యకారణములు. ప్రజ లీసమాజమును సబ్బునురుఁగువలెఁ దలంపసాగిరి. ఫేనగుళికల నెవ్వియో సుందరపదార్థములుగఁ దలంచి యధికోత్సాహముతో వానిని బట్టుకొన బరుగిడు పసిబాలుర కెట్టి వంచన చేకూరుచుండెనో, యట్టి విధంబగు మోసమే బ్రహ్మధర్మసమాజ సభ్యులలోఁ బెక్కండ్రకుఁ గలిగెను. కేవల మెవరు కీర్తిసంపాదనాసక్తితోఁగాని యితరక్షుద్ర కారణంబులఁగాని సామాజికులయ్యిరో వారి విషయము వేఱుగనుండె. కాని, వాస్తవిక యాత్మోన్నతి కెవరు సామాజికులయ్యిరో—సత్యాన్వేషపరులగుచుండిరో వార లాత్మోన్నతికై మరలఁ దమ పూర్వపదవులకుఁ జేరవలసినవారైరి. సామాజికు లిట్టి యనుకంపనీయ స్థితియందుండినను దమ యాత్మదోషమును స్వీకరించు క్షమాగుణము వారియందు లేదు. సమాజరూపంబగు శకటమును నిట్టి యసత్యాభిమాన ప్రేరితులయి ముందునకుఁ దోలుచుఁ బోవుచుండిరి. ఈ

సామాజికు లాయాదినంబుల సమ్మిళితులగుచు నుపస్థితులై రవివార
మరుదెంచినంతనే మెలకువగనుండురు. ప్రతి రవివారము సాయం
సమయమునందు బెక్కు స్థానములనుండి సామాజికులు కొరకొనుచు పద్ధతి
దర్శకబృంద మూర్తికుల సమ్మోహింప దగుచుండెదరు. నవ్య నా
బాహ్యాడంబరములను గాంచి వారు మిక్కిలి సంతోషించుచు విస్మయ
మును జెందుచుండెడివారు. సాయంకాలము మహర్షి దేవత సాయంకా
ల మైదుగంటలకు మెక్సెపాన్ బ్రిడ్జి (మెరక్కాపాన్ తలుపు) మీద
రానున్నటులను వారలా మొక్క స్వాగతమునకు నేగుచుండినటులను
నైదుగంటలు కొట్టగానే కొందఱు పాదచారులుగను కొందఱు గుఱ్ఱ
పుబగ్గీల నెక్కియు కొందఱు సైకిలులపై నధిష్ఠించియు మఱికొందఱు
మోటారుకారు మెక్కియు నత్యాసక్తితో సమాజమందిరమున
నుపస్థితులగు చుండెడివారు.

నేనిపు డే రవివారపు వృత్తాంతములను దెలుపుచుంటినో యా
నాఁడు సమాజముయొక్క వార్షికసమావేశము జరుగనై
యుండెను. ఆదినమున బ్రహ్మసమాజమందిరము చక్కగ నలంకరింపఁ
బడియుండెను. ఆమందిరము స్వాభావికముగ మనోహరమైనది. మఱి
యు నాఁడు దాని సొబగు మిక్కిలి వృద్ధిఁ బొందియుండెను. బ్రహ్మస
మాజమందిరము నే నూతనముగఁ జేసియున్న దిలకించి నది మందిర
మో, మసీదో, లేక దేవాలయమో, నిర్ణయింపఁజాలరు. ఆ యాకృతి
సమ్మేళనమువలన నది నిర్మింపఁబడియుండెను. ఆకారణంబున దానిని
బాగుగ నలంకరించుటకు సులువు చేకూరెను. స్తంభములు వృక్షల
తాదులతోడను, గుమ్మములు పుష్పహారంబులతోడను, కిటికీలు
పుష్పగుచ్ఛంబులతోడను నలంకరింపబడి యుండెను. మందిరపు రమణీయత
నాఁడు మిగుల వృద్ధిఁబొంది యుండెను.

సాయంకాలము నాలుగుగంటల కుత్సవప్రారంభము గానై

యుండెను. మూఁడున్నర గంటలయినతోడనే నేనమూల్య వస్త్రాద్యలంకారములను ధరించి నా తండ్రిగారివెంట గుఱ్ఱపుబగ్గీపయి సమాజమందిరమున కేగితిని. ఆదినమున నామందిరాభూతపూర్వాలంకారములనుగాంచి నేను మిగుల విస్మితనైతిని. నన్నుఁగాంచి సామాజికులందఱుఁ దన్మయచిత్తులయిరి. అంతదనుక నచట శృంగార సామగ్రియం దేదియో ల్పాభావముగలదో యయ్యది నా యాగమనమువలనఁ బరిపూర్ణతఁ జెందినటుల నెల్లరకుఁ దోఁచెను. నాతోఁ బరిచయముగలవారు నన్ను గాంచినతోడనే యమితానందమును బ్రకటించుచు నాంగ్లమతానుసారము గరసంచలనములఁ గావించి నన్ను నా నియమితస్థానమునఁ గూర్చుండబెట్టిరి. ఆసమయంబున నా స్థితిపయి నాకధికగర్వము జనించినది. నేనా స్థానంబునఁ గూర్చుండి వారలొనరించిన సత్కారమునకు మాఱుగ హసితవదననై కృతజ్ఞతా సూచకంబులగుఁ గటాక్షంబులు వారిపయిఁ బఱపితిని. ఆనాఁడు సభామండపము జనసమూహముతో నిండియుండెను. సభాసదులకంటె నితర ప్రేక్షకులే యధికముగ నుండిరి. స్త్రీలును నధికముగ విచ్చేసియుండిరి. వారిలో సామాజికురాండ్ర సంఖ్య యతిస్వల్పము. సుందరంబులయి విలువగల కుర్చీలు వరుసలు దీర్చియుంచఁబడెను. వానిపయిని కోట్లు, పంట్లాములు, బూటులను ధరించిన సామాజికులును నితర దర్శకులును గూర్చుండి యుండిరి. మహిళామండలి యందధికభాగము మహిళామణుల చరణకమలంబులు, మేజోళ్లు బూటులచేఁ బరిశోభితములయి యుండెను. సాధారణముగ నందఱి యుడుపులందుఁ బాశ్చాత్యాభాసము ప్రకాశించుచుండెను. వారు తమచక్షువులపయి సులోచనములనుధరించుంట సమాజమందలి యొక విశేషధర్మవిధియని నుడివిన నెవ్వరుఁ ద్రుణీకరింపజాలరు. శిరములపై యెలెక్ట్రిక్ పంకాలు గాలి విసరుచుండెను. నాలుగుగంటలెపుడు కొట్టుననియుఁ, గార్యక్రమ మెపుడు ప్రారంభమగునని యు

ప్రజలెల్లరుఁ బ్రతీక్షించుచుండిరి. నాలుగు గంటలయినతోడనే యెలె క్ట్రిక్ గంట గణగణమనుచు మ్రోగఁ దొడంగెను. ప్రజలెల్లరుఁ జైత న్యులయిరి.

మొదట నీశ్వరప్రార్థనము జరిగెను. ఈశ్వరప్రార్థనాగీతము ము ఖ్యముగ నా వార్షికోత్సవసందర్భమునకే రచియింపఁబడినది. నేనును మఱి నలుగు రితర బాలికలును స్వరతాళమానయుతంబుగ నాకీర్తనను బాడితిమి. ఏసమయంబున సౌందర్యవతులును-నవయౌవనవతులునగు బాలికల మృదుమధుర కంఠస్వరంబులతోఁ బ్రార్థనా యాలాపయుక్త సుస్వరము వెడలసాగెనో, యపుడు దర్శకబృందము కొంతకాలముద నుక నిర్జీవప్రతిమలటులఁ జూపట్టెను. వారలంకటి హృదయతంతులొక స్వరంబున మ్రోగినటుల నెఱింగి నేనధిక గర్వితమతినైతిని. ఎల్లరి దృ ష్టుల నాకర్షింపఁజేసికొనజాలిన నేను గర్వపారవశ్యనై యుత్సాహ పూరితమతిఁ బాడఁదొడంగితిని. నేనా సమయంబున నా కంఠధ్వని- నా ముగ్ధాభినయము-నా రూపసంపదల ప్రశంస, యాజనసమాజ మందు నలుదెసల వెడలుటఁ గాంచితిని. నాప్రస్తావన నాలించి నా తండ్రిగారి కతిముదంబు జనించినది. వారు తమ జన్మసాఫల్య మొందిన టులఁ దలంపసాగిరి.

ఈశ్వరప్రార్థనము ముగిసినపిదప నంబికాచరణమిత్రుఁడు (అ తఁడా సమయంబున నాగపురమందలి యొక బారిష్టరు) లేచి యాం గ్లభాషయందు నిరాకార, నిర్వికార, నిర్వికల్పుండగు బరమేశ్వరుని నుపాసించెను. ఆ యుపాసన మిగులఁ జక్కనిది. కాని, దానియందు భక్తిప్రేమ సహిష్ణుతలు లేశమైననులేవు. నాటకమందలి నటునకెట్టి స్థితియొదవునో యయ్యదియే యాసమయంబున బారిష్టరుమహాశయు నకుఁ గలిగెను. వాని యుపాసనమును పాసనమనుటకు మాఱుగ విగ్ర హారాధన ఖండనమునుగూర్చి యదియొక యుపన్యాసమని పలుకుట

సమంజసము. ఆనాటి యుపన్యాసమునకే యట్టిస్థితి సంభవించెనా? కాదు. సాధారణముగఁ బ్రతి యాదివారపు టుపాసనయు నట్టివిధంబుననే యుండును. మఱియు దీనికన్నఁ గొన్నియంశముల యందధికముగ భక్తిరస ప్రాధాన్యతతోడను, వ్యాఖ్యానాడంబరములతోడను గూడి యుండును. బాబూ మహేశుని యుపాసనము బరిసమాప్తినొందిన పిదప నొక మహాశయుఁడు లేచి గతవత్సరమందు సమాజమునకెట్టి యున్నతి గలిగినది యున్నసు విషయములను గూర్చి యొకరిపోర్టును జదివి వినిపించెను. ఆ రిపోర్టునందధికాంశము సభాసదులసంఖ్య యెంత వృద్ధి బొందినదియు వివరించుటకుఁ బద్ధిక ప్రయత్న మొనరింపఁబడెను. శ్రోతలకు లాసమాచారమువలననే గతవత్సరంబున నూతనముగఁ జేరిన సభ్యులు మువ్వురాతోక్కైస్తతికయి యూరప సమాజమునఁ జేరలేదనియు, మఱియొకయితరంబులగు బ్రహ్మోద్దేశముల తోడను సామాజికులయి యుండిరనియు వినఁగొనసాగిరి. వారిలో నొకఁడుద్యోగము లభించు నాశతోడను, రెండవవాఁడు సమాజమునందలి యొక బాలిక ప్రేమపాశమునఁ జిక్కియుండుటవలనను, మూఁడవవాఁడు తన్ను వర్ణసంకరుఁడని పిలిపించుకొనుటనుండి విముక్తిబడయుటకును బ్రహ్మోమతమును స్వీకరించిరి. ఎవ్వఁడేని నూతనముగ సభాసదుఁడగుటకుఁ గోరిన వార్షికోత్సవ దినంబుననే వానికి దీక్షనొసంగుదురు. తత్కారణంబున నిపుడెవరు నూతన సభ్యులగుదురో యని యెల్లరుఁ బ్రతీక్షించుచుండిరి. కాని, కార్యక్రమమునందు నట్టి యుల్లేఖనమును గాంచక నెల్లరు నిరాశాచిత్తులయి యుండిరి. కార్యములన్నియుఁ బరిసమాప్తి నొందిన పిదప నొక వ్యవస్థాపక మహాశయుఁడు లేచి సమాజవిషయమును గూర్చి భాషింపసాగెను. అతఁడు తన వక్తృత్వమందు నూతన సభ్యులెవ్వరును సమాజమునఁ జేరకుండుటకుఁ దన విచారమును సూచించెను. అతఁడు తన సంభాషణమును బరిసమాప్తిపఱచి కూర్చుండుటకుఁ

గోరుచుండెను. అంత నొకయువకుఁడు తనకుర్చీనుండి లేచి గంభీరమధురస్వరంబుతో, "నేను బ్రహ్మమత సమాజికుఁడ నగుటకుఁ గోరుచుంటిని. నాకు దీక్షనొసంగుఁ" డనెను. ఆతఁడు మిక్కిలి సుందరాకారుఁడు. ఎల్లరకు నపరిచితుఁడు. వానికి ఇాదాపిరువదియైదేండ్ల వయస్సుండెను.

వానిపలుకుల నాలించినంతనే యాజనసమూహమునఁ గలకలము పుట్టెను. అందఱు మిగుల విస్మయచిత్తులయిరి. మాసమాజ సోదరులు కరతాళధ్వనులతోఁ దమ యానందమును వెల్లడించిరి. ఆ యువకుఁడు పరమసౌందర్యశాలియు, విలక్షణతేజస్వియునై యుండెను. వాని ముఖమండలి మనోమోహకమయినది. పెక్కుఱుజనులు వానివైపున కనిమేషలోచనంబులఁ జూడఁదొడంగిరి. వాని పరిధావనము సర్వదా వానికి యోగ్యమయినది. కోటు, పంట్లాము, కాలరు, నెక్‌టయి, బూటులు మున్నగునవి యన్నియు శ్రేష్ఠములు. వానిశిరమున సొగసును దట్టము నునగు నల్లని తరళశిరోజములు గలవు. ఫెల్‌టు కేపును ధరించి యుండెను. నేత్రములపయి బంగరు ఫ్రేముతోఁ గూడిన సులోచనము మిగుల సొంపుగఁ జూపట్టుచుండెను. వాని వామమణిబంధమున బంగరు రిష్టువాచి యొకటి కలదు. కుడిచేతి కనిష్ఠవ్రేలియందు రవ్వతాపిన బంగరుటుంగరమొందుండెను. అయ్యది తన యజమాని భాగ్యశాలియని రుజువు సేయుచుండెను. వానిదేహము గౌరవర్ణముగలది. వాని ముఖకమలంబున నిరంతరము చిఱునగవురేఖ లేర్పడియుండును. సర్వవిధంబుల నాతఁడు పరమసుందర స్వరూపుఁడు. బాలికల మనంబులనే కాక యెల్లరియుల్లంబులను దనవైపున కాకర్షించుకొనుచుండెను. అతఁడు దీక్షనుబడయఁ దనకోరికను వెల్లడించినతోడనే కాషాయాంబరములను ధరించిన యొక వ్యవస్థాపకుఁడు చేతనొక కాగితమునుగైకొని యా యువకుని సమీపమునకేఁగి వానితో, "మీరాత్మోన్నతికై

యెట్టి మనోధైర్యమును బ్రదర్శించితిరో, తదర్థమయి సమాజపక్షము న నేను మీకభివందనము లాచరించుచున్నాను. దర్శకగణము మీ పరిచితి బడయుటకుఁ గోరుచున్నది. మీరవశ్య మా యభిలాషను బూర్ణపఱచెదరని నమ్ముచుంటి” ననెను.

ఆ యువకుఁడు మిగుల నమ్రతా ప్రయుక్తభావంబుతో, “నేను నా వరిచయము నొసంగి యిచట నుపస్థితులగు మహాశయుల యమూల్యసమయమును వ్యర్థపఱచుటకుఁ గోరను. నేనొక ముముక్షుఁడను. కేవల మాత్మోన్నతికయి బ్రహ్మధర్మ సామాజికుఁడనగుచుంటి” ననెను.

ఆ యువకుని పలుకులయందు కీర్తిలోలత స్వల్పాంశమైనను లేకుండుటచే ప్రేక్షకులు తమలోఁ దాము వానిని మిగుల వినుతింపఁ దొడంగిరి. అంత వ్యవస్థాపకుఁడు వానితో, “మంచిది. మీరు మీ పరిచయము నొసంగఁజాలకుండిన నేనా విషయమున విశేషమెద్దియుఁ బలుకఁగోరను. నేనిపుడు బ్రహ్మధర్మావలంబకు లవలంభింపవలసిన నియమములను జదువుచుంటి నాలింపుఁడు.” అనెను.

ఇవ్విధంబునఁ బలికి వ్యవస్థాపకుఁడొక కాగితమునుదీసి తన యధికార ప్రయుక్తస్వరంబున నిటులఁ జదువ నారంభించెను.

1. బ్రహ్మధర్మమును విడిచి సంసారప్రపంచమందుఁ బ్రచలితంబులగు యన్యమతములు నాకు సమ్మతములు కావు.

2. నేనీ దినమునుండి యెన్నఁడు విగ్రహారాధనమును జేయను.

3. నేను ప్రత్యేక మొక జాతివిశిష్టుఁడనని యెన్నఁడును దలంపను. పలుకను.

4. నిరాకార, నిర్వికార విశ్వప్రభువును నే ననుదినము నుపాసింతును.

5. పై నియమములన్నింటిని నామనః పూర్వకంబుగ స్వీకరించు

చుంటిని. మఱియుఁ బరమేశ్వరుని సాక్షిగ నిలిపి యీప్రతిజ్ఞాపత్రము పయి సంతకముఁ జేయుచుంటిని.

పూర్వోక్త నియమములను వ్యవస్థాపకుఁడు చదివి వినిపించెను. మఱియు నా నవయువకునితో, "మీకీ నియమంబులు యంగీకారం బులగునేడ దీనిపయిని మీచేవ్రాలు నుంపుఁ" డనెను.

"ఈ నియమములన్నింటి నే నంగీకరించితిని. కాని, మున్నెన్నఁ డేనియు నీ సమాజమున్ దాత్మోన్నతికి విరుద్ధముగ నాత్మావనతియగు నేవిషయమేనియుఁ గనిపించిన నేను దీనిని బరిత్యజింతు"ననివలికి యా యువకుఁడు పవున్ టెన్ పేనాను జేబునుండితీసి దానిపయి సంతకమిడెను.

వ్యవస్థాపకుఁ డర్ధస్ఫుటితంబులగు గులాబీపూవులహారము వాని మెడయందువైచి గారవించెను. తోడనే యెలెక్ట్రిక్ గంట గణ గణమనుచు మ్రోగి నాఁటి కార్యక్రమము పరిసమాప్తి నొందినటుల సూచించెను.

అనంతరము నిరాకార విశ్వప్రభువునకు మంగళహారతి యొసం గఁబడెను. హారతి పరిసమాప్తి నొందినంతనే మా సమాజమందిరము దర్శకజన శూన్యం బయ్యెను. పిదప మే మందఱము నొకొక గ్లాసు తేఁనీటిని గ్రోలి మా గృహములకు వెడలితిమి.

మూఁడవ ప్రకరణము.

ఆశానిరాశలు.

సమాజమందిరమునుండి గృహమునకుఁ దిరిగివచ్చి భోజనమును కింకను వ్యవధిగలిగియుంట నే నెఱింగితిని. నేను నాగదియందొక వాలుకుర్చీపయి విశ్రాంతిగైకొన బరుంటిని. నేనాసమయమందు బహిరంగమున స్వస్థచిత్తముగలదానినిగఁ జూపట్టుచున్నను నా

స్వాంతమునకట్టి స్థితిలేదు. అత్తఱి నామానసంబున నేయేయోజన లుదయించుచుండెనో యవి నన్నొకయున్మత్తనుగఁ జేసివైచినవి. వివాహదృష్టి నెవుడేవ్యక్తివైపునకుఁ బరికించినను దానియెడల నామానసంబునఁ దిరస్కారభావ ముదయించుచుండెడిది. కాని, నాఁడొక యువకుని స్వరూపము నాహృదయమందిరమునఁ దనంతటఁ దనయాధి కారమును విస్తరింపఁ జేసికొనెను. ఆ నవదీక్షాయువకునికై నా హృదయమందు విలక్షణభావమును నపూర్వప్రేమయు నుదయించెను. వాని తెల్లనిహస్తులు—మధుర వచనంబులు—తేజస్సు నాగర్వమును జూర్ణీభూతము గావించినవి. ఆయద్వితీయ లావణ్యాప్రియుక్త పురుషునితో నావివాహసంబంధము జరిగిన నన్నుఁబోలు భాగ్యవతి మఱి యెవరును గలుగరని నేఁదలంచితిని. కాని, యీ వివాహగ్రంథి యెటుల బంధనంబగు?

ఇట్టివిధంబులగుఁ బెక్కుసంగతులను యోజించుచుంటిని. అంత నేకార్యవశముననో నాతండ్రిగారచటికరుదెంచిరి. వారాసమయంబున నధికసంతోషచిత్తులయి యుండిరి. నాతండ్రిగారు నవ్వుచు, "లవంగా! నేఁటి యీ నవదీక్షాయువకుఁడు సాక్షాద్వివేకానంద స్వాములవలెఁ దోఁచుచున్నాఁడు. వానివలన మన బ్రహ్మధర్మపతాకములు పృథ్వియందెల్లెడల నెలకొల్పఁబడునని తోఁచుచున్న" దనెను.

నాతండ్రిగారి కథనమందలి ప్రత్యక్షరము నాకు సత్యముగఁ దోఁచెను. వాని సంస్తుతి నాకు మిక్కిలి ముదావహమయ్యెను. "అతఁడు మిగులఁ దేజోరాశి. సందేహములేదు. కాని, నాయనగారు! అతఁడెవరు? వానిని నేఁటిదనుక నీపట్టణమున గాంచి యుండలేదు. గాంచి యుంగ" నంటిని.

"అయ్యది నాకును దెలియదు. ఇపుడు శీఘ్రముగనే తెలియఁగల" దనిపలికి నా తండ్రిగారు మఱియొకవైపునకు వెడలిరి.

నేనట్టివిధంబుననే యోజించుచుఁ గూర్చుండియుంటిని. ఆ రేయి

నాకు బాగుగ నిద్దురపట్టలేదు. రాత్రియంతయు నాయువకుని విషయమునఁ బెక్కువిచారములు నామానసంబును గలంచివైచెను. "అతఁడు వివాహితుఁడా? అవివాహితుఁడా? అవివాహితుఁడైనను నన్నాతఁడు పరిగ్రహించునా?" యిట్టివిధంబులగుఁ బెక్కు శంకాకుశంకలతో నా యంతరంగము జర్ఝరీభూతము గాఁదొడంగెను. కొంతసేపటికి నాకనులు మూఁతలువడెను. కాని, నాఁడు గాఢనిద్ర గలుగదయ్యెను. ఆనిద్ర జాగ్రితాసుషుప్తావస్థలకు మధ్యస్థముగ నుండెను. నేనొకస్వప్నమును గంటిని—ఒకసుందరోద్యానముగలదు. ఆయుపవనమందు సంపెఁగ, మల్లె, బొడ్డుమల్లె,గులాబి మున్నగు పూలచెట్లుగలవు. పుష్పభారములచే నవి యవనతవదనలయి యుండెను. ఆ శృంగారవనమునకు మధ్య సుందరంబగు సౌధరాజ మొండుకలదు. ఆ హర్మ్యమంతయుఁ బలువిధంబులగు నాధునికసామగ్రిలతో నలంకరింపఁబడి యుండెను. ఆమేడయందలియొకగదియందు నాప్రియుఁడు—ఆనవదీక్షాయువకుఁ డొకకుర్చీపయిఁగూర్చుండి తనయంతికమునగల టేబిలుపయినుండిన కాగితములపయి నేమియో వ్రాయుచుండెను.—నేను కిటికీలోనుండి యాతఁడేమి వ్రాయుచుండెనోయని చూడసాగితిని. వాని ప్రత్యక్షరమునుండి స్వర్ణసదృశంబగు ప్రభ వెడలుచు నామందిరమంతయుఁ బ్రకాశింపఁ జేయుచుండెను. అతఁడొకమాఱు కన్నెత్తి ననుఁ జూచియు, వ్రాయుటయందు నిమగ్నచిత్తుఁడయి యుండుటచేఁ గాఁబోలు, మరల నన్నాతఁడు పరికింపఁడయ్యెను. నేనొకసేవకుని నాసమీపమునకుఁ బిలిచి వానిమూలమున నాయాగమన సమాచారము నాప్రియునొద్దకుఁ జేర్పించితిని.

నారాకనాలించి, తొలుత నాతఁడు మిగుల విస్మితుఁడయ్యెను. మరల నెద్దియో తలపోసి, "నాకిప్పుడు సావకాశములే"దని యాసేవకునితో ననెను. సేవకుఁడరుదెంచి నాకాసమాచార మెఱింగించెను. నే నాసమాచారము వినినతోడనే క్షుభితను, నిరాశాచిత్తనునైతిని. గో

లుగోలిన దురపిల్లఁ దొడంగితిని. కాని, ప్రయోజనమెద్దియు లేకుంట నెఱింగి యచటినుండి నిలయాభిముఖనైతిని. కొంతదూర మేఁగినపిదప మరల వానిని గలసికొనుటకు నామానసంబున నాతురం జనించినది. నేనుఁ గ్రమ్మఱనట కేఁగి యాసేవకునకు బాగుగ బోధించి వానిని మరల నాప్రియుని సమీపమునకుఁ బుత్తెంచితిని.

ఈమాఱు నాప్రియుని పాషాణహృదయము ద్రవించినది. ఆతఁ డాసేవకునితో, నన్ను లోనికిఁబుత్తెంపుమని తెలిపెను. నేనాసమా చారమునాలించినంతనే ప్రమోదభరితమానసనై పరుగిడుచు నామంది రములోని కేగితిని. వాని మృదులపాద పంకేరుహంబులను నాకరంబుల నదిమిపట్టి "మనోమోహనుఁడా! నీవు నన్నేల తిరస్కరించుచుంటివి? నీకోమల శరీరమునందిట్టి నిష్ఠురహృదయముండునని నేనెన్నఁడుఁ దలంప నైతి"నని పలికితిని.

ఆయువకుఁడు నాప్రేమభిక్షనాలించి మిగుల విస్మితుఁడయ్యెను. అతఁడు తనపాదంబులను నాచేతులనుండి విడిపించుకొని, గంభీరస్వరం బుతో, "సోదరీ! నీవిటులేల పలుకుచుంటివి? నీవు ప్రేమనగర మార్గమునుబట్టి పోవుచున్నావు. నీయభిలాష శ్రేయోదాయకమైనది కాదు. నీవు కేవలము గలుషితప్రేమను నేర్చుకొంటివి. దానిపరిణామము మిగుల దుష్టంబగు. నీవిపుడేనియు జాగరూకతఁగలిగి ప్రవర్తింపుము. కానిచో, నీయధోపతన మనివార్యము. నీవు నా ప్రేమాధికారిణివి కాఁజాలవు. నీవు పరమేశ్వరుని పవిత్రప్రేమకధికారిణి వగుటకుఁ బ్రయత్నింపుము. నీకు సుఖము చేకూరఁగలదు. శాంతి లభింపఁగలదు. అంత్యమందుఁ బరమాత్మునిపవిత్రచరణసాన్నిధ్యంబున స్థానమును బడ యఁగలవు" అనెను.

నేను—ప్రియుఁడా! నీ యుపదేశవాక్యములను గట్టిపెట్టుము. నేను వానిని గోరుటలేదు. భవదీయ ప్రేమాకాంక్షిణిని. నామెడ

దయఁగలిగి నన్ను నీయర్ధాంగినిగ స్వీకరింపుము. ఏమి! నీవు..."

అంత నాకస్మికముగ నాయువకుఁడెవరినో కాంచి సంభ్రమచిత్తుఁడయి నాతో, "నిలువుము. నిలువుము. అటుచూడు" మనెను. నేను వెనుకవైపునకు ముఖమును మరలించి కాంచితిని. ఒకయపూర్వలావణ్యవతియగు కోమలాంగి మందమందయానంబుల మావైపునకరుదెంచుచుండెను. ఆమె యొకచేతియందుఁ బుష్పంబులతో నిర్మించిన వీవనను రెండవచేతియందు భగవద్గీతను ధరించియుండెను. ఆమె మిగుల రూపవతి. సొగసును బొట్టియునగు ముఖమండలియందలి నాసిక మిగుల నందముగ దృష్టిపడుచుండెను. ఆమె రక్తవర్ణాధరోష్ఠములు సుధారస పరిపూర్ణంబులయి యొప్పారుచుండెను. ననుఁగాంచి యామె మావైపునకు ద్రుతపదంబుల నడువసాగెను. మాసమీపమునకుఁ జేరినంతనే యామె నాతో, "నీవిటులేలవచ్చితివి, నీవెవరవు? ఆఁ! తెలిసినది. అటు చూడు" మనెను.

ఆమె తనవ్రేలితో సంకేతించినదిశకు నేను దిరిగి చూచితిని. నే నేమని వచియింపఁగలను? మోమటుఁ ద్రిప్పినంతనే భీమకాయుఁడగు రాక్షసుఁడొకఁడు దీర్ఘంబులును వికటంబులునగుఁ దన హస్తంబులను జాచి నన్నుఁ బట్టవచ్చుచుండుట గాంచితిని. నేను భీతిచేఁ దల్లడిల్లుచు వెన్వెనుకకుఁ దొలఁగిపోయితిని. నా ప్రియయువకుఁడు నాకుఁ దోడ్పడుటకుఁ దన స్థానమునుండి లేచుచుండగనే యాదుష్ట దైత్యాధముఁడు తన దీర్ఘబాహువులతో నన్నుఁ బట్టుకొనెను. భయాతిరేకంబున నాకుఁ గంఠావరోధము జనించినది. నన్నుఁ దనచెమ్మన నదిమి పట్టి యా నిశాచరుఁ డాకాశమార్గమున నెగసిపోయెను. నేను మూర్ఛాగతనైతిని.

ఆ దైత్యుఁడు నన్నాకాశవీధికిఁ గొంపోయి మిగులఁ బ్రేమింపసాగెను. నాకపోలముల నెన్నియోమాఱులు ముద్దుఁగొనెను. నేను

భయాతిశయంబున వడవడ వడంకితిని. నేనపుడు గొంత తెలివియుఁ గొంత మైమఱుపునందు నుంటిని.

తుదకాతఁడు నాపయిఁ గుపితుఁడయ్యెను. అతఁడు వికటస్వరంబున, "పాపాత్మురాలా! నీవు ప్రతిజ్ఞాభంగము నొనరించితివి. దాని ఫలమిపు డనుభవింపు" మని పలికి, నన్నంతరిక్షమునుండి పృథ్విపయి బడఁద్రోసెను. నేను భీతిల్లితిని. నాకు నిద్రాభంగమయ్యెను. కనులుఁ విచ్చి చూచితిని. భాస్కరభగవానుఁడు వాతాయన రంధ్రములనుండి నావైపునకుఁ దొంగి చూచుచుండెను. నేను భూమిపయి బొర్లగిలఁబడి యుంటిని.

నే నచటినుండి లేచి సమాజమందిరమునుండి మగిడి వచ్చిన పిదప నే వాలుకుర్చీలోఁ బరుంటినో, దేనిపయి నారాత్రియంతయుఁ గడపితినో, యయ్యదియు బొర్లగిలవడియుంటఁగాంచితిని.

అ స్వప్నమువలన నా మానసంబంతయు మలినమయ్యెను. మనస్సునకు శాంతి లభించునాశతో వాటికలోని కేగితిని. అచటఁ బ్రభాతకాలీన సుగంధశీతల సమీరమువలన నాకుఁ గొంతశాంతి లభించినది. మరల నేనా స్వప్నవిషయములను జింతింపసాగితిని. వానియందలి యధికాంశవిషయము లనతికాలంబులోనే నాకు విస్మృతి గలిగెను. ఆ స్వప్నప్రభావమువలనఁ గలిగినభీతియు నా చిత్తమందు స్థిరపడి యుండలేదు.

మరల నాకానవదీక్షాయువకుని జ్ఞప్తిగలిగినది. అతఁడు నా హృదయమందిరమునఁ బూర్ణరూపంబున నివాస మేర్పఱచుకొనియుంట నే నెఱింగితిని. వానిని నా హృదయమందిరమునుండి వెడలించుట యసంభవమునియు నాకపుడు తోఁచెను. అయినను, నా మానసవీథి నుండి వానినిఁ దొలఁగించుటకుఁ బెక్కువిధంబులఁ బ్రయత్నించి చూచితిని. సాఫల్యము గలుగదయ్యెను. అతఁడు నా హృదయమందిరమున

నివసించుటయే నా మహాద్భాగ్యమని తలచి విశ్వసించుకొంటిని.

నేనా రహస్యమూర్తికి మానసికపూజ సేయుచుంటిని. నెన్నఁటి కేనియు నా మనోమోహనుఁడు నాకుఁ దప్పక లభింపఁగలఁడను నాశ నా హృదయమునం జెన్నొందెను. ఆస్వప్నంబుచేఁ దలపోయుచుండ రెండవ యాదివార మరుదెంచెను. నాఁడా యువకుఁ డా సమాజమందిరమునకుఁ దప్పక విచ్చేయుననియు, వాని సందర్శనలాభమును లభింపఁగలదనియుఁ దలంచి నేనుఁ బ్రహ్మానందభరితమానసనై యుంటిని తత్కారణంబున నేనా రవి వారము గతవారములకంటె విశేషమహత్త్వయుతమైన దినముగఁ దలంచి తిని. ఆనాఁడు నేననుదినముకంటెఁ గొంచెము పెందలకడ నా యింటి గుఱ్ఱపుబగ్గీపయి సమాజమందిరమున కేగితిని. మఱియు వ్యాసస్థాపకునితో నా యువకునిగూర్చి ప్రసంగింపఁ దొరఁకొంటిని. వ్యాసస్థాపకుఁడు నన్ను పూర్తిగ నిరాశాచిత్తనుగఁ జేసివైచెను, బాపు! నను బోలు యౌవనా రంభయగు బాలిక నాసికయి ప్రేమ్మంబు నుంచెనని పాపమాతఁ డేమె ఱుంగును? తుదకు నా మనోరసంబున కొక యుక్తితోఁచెను. నేనా వ్యాస స్థాపకుని యొద్దనుండి యా యువకుని ప్రతిజ్ఞాపత్త్రమును జూడఁగోరి తిని. అతఁడా క్షణముననే యాపత్త్రము నాకు నొసంగెను. దానియం దలి యా యువకుని సంతకమును జదువఁ బ్రయత్నించితిని. ఆ యక్షరము లాంగ్లభాషయందు బఱుకుగా వ్రాయఁబడియుండుటచేఁ ద్వరితముగఁ జదువఁజాలనైతిని. చాలసేపటివఱకు నిరీక్షించినపిదప నే నా యక్షరములను జదువఁగలిగితిని. "కమలా కిశోరత్రిపాఠీ" యని యందు వ్రాయఁబడియుండెను. ఆహా! ఇది యెంత సుందరమైన నామము!

ఉపాసనారంభమున కింకను వ్యవధిగలిగియుండుట నెఱింగి నే నా మందిరమునుండి వెలుపలకు వెడలితిని. మఱియు నాగుఱ్ఱపుబగ్గీ పయిఁ గూర్చుండి యొకపుస్తకముఁ జదువనారంభించితిని. మందిరము

నఁ గూర్చుండక వెలుపల నొకబండియందుఁ గూర్చుండుటెంతేనియు హాస్యాస్పదముగఁ దోఁపకమానదు. కాని, నాకా విషయమునఁ జింతయేమి? నా యభిమతంబే వేఱుగనుండె.

ఇట నుపాసనాసమయము దగ్గఱించుచున్నకొలఁది నుపాసకుల సమూహము వృద్ధిగాఁదొడఁగెను. ఆ యువకుని యాగమనమందు విలంబమును గాంచి నిరాశాచిత్తనయి మందిరములోనికేగ నుద్యుక్తగాలనైయుంటిని. కాని, నేనంత హతభాగ్యను గాలేదు. అంత నాదృష్టి యొక జంటగుఱ్ఱములబగ్గీపయిఁ బడెను. నేనే మోహనమూర్తి నెనిమిదిజాములు పూజించుచుంటినో యా కమలాకిశోరుఁడే యా బండియందుఁ గూర్చుండియుండెను. అతఁడు బండినుండి దిగి సరాసరిగ మందిరములోనికిఁ బోఁదొడంగెను. నేను వాని ననుసరించితిని. సంభాషించుటకది మిగుల నుపయుక్తసమయము. కాని స్త్రీజన సామాన్యంబగు లజ్జాసంకోచంబులు నన్ను మల్లడిగొనుటచే వానితో ముచ్చటించుటకు సాహసింపఁజాలనైతిని. నేను స్త్రీసమూహములోనికిఁబోయి కూర్చుంటిని. పురుషులతోఁ గలసి స్త్రీలు కూర్చుండు నియమము లేకుండుటచే నాకు మిక్కిలి ఖేదము జనించినది. మానసమాజమందీసంస్కరణమును జరిగియుండిన నేఁడు నిస్సంకోచభావంబుతో నా ప్రియుని సమీపమున గూర్చుండఁజాలియుందును కదాయని నేను మిగులఁ బరితపించితిని. నిత్యనియమానుసరణి నుపాసనము ప్రారంభమయ్యెను. నాఁటి యుపాసనావ్యవస్థాపకుఁడు నా తండ్రిగారే. ఉపాసనావిషయము "ఈశ్వరాస్తిత్వము" నా తండ్రిగారేమి పలుకుచుండిరో నే నెఱుంగ. ఎత్తెఱంగున నా యువకునితో వార్తాలాపంబులు కావింపనగునాయని తలపోయసాగితిని. బ్రహ్మధర్మ్మలలో నాస్థితియే యటులుండెనా? కాదు. కాదు. పెక్కండ్రావిధంబుననే యుపాసనవైపునకు దృష్టినిడక నితరవిషయములను యోజించుచుందురు. సభాసదులలో

ననేకులిట్టి యనుకంపనీయ స్థితియందుండిరి. వారు మందిరమునుండి వెలుపలకు వెడలినతోడనే, నేఁడే విషయమునుగూర్చి నుపన్యసింపఁబడెనని, పాపము వారలు కలఁత నొందుచుందురు. హైందవుల కథాసంకీర్తనములం దెందఱో గోడలకును స్తంభములకును జేరఁబడి కునిపాట్లుపడుచుందురు. సరిగ నట్టివిధంబుననే బ్రాహ్మసమాజ బాంధవులును గుర్చీలపయి సుఖనిద్రఁ జెందుచుండెడివారు. ఉపాసనము పరిసమాప్తి నొందినపిదప సమీపమునఁ గూర్చుండియుండిన సజ్జనులెపుడు వారిని జాగ్రితులనుగ నొనరింతురో యపుడు వారలు మేల్కాంచి తమతమ గృహంబులకు వెడల సంసిద్ధులగుచుందురు.

ఇతర దినంబులయందుఁ గాదు. కాని, యాదినపు టుపాసన యందు నాదృష్టి లేశమయినను లేదు. ఉపాసనము సమాప్తినొంది హారతిజరుగుచుండెను. అంతనేనా మందిరమునుండి వెడలి నాగుఱ్ఱపుబగ్గి పయినెక్కి కూర్చుంటిని. ఆనాఁడు నాతండ్రిగారు తమ మిత్రుని వెంట వాని బండిపయిని నేతెంచియుండిరి. మఱియు వానివెంటనే మగిడిపో వనుండిరి. అందువలన నాకధిక ప్రయోజనము చేకూరినది.

కమలాకిశోరుఁడు మందిరమునుండి వెడలివచ్చి తనబండిపయిఁ గూర్చుండి స్వయముగ గుఱ్ఱముల కళీయములను జేఁబూని వానిని నడపింపసాగెను. గుఱ్ఱములను నడిపించు వాని నైపుణ్యమునుగాంచి వాని విషయంబున నా స్వాంతమందు నధిక యాదరబుద్ధి యుత్పన్నం బయ్యెను. వానిబండి సాగిపోయినపిదప నేను నా కోచివానుతో నా బండిని వెంబడించుటకుఁ దెలిపితిని. వాఁడటుల నొనరించెను. క్రమ క్రమముగఁ బండ్లు పట్టణమును వీడి పశ్చిమదిశ కేగుచు, బహుదూరము వెడలిపోయెను. తదనంతర మొక మైదానమందుఁ గొన్ని బంగళాలు చూపట్టెను. ఆ బంగళాలయం దొక దానిలోనికి కమలాకిశోరు నిబగ్గీ వెడలెను. అపుడది సంధ్యాసమయమే కాదు. కొలఁదిగ నంధకా

రమును వ్యాపించుచుండెను. అయినప్పటికి నేను బంగళాను బాగుగ గుర్తింపఁగలిగితిని. నేనటనుండి మరలితిని. నా గృహంబునఁ బ్రవేశించి, నేఁడొక కార్యమును బరిపూర్తి నొందించితినికదా, యని తలంచితిని.

ఆనాఁడు నామనస్సునకుఁ గొంత యూరట గలిగినది. కమలాకిశోరుని నివాసస్థానమును గుర్తించినంతమాత్రముననే నా కార్యభాగము పూర్ణలాభమును నొందుచుండెనను యింక వానితో సంఘటనము కాఁజాలదను భీతి తొలఁగిపోయెను. ఏవిధంబున వాని సన్నిధి కేగి నా మనోగతభావమును వెల్లడింతునాయని యా రేయియంతయుఁ దలపోసితిని. తొలుత వాని సమీపమునకు నొక ప్రేమపత్రికను బనిచి పిదప వానిని సందర్శించుట యుచితంబని తలంచితిని. మరల—నొక మాఱు, ప్రప్రథమమున వానిని సందర్శించి, కొంత పరిచయమును సంపాదించుకొనినమీఁదట ప్రేమపత్రికాప్రేషణము సమంజసమని యూహించితిని. ఇవ్విధంబునఁ గొంతసేపటివఱకు తర్కవితర్కముల కులోనై పిదప రెండవవిధమున గార్యమొనరించుటకు నిశ్చయించుకొంటిని.

మఱునాఁడు సంధ్యాసమయంబున నేనమూల్యరుచిరాంబరములను ననర్ఘాలంకారములను ధరించి కమలాకిశోరుని బంగళా కేగితిని. ఆబంగళా యొక్క సుందరోద్యానమునకు మధ్య గలదు. బండినుండిదిగి నే నా మందిరములోనికిఁ బోసాగితిని. కాని, యపరిచిత గృహస్థుని యింటికి నొక్కమాఱుగ నన్నుఁబోలు యౌవనారంభయగు బాలిక చనుట యనుచితంబని నాకపుడు తోఁచెను. ఈ సాహసమును గాంచి నాప్రియుఁడు నాపయి రుష్టుఁడు కాఁడుకదా యనియు భీతిల్లితిని. నే నటులొనరించుట పాడికాదని నావివేకము నాకు బోధించెను. నేను మద్గృహంబునకు మగుడిపోఁదలంచితిని. కాని, నాపదంబులు వెనుకకు మరలుటకు

మహాయుగ నాబంగళా వెంటఁగొనఁబోగ వెనుక వైవసాగెను. తుదకు నావివేకమున కెవ్విధంబుననో బోధించి, నమ్మింపఁజేసి నేనా గృహ మందుఁ బ్రవేశించితిని.

వైదు, టేబిలు, స్నాన పటములు మొదలగు యాధునిక శృంగారోపకరణం బులతో నా గృహము నలంకరింపఁబడి యుండెను. అట్టి యపూర్వాలం కార సమృద్ధింబులు మందిరములు మునుపెన్నఁడును నేను జూచియుండ లేదు. ఐశ్వర్యవిభవంబులతో సుఖోపభోగ మొనరింపఁదగు పదార్థము లెవ్విగలవో ఆ యన్నియు మా యింటియందే కలవని నేను తలం చుచుండెడివాఁడను. కాని, యా మందిరాలంకారమును గాంచి నా యభి మానమంతయు సన్నగిల్లెను.—ఇట్టి మహా వైభవంబుతో నీనాగపురమం దు నివసించు సజ్జనుని నేఁ దెలియకుంటినిగదా యని, యబ్బురపాటు నొందసాగితిని. పుట్టిననాఁటఁగోలె నాగపురమందే నివసించుచుండిన వాఁడనగుట సాధారణముగ నచటి శ్రీమంతులెల్లరతోడను, విఖ్యాత పురుషులతోడను, నాకు గాఢపరిచయము గలదు. దాన నీ యపరిచి త సజ్జనుఁడెవరో యిటీవలనే నూతనముగ వచ్చియుండునని నేను సహజముగ నూహింపఁజాలితిని.

ఆమందిరము మిగుల శృంగారముగను, పరిశుభ్రముగ నున్నను దానియందు జనసంచార మింతమాత్రమును లేదు. మొదటి వరండా యందు నన్నెవరును గలిసికొనలేదు. అంత నొకపురుషుని కంఠనాదము నా వీనులఁబడెను. నేనా మందిరమునకు నడుగిడితిని. బాగుగ నలంక రింపఁబడిన యొక చావడియందొక పురుషుఁడు వాలుకుర్చీ నయిఁ బరుం డి వార్తాపత్రికను జదువుచుండెను; దాపున నొక సుందరీ మణి వినమ్రభావంబుతో నిలిచి యుండుటయుఁ గాంచితిని. బహుశః యామెయే యాసజ్జనుని ధర్మపత్ని యయి యుండవచ్చు. నన్నుఁ గాంచి నంతనే యామె నాకు స్వాగతమొసంగు తలంపుతోఁ గొంత ముందు

సకరు దెంచి, "దయచేయుఁడు. ఇటఁ గూర్చుండుఁడు. మీ రెవరినిగల సికొనఁ గోరుచుంటి" రని నన్నుఁ బ్రశ్నించెను.

నేనామె చూపిన కుర్చీపయిఁ గూర్చుండి వినయపూర్వకం బుగ నామెతో, "కమలాకిశోరత్రిపాఠీగారింటనుండిరా? నేను వారిని సందర్శింప నేతెంచితి" నని పలికితిని.

మేమిరువురము నిట్టివిధంబున సంభాషించుచుండ నాసజ్జనుఁడు కుర్చీనుండి లేచి, మా సమీపమునకే తెంచి నిలువఁబడెను. మఱియు నాతఁడు నమ్రతాఖేద ప్రయుక్తస్వరంబుతో, "మీకు వ్యర్థముగ శ్రమగలిగె. కమలాకిశోరుఁడు నేఁడే బొంబాయినగరమున కేగియుం డె" ననెను.

వాని పలుకులనాలించినంతనే నేనధిక నిరాశాచిత్తనైతిని. "ఎపుడు క్రమ్మఱవత్తు" రని నేను వానినిఁ బ్రశ్నించితిని.

"ఇంతలో మగిడిరాఁడు. అతఁడీ సాలున ఎం, ఏ. పరీక్షనొసంగవలసియున్నది. పరీక్షలు ముగియుదనుక నతఁడు బొంబాయినగరమందే నివసించియుండును. మీకు వానితో నెపుడు పరిచయము కలగె" నని నన్నాతఁ డడిగెను.

అంత నా సుందరయువతి మందిరములోని కేగి నాకొఱకొక గ్లాసు తేఁనీటినిఁ గొంత యల్పాహారమును గొనితెచ్చెను. ఆ పదార్థములన్నియు రజితపాత్రలయందుఁ గలవు. నేను తేఁనీటిని గ్రోలుచు, "యీనడుమనే వారితో నాకుస్వల్పపరిచయము కలిగినది. నేఁడే వారు బొంబాయి కేగుదురను సమాచారము నాకు దెలియదు. కానిచో నిన్నటిదినమునే వచ్చి వారిని సందర్శించి యుందు" నని పలికితిని.

సజ్జనుఁడు:— మేమీ నాగపురమునకు నూతన నివాసులము. అందుచే నూకు మీ పరిచయలాభము కలుగదయ్యె. దయయుంచి మీపరిచయము మాకుఁ గలిగించెద రేని, మేము కమలాకిశో

రునకు వ్రాయు లేఖయందు మీ యుల్లేఖనము నొనరింతు"
మనెను.

"నన్ను లవంగలత యని పిలుతురు. నేనిచటి రౌకవకీలు పద్మనాభుగారి తనూజాతను. నేనిపుడు మెట్రిక్ పరీక్షయందుఁ గడ తేరి యుంటిని. మీరు కమలాకిశోరు మహాశయునకు వ్రాయు లేఖయందు దయయుంచి నా వృత్తాంత మెద్దియు వ్రాయవలదు. నాకు వారితో నధిక పరిచయములేదు. అధిక పరిచయమును సంపాదించుకొను నభిలాషతోడనే నేనిపుడు వారిని సందర్శింప నేతెంచితిని. ఇఁక నాకు సెలవొసంగుఁడని" పలికి నేను కుర్చీనుండిలేచితిని. మఱియు నాదంపతుల కభివందనములర్పించి యుద్విగ్నచిత్తంబుతో నిలయాభిముఖినైతిని.

నాల్గవ ప్రకరణము.



నా ప్రణయాకాంక్షుఁడగు రమేశచంద్రుఁడు.

కమలాకిశోరుని సందర్శనము లభింపమి నాహృదయమందు దారుణనిరాశ జనించినది. ఆ నిరాశోద్రేకమువలన నాకుఁ గొంత సేపటివఱకు నేమియుఁ దోఁచదయ్యెను. నాకు నాజీవనము నిస్సారముగను నిరర్థకముగను దోపసాగెను. నేనా రేయి యంతయు శయ్యాపయిఁ బరుండి పక్కమార్చుకొనుటయందే కడపితిని. నిద్దురపట్టదాయెను.

నిరాశాసామ్రాజ్య మధిక దినములుదనుక నాహృదయసీమయందు స్థిరపడియుండలేదు. నా నిజమిత్రము (కాలము) సహవాసమువలన నాలుగైదు దినములలోనే యానిరాశా సామ్రాజ్యము విధ్వంసమయ్యెను. నా హృదయక్షేత్రమందు నూతనయాశాయంకరము మొలకలెత్తెను. తొలుత నాకత్యంత మలినముగను నీరసముగను దృష్టి

పడుచుండిన సృష్టిస్వరూపము నాకు మనోరంజకముగఁ బొడ కట్టసాగెను. ఆనాఁడు కమలాక్షికిశోరుని సందర్శనము లభించియుండిన, వానితో నా మనోగతవిషయములను వ్యక్తీకరింపఁజాలియుందునో లేదో, వ్యక్తీకరించియుండినను, నతఁడు తనమనస్స్వరూపం దెసంతోషపుం డయి కాని, లేక, మఱియేయితరకారణమున నైనబలికి కాని, నాప్రార్థన నమాన్యతఁ జేసియుండునేమో యెవరెఱుంగుదురు? వాని సందర్శ నలాభము కలుగకుండుటయే మేలయ్యెనని తలంచితిని. మరల నప్పుడే నామానసంబున నిటులఁ దలపోయసాగితిని.

ఆహా! నాహృదయమునందెట్టి యిచ్ఛాభిలాష జనించుచున్నది! “ఇచ్ఛాభరణిఁ గామ్యసాఫల్యత ప్రాపించుకొనుటకు ఏసంతోష ప్రపంచ మందు దుఃఖాశాంతులు నాయందు తెలియఁబడక స్థిరముగ నుండునో? ఎవ రొకటి తలంచిన దైవసంకల్పంబునఁ బెఱయగును. దాని ఫలితము మఱియొకరీతిఁ దేలును. అయ్యో! నాయలంకృతహృదయమునకట్టి స్థితియే కలుగదుకదా?” అని నేను భావించితిని.

ఆ బంగారుకలను గనిన నాటినుండి కమలాక్షికిశోరుని విషయమునఁ బెక్కుసంగతులను బ్రశ్నింపఁ గోరుచుంటిని. కాని, ననుబోలు యౌవనదశయందు బాలిక యపరిచిత పురుషునితో మాటలాడ లజ్జాసంకోచంబులను దెగనాడి యధికకాలము గడిపియుండు టనుచితముగ నాకుఁ బ్రతీతమయ్యెను. తత్కారణంబున నేను వాని విషయమున నెద్దియుఁ బ్రశ్నింపఁ జాలనైతిని. కమలాక్షికిశోరుని సంద ర్శనలాభము నాకుఁ గలుగకుండినను, వానియందలి యాశను విడువఁ జాలనైతిని. రెండుమూఁడు మాసములలోఁ గమలాక్షికిశోరుఁడు తప్పక బొంబాయినుండి మగుడివచ్చునను సంపూర్ణ విశ్వాసము నాకుఁగలదు. ఆకాలంబున నా తారుణ్యకలిక సంపూర్ణరూపంబున వికసించియుం డెను. నేనొక దేవకన్యక విధంబున నపూర్వలావణ్యశాలినిగఁ గన్ప

ట్టసాగితిని. నన్నుఁ గాంచినవారెల్లరు విమోహితులగుచుండిరి. సౌందర్య సంరక్షణ మొనరించు యలవాటు నాకుఁ జిఱుతప్రాయమునుండియు నలవడియేయున్నది. కాని, యిపుడది వ్యసనస్వరూపమును దాల్చినది. నేను డాంబికముగ నుండుటకును నా యందమును వృద్ధిపఱచుకొను యోజనయందున్న నహోరాత్రములు నిమగ్నచిత్తనయి యుండెడిదానను. ఇద్దియుఁగాక పరీక్షలు గడచియుండుటచేతను, లేఖనపఠనంబుల యావశ్యకత లేకుండుట వలనను, నేనా సమయంబున జింతారహితనై యుంటిని. అట్టి సావకాశము వలన విలాసలోలత— నీచప్రవృత్తులు— దుష్టవాసనలు రేయిం బవళ్లినుమడించుచు వృద్ధి నొందసాగెను. వివాహబంధనమునఁ జిక్కుకొని స్వాతంత్ర్యమును గోల్పోవకుండు యాలోచన నా మనస్సునందుఁ బలుమాఱు లుదయించుచుండెడిది. కాని, యీ స్వాతంత్ర్యాభిలాష వ్యర్థాభిమానము. నిజముగ నా సౌందర్య యౌవనావస్థలను వ్యర్థముగఁ బోనిచ్చుటకు నా మానసం బిచ్ఛగించునదికాదు. మా బ్రహ్మధర్మ సమాజమందలి కొందఱు యువతులు వివాహములను గావించుకొని యుండలేదు. వారలెచ్చోటఁ గాంచినను, తమ విశుద్ధాచరణ పవిత్రవ్యవహారముల ప్రాగల్భ్యములను బలుకుచుండెడివారు. కాని, వారి వాస్తవికరహస్యంబులు నే నెఱుంగనివికావు. వారలనుబోలు పతితనారీగణము నాగపురమంతయు గవేషించి చూచిన మిక్కిలి స్వల్పముగ లభింపఁగలదు. నేను వివాహమాడఁదలంచుట కిట్టిదియు నొక కారణము.

నా ధర్మబాంధవుల హాస్యపరిహాసములయందు లక్ష్యమిడక బ్రాచీనపద్ధతిని వివాహ మొనరించుకొనుట కప్పుడప్పుడుఁ దలపోయుచుండెడిదానను. కాని, యుచ్ఛృంఖల మనోవృత్తి యటులొనరించుట కనుమతింపదయ్యెను. ప్రాచీనాచారానుసారము వివాహముగావించుకొనుటవలన నిరంతరముం బతియధీనమునఁ బడియుండవలయునని నేను

బాగుగ నెఱింగియుంటిని.

నేనా సమయంబునఁ బరిణయంబాడ నతికుతూహలాయత్త చిత్తునై యుంటిని. వివాహమును గావించుకొనుటవలన నెట్టిసుఖము సంభవింపఁగలదో, యెట్టియానందము చేకూరఁగలదో నేను తెలిసికొనవలసియున్నది. తత్కారణంబునఁ గమలాకిశోరునికై నే నున్మత్తప్రాయునైతిని. నాకట్టియాశ బలమై - కామాంధనై - తుదకేయయోగ్యుని ప్రేమపాశమందైన జిక్కనగదాయనియు నేను భీతిల్లితిని.

నాతలంపు తప్పిదమైనదికాదు. నేను వివాహమొనరించుకొనను న్యుత్తరాలనగుట నెఱింగి మాసమాజ యువకులహృదయక్షేత్రమం దశాంతీసరివంతి ప్రవహింపఁ దొడంగెను. నన్నుఁ బడయు నభిలాషతో వారలు భిన్నభిన్నోపాయంబుల నన్ను బుజ్జగింపసాగిరి. ఒక ధనాఢ్యుని పుత్రుఁడు కేవలము నాయందలి యప్రతిహత లాలసతో బ్రహ్మధర్మ సామాజికుఁడయ్యెను. ఆయువకుని లాలనోపవాక్యములు నాహృదయమం దించుక పరిణామమును గలిగించియేయున్నవి. కాని,కమలాకిశోరుని మోహనస్వరూపము నా హృత్ఫలకంబునఁ జిహ్నితమయి యుండుటచేఁ బ్రతియువకునియం దెద్దియో యొక యవగుణమును వెదకి కనుగొనుచునే యుంటిని. తత్కారణంబున వారందఱియెడ నాకుఁ దిరస్కారభావ ముదయించుచుండెడిది. ఆ యువకులలో రమేశచంద్రదత్తను నాతఁ డొకఁడు. ఆతఁ డాగర్భశ్రీమంతుఁడు. బి. ఏ. పరీక్షయం దుత్తీర్ణుఁడయి యుండెను. అప్పటికి రెండుమూఁడు మాసములకుఁ బూర్వమే వానితండ్రి మృతినొందియుండెను. రమేశచంద్రుఁడు చిన్ననాఁటి నుండియు విలాసప్రియుఁడు. తండ్రిమరణమువలన నాతఁడు పూర్ణస్వాతంత్ర్యమును బడసి సంపూర్ణనాయకుఁ డయ్యెను. నవీనోద్ధారణ సులోచనములు వాని సంస్కారణాంధ నేత్రములవయి సధిష్టించియుండెను. వాని నాయకత్వమందుఁ జేతఁజేయికలిపి గాలిసికారున కరుదే

రు నాయిశామణిమాత్రము వానికపుడు లభింపవలసియున్నది.

తత్తరుణంబున నాయుతులనీయ రూపప్రశంస నాలించి రమేశ చంద్రుఁడు నన్ను వివాహమాడ నతికుతూహల చిత్తుఁడయ్యెను. లవంగలతనుదక్క నితరబాలికను వివాహమాడనని యాతఁడుచలమూని యుండెను. మఱియు నన్ను వివాహమాడు తలంపుతోడనే విశ్వధర్మ సామాజికుఁడయ్యెను. అతఁడు మిక్కిలి కలుపుఁగోలుతనము గలవాఁడు మూఁడునాల్గుదినములలో సామాజికులంతటితోడ నాతఁడధిక స్నేహము నుసంపాదించెను. విశేషించి నాతండ్రిగారితో వానికధిక మైత్రిగలదు. వాని రాకపోకలు మాయింట నధికమయ్యెను. కొన్ని దినంబులదనుక నాతఁడు నాతో సాధారణ సంభాషణమును గావించుచుండెను. క్రమ క్రమముగ నాతఁడు తన హృద్ఘటమందలి గరళోద్గారములను నాకర్ణ పుటంబుల నింపసాగెను. నే నొకనాఁడు నాగదియందొక కుర్చీలోఁ గూర్చుండి హార్మోనియమును వాయించుచుంటిని. అపు డతఁడధిక విలాసముగ నాసమీపమున కరుదెంచెను. నేను వానిని గనినంత నే యొకకుర్చీవైపునకు సన్నఁజేసి "దయచేయుఁడు. రమేశబాబూ!" యని పలికితిని.

అతఁడు మందస్మితాననుండై యాకుర్చీపయిఁ గూర్చుండి, "నేను కచ్చేరి చావడియందు మీతండ్రిగారితో నొక యావశ్యకవిష యమునుగూర్చి ముచ్చటించుచుంటిని. అంత నీహార్మోనియముయొక్క మధురనినదము నాహృదయమును జలింపఁజేసినది. ఇఁక నేనచట నిలువనోపక నిట కరుదెంచితిని. మన్నించెదవుగాక! నీవు హార్మోనియము నొప్పుగ వాయించెదవు. ఈ మనోహరవాద్యమునకుఁ దోడుగ నీమధురకంఠంబుతో నేగీతమేనియు బాడిన నేను కృతార్థుఁడనయ్యెదను. హార్మోనియము స్వరములంటెలి మధురత నీ కంఠమాధుర్యముకంటె నధిక శ్రావ్యవంతముగ నెవ్వరును నిరూపింపఁజాలరు" ర నెను.

నిజప్రశంస నాలించిన నెవరి కుల్లాసము జనింపకుండును? రమేశ చంద్రునియిచ్ఛకముల నాలించి నేనధికప్రమోదభరితమానసనైతిని. నాకహంభావముదయించినది. నేను మిగులవినయపూర్వకంబుగ వానితో, "కాదు. రమేశబాబూ! మీరు నన్ను వ్యర్థముగ బొగడుచున్నారు. నే నీకళయం దంతటి ప్రావీణ్యురాలనుగా" ననిబలుకులు పలికితిని.

రమేశ:—నీ వాత్మప్రశంస నేల చేసికొనెదు! నీ వినమ్రస్వభావము నీ సుగుణజాలంబుల కధికశోభను గూర్చుచున్నది. ప్రియ లవంగ! నేను నిన్ను వ్యర్థముగఁ బ్రశంసించుటలేదు. నీ వెప్పుడు సమాజమందిరంబున మధురకంఠస్వరంబుతో నాలాపయుక్తంబుగ మంగళాచరణము బాడుచుందువో యాసమయంబున నా హృదయ తంత్రులు మ్రోగుచుండును. నేను మంత్రరుద్ధ భుజంగముభంగి నీముఖకమలము వైపునకు నిరీక్షించుచుఁ గూర్చుండియుండును. ఇంతయేల! నేనప్పుడు నిజముగ నింద్రసభయందుఁ గూర్చుండి యుండలేదుకదా యని శంకించుచుందు" ననెను.

రమేశునికై సర్వోపమానము మిక్కిలి శ్రేయముగ నాకుఁ దోఁచెను. మా సమాజమును నింద్రసభతో నుపమించుట నాలించి నాకధిక క్రోధ ముత్పత్తిల్లెను. కాని, నాప్రశంసయం దాయుపమానము వెడలుటఁగాంచి నాకంతగ బాధకలుగ లేదు. నాకుఁ గొంత కౌతూహలమే కలిగినది.

నేను:—చాలింపుఁడు! బాబూ మహాశయా! అధికమయ్యెను. సమాజమందలి కొందఱు బాలికలు నాకంటె నధిక శ్రావ్యవంతముగఁ బాడఁగలరు"

రమేశ:—నీవు నీ హీనతను బ్రకటించుకొనుట కేల వ్యర్థప్రయత్నములను జేయుచుంటివి? నినుఁబోలు సుత్కృష్టగాయికా శిఖా

మణి మన సమాజమందే కాదు, ఈ నాగపురపట్టణమంతయు వెదకిచూచినను లభించుట యరిది. కాని, నీవు నిష్కారణాంతర మొనరించి నన్ను నిరాశాచిత్తునిగ నొనరింపవలదు. నీ మనోమోహనగీతము నాలింప నిటకేతెంచితిని.

ఈమాటలు రమేశబాబు పలుకులను ద్రోసివేయజాలనైతిని. హార్మోనియము స్వరముతో నా కంఠస్వరమును మేళవించి పాడ నారంభించితిని.

నేను పాడుచుండినగీతము పరిసమాప్తినొందువరకు రమేశబాబు చిత్తరువుభంగి కూర్చుండియుండెను. గీతము తుదిఁగొనినపిదప నాతఁడు—"ఇట్టి యపూర్వసంగీతధ్వని నా వీనులఁబడుట నా మహద్భాగ్యముగఁ దలంచుచుంటిని. అప్సరసలయందు రంభ విలక్షణసౌందర్య సంపన్నురాలనియు నూర్వసి యద్వితీయ గాయకపటురాలనియుఁ బ్రజలు పలుకుచుందురు. నీ వాద్యగానవిభూషితవయః గౌరవమున వారికంటెఁ గొంత మిన్నవని పలుకక తీరదు" అనెను.

రమేశబాబీమాటలు నాప్రశంస నతిశయోక్తిగఁ బలుకుట నాలించి నేను సహించుకొనలేకపోయితిని. ఇద్దియుఁగాక నన్నాతఁ డప్సరాంగనలతోఁ దులచేసియుండెను. నాకది మిగుల జెడుగఁ దోఁచెను. నేను కోపసూచకస్వరంబుతో:—

"రమేశబాబూ! ఒక కులబాలిక నప్సరాంగనలతో సరిపోల్చుట మీబుద్ధిజాడ్యము వెల్లడించుకొనుటయే యగు. బహుశః మీరా వారల యాచరణశీలాది విషయములం దనభిజ్ఞులయి యుందురు" రని పలికితిని.

రమేశబాబు కొంతసేపటివఱకుఁ బశ్చాత్తాపసంతప్త హృదయుఁడగుచు "నావలన గొప్పప్రమాదమే తొడరినది. మన్నింపవలెఁ గాక" యని పలుకుచుఁ దన కుర్చీపయినుండిలేచి నాసమీపమునందుండిన

నొక కొంచెపయిఁ గూర్చుండెను. పరపురుషులతోఁ గలసి కూర్చుండు టలవాటుపడియున్న నాకు వాని యీకార్యమనుచితముగఁ దోఁచ లేదు.

నేను:—రమేశబాబూ! మీరటులఁ బలుకవలదు. మన్నించుటకు మీ రెట్టి యనుచితకార్యమును గావించియుండలేదు. నేను కేవలము మీప్రమాదమును సూచించుటకుఁ బ్రయత్నించితి" నని పలికితిని.

రమేశ:—నిక్కువము. కులబాలికలెంత సుందరస్వరూపులయినను గాకుండినను వారి నప్సరాంగనలతో సరిపోల్చుట యయోగ్యము. అధర్మము. నీవు నాప్రమాదమును సూచించి నన్ను సావధానపఱచితివి. తదర్థమయి నీకనేక ధన్యవాదములు. పోనిమ్ము! గతవిషయములకయి చింతయేల? భవ్యవిషయములను స్మృతికిఁ దెమ్ము. నాయందు దయాన్వితహృదయవై నన్ను నీ దాసునిగ స్వీకరింపుము. నేనెన్నియో మాఱు లీవిషయమునుగూర్చి నిన్నుఁ బ్రార్థించియుంటిని. బ్రతిమాలితిని. కాని, నీ వెన్నఁడు స్పష్టరూపంబునఁ బ్రత్యుత్తరంబొసంగియుండలేదు.

ఇవ్విధంబునఁ బలుకుచు రమేశబా బొక దీనుని విధంబున నా మోమువంక వీక్షింపఁదొడంగెను. అతఁ డొక్కమాఱుగఁ దన ప్రయోజనమునకు వచ్చుటఁగాంచి నాకుఁ గొంచెము నగవుపుట్టెను. నేను వెంటనే గంభీరవృత్తి నవలంబించితిని. రమేశబాబు ప్రసంగధోరణి నాకు మిక్కిలి చెడుగాఁదోఁచెను. ఆతఁడీ విషయంబునఁ బెక్కుమాఱు లనునయ ప్రార్థనను జేసియుండెను. నాతండ్రిగారినిఁ బ్రార్థించి వారి వలన నాకుఁ జెప్పించియుండెను. కాని, నా మనోభిలాష వేఱొండు స్థానంబునఁ దవిలియుండుటచే వానిప్రార్థన నమాన్యతఁజేయుట కంటెఁ దదితరమార్గ మెద్దియు నాకుఁ గోచరింపదయ్యెను. నా మనో

భిప్రాయమును వానికి స్పష్టరూపంబున జెప్పివేయుట కప్పుడప్పుడు తలంచుచుండెడిదానను. కాని, సంకోచశీలకారణంబుల నామాట నోట వెడలిరాదయ్యెను. నేనా విషయమైన మౌనము దాల్చుచుండెడిదానను. నా విలాసలోలదృష్టిం బరికించిన రమేశబాబన్నివిధంబుల నాకుం బతియగుటకుం దగినవాఁడు. అతఁడు సామాన్యరూపవంతుఁడు— సుశిక్షితుఁడు— ధనాఢ్యుఁడు— విలాసప్రియుఁడు. అతఁడు నాకొఱకే నూతనవిధంబగు గుఱ్ఱపుబగ్గీ నొకదానిని కొని యుండెను. మే మిరువురము నాయుండినప్పుడే తఱచుగా వాహ్యాళి కేగుచుండెడివారము. ఒకప్పుడు నేనును మఱియొకతఱి నాతఁడును బండి నడుపుచుండెడివారము. నేనొకచేతం గళ్లెమును మఱియొక చేత హంటరును బట్టుకొని యశ్వపరిచాలన మొనరించుతఱి నా నిపుణతనుగాంచి ప్రజలు మిక్కిలి యబ్బురపడుచుండెడివారు. నేఁడును రమేశబాబండిపయినే మాగృహమున కరుదెంచియుండెను. వానిపలుకులకు నే నెద్దియుఁ బ్రత్యుత్తరం బిడక చింతాభావంబుతో నిస్తబ్ధనై కూర్చుండియుంటిని. అంత నాతఁడు నాతో, “ఆశ్చర్యము! నీవొక వినయశీలవు— విదుషీమణివయ్యు లజ్జచే బాలఁదోలెం జాల వైతివి. నీ మనోగత విషయంబులను వ్యక్తీకరించుటకేల సంకోచింప వలయు” ననెను.

నేను వినయశీలనగుదునో కానో యిత్యాది యీశ్వరునకే యెఱుక. రమేశుఁడాసమయంబున నన్ను వినయలజ్జాశీలవని పలుకుటచే నాకు మిక్కిలి సంతసమొదవెను. నేను వానికి స్పష్టరూపంబునం బ్రత్యుత్తరం బొసంగుదునా మానుదునా యని యోజింపసాగితిని. అంత నతఁడు నాతో—నడువుము! మనము బగ్గీపయి గాలిసికారున కేగివత్తము. దాన నీమనస్సునకుఁగొంత ప్రసన్నత చేకూరఁగలదు. ఆలోచనయందు నీకధికసఫలతయుఁ గలుగఁగలదనెను.

బండిపయిఁ గూర్చుండి నాయశ్వపరిచాలనా నిపుణతఁ బ్రజలకుఁ బ్రదర్శించు లోభత్వము నాకధికముగఁ గలదు. నేను ప్రసన్నపూర్వకంబుగ “నడువుఁడు. నేను సంసిద్ధురాలనై యుంటి”నని పలికితిని.

నే నవ్విధంబునఁ బలుకుచుండఁగనే రమేశబాబు నాబూటులను దీసికొనివచ్చి తనచేతులతో నాపాదములకుఁ దొడుగ నారంభించెను. నేనెంతవారించినను నాపలుకులొక్కటియుఁ జెవిఁ బెట్టఁడయ్యెను. బూటులను దొడిగి నాకరమును బట్టుకొని వెలుపలకు వెంటఁదోడ్కొనిపోయెను. మేమిరువురము వాని బండిపయినెక్కి వాహ్యాళికి బయలుదేరితిమి. రమేశబాబు పట్టణమునకు కొలఁదిదూరముననున్న తన పొలమునందొక శృంగారవనమును నిర్మించియుండెను. మేమా సుందరోద్యానము లోనికేగి కూర్చుండినపిదప నాతఁడు నాతో, “నీవు సంతోషదాయకంబగు నీప్రియవేల యొసంగుచున్నావు. నన్నయోగ్యునిగఁ దలంచుచుంటివా?” అనెను.

నేను గొంతసేపటివఱకు మౌనము భజియించి, పిదప గంభీరభావంబుతో నిట్లంటిని:—

“రమేశబాబూ! ఒండొక కారణంబున నేనిపుడు వివాహమాడఁదలంచి యుండలేదు. వివాహము గావించుకొనఁదలంచినను, గొన్నిసంవత్సరములు గతించినపిదప...—.................”

రమేశబాబు విస్మితాంతరంగుఁడయి—“కొన్నిసంవత్సరములు గడచిన మీఁదటనా? దానివలని ప్రయోజనంబేమి?” అని నన్ను ప్రశ్నించెను. నేను దృఢస్వరంబుతో,—దాని ప్రయోజనమును వచియింపవలెనా? అటులయిన నాలింపుఁడు. నేను డాక్టరీ నేర్చుకొనఁ నతికుతూహల చిత్తనై యుంటిని. ఎల్. ఎమ్. అండు ఎస్, పరీక్షయందు త్తీర్ణనైన పిదప వివాహము గావించుకొనియెదను. రమేశబాబు—విస్మితహాస్యం

బొసరించి—ఇత్యాదియేగదా నీయభిమతంబు. నన్ను వివాహమాడిన పిదప నీయభిలాష కెట్టియాటంకమును గలుగఁజాలదు. వర్తమాన కాలంబున నెందఱో వివాహిత స్త్రీలు స్వచ్ఛందపూర్వకంబుగ మెడికల్ కాలేజీయందుఁ జదువుచున్నారు. నీవును వారివలెనే చదువఁదగు. నీకావశ్యకమని తోఁచునెడ నేనును నీతోపాటు కాలేజీయందుఁ బ్రవేశింతు" ననెను.

రమేశబాబు నందలి స్వార్థపరత్వమునుగాంచి, నామానసంబున వానిపయి నధిక తిరస్కారభావ ముదయించెను. నేను వానిపలుకు లకుఁ బ్రత్యుత్తరంబిడక మౌనము దాల్చియుంటఁగాంచి, వానికధిక ఖిన్నత్వముజనించెను. పిదప నతఁడు,"నీవు నన్నాశాసరాశావలయముల పయిఁ గూర్చుండఁబెట్టి వ్యర్థముగ నేల త్రిప్పుచుంటివి? స్పష్టరూపం బున నీయభిప్రాయము వెల్లడించుట మిగుల నుత్తమ"మనెను.

నేను కొంచెము తిరస్కార సూచకస్వరంబుతో, "నేను మీ కెపుడాశను గల్పించితిని? ఇంతదనుక నా వివాహవిషయంబున నెవ్వ రితోడ నొకయక్షరమయినఁ బలికి యెఱుంగ. మీయంతట మీరే నన్నీవిషయమునఁ బలుమాఱులు ప్రశ్నించుచువచ్చిరి. నేనేమి వచి యింపఁగలను? మీరు నా యభిప్రాయము స్పష్టరూపంబున వినఁగోరు చుండిన నిపుడాలింపుఁడు. నేనుమిమ్ము వివాహమాడఁ దలంచియుండ లేదు. విశేషించి నేను పెండ్లియే చేసికొన"నంటిని.

రమేశబాబొక్కమాఱుగ నిస్పృహాచిత్తుఁడయి కొంతసేపటి వఱకట్టె కూలఁబడియుండెను. తదనంతర మాతఁడొక నిట్టూర్పుఁబుచ్చి—"నన్ను పూర్తిగ నిరాశాచిత్తునిగ నొనరించితివి. మంచిది. నడువుము. గృహమునకు మగుడిపోవుద"మనెను.

నే నేమియుఁ బ్రత్యుత్తరంబిడకయే యచటినుండిలేచి బండి పయినెక్కి వెనుకభాగంబునఁ గూర్చుంటిని. రమేశబాబు ముందు

వైపున గూర్చుండి బండి నడపసాగెను. కొంతసేపటికి నన్ను నా గృహమునకుఁ జేర్చెను. మఱియు నన్ను నాగదివఱకు సాగనంపుటకు నా వెంట గృహములోనికరుదెంచెను. నేను నాగదియందొక కౌచ్ పయి విశ్రాంతిఁ గైకొన గూర్చుంటిని. రమేశబాబచట చాలసేపటివఱకు నట్టేనిలచియుండెను. వానిని గూర్చుండుఁడని పలుకక మిన్నకుండుట యసభ్యతయని నే నెఱింగియుండియు ముగ్ధావస్థను వహించితిని. తదుపరి రమేశబాబు నాదెసఁ దీక్ష్ణదృష్టిఁ బరికించుచు, "మంచిది. నేనిఁక నీసమీపమునకు రాకుండనులెమ్ము" అనెను.

రమేశుని పలుకులు నాకు నగవుపుట్టించెను.

నేను—కాదు కాదు. తప్పక విచ్చేయుచుండురుగాక! దానఁ జెఱుపేమి కలుగు? వివాహచర్చనుమాత్రము గట్టి యుంచవలెను.

రమేశబాబు క్రోధపూరితస్వరంబుతో.— అగుచో, నీజీవితమంతయుఁ గౌమార్యావస్థయందే వ్యతీతమొనరింతువని తలంచెద" ననెను.

రమేశుని యీవచనమును నేను సహింపఁజాలనైతిని.

నేను—మీరిట్టివిధంబున నసభ్యతాపూర్వకంబుగఁ బ్రసంగించుచుండిన నిప్పుడే యిచటినుండి వెడలిపొండు. మఱియు దయయుంచి మీ శ్యామముఖమును నాకెన్నఁడును జూపకుఁ" డని పలికితిని.

రమేశబాబు మాఱుపలుకక ఘుట్టుఘుట్టని బూటులు చప్పుడగునటుల నడచుచు నచటినుండి వెడలిపోయెను.

ఐదవ ప్రకరణము.



అధోపతనము.

రమేశబాబు వెడలినపిదప నేను గతవిషయమునుగూర్చి యోజింపఁ దొడంగితిని. నాకుఁ గమలాకిశోరునియందధికాసక్తి గలదు. వాని సందర్శనలాభము గలుగకుండినను; వానిని గలసికొనినపిదప నన్నాతఁడు వివాహమాడుననియు, నామనోవాంఛితంబీడేర్చుననియు నాసంపూర్ణవిశ్వాసము. నేనట్టివిశ్వాసముపయి నాధారపడియే, రమేశచంద్రుని ప్రార్థనను బెడచెవిఁబెట్టితిని. అతఁడు విముఖుఁడయి—విషణ్ణవదనంబుతో వెడలినపిదప గతవిషయంబులందు నాదోషమే యధికముగఁ గలదని నే నెఱింగితిని. నేనివ్విధంబున యోజింపసాగితిని:—

"నా యభాగ్యవశంబున గమలాకిశోరుఁడు నన్నుఁ జేఁబట్టకుండిన నీ తెప్పను దాటించువారెవరు? ఒక్క రమేశుఁడే! అట్టివాని నప్రసన్నచిత్తునిగ నొనరించి యుంటిని. నన్ను వివాహమాడ నభిలాష నేయే శ్రీమంతయువకులు గలరో వారిలోఁ గమలాకిశోరునితరువాత రమేశచంద్రుఁడే నాకుఁ దగినవరుఁడు. తత్కారణంబున, నేనాతని నప్రసన్నునిగ నొనరించుట యకార్యమేయనియుఁ బొరపడితి ననియుఁ జింతించితిని. ఆ విచారమువలన నాకారేయి బాగుగ నిద్రపట్టదయ్యెను. ఎప్పుడేని కన్నులు మూఁతపడినను దుస్స్వప్నములే పొడకట్టసాగెను. నిద్రాభంగము గలుగుచుండెను. ఇట్టివిధంబున నేనారేయి యంతయుఁ గడపితిని. ప్రభాతంబయ్యెను. నిత్యనియమానుసరణి నాఁటి సాయంకాలము రమేశబాబు మా గృహమున కరుదెంచునని తలంచితిని. కాని, యాతఁ డరుదేరలేదు. నాపలుకులవలన వాని మానసము బాగుగ నొచ్చియుండెనని నేను నిశ్చయించుకొంటిని.

అతఁడు మాగృహమున కరుదేరకుండుటచే నాతండ్రిగారికేమియుఁ దోఁచకుండెను. రమేశచంద్రుఁడేల యరుదెంచుటలేదని నాతండ్రిగారు నన్నుఁ బలుమాఱులు ప్రశ్నించుచువచ్చిరి. కాని, నేను నిజకారణమును గప్పిపుచ్చి యెవ్వియోసాకులను బలికితిని. తుదకానసమాచారమంతయు నాతండ్రిగారికవగతము గాకఁబోలేదు. ఏడెనిమిది దినంబులు గతించినపిదప నెచటనో వారిరువురకు సమావేశమయ్యెను. రమేశబాబాసమయంబున నుదంతమంతయుఁ బూసఁగుచ్చినటుల నాతండ్రిగారితోఁ జెప్పివైచెను. ఆ వృత్తాంతము నాలించి నా జనకుఁడు మిగుల వ్యథితుఁడయ్యెను. రమేశచంద్రుఁడే నాకుఁదగినవరుఁడని నా తండ్రిగారి మనోనిశ్చయము. ఆనాఁడు సాయంకాల మింటికరుదెంచిన పిదప నన్ను గచ్చేరీ చావడిలోనికిఁ బిలిచిరి. నేను వారిసమీపమున కేగినతోడనే కోపపూరితస్వరంబుతో, "లవంగ! మంచిది. అటులయిన నీ వివాహవిషయమున నేమి నిశ్చయించుకొంటి"వని నన్ను బ్రశ్నించిరి.

నాతండ్రిగారి ముఖచర్యయుఁ బ్రశ్నాశైలియుఁగాంచి, రమేశుఁడు నాపై నెవ్వియో నేపములను బలికియుండెనని నేను సహజముగ గ్రహింపఁగలిగితిని. కొంతసేపటివఱకు మౌనము భజించుచుఁ దుదకు నిట్లంటిని :—

"నేనేమి నిశ్చయించుకొందును? నాకళ్యాణభారమంతయు మీపైనుండ నాకావిషయంబునఁ జింతయేల?"

నాతండ్రి:—అగుచో, రమేశుని ప్రార్థనమేల తిరస్కరించితివి?

నేను:—మీయనుమతిఁ బడయకయే నేను వానికెటుల వచన మీయఁజాలుదు?

నాతండ్రి:—ఆశ్చర్యము! శిక్షాసంపద గలిగియున్న నీకు లేశమైనను స్వాతంత్ర్యము గలుగదయ్యె. నీవెపుడు నీకాళ్ళపయి నిలువఁ

జాలుదువో నేనెఱుంగ. సాధారణముగ బాలికలందఱుఁ దమ వివాహసంబంధములగుఁ బ్రశ్నములను దీర్చుటయందు స్వావలంబన మొనరింతురు. తమ కనుగుణ్యులగు పతులను వారలే నిశ్చయించుకొనవలయును.

నాతండ్రిగారొక నేర్పరియగు వకీలు. కాని పూర్వోక్తమంతయును బ్రకటించు తఱి వారు తమ ప్రమాదమును గుర్తింపఁ జాలరైరి. తండ్రిగారి నోట మదీయ మతానుకూలంబులగు వచనంబులు వెడలిన తోడనే:—

నేను:—నాయనగారు! ఇయ్యదియే మీహితోపదేశంబగునెడ, రమేశ చంద్రుని పరిణయంబాడ నాకావంతయుఁ గోరిక లేదు.

నాతండ్రి:—ఎందువలన?

నేను:—నాకు వానిపై ననురాగము లేదు. ఇంతియగాక, నాకీ సమయంబున వివాహేచ్ఛయుఁ గలుగదు. డాక్టరీపరీక్ష ప్యాసుజేసినగాని నేను వివాహము జేసికొనను.

నాతండ్రి ఖేదసూచకస్వరంబుతో, "లవంగ! నాహితవచనంబుల నాలింపుము. మన సామాజికులలో నీపాణిగ్రహణ మొనరించుటకుఁ దగిన వరుఁడు రమేశుఁ డొక్కఁడే. అతడు సుశిక్షితుఁడు—ఆగర్భశ్రీమంతుఁడు—మఱియు నీపయి వాని కధికానురాగము గలదు. నీవిపుడు వాని ప్రార్థనను దృణీకరించిన నాతఁ డేయితర బాలికనో వివాహమాడును. ఇపుడింకను జెడినదేమియు లేదు. నీవు వానిని వివాహమాడ సమ్మతింతువేని, వానిఁ బ్రసన్నచిత్తునిగ నొనరించి నీయంతికమున నుపస్థితునిగ నొనరింపఁ జాలుదును" అనెను.

నేను తిరస్కారపూర్వకంబుగ—సీ:-నేను వానిని వివాహమాడను. స్త్రీలు స్వాతంత్ర్యులని మీరు పలుకుచుందురు. నన్ను నా మతానుసారముగ నడువనిండు. నా సుఖదుఃఖముల చింత

మనయిరువురియందును గలదు.

నాతండ్రి—అవివాహితదశయందే నీ జీవితమును వ్యతీతమొనరింపఁ దలంచుచుంటివి కాఁబోలు.

నేను—కాదు. నేను వివాహమును గావించుకొనియెదను. కాని, నా యభీష్టానుసారముగ సన్నియుఁ దీరినపిదప.

నాతండ్రి—అగుచో, నీమానసంబున నెద్దియో యొకటి నిశ్చయించుకొని యుండవలెను.

నేను—ఔను. నేనా నవదీక్షాయువకుఁడగు కమలాకిశోరుని వివాహమాడఁ గోరుచుంటిని. నేనావిషయమున వానియభిప్రాయము నెఱుంగుదనుక మీరు రమేశబాబునకు స్పష్టరూపంబునఁ బ్రత్యుత్తరం బెద్దియు నొసంగకుఁడు.

నాతండ్రిగారు కొంతసేపటివఱకు మిన్నకుండి, "ఏమంటివి? కమలాకిశోరుఁ డెవరు? ఆతఁడా? ఆ నవదీక్షాయువకుఁడా? ఆతఁడు మిగుల ధూర్తుఁడు, విశ్వాసనీయంబగురీతిని వాని యుదంతము నాకుఁ దెల్లమయ్యెను. అతఁడొకప్రౌఢ వేదాంతి. మన సమాజరహస్యంబుల నెఱుంగుటకే యాతఁడు బ్రహ్మధర్మ సామాజికుఁడయ్యెను. మన సమాజమువలన బ్రకటింపఁ బడుచుండిన గ్రంథములను వెలకుఁగొని వానిని విమర్శించి చిత్రగుప్తుఁడను గల్పితనామముతో. "సద్ధర్మప్రకాశిని"యను మాసపత్రికయందు బ్రహ్మధర్మ సిద్ధాంతములను ఖండించుచున్నాఁడు. మేము వాని సమాలోచనాత్మకంబగు లేఖలను బూర్వపక్షము సేయఁ బ్రయత్నించియు, విఫలమనోరథుల మగుచుంటిమి. వేయేల? మన సిద్ధాంతముల మండనమునకై ప్రమాణయుక్తముగ నొక వాక్యమయినను వ్రాయఁజాల మైతిమి. అతఁడు రామతీర్థస్వాములవారి మతానుయాయి. అతఁడు నిన్నెటుల వివాహమాడఁగలఁడు?" అనెను.

నేనధిక విస్మితనైతిని. కొంత సేపటివఱకుఁ దత్సంబంధములగు విషయములను జక్కఁగ యోజించి తదనంతరము నాతండ్రిగారితో, "నాయనగారు! అటులయిన నేను వానిపయి నింకను నధికపూజ్యబుద్ధి నునిచెదను. వానిని వివాహమాడుటకా వశ్యకంబగునెడ నేనునవాతన ధర్మావలంబినియు నయ్యెద"నని పలికితిని.

నాతండ్రిగారు బూటుకాలితో నేలపయిఁదన్ని యత్యంతకోప పూరితస్వరంబుతో:- కులకలంకినీ! నీవటులొనరించిన ప్రజలకు నా మో మెటులఁ జూపఁగలను. పొమ్ము. పాపాత్మురాలా! నా యెదుటనుండి తొలఁగిపొమ్ము" అనెను.

నా కనివార్యమగు క్రోధముత్పత్తిల్లెను. నేను వెంటనే నాగది లోనికిఁబోయి కూర్చుంటిని. కొంత సేపటికి నాకోపము క్రమముగ నుపశమి ల్లెను. అప్పుడు నాతండ్రిగారి వచనంబులను బర్యాలోచింప సాగితిని. తండ్రిగారి నవ్రిసన్నునిగ నొనరించుట యకార్యము. అధర్మము. అను చితము. నాతండ్రిగారు నాపయి వ్యర్థముగ గుపితులయినను, నేను వారిపయిఁ గోపించుట యధర్మము. తదర్థమయి నాకపు డనుతాపము గలిగెను. నేను వారిని క్షమాపణను వేఁడుటకయి నా మానసంబున నిశ్చ యించుకొంటిని. నేను లేచి నాతండ్రిగారి గదిసమీపమున కేగితిని. ఆగదితలుపు కొంచె మోరగిల్లవై చియుండెను. నే నచటనే నిలువఁబడి తిని. నాతండ్రిగా రాగదియం దేమి చేయుచుండిరో యని తలుపు మఱుఁగుననుండి చూడఁ దొడంగితిని. అచటి జుగుప్సావిశేషము ను గాంచినంతనే నాదేహవల్లి కంపించినది. నాశరీరము దెల్లెడల రో మాంకురములు జనించినవి. నేను నాగదిలోనికి మఱలిపోఁదలంచితిని. కాని, యటుల గావింపఁ జాలనైతిని. నాతండ్రిగా రాసమయంబున నుడుపులన్నియు విడిచియుండెను. కేవల మొక పంచియు మాత్రము వాను ధరించి మేజాబల్ల సమీపమున నొకకుర్చీపయిఁ గూర్చుండియుండిరి.

ఆబల్లపై నొక సీసాయును సుందరంబగు నొక కాచపాత్రియుఁ గలవు. నాతండ్రిగారాసీసాను వంచి, కొంత తరళపదార్థ మాపాత్రిలోనికి వెలువరించి క్రోలుచుండిరి. రెండుమూఁడుమాఱు లటులఁగ్రోలిన పిదప వారిదేహము కంపింపఁదొడంగెను. పాత్రి నాబల్లపయి నునిచి తన ఫాలతలమందలి శ్రమబిందువులను గరవస్త్రంబున నొత్తుకొనుచు, "నిజముగ లవంగలత నాముఖముపయిఁ గారికము గప్పకమాన" దని తనలోఁ దాననుకొనుచుండెను.

సురాపాన మొనరించి నాతండ్రిగారింకను నేమేమి గొణఁగు చుండిరో నాకుఁ దెలియదు. నేనచట నిలువఁజాలనైతిని. అచటినుండి క్రిమ్మఱి నాగది కేగితిని. నాశయ్యపయిఁ బరుంటిని. నిద్రించు త లంపున నే నాశయ్యకు శరణు చొచ్చితిని. నాతండ్రిగారి యానూత నోద్ధారకమును గూర్చిన యనేక విచారములు నామానసంబును మ థింపసాగెను. నాఁటిదనుక నాతండ్రిగారి సంఘసంస్కరణత్వము నా భాగ్యసోపానముగఁ దలంచియుంటిని. కాని, యాసోపానమే నాఁడు నరకసమాన భయంకరముగ నాకుఁ బ్రతీతంబయ్యెను. నే నా నరక మార్గమును సౌమ్యపఱచుకొని సౌభాగ్యశైల శిఖరమునధిష్టింప నెంచి తి. కాని, ప్రయోజనమేమి కలిగె? తత్కాలంబున నామానసంబున నధికోద్వేగమును, ఘోరతరయశాంతియు, నతిశయగ్లానియు, నుత్ప న్నంబయ్యె. నాకును నిట్టి యధోపతనమే కలుగదుకదాయని భీతిల్లి తిని. అట్టి భయగ్రసిత పరిస్థితియందు నేనెపుడు ముక్తిమార్గమును వెదక చొరకొంటినో యపుడు నాప్రియుఁడు—కమలాకిశోరుని మో హనస్వరూపము నాకన్నులయెదుటఁ గట్టినట్లయ్యెను. కల్పనాసృష్టి యందా మోహనమూర్తి సందర్శనము లభించినంతనే నాకుఁ గలిగి యుండిన భయోద్రేకము పటాపంచలయ్యెను. నాకర్తవ్యపథము మదీ య దృగ్గోచరము గాఁదొడంగెను. ఆయువకుఁడు నన్ను జేపట్టకున్న

ను వైద్యవిద్య నభ్యసించి పరోపకార పరితాపలంబనై నాజీవయాత్రను గడుపనెంచితిని. ఆపవిత్రోద్దేశ్యపుణ్యఫలమువలన మదీయ హృత్కమల మత్యంత ప్రఫుల్లితంబయ్యెను. నా కనుపమానితశాంతిలాభ మొదవెను. ఆహా! నేనా యుద్దేశ్యము పయిననే స్థిరపడియుండిన నాకధఃపతనమేల సంభవించియుండును?

మఱునాఁడు ప్రాతఃకాలముననే కాలోచితకృత్యములను నిర్వర్తించుకొని, యచ్చటచ్చట నవ్యవస్థితిఁబడియుండిన వైద్యగ్రంథములను వెదకసాగితిని. మఱియు వానినన్నింటి నొక్కచోటునకుజేర్చి, చదువ నారంభించితిని. బొంబాయినగరమున నాకొక సఖికలదు. నేనాదినముననే యామె కొకజాబు వ్రాసితిని. దానియందు మెడికల్ కాలేజీ ప్రవేశపరీక్షకు నేయేపుస్తకములను జదువవలయునని యామెనుబ్రశ్నించితిని. పిదప నేనుకొంత స్వస్థచిత్తనయితిని. కాని, యానాఁటిరాత్రి నాతండ్రిగారి యా నిందాస్పదంబగు కార్యము నాకన్నులయెదుటఁ గ్రిమ్మఱసాగెను.

పూర్వోక్తవిషయములు గతించిన రెండుదినములకుఁ బిదప నొకనాఁడు నాతండ్రిగా రొక కార్యవశంబున నితరగ్రామమునకు వెడలియుండిరి. వారచటినుండి యొకవారము దినములకుఁ బిదపఁగాని మగుడి రాఁజాలరని నాకుఁ దెలియును. నాతండ్రిగారి పుస్తకభాండాగారము మిగులఁ బెద్దది. దానియందుఁ గొన్ని వైద్యగ్రంథములును గలవు. నేనాపుస్తకములను వెదలించి తెచ్చుతలంపుతో వారి లైబ్రరీలోనికేగితిని. మఱియు నొకబీరువాను దెఱచి పుస్తకములను వెదకనారంభించితిని. నేనెద్దానినిగాంచి భీతిల్లియుంటినో, దేనిపయి నాకధికఘృణత్వము గలదో, మఱియు నెద్దానికారణంబున నాతండ్రియే నా కప్రియముగ దోపసాగెనో, యాపదార్థమే నాకచటఁ గంటఁబడెను. ఒకబీరువాయందు "ప్రాక్టీస్ ఆఫ్ మెడిసిన్ అండు ఆనెటమీ" యను రెండు వైద్య

గ్రంథములు దగ్గఱదగ్గఱగా నుంచఁబడియుండెను. నాకాసమయంబున నాపుస్తకము లంతయు యథాక్రమముగా నుండునని తోఁచుచుండెను, వాని నొక మాఱు అవలోకింపఁ దలంచి గాజులమరువుఁ దీసితిని. కాని, యా పుస్తకములకు వెనుక నొక సర్పము దాఁగుకొనియుండెను. దానిఁగాంచి నేను మిక్కిలి భీతిల్లితిని. భయాతిశయంబున నాచేతియందున్నటువంటి యాపుస్తకములు జారిక్రింద బడెను. నేను భయమునొందుచున్నవాఁడనై వెనుకకుఁదొలఁగితిని. నే నాపుస్తకములను వెడలించితినో వాని మఱుఁగున నున్న గాజుపాత్రలయందలి యొకసీసాయు రెండుమూఁడు కాచపాత్రలును పగిలెను. దానిఁగాంచి ఫెటిల్లుమను చప్పుడు భయంకరపదార్థములుగాఁ దోఁచెను; నేను వానిఁబరికించి చూచినచో మిగుల బెగడొందితిని. అంతనాదృష్టి నేలపై బడియుండిన పుస్తకములపై బడెను. అపుడాపుస్తకములు భయంకరసర్పరూపములను దాల్చియుండెను. వానినుండి యొకవిధంబగు దుర్గంధము వ్యాపించుచుండెను. నాభీతి యినుమడించెను. నేను మేల్కొంటిని.

నాస్వప్నమం దగపడిన పుస్తకములు పుస్తకాకారంబగు రెండు రేకుడబ్బాలు. ప్రతిడబ్బాయందును మూఁడేసి బ్రాందిసీసాలు కలవు. అవి నాచేతినుండి జారుటచే ప్రతిడబ్బాయందొక్కొక్క సీసా పగిలి యుండెను. అన్నియుఁ బగులకుండుట నాభాగ్యవిశేషమని తలంచితిని. "ఇపుడేమి సేయుదును? ఏమార్గము ననుసరింపవలయును? ఈవృత్తాంతమంతయు నాతండ్రిగారికి దెలుపుట యుచితమా? లేక పగిలినసీసాలకు మాఱుగఁ గ్రొత్తసీసాలను బజారునుండి తెప్పించి యుంచుటయా? ఎయ్యది యుచితముగ నుండునోయని నేను యోజింపఁ దొడంగితిని. పిదప రెండవవిధంబుననే కార్యమొనరించుటకు నిశ్చయించుకొంటిని. మా యింటఁ గోపాలుఁడను బదునేడేండ్ల ప్రాయంపు బ్రాహ్మణబాలుఁ డొకఁడు కలఁడు. అతఁడు మాయింట పాకములను జేయువాఁడు

మిగుల బుద్ధిశాలి, విశ్వాసపాత్రుఁడు నేను వానిని నాసమీపమునకుఁ బిలిచి, యాపరిస్థితినంతయు నానికిఁ జూపించితిని. తరువాత నాతండ్రి గారి కావృత్తాంతము జెప్పకుండునట్లు చెప్పి నావద్దనున్న పానాదికసీసా లను వెలకుఁగొని తెచ్చుటకు వాని బంపితిని. అతఁడా సీసాలనుగొని వెంటనే మరలివచ్చెను. నేనాసీసాలను గొంటిని యా డబ్బాలలో నెప్పటియట్లుంచితిని. తరువాత నేనంతయు యా స్థానమును బరిశుభ్రము చేయించితిని. నాయుదరమునకింకొంక స్థిమి తము గలిగెను. నేనాగదియందొంటరిగ కూర్చుండి గత విషయములను జింతింపసాగితిని.

ఆసమయంబున నాగదియందు నేను దప్ప దక్క నితరులెవ్వరును లేరు. నాయిష్టప్రకారము బ్రసంగించు కొనుటకెట్టి నిరోధమును లేదు. నా మానసంబునందుకల మద్యపాన మునుండి తొలఁగియుండుటకు నాకుపదేశించుచుండెను కాని, యా మానసంబే నాకు మద్యమును సేవించుటకై ప్రబోధించెనో నేనెఱుంగ. మద్యప్రభావసంజనితంబులగు సుందరదృశ్యంబులు నా కన్నులయెదుటఁ గ్రమ్ముకొనసాగెను. మద్యపానముచే విశేషమధురమం జుల గీతంబులు నా వీనులయందుఁ బ్రతిధ్వనింపఁ దొడంగెను. నామది చంచలంబయ్యెను. నా వివేకమునకు గాఢనిద్ర పట్టెను. నా మాన సంబే నేను గూర్చుండియుండిన కుర్చీయందుండి నన్ను లేవనెత్తెను. అది నన్నొక బీరువాయొద్దకు దోడ్కొనిపోయెను. ఆ సమయంబున నాస్థితి మంత్రముగ్ధునివంటిదై యుండెను. నాకరములు తమంతట తామే యా బీరువాను దెఱచి లోపలఁ బ్రవేశించెను. మరియు నచట నుండిన యొక బ్రాందిసీసాను వంచి యొక కాచపాత్రను నింపెను. నేనాసమయంబున మిక్కిలి కలతనొందితిని. నేనుడుపాన మున్నె నా వివే కమును బిలిచితిని. "వివేకమా! ఓవివేకమా! లెమ్ము. మొఱకువ నొం

దుము. నన్నీయధోపతనమునుండి యుద్ధరింపుము. నావదము లింత దనుక సన్మార్గమందుఁగలవు. వానినిపుడు దుష్పథమును ద్రొక్కనీయకుము." అని నేను మొఱలిడితిని. కాని, నావివేక మానసమయంబున గాఢనిద్రయందు సొక్కియుండెను. నిజముగ నేనపుడు పాపపుణ్యంబుల యంతిమ పరిసీమయందుంటిని. నామానసమాత్రరుణంబున నన్ను పాప మార్గమునకు నెట్టుచుండెను. అత్తఱి నా వివేకమునకు జాగ్రతగలిగి యుండిన నాకధోపతనమేల గలిగెడిది? కాని యది గాఢనిద్రానిమగ్న యయి నాసర్వనాశన మొనరించినది. నాహస్తము రక్తవర్ణద్రవ పదార్థ పరిపూర్ణపాత్రను నాపెదవులకుఁ జేర్చినది. ఇఁకనేమి కలదు? నాకధోపతనము ఘటిల్లినది.

ఆ ఱ వ ప్ర క ర ణ ము.

నా సి గ పూ వై న ను వా డ లే దు.

నేనాగరళమును గ్రోలినమాత్రముననే నా పరిశుద్ధాంతఃకరణము పలినభూయిష్ఠంబగుట కొక నిమిషకాలమైనను బట్టలేదు. ఆమదిర మోష్టగతంబయినంతనే దాని యుగ్రవాసనవలన నాశిరము చిటచిటలాడఁదొడంగెను. తిక్తాతిశయంబున నాకంఠముమండుచుండెను. నేనుబోయి యొకకల్పనాభయంకర నరకకుండంబునబడితిని. కాని, యా సీసాయందు నివసించు దేవిమహాత్మ్యం బపారమయినది. నేను నరక కుండంబునగూలి యొక ముహూర్తకాలమైనను గడచియుండదు. అంత నేనీలోకమును వీడి స్వర్గలోకమునకుఁ జేరుకొంటిని. నేనాసమయంబున మానవావస్థనుమఱచి నన్నొక సురాంగననుగఁ దలఁప సాగితిని. నాకు మర్త్యలోకము వేఱుగఁ దోపసాగెను. తత్కారణంబున

నాకీసంసార ప్రపంచము తుచ్ఛాతితుచ్ఛముగ గోచరింపఁదొడంగెను. ఆ స్వర్గలోకమునం దధికానందముగలదు. అచట నేనొకప్పుడు నందన వనంబునను, మఱియొకపరి, యింద్రసభయందును విచరణ మొనరింప సాగితిని. రంభోర్వశీ మేనక మున్నగు నప్సరాంగనల నృత్యగీతాభి నయములనుగాంచి నేనధిక ప్రమోదభరితమానసనైతిని. నేను సునాసీరుని యంతఃపురంబున బ్రవేశించి, యింద్రాణికిఁ జెలిమికత్తియనైతిని. ఇత్తెఱంగున నమరలోకమందు నా ప్రభుత్వసంస్థాపనము గావించు కొని, నన్ను నే మఱచియుంటిని. ఆ యానందసుఖము క్షణికమైనది. అంతనొక దేవదూత యరుదెంచి నన్నాస్వర్గమునుండి క్రిందికిఁ గూలఁ ద్రోసెను. నేను మూర్ఛాగతనైతిని. తెలివినొందినపిదప నేను నా శయ్యాక్రిందఁ బడియుంటఁ దెలిసికొంటిని. నాకధికాశ్చర్యము జనించి నది. నే నివ్విధంబున యోజింపసాగితిని:—

"ఏమి యాశ్చర్యము! నేనీ బర్యంకముపయినగదా శయనించితిని. నేను దీనిక్రింద నేలపడియుంటిని?"

తత్కాలమే—ఆ క్షణమునసే—నా వివేకమిటులఁ బ్రత్యుత్తరంబిడెను. ఓ లవంగలతా మహాశయా! మీరు గతరాత్రి మదిరాపానమొనరించి యుంటిరికదా! ఇదియంతయు దానిమహాత్మ్యంబే..."

నావివేకముపయి నేనప్రసన్న నైతిని.

నేను—ఓ వివేకమా! నీవింతదనుక నెచటనుంటివి? ఇపుడు నాకుపదేశింప నేతెంచితివా? యని కోపించితిని. ఆ వివేకముతోఁ గొంతకాలము తర్కవితర్కములను గావింపనెంచితిని. కాని, క్రోధాతిశయంబున నేనేమియుఁ బలుకఁజాలనైతిని. గోలుగోలున దురపిల్లితిని. నా హృదయ ముద్వేగానుతాపంబుల నిండిపోయెను. పాపమావివేకము వలనిదోషమెద్ది? ఎపుడుద్ధారణాశైల శృంగముపయి నా యుచ్ఛృంఖల మనోవృత్తి స్వచ్ఛంద పూర్వకంబుగ విహరింపఁ దొడంగెనో

దుము. నన్నీయధోపతనమునుండి యుద్ధరింపుము. నాపదము లింత దనుక సన్మార్గమందుఁగలవు. వానినిపుడు దుష్పథమును ద్రొక్కనీయకుము." అని నేను మొఱలిడితిని. కాని, నావివేక మానసమయంబున గాఢనిద్రయందు సొక్కియుండెను. నిజముగ నేనపుడు పాపపుణ్యంబుల యంతిమ పరిసీమయందుంటిని. నామానసమాతరుణంబున నన్ను పాప మార్గమునకు నెట్టుచుండెను. అత్తఱి నా వివేకమునకు జాగ్రతగలిగి యుండిన నాకధోపతనమేల గలిగెడిది? కాని యది గాఢనిద్రానిమగ్న యయి నాసర్వనాశన మొనరించినది. నాహస్తము రక్తవర్ణద్రవ పదార్థ పరిపూర్ణపాత్రను నాపెదవులకుఁ జేర్చినది. ఇఁకనేమి కలదు? నాకధోపతనము ఘటిల్లినది.

ఆ అపవిత్రీకరణము.

నా సిగపూవైనను వాడలేదు.

నేనాగరళమును గ్రోలినమాత్రముననే నా పరిశుద్ధాంతఃకరణము మలినభూయిష్టంబగుట కొక నిమిషకాలమైనను బట్టలేదు. ఆమదిర మోష్టగతంబయినంతనే దాని యుగ్రవాసనవలన నాశిరము చిటచిటలాడఁదొడంగెను. తిక్తాతిశయంబున నాకంఠము మండుచుండెను. నేనుబోయి యొకకల్పనాభయంకర నరకకుండంబునబడితిని. కాని, యా సీసాయందు నివసించు దేవిమహాత్మ్యం బపారమయినది. నేను నరక కుండంబునగూలి యొక ముహూర్తకాలమైనను గడచియుండదు. అంత నేనీలోకమును వీడి స్వర్గలోకమునకుఁ జేరుకొంటిని. నేనాసమయంబున మానవావస్థనుమఱచి నన్నొక సురాంగననుగఁ దలఁప సాగితిని. నాకు మర్త్యలోకము వేఱుగఁ దోపసాగెను. తత్కారణంబున్న

నాకీసంసార ప్రపంచము తుచ్ఛాతితుచ్ఛముగ గోచరింపఁదొడంగెను. ఆ స్వర్గలోకమునం దధికానందముగలదు. అచట నేనొకప్పుడు నందన వనంబునను, మఱియొకపరి, యింద్రసభయందును విచరణ మొనరింప సాగితిని. రంభోర్వశీ మేనక మున్నగు నప్సరాంగనల నృత్యగీతాభి నయములనుగాంచి నేనధిక ప్రమోదభరితమానసనైతిని. నేను సునాసీరుని యంతఃపురంబున బ్రవేశించి, యింద్రాణికిఁ జెలిమికత్తియనైతిని. ఇత్తెఱంగున నమరలోకమందు నా ప్రభుత్వసంస్థాపనము గావించు కొని, నన్ను నే మఱచియుంటిని. ఆ యానందసుఖము క్షణికమైనది. అంతనొక దేవదూత యరుదెంచి నన్నాస్వర్గమునుండి క్రిందికిఁ గూలఁ ద్రోసెను. నేను మూర్ఛాగతనైతిని. తెలివినొందినపిదప నేను నా శయ్యకిందఁ బడియుంటఁ దెలిసికొంటిని. నాకధికాశ్చర్యము జనించి నది. నే నివ్విధంబున యోజింపసాగితిని:—

"ఏమి యాశ్చర్యము! నేనీ బర్యంకముపయినగదా శయ నించితిని. నేను దీనిక్రింద నేలపడియుంటిని?"

తత్కాలమే—ఆ క్షణముననే—నా వివేకమిటులఁ బ్రత్యుత్తరంబిడెను. ఓ లవంగలతా మహాశయా! మీరు గతరాత్రి మదిరా పానమొనరించి యుంటిరికదా! ఇదియంతయు దానిమహాత్మ్యంబే..."

నావివేకముపయి నేనప్రసన్ననైతిని.

నేను—ఓ వివేకమా! నీవింతదనుక నెచటనుంటివి? ఇపుడు నాకుపదేశింప నేతెంచితివా? యని కోపించితిని. ఆ వివేకముతోఁ గొంతకాలము తర్కవితర్కములను గావింపనెంచితిని. కాని, క్రోధాతిశయంబున నేనేమియుఁ బలుకఁజాలనైతిని. గోలుగోలున దురపిల్లితిని. నా హృదయ ముద్వేగానుతాపంబుల నిండిపోయెను. పాపమావివేకము వలనిదోషమెద్ది? ఎపుడుద్ధారణాశైల శృంగముపయి నా యుచ్ఛృంఖల మనోవృత్తి స్వచ్ఛంద పూర్వకంబుగ విహరింపఁ దొడంగెనో

యిపుడు నావివేకమునకు బందీగృహాభ్యాగ్యముకంటె నితరావలంబన మేమికలుగు? అట్టి పరిస్థితియందు నావివేకము యథాస్థానమునందుండిన నన్ను సావధానపఱచకుండిన యుండలిపోవను నా యాసియేయును. పిదప నావివేకమున కెప్పుడు జాగ్రదావస్థ గలిగెనో యప్పుడు నేనాచరించిన కార్యము ఘోరానుచితంబని నాకు దోఁచెను. నాస్వాంతమందు మదిరాపాన మొక చోరత్వముగాదు—అప్రీతి సంభాషణముగాదు—కపటయుక్త వర్తనమునుగాదు. "పాపాయ పరపీడన"మ్మను దృష్టియందు నే నేపాపాచరణమును జేయకుండినను, నా మానసం బెలకో పరితపించెను. తప్పక నే నద్దియొక నింద్యకార్యమును గావించితినని యే నాకుఁ దోఁచెను. నాకతిపశ్చాత్తాపము గలుగఁదొడంగెను. నేను మిగుల వ్యాకులచిత్తనైతిని. అధీరనయి నే నెవరి యాశ్రయముకొఱకో వెదకసాగితిని. అంతఁ గమలాక్షి యొకని మనోహర స్వరూపము నాకన్నెదుట నిలిచినట్లయ్యెను. ఆహా! అది మానవ విగ్రహముగాదు. దైవప్రతిమ! ప్రసన్నంబై తేజోమయంబగు వాని వదనమండలము—సహాస్యత—గాంభీర్యము—పవిత్రతాది సకలంబు నోజస్స్వర్ణంబుగను బ్రకాశనీయముగనుండెను. ఆదేదీప్యమానంబగు మూర్తియెదుట మడిజలపై నాపైకూర్చుండి, నాప్రమాదమునకై—నాయనుచిత కృత్యమునకై క్షమాపణ వేడసాగితిని. నేనెప్పుడు విశుద్ధాంతఃకరణంబుతో నేకాగ్రచిత్తనై వాని చరణయుగళంబు నశ్రుధారలను బ్రవహింపఁ జేసితినో, యప్పుడు వానికి నాపైఁ గరుణ జనించెను. మఱియు వాని నోటనుండి యాకాశవాణివిధంబున జలదగంభీరధ్వని వెడలివచ్చెను:—

"జాగ్రత్త! పాపపథంబును నీచవాసనలను బరిత్యజింపుము. కానిచో, నీపతన మనివార్యము"

ఆ దైవదాయకంబగు మంగళవాక్యములు నాకర్ణకుహరంబున

జొచ్చినంతనే నా హృదయమునకుఁ గొంత శాంతియు స్వస్థతయుఁ చేకూరెను. కాని, యనతికాలంబులోనే యాపవిత్రమూర్తి యంతర్ధానం బయ్యెను. ఇంతవఱకు నే నేపవిత్రమూర్తిని బూజించుచుంటినో యయ్యది మాసామాజికు లెవ్వరేనియుఁ గనియుండరుకదా యని శంకించుచు, నా నేత్రములను దెఱచి చూచితిని. అంత నొకపాపమూర్తి నాసమ్ముఖమున నిలిచి నవ్వుచుంటఁ బరికించితిని. ఆ పాపమూర్తి కారణంబుననే యీ పవిత్రమూర్తి యంతర్ధానం బయ్యెఁగదా యని నేను తలంచితిని. అనంతర మామూర్తిపట్ల నాహృదయమందు నిస్సీమఘృణత్వముదయించి యుండెను, నేను లేచి నిలిచి, "దయచేయుఁడు. రమేశ్ బాబూ! చాలకాలమునకుఁ బిదప మీ దర్శనలాభ మొదవె" యని పలికితిని.

రమేశ్ బాబొక కుర్చీలోఁ దన యాకారమును బొందుపఱచి, "మీగృహమున కరుదెంచుట నాకభీష్టము గాకుండినను గొండొక యావశ్యకంబగు కార్యవశంబున మీతండ్రిగారితో సంభాషింప నేతెంచితిని. వారు గ్రామాంతరమునుండి మఱలివచ్చిరా?" యని నన్ను బ్రశ్నించెను.

నేను:—లేదు. నేటి జాబువలన వారింకను నాలుగైదు దినములకుఁ బిదపఁగాని రాఁజాలరని తోఁచుచున్నది.

రమేశ్:—అగుచో, నా రాక వ్యర్థమే యయ్యెను. పోనిమ్ము! నీవా నాఁడు నా కొసంగియుండినది నీ నిశ్చితాభిప్రాయమే గదా?

రమేశ్ బాబు ప్రశ్నాశైలి కొంచెము నిర్బంధమును సూచించుచుండెను. నాతండ్రిగారింట లేకుండుట నెఱింగియే యీతఁడిచటి కరుదెంచెను. మఱియు వచ్చినతోడనే యిట్టివిధంబునఁ బ్రశ్నించుచుండెనని నేను తలంచితిని. ఏవిధముచేనైన గోపాలుని మేముండిన గదిలోనికిఁ బిలువ నిశ్చయించుకొని, నేను వానితో, "రమేశ్ బాబూ

కూర్చుండియుండుఁడు. నేను గోపాలునితోఁ దేనీరు గొనిరమ్మని చెప్పి వచ్చెదను. పిదప మనము ప్రసంగింపనగు" నని పలికి వెడలుటకు సంసిద్ధనైతిని. అంత నతఁడు కుర్చీనుండి లేచి, నాకరములను బట్టుకొని, "వలదు! వలదు!! తేఁనీటిని రప్పింపవలదు. నీ వీకుర్చీలోఁ గూర్చుండుము. నా ప్రశ్నను బాగుగ యోజించుకొని యంతిమ యుత్తరువొసంగు" మనెను.

రమేశచంద్రుని యా ధార్ష్ట్యమును—స్వార్థపరత్వమునుగాంచి నాహృదయము కంపించెను. దేహమందెల్లెడల రోమాంకురములు జనించెను. కేకలిడి సహాయ మర్థించుట శ్రేయముగఁ దలంచితిని. కాని, దానివలన నా కాతరతయు నిర్బలతయు వెల్లడికాఁగలదని మరల నే నూహించితిని. ఉద్ధారణప్రియయగు నొకయువతి యొకానొక సభ్యపురుషునికి క్షుల్లకకారణంబున భీతిల్లుట సహజముకాదని ప్రజలు నన్నుఁ బరిహసింతురని యోజించుకొని నా హృదయోద్వేగమును వడచిపట్టి ధైర్యమునుబూని నేనొక కుర్చీలోఁ గూర్చుంటిని. పిదప నేనధిక గంభీరస్వరంబున వానితో,—రమేశ బాబూ! విూరీసమయంబున వైవాహికచర్చ వెడలింపకుండుటయే శ్రేయోదాయకము. కారణంబేమన, నేనా విషయమున నింతదనుక నిదమిద్ధమని యోజించుకొని యుండలేదు. ప్రకృతమందు నా ధ్యానమంతయు విద్యార్జనమునందు దవిలియున్నది. ఎల్. ఎమ్. అండు ఎస్. పరీక్షోత్తీర్ణనయిన పిదపగాని నేనా విషయమును యోజింప" నంటిని.

నేను కుర్చీలోఁ గూర్చుండుటనుగని, రమేశబాబు నాకరములను వదలివైచెను. మఱియు నాకు మిక్కిలి దాపునకుఁ దనకుర్చీ నీడ్చి, "నీవు నిజమును వచియించుచుంటివిక దా? నీవు తలంచునటుల నేను మూర్ఖుఁడనుగాను. నీయభిలాష వేరొండు స్థానమునగలదు. తత్కారణంబున బరీక్షయను నిస్సారకారణంబును జూపి నా నేత్రము

లయుంపు ధూళిఁజిందక సమకట్టుచుంటిని. నీ వటులొనరింపకుము. దయాంతరంగవై నన్ను నీ దాసునిగ స్వీకరింపుము. నేను నీయందు శుభచింతతో నిరంతరము నీ మతానుసారము మెలంగుచుందును. నా స్థితిసంపత్తుల సంగతియు నిన్నాళ్లవఱకు నీవెఱుంగనివి కావు. నేనా విషయంబులఁ బలుమాఱు వచియింపఁగోరను. మఱియు నేఁడు నీవలన వివాహాభివచనమును బడయకయే యిచటనుండి వెడలువాఁడనుగాను. నీవు నాప్రార్థన నంగీకరించి నన్ను గృతార్థునిగ నొనరింపుము".

ఇవ్విధంబున బలికి రమేశబాబు నావైపునకు సతృష్ణలోచనంబులఁ జూడఁదొడంగెను. కాని నొక్కమాఱుంగ నిరాశాచిత్తునిగ నొనరించుటకంటె యుక్తివాదంబుల నెవ్విధంబుననేనియు వానికిఁ బ్రబోధించు నభిప్రాయంబుతో, "రమేశబాబూ! మీరింత వేగిరింపనేల? మిమ్ము వివాహమాడినపిదప నా కనహితంబగుననుట యసంభవము. నే నెక్కారణంబున వివాహప్రవచన మొసంగఁజాలకుంటినో యాలింపుఁడు. నేనీ విషయమును చింతవమాక నెద్దియు యోజించి నిశ్చయించుకొని యుండలేదు. తత్కారణంబున "ఔనని-కాదని" పలుకుటకు నే నసమర్థురాలను. ఎద్దాని కారణంబున నాయుత్సాహమంతయు నొండొరులసహవాసమున వ్యతీతమై నానబడియుండెనో యట్టి వైవాహిక సమస్యకయి యిత్తెఱంగున వేగిరించుట యుచితముగాఁజాల"దని నేను పలికితిని.

రమేశబాబు కొంతసేపటివఱకు నిస్తబ్ధుఁడయి కూర్చుండియుండెను. పిదప నా కరద్వయంబుఁ దన హస్తంబులతోఁ బట్టుకొని కరుణాపూరితస్వరంబుతో, "లవంగ! నే నెయ్యది కావించుటవలన నీవు నా యెడలఁ బ్రసన్నచిత్తవయ్యెదవో దయాంతరంగవై వచియింపుము. నే నద్దానిని గావించి కృతార్థుఁడ నయ్యెద" ననెను.

నేను నాకరములను వదలించుకొని—మీరిటులేల నున్మత్త

చేష్టలను గావించుచుంటిరి? రమేశబాబూ! బాగుగ యోజించుకొనకయే మీ ప్రార్థనము స్వీకరింపఁజాలను. మీ రిటులనే దురాగ్రహ మొనరించుచుండిన-నిర్బంధించిన నేను నిరుపాయనై మిమ్ము వివాహమాడనని విస్పష్టముగఁ జెప్పవలసియుండు" నని పలికితిని.

నా వచనంబులు నాలించినంతనే రమేశచంద్రునకుఁ జిత్రాకారమయిన స్థితి యొదవెను. అతఁడు నాటకరంగమందలి విరహాతప్తనాయకుని భంగి నాముందటి రంగస్థలంబునఁ దన యభినయమును బ్రదర్శింపసాగెను. నా మానసము నాకర్షించుకొనుట కదియొక సాధనముగ నాతఁ డూహించెను. అతఁడు కుర్చీలోనుండి లేచి నా పాదప్రాంతమున గూర్చుండి సాశ్రులోచనుండయి— "ప్రేయసీ! నా మనోహారిణీ! నన్నిటులఁ దిరస్కరించుట పాడిగాదు. నీవు నా హృదయమందిరాధిష్ఠానదేవివి. అహోరాత్రంబులు నిన్ను నామానసంబున బూజింతును. నీవు నన్నిటుల దురాగ్రహిగ నిశ్చయించిన నేను చచ్చితినే యనుకొనుము. నన్ను నీ దాసునిగ నంగీకరించుదనుక నీ మృదులపాదపద్మముల విడువఁజాలను. నన్ను జంపుటయో లేక జీవింపఁజేయుటయో నీ యధీనమున గలదు. నీవు నన్ను జేబట్టకుండిన నా మోము ప్రజల కెవ్విధంబున జూపఁజాలుదును?"

ఇవ్విధంబున బలికి రమేశబాబు నా పాదములను దన కరద్వయంబులఁ బట్టుకొనెను. రమేశుని యీ కృత్యమువలన నాకు వానిపయిఁ దయ గలుగలేదు. కాని, తిరస్కారభావము తప్ప నుదయించెను. నేను కుపితనై నా పాదములను విడిపించుకొని, రమేశబాబూ! నేనుఁ మీ యెడల మర్యాదరహితంబుగఁ బ్రవర్తింపనొల్లను. కాని, నేనిపుడు నిరుపాయనై తప్పకటులఁ గావింపవలసివచ్చెను. మీ వర్తన మసభ్యతాద్యోతకమయినది. మంచిది. ఎద్దియో తీరినది. భవితవ్యమం దెన్నఁడును నా యెదుట వైవాహికచర్చ వెడలింపరాదు. నాతండ్రిగారింట

లేకుండుట నెఱింగియు నిచటికిరుదెంచుట సభ్యపురుషు లక్షణముగా దని నేను పలికితిని.

రమేశబాబు నాచే నటులఁ దిరస్కరింపఁబడి లేచి నిలచెను. కొంతసేపటివఱకు నావైపునకుఁ గోపపూరితేక్షణంబులఁ బరికించుచు, "నే నీయవమాన మెన్నటికిని మఱువఁజాల. వినాశోలు సురాపాన నిరతిరయగు రయబలను వివాహమాడ నుద్యుక్తుఁడనగుట నీ మహాదౌర్భాగ్యముగ దలంపుము. నన్ను వివాహమాడకున్న నీకు వివాహమగుట యే కష్టసాధ్య" మనెను.

రమేశచంద్రుని యీ వచనంబుల నాలించినంతనే నా గర్వ మంతయు నష్టప్రాయమయ్యెను. నా హృదయమందు విలక్షణభీతి యుత్పత్తిల్లెను. నా శరీరమందెల్లెడల శ్రమబిందువు లావరించెను. నాయట్టి స్థితిఁ బరికించి, రమేశబాబు మిగుల నుచ్చైస్వనంబున—"నేఁడు మధ్యాహ్నము రెండుగంటలవేళ యెన్డల్జీపార్కునందు నేను కూర్చుండియుంటి ని. అపుడు మీగోపాలుఁడు నీ యాజ్ఞానుసారము రెండు బ్రాండిసీసాలను వెలకుఁ గొనిపోయెను. ఇయ్యది నిక్కువం బేకదా? ఇపుడు నీ రహస్య మంతయు నాకుఁ దెల్లమయ్యెను. నీవు ప్రసన్నపూర్వకంబుగ నన్ను వివాహమాడ సంసిద్ధవుగమ్ము. కానిచో, నీ మదిరాపానవిషయిక విజ్ఞప్తి నేఁటి సంధ్యాసమయమునకు బూర్వమే యీ నాగపురపట్ట ణమంతయు వ్యాపింపఁగలదు."

ఇవ్విధంబున బలికి యాతఁడొక కుర్చీలోఁ గూర్చుండెను. మఱియు సహాస్యవదనుఁడయి నా ప్రత్యుత్తరమునకై ప్రతీక్షించు చుండెను. ఎంతసేపటికిని నావలన బ్రత్యుత్తరం బెద్దియుఁ బడయ కుండుటచే మరల నాతఁడు "నీవీ సమయంబున నే ప్రత్యుత్తరం బిడ వలెను. స్పష్టరూపంబున నీ యభిమతమును దెలిసికొనకయే నే నిచటి నుండి కదలువాఁడనుగా" ననెను.

ఈ దర్పోద్గారంబుల నాలించినంతనే నాకు నలుదెస లంధకారమయంబుగఁ జూపట్టెను. ఆ ఘోరాంధకార బంధురమందు రమేశుని రూపమొక పిశాచమువిధంబున నాకుఁ బొడకట్టెను. నేను భీతిచేఁదల్లడిల్లితిని. నారహస్యభాండాగారపుతాళపుచెవి రమేశునిచేతియందుఁగాంచి, నేను మిగుల నిరాశాచిత్తనైతిని—ఉన్మత్తనైతిని. ఆ యాపదనుండి విముక్తిఁబడయుటకయి మార్గమన్వేషింపసాగితిని. అట్టి తరుణంబున గమలాకిశోరుని ధీరోదత్తమనోహరమూర్తి నా దృష్టిపథమునకుఁ జిక్కెను. ఆ పవిత్రమహాభాగుని సందర్శనలాభము గలిగినంతనే నా భయమంతయుఁ బంచబంగాళమయ్యెను. పరమేశ్వరుఁడట్టి కుటిలపరిసంగమం దాసత్పురుషుని బుత్తెంచి, నన్నా యాపదనుండి తొలగించెగదా యని తలంచి, యా మహాత్ముని నా మానసంబునఁ బెక్కుభంగుల వినుతింపసాగితిని.

ఆకస్మికముగఁ గమలాకిశోరుని నా గదియందుఁగాంచి నేను స్వప్నము గాంచుటలేదుగదా యని మొదట శంకించితిని. ఉత్తరక్షణముననే నాశంక నివారణమయ్యెను. ద్వారముకడదాఁటి లోన పాదమిడినతోడనే కమలాకిశోరుఁడు నవ్వుచు, "వకీలు మహాశయు లింటనుండిరా? వారు తమ్ముఁ గలిసికొనుటకు నాకొకజాబు వ్రాసియుండిరి."

ఇవ్విధంబునఁ బలికి కమలాకిశోరుఁడు నా తండ్రిగారి లేఖయు దానితోపాటు తన నామముగల విజిటింగ్ కార్డును నా కొసంగెను. నే నటులనే చూచి వానికిఁ దిరిగిచ్చి, యాతఁడు గూర్చుండుటకొక కుర్చీనిఁజూపి, దయచేయుఁడు! కూర్చుండుఁడు!! మా తండ్రిగారొక యావశ్యకంబగు కార్యవశంబున గ్రామాంతరమున కేగియుండిరి. నాలుగైదు దినములలోపలఁగాని మగుడి రాఁజాలరు" రని నేను పలికితిని.

అంత కమలాకిశోరుఁడు—మంచిది. నేను సెలవుగైకొనియెదను. నేనరుదెంచియుండినటుల మీతండ్రిగారి కెఱింగింపుఁడని పలికి

కుర్చీనుండి లేచుటకు ప్రసిద్ధుండయ్యెను. అంతట నేను సవినయంబుగ వానితో, "మహాశయా! కూర్చుండుము. కూర్చుండుము. కొంచెము తేనీటిని గ్రోలి వెళ్లుదురుగాక" యని పలికితిని.

కమలాక్షోరుడు [illegible] కూర్చుండెను. ఇట రమేశచంద్రుని [illegible] యొద్దనుండెను. తేనీటిని గ్రోలి [illegible] గనే యాతఁడు [illegible] వెడలెను. నేను క్రిందికిఁజని తేనీటిని [illegible] గొని తెచ్చుటకు గోపాలున కాజ్ఞాపించి మగుడిపోయితిని. [illegible] మతఁడా పదార్థములన్నింటిని గొనితెచ్చి [illegible]. నేను కమలాక్షోరుని దేనీటిని గ్రోలుఁడని ప్రార్థించితిని. అతఁడు [illegible]ంబుగ, "మీరును [illegible]

నిజముగ నా [illegible] మహామంత్రశక్తి గలదు. నా కిచ్చగ [illegible] నెత్తవలసిన దానవైతిని. నేను మిగుల వినమ్రభావంబుతో, "మహా[illegible] వ్రాసినపత్రికార మూనాఁ జేసితేష [illegible] రంటిని.

"ఔనా, నే [illegible] నుంటిని. నిన్నటి దినమునసే యచటినుండి యీ [illegible] నేటి [illegible] నములకుఁ బూర్వము [illegible] గృహంబున కేగితి. అచట నా [illegible] నేను బొంబాయినగరమున కేగి యుంటయు, [illegible] యుంటినని యుఁ దెలిసికొని యుండిరి. [illegible] బూర్వము [illegible] తమ్ముఁగలసికొ[illegible]. కాని, నేనొకయానివార్యముగు కారణంబున [illegible] యుంటిని. నిన్నటిదినంబున నేసి [illegible] నా [illegible] మీ

తండ్రిగారి జాబును బడసి యిటకే తెంచితిని."

ఇవ్విధంబునఁ బలుకుచుఁ గమలాకిశోరుఁడు లేచి నిలిచి యాంగ్లమతానుసారము నా కరసంచలన మొనరించి వెడలిపోయెను.

ఏడవప్రకరణము.

తల్లిమరణము.

నేను కమలాకిశోరుని సాఁగనంపుటకు ద్వారముదాఁక వానివెంట నేగితిని. ద్వారమునొద్దనే వానిపీటన్ (గుఱ్ఱపుబండి) నిలచియుండెను. ఆతఁడు దానిపయినెక్కి వెడలిపోయెను. వానిబండి నాదృష్టిపథమునుండి మఱుఁగుపడునంతదనుక నే ననిమీలితదృష్టి నావైపునకుఁ జూడఁ దొడంగితిని. పిదప నాగదిలోనికి మగుడిపోతిని. సవితృభగవానుఁడు త్వరితగతి నస్తాచలము వైపునకుఁ బరుగిడుచుండెను. క్రమక్రమముగ నలుదెసల నంధకారము వ్యాపింపఁ దొడంగెను. అయ్యంధకారమును దొలఁగించు యుద్దేశ్యముతోఁ బెక్కువిధంబులగు మానవీయక్షుద్రప్రయత్నము లెల్లెడల జరుగ నారంభమాయెను. దీపసందర్శన మాత్రముననే నా పాదతలమునుండి భూతలము దొలఁగిపోయినట్టయ్యెను. నా హృదయము ప్రకంపించెను. నేఁడు సాయంకాలము గాకమున్నె నీ సురాపానచారిత్ర్యము నాగపురపట్టణమంతయు వ్యాపింపఁగలదను రమేశునివాక్యము నా వీనులయందుఁ బ్రతిధ్వనింపఁ దొడంగెను. నాకు మర్మాంతకవేదన జనించెను. కాని, వాస్తవముగ నా భయమంతయు నిరర్థకము, నేను మదిరాపాన మొనరించుట రమేశుఁడు చూచియుండలేదు. ఇఁక నెన్లడ్జిషాపునందు బ్రాందిక్రయమును జేయుచుండఁ జూచిన విషయముమాత్రము గలదు. అంతమా

త్రిమున నా దోషమెద్దియు స్థిరపడఁజాలదు. నాకాయి తయుంగడియం దుఁ గూర్చుండియుండుటవలన రమేశుఁడే తద్వ్యసనాక్షేపుఁడగుట ధ్రువము గాఁగలదు. గోపాలుని నెన్నఁడ్లిపాపుకంపుఁగాంచి యొదలింపు పలుకులచే నెట్టులేనియు నావలన వివాహప్రవచనము గొబడయుట కది యొక సాధనముగ నాతఁడూహించెను. అతఁడా సమయంబుననే నా సమీపమునకుఁ బరుగిడివచ్చెను. సామభేదంబులను బ్రయోగించి తన్ను వివాహమాడ నన్ను నిర్బంధింపసాగెను. వాని తర్జన భర్జనంబులకు నేను భీతిల్లితిని. కూశ్మాండస్తేయ న్యాయము నావలనఁ గొంచెము గొప్పప్రమాదము దొడరి యుండుటచే సంభ్రమాయత్తచిత్తనైతిని. వాని పలుకులకు మాఱెద్దియుఁ బలుకఁజాలనైతిని. అట్టితఱుణంబుననే కమలాకిశోరుడు మా సమీపమునకువచ్చి చేరెను. నా సిగవ్రావైనను వాడలేదు. రమేశుని యుక్తియంతయు విఫలంబయ్యెను. అట్టి యెడనున గమలాకిశోరుఁడగు దేరకుండిన నాకెట్టిస్థితి యొదవియుండెడిదో యయ్యది దురూహ్యము. ఆ భయగ్రస్తసమయస్మృతి గలిగిన మాత్రముననే నాశరీరమునకు గగుర్పాటు జనించును. నిజమును యోజింప నది యెట్టి భయంకరసమయమును గాదు. మానవుఁడొకానొక సమయంబున స్వల్పహేతువు చేతనైన కింకర్తవ్యవిమూఢుఁడయి విహ్వలచిత్తుఁడగుచుండును. నేనా సమయంబున భయాతిరేకంబుచే కేకలిడి యొరులసాహాయ్య మర్థింపఁ దలంచితిని. కాని, నాభాగ్యవిశేషంబున నాసమయంబుననే, కమలాకిశోరుఁడచటికివచ్చి చేరెను. నే ననాయాసముగ నాయాపదనుండి విముక్తిలాభమును బడసితిని. ఆసమయంబున గమలాకిశోరుని యుపకృతి నెంతగఁ దలంచితినో యయ్యది నాకే తెలియును. అతఁడు సాక్షాత్పరమేశ్వర స్వరూపుఁడే యని నేను తలంచితిని. వాని సందర్శనమాత్రముననే నా భయమంతయుఁదొలఁగి పోయెను. నేనధిక ప్రసన్నచిత్తనైతిని. తదితరదినములకంటె నాకా

రేయి యధిక సంశయమునకుఁ బాత్రుఁడనైతిని. నాపేరిట [illegible] —నాకేమాత్రమైనా కధిక వ్యామోహముఁ [illegible] కమలాకిశోరుని సందర్శించి నామనో గత భావములు నెఱ్ఱిఁ [illegible] మోజనముం వారేయి యంతయు [illegible].

[illegible] నా [illegible] శాంతియు, స్వస్థతయుఁ గలిగినటులుఁ దెలిసికొంటిని. ప్రాతఃకాలముననే భుజించి నా [illegible] ధ్యా[illegible] నొకపుస్తకమును జదువ నారంభించితిని. [illegible] వ్రాసిన వెట్టి భ్రాంతియు నా [illegible] రేఖ. [illegible] నా కధకాశ్చర్యము జనించినది. అసుదినము [illegible] నే [illegible] జదువుచుండెడిదానను నేనేమిచదువుచుంటినో [illegible] నా [illegible] కాదు. కాని, నాఁడటులగాదు. నేనేమి [illegible] యయ్యాది తత్కాలమే నాకవగాహనమగుచుండెను. ఆ దినము బాబు మాగృహ మున కరుదెంచునెడ [illegible] నేనింటలేనటులఁ దెలుపుటకు ద్వార పాలకులకు బోధించి, నాయందుచ్చరించి కచ్చేరీచావడిలోని కేగితిని. అచట నేనొకకుర్చీలోఁ గూర్చుండి యచ్చటనుండు [illegible] వార్తా పత్రికలను జదువ నారంభించితిని. అంత నొక దైనికపత్రికయందలి "ఎం. ఏ. పరీక్షాఫలితములు" అను శీర్షికపయి నాదృష్టి యాకర్షించెను. నే నద్దానిని ధ్యానపూర్వకముగాఁ జదువ మొదలిడితిని. కమలాకిశోరుఁడు ఎం. ఏ. పరీక్షకొఱకుఁ గలకత్తాపట్టణమున కేగియుంట నే నెఱింగియుండిన విషయమే కదా? ఆశీర్షికను జదువ నారంభించినతో డనే "కె. కె. త్రిపాఠీ" యను నామము మొదటితరగతిలిష్టునందు నాకుఁ జూపట్టెను. నాకమితానందము గలిగినది. కాని, కమలాకిశోరుఁడను నామముగల యొకవ్యక్తిపురుషుఁడెవ్వరేనియు నుండవచ్చునని తత్కా లమే నాకుశంకజనించినది. ఆలిష్టునంతయుఁ జదివినమీఁదట నాశంక

నివారణం బయ్యెను. నేను మిగులఁ బ్రసన్న చిత్తనైతిని.

కమలాకిశోరుని గాంచినపుడెల్ల నాహృదయ మొకవిధంబగు వికారమునకు లోనగుచుండెడిదని, నేను నిర్మలమానసంబున నొవ్వారికో నకఁదీరదు. మఱియు నయ్యది స్వాభావికము. కారణంబేమన, నతఁడు కేవలము సౌందర్యవంతుఁడే కాఁడు. వాని ముఖకమలంబున నిరంతర హీనమోహ తేజంబులు ప్రకాశించుచుండెను. పురుషులయందలి ముఖ్య గుణము పౌరుషము. అయ్యది వానియందుఁ బూర్ణరూపంబున విరాజ మానంబయి యుండెను. అతఁడెటుల వినయశీలుఁడో యటులనే తేజ స్వియు. వానిమాటలు మధురంపుఁదేటలు. వేయేల? అతఁడెద్దియో యొక దైవీగుణముచే నవశ్య మలంకృతుఁడు. అట్టివానినిగాంచి, నా మానసము వికారవశీభూతమయ్యెన, నయ్యది సహజగుణమే కాని, యందాశ్చర్య మేమికలదు? ఆ వికారము సాత్త్వికస్వరూపము. అతఁడు నాగపురమున కెపుడరుదెంచు, నెప్పుడు నామనోరథము వానిసమక్ష మున వెల్లడింతునని, నేననుదినము గోరుచుండెడిదానను. కాని, యతఁ డరుదెంచినపిదప నాహృదయమునం దనేక తర్కవితర్కము లుద్భవింప సాగెను. ఒకప్పుడు వానిని సందర్శించి నా మనోభీష్టమును వ్యక్తీకరిం చుటకుఁ గోరుదును. ఒకపరి తొలుతఁ బ్రణయపత్త్రికను బనుచు టకుఁ దలంతును. మఱియొకతఱి వానితోఁ గొంతపరిచయమును సంపా దించుకొనకయే ప్రణయపత్త్రికప్రేషణ మనుచితమని తలంతును. తుదకు వానిని బ్రత్యక్షమున సందర్శించుటయే యుచితంబని," నిశ్చయించు కొంటిని.

నేను మఱుసటిదినము సాయంకాల మైదుగంటలకు నా గుఱ్ఱపు బండివయి నెక్కి వాని బంగాళా కేగితిని. పరీక్షోత్తీర్ణుఁడగు శుభమును (Congratalation) గొనియాడుట నా బాహ్యోద్దేశమయి యుం డినను వానిగృహమందుఁ బ్రవేశించు సమయంబున నాపాదములు

కంపింపఁదొడంగెను. నేను మరలిపోవుటకుఁ దలంచితిని. కాని, నామానసము భావిసుఖమనోహర చిత్రపటమును నా కన్నులయెదుటఁ జిత్రించి నేనటు లొనరించుటయందు నిస్సహాయునుగఁ జేసివైచెను. భీతిల్లుచు నేనెవ్విధంబుననో ద్వారముకడకుఁజని నిలచితిని. అచట నొక ద్వారపాలకుఁడు కూర్చుండి యూఁగులాడుచు నుచ్చైస్స్వనంబులోఁ దులసీరామాయణమును జదువుచుండెను. వానివయస్సు దాదాపు నలుబదియేండ్లుండెను. అతఁడా రామాయణ పారాయణమందు లీనుఁడయి యుండుటచే నేను వానికి మిక్కిలి సమీపమున కేగుదనుక నా యాగమన సమాచారమే యాతఁడెఱుంగఁడు. పిదప నన్నతఁడు గాంచితాను జదువుచుండిన గ్రంథమును మూసి నాకు సాదరాభివందన మొనరించెను. మఱియు నా యాగమన సమాచారమును సూచించుటకు మందిరములోనికేగెను.

వెంటనే యపూర్వలావణ్యశాలినియగు నొక సుందరీమణి యెదురుదెంచి నాకు స్వాగతమొసంగెను. మున్ను నేను గాంచియుండిన కాంతాలలామయే నేఁడును నాకు స్వాగతమొసంగ నేతెంచునని తలంచియుంటిని. కాని, యీయప్రతిమానసౌందర్యసంపన్నను గాంచి నేను మిగుల విస్మితనైతిని. ఆమెవయస్సు దాదాపిరువదియేండ్లుండును. ఆమె యంగప్రత్యంగములు యథోచితరీతి సుపుష్టములు. ఆమె వినీల కుంతలములు—యుజ్వలలలాటము—సుందరభ్రూయుగ్మము—విశాలనేత్రములు—ప్రస్ఫుటనాసిక—సహాస్యముఖమండలము—అన్నియు నిరుపమానములు. ఆమె దుకూలమును ధరించియుండెను. రెండు మూఁడు ముఖ్య స్వర్ణాలంకారములు మాత్రమామె దేహమందుఁ గలవు. నేను పాశ్చాత్యదేశ ప్రచలితంబులగు దుస్తులను ధరించి యుండుటనుగాంచి, యామె తొలుత విస్మితయయ్యెను. కాని, వెంటనే యా భావమును గప్పియుంచి మందస్మితవదనయై, "దయచేయుఁడు.

మీరాయందధిక కృపనుజూపి మాగృహమును బునీత మొనరించితిరి. నేను నాగపురమున కరుదెంచుట కిద్యాదియే ప్రప్రథమము. తత్కారణం బున నిచట నెవరితోడను నాకుఁ బరిచయము గలుగదయ్యెను. మీ నామము సులోచనగదా?" యని నన్నామె ప్రశ్నించెను.

ఆమె వీణావినిందిత సుస్వరంబును నమ్రితాప్రియుక్తవచనం బులను నాలించి నాకధికసంతసము జనించెను. కాని, నా నామము సులోచన గాకుండుటచే నాసంతోషము క్షణకాలమయినను స్థిరపడి యుండలేదు. ఆయువతిని గాంచినంతనే నాకు నిరాశజనించెను. ఆదేవి నా యాశాంకురమును శుష్కింపఁ జేయునదికాని, పసరింపఁజేయునది కాదని నాకుఁ దోచినది. ఆ సంశయము నన్నుబట్టి వేధింపసాగెను. ఆమె ప్రశ్నకేమి యుత్తరువొసంగుదునాయని యోజింపసాగితిని. నా యుదాసీనతను—ఖిన్నతను—నిరాశను—బలాత్కారముగ నొక వైపునకు నెట్టివైచి, సహాస్యవదననై యామెతో, "కాదు. నా నామ ము సులోచనగాదు. సులోచనయెవ"రని నేనామెను బ్రశ్నించితిని.

సులోచన యెవరయిననేమి? నాకు దానితో నేమి ప్రసక్తి గలదు? మనోచాంచల్యమున నేదియో వచియించితిని. నా ప్రశ్నము నాలించి యామె, "బొంబాయినగరమున నాకొక పరిచితురాలు కలదు. సులోచన యామెకుమార్తె. ఇచట మహేశ్వరవర ప్రసాదను నొక వకీలున కామె వివాహమొనరింపఁబడెను. నేనీమధ్యనే బొంబా యినగరమునుండి వచ్చితిని. నేనిచటికరుదెంచు సమాచారము నెఱింగి యా పరిచితురాలు నన్ను గలసికొనుటకుఁ దనకుమార్తెపేర నొక యుత్తరము వ్రాసియున్నది. అందువలన మీరే సులోచనయై యుం దురని యూహించితిని. మంచిది. నన్ను క్షమింపుఁడు. మీ నామమే ద్యది? యని నన్నామె మరలఁ బ్రశ్నించెను.

నన్ను లవంగలతయని పిలుతురు. కమలాకిశోరుమహాశయుని

సందర్శింప నేతెంచితిని. వారు గృహమందుండగలరా? యనిప్రశ్నించితిని.

ఆయువతి సశంకదృష్టి నావైపునకు బరికించుచు, "వారు నేఁడే జబల్పూరునకేగియుండిరి. రెండుమూఁడుదినములలో మగుడి రాఁగల" రనెను.

ఆమెపలుకులనాలించి నేను మిగులనుద్విగ్నచిత్తనైతిని. నా విచారశక్తి సన్నగిల్లెను. నేను మాఱెద్దియుఁ బలుకఁజాలనైతిని. ఆమెవలన వీడుకోలును బడసి నా గృహమునకు మగుడిపోయితిని. నావర్తనము సభ్యతకును, శిష్టాచారమునకును, విరుద్ధమైయుండినప్పటికి నేనా విషయమున నెట్టిచింతయుఁ బొందలేదు. నేనాయువతితోఁ గమలాకిశోరునకును నామెకునుగల సంబంధబాంధవ్యంబులను విచారింపనైతినిగదా యని, మార్గమధ్యంబునఁ జింతింపసాగితిని. కమలాకిశోరుని సందర్శనము లభింపమి నాకధికఖేదము జనించినది. కాని, నే నొక్కమాఱుగ నిరాశాచిత్తనుగాలేదు. ఏలయన, రెండుమూఁడుదినములలో నతఁడు మగుడిరానై యుండెఁగదా?

గృహమునకరుదెంచి ద్వారములోపలఁ బాదమిడినంతనే మేఘగంభీరసదృశంబగు నాతండ్రిగారికేకలు నాకు వినిపించెను. వారు కుపితులయియుంట నెఱింగి నా దేహవల్లి కంపింపఁదొడంగెను. ఎద్దియో యొక నూతనవిపత్తు నాశిరమువఁ బడనుండెనని నే నెఱింగితిని. తండ్రిగారింటికరుదెంచి యెంతసేపయినదనియు, వారివెంట నన్యులెవ్వరేనియు వచ్చియుండిరాయనియు ద్వారపాలకుని ప్రశ్నించితిని.

మా తండ్రిగారొక గంటకాలమునకుఁ బూర్వము గృహమునకరుదెంచిరనియు, వారివెంట రమేశచంద్రుఁడరుదెంచి యంతకుఁబూర్వమే వెడలియుండెననియు, నాతనివలనఁ దెలిసికొంటిని.

నేనధిక వ్యగ్రచిత్తనైతిని. భీతిల్లుచు నా గది కేగితిని. మఱియు నచటినుండి నా తండ్రిగారికేకలను వినుచుంటిని. తండ్రిగారు తమగది

యందుఁ గూర్చుండి యత్యంతకోపపూరితస్వరంబుతో, "నీవొక క్షణ కాలమయినను మాయింట నుండరాదు. వేగమే వెడలిపొ"మ్మని గోపాలునివయి నాగ్రహించుచుండిరి.

గోపాలుఁడు నట్టి స్వరంబుతోడనే, "మీయిష్టము. నన్ను మీ యింట నుంపవలదు. నానొకరికి కఱవురాలేదు. నా కెచటనేనియు లభింపఁగలదు. కాని, మీరు బాగుగ జ్ఞప్తియందిడుకొనుఁడు. మీరు నాపై నిరర్థకముగ నపరాధమును మోపుచున్నారు. అమ్మాయిగారు ను నావలెనే నిరపరాధిని. రమేశబాబే ద్వేషకారణంబుననో వ్యర్థము గ మీ చిత్తమందొక యవ్యాజకారణంబును జేర్చియున్నాఁడు. మంచిది. నేనేమి సేయఁగలను? నాకు రావలసిన వేతనము నిచ్చివేయుఁడు. నేనిపుడే వెడలిపోవుచున్నా"ననెను.

తత్క్షణమే నాతండ్రిగారు పదిరూపాయిలనోటు నొకదానిని వాని వైపునకు విసరివైచి, "పొమ్ము. నీకు రావలసినదానికంటె నధికముగ నే ముట్టియున్నది. నీ పాడుమొగమును మరల నాకుఁ జూపకుము. పొమ్ము"అనెను.

"నేనిపుడే వెడలుచుంటి"నని పలికి పాపమూ గోపాలుఁడు దన సామానులన్నింటిని దీసికొని వెడలిపోయెను. తండ్రిగారికిని గోపాలున కును మధ్య జరుగుచుండిన వాగ్వివాదము నాలించి, గోపాలుని కట్టి స్థితి సంభవించుటకుఁ గారణము నేను సహజముగఁ దెలిసికొనఁగలిగి తిని. గోపాలుని తరువాత నావంతువచ్చునని నేమభీతిల్లితిని. కాని, నాతో వారేమియుఁ బలుకరైరి. ఇంతమాత్రమున నే నాతండ్రిగారికి నాపయి నాగ్రహము లేదని తలంపరాదు. సంతాపాతిరేక కారణంబున నాతో సంభాషించుట వారికి దుస్తరమయ్యెను. ఆనాఁడటులనే కడచెను. మఱుసటిదినమున గూడ నాతండ్రిగారు మౌనమునువహించి యుండిరి. తండ్రిగారి క్రోధభావముకంటె మౌనవృత్తి నా కసహ్యకరమయ్యెను.

వారికోపమును బరిమార్జన మొనరించు తలంపుతో, నేమియు నెఱుంగని దానివోలె కచ్చేరిచావడియందొక కుర్చీలోఁ గూర్చుండి యొక పుస్తకమును జదువుచుంటిని. నిత్యనియమానుసారము నాతండ్రిగా రాఫీసు నుండి మగుడివచ్చి కచ్చేరిచావడిలోనికరుదెంచిరి. వారిని గాంచినతోడనే నేను లేచినిలచితిని. కాని, వారు నాతో నేమియుఁ బలుకకుండుటచే, వారింకను నాతో మాట్లాడుట కిచ్ఛగించుటలేదని నే నూహించితిని. నాతండ్రిగారు బట్టలను మార్చుకొనుసమయంబున నేను వారితో, "నాయనగారు! పాపమాగోపాలునేల వెడలగొట్టితి"రని ప్రశ్నించితిని.

తండ్రిగారు కొంచెము కోపపూరితస్వరంబుతో, "వాఁడు లేకుండుటవలన నీ కార్యములయందుఁ గొన్ని యిబ్బందులు గలిగి యుండవచ్చు"ననెను.

తండ్రిగారి యభిప్రాయము తత్క్షణమే నాకు గ్రాహ్యమయ్యెను. "నాకేమియు బాధకలుగదు. కాని, గృహకృత్యములయందుఁ గొన్నికష్టములు కలుగవచ్చును. రమేశుని మాటలపయి విశ్వాసమిడి వానిని వ్యర్థముగ వెడలద్రోలితి"రని నేను బదులు పలికితిని.

తండ్రిగారేమియు మాఱు పలుకక నొకకుర్చీలోఁ గూర్చుండి వార్తాపత్రికను జదువ నారంభించిరి. ఈతగవింకను దీరకుండుట నెఱింగి మరల వారితో, "నాయనగారు! మీరు తలంచునటుల రమేశుఁడంత యోగ్యుఁడుగాఁడు. వానియందుఁ బెక్కుదోషములునుయవగుణములు నిమిడియున్నవి. నాలుగుదినములకుఁ బూర్వము మీరింటలేకుంటనతఁ డెఱింగి వచ్చి నాతో నత్యంతానుచితవర్తనమును గావించియుండె"నని పలికితిని.

తండ్రిగారు తాముఁ జదువుచుండిన వార్తాపత్రికనుండి దృష్టిని మరల్చి, "తదర్థమయి నిన్నటిదినమున నన్నాతఁడు క్షమాపణను

వేఁడుకొనియుండెను. కాని, నీవు గోపాలు నెన్నడ్లీపావున కేల పనిచితివి? అని ప్రశ్నించెను.

నే నుత్తేజితనయి, "ఔను. అందు నాదోష మేమికలదు? పుస్తకాకారములఁ జూపట్టు డబ్బాలను వైద్యగ్రంథములుగ భావించి వానిని నాగదిలోనికిఁ గొనిపోయి చదువు తలంపుతో మీా పుస్తకాలయము లోని కేగితిని. ఆడబ్బా లకస్మాత్తుగా నాచేతులనుండి జారి క్రిందఁ బడుటచే వానిలోని రెండుసీసాలు పగిలినవి. ఆ వృత్తాంతము మీాకుఁ దెలియకుండుటకై క్రొత్తసీసాలను గొనితెచ్చుటకు గోపాలు నెన్నడ్లీపావునకుఁ బుత్తెంచితి"నని పలికితిని.

తండ్రిగారిముఖము గళావిహీనమయ్యెను. వెంటనే వారు కుర్చీనుండిలేచి బీరువా సమీాపమున కేగిరి. వారాడబ్బాలను గాంచి పశ్చాత్తాప చిత్తులగుచు, "అయ్యో! గోపాలుని వ్యర్థముగ వెడల దోలితిని! నీవు నిర్దోషిణివి! నేను నీయెడలఁ బ్రసన్న చిత్తుఁడనయితిని."

ఇవ్విధంబున బలుకుచుఁదండ్రిగారు కుర్చీలోఁ గూర్చుండి మరల వార్తాపత్రికను జదువనారంభించిరి. నాహృదయాందోళన ముపశ మించెను. నేను కొంతసేపటివఱకు నూఱకుండి పిదప వారితో, "మొన్నటిదినమునఁ గమలాకిశోరు త్రిపాఠీ మిమ్ము సందర్శింప నేతెంచి యుండెను. మీారు వానినెందులకుఁ బిలువనంపితి"రని ప్రశ్నించితిని.

"వాని మతమెద్దియో నే నెఱుంగవలసియున్నది. అతఁడు "బ్రహ్మవాదిని"యను నాంగ్ల మాసపత్రికయందు "వ్యంగోపాసన" మను శీర్షికతో నొక దీర్ఘవ్యాసమును వ్రాయుచున్నాఁడు. దాని వలన మన బ్రహ్మధర్మ సమాజమందుఁ గొప్పయాందోళన ముదయించియున్నది."యని నాతండ్రిగారు బదులుపలికిరి.

నేను కౌతుకపూర్వకంబుగ, "అగుచో. మన సామాజికులు వానివ్యాసమేల ఖండింపరైతిరి?" యని నేను ప్రశ్నించితిని.

"మే మావిషయమున విశ్వప్రయత్నములను జేయుచున్నాము. శీఘ్రకాలములో నే బొంబాయినగరమునుండి "బ్రహ్మధర్మానురాగిని" యను మాసపత్రికను బ్రచురింపనుంటిమి. దాని సంపాదనమునకై రమేశబాబు బొంబాయినగరమున నివసించియుండును" అని నాతండ్రి గారు నుడివిరి.

రమేశబాబు సంపాదకుఁడను విషయము నాలించి నాకధికా శ్చర్యము జనించినది. నేను వ్యంగ్య పూర్వకంబుగ, "మీా రనాలో చితముగ వానిని సంపాదకునిగ నెన్నుకొని"రని పలికితిని.

తండ్రిగారు నాపలుకులయందలి భావమును గ్రహింపఁగలిగిరి. కొంత గాంభీర్యమును బ్రదర్శించుచు, "ఔను. రమేశునందు లేఖన శక్త్యాభావ మవశ్యముగలదు. అన్యులసహాయమువలన లేఖలను సంగ్ర హించుట వానికభ్యాసము. ఏ రవివారమందైన నుపాసనా సంపాదన మొనరించు యవసరము వానికి గలిగినచో నతఁడు దన యుపాసనా విషయముల నెవరిచేతనైన వ్రాయించుకొని తన్మూలంబున దనకా ర్యమును నిర్వహించుకొనుచుండును. ఇంతియకాదు. సంపాదకుఁడను నామముతో హిందీ ప్రపంచమందుఁ బ్రఖ్యాతిఁబడయ వానికధికాన క్తియుఁ గలదు." అని పలికిరి.

నేనట్టి రమేశునితో నా వివాహముఁ గావించుటకేలఁ గోరు చుంటిరని ప్రశ్నింపఁ దలంచితిని. కాని, తద్విషయమును వెడలించుట వలన హానియేకాక లాభమావంతయు లేకుంట నెఱింగి యిన్నకుంటిని. కొంతసేవయినపిదప నేను మరల వారితో, నాయనగారు! కాలేజీ కొలఁదిదినములలోఁ దెఱవఁబడును. నేను బొంబాయినగరమున నివ సించుటకుఁ దగుయేర్పాటులను గావించుచుంటిరా? యని ప్రశ్నించితిని. తండ్రిగారు:—"నేనీవిషయంబున నా ప్రాణమిత్రునికొకనికి జాబు వ్రాసితిని. వారియింట మనగృహమునందుఁగంటె నధిక స్వా

తంత్రీ పూర్వకంబుగ నుండఁజాలుదువు." అనెను.

ఇత్తెఱంగున దండ్రిగారిని బ్రసన్నచిత్తులనుగ నొనరించి నాగదిలోనికి వెడలిపోయితిని. అచట నేనొకకుర్చీలోఁ గూర్చుండి ధ్యానపూర్వకంబుగ నొక పుస్తకమును జదువనారంభించితిని. ఆ పుస్తకమందు రెండుమూఁడు పుటలనుమాత్రము జదివితిని. అంత దానినుండి ముద్దులుమూటఁగట్టు కవరొకటి జారి క్రిందఁబడెను. నేనద్దానిని దీసి కాంచునంత, దానిపైని నానామ మాంగ్లభాషయందు లిఖింపఁబడి యుండెను. దాని కొకకోనయందు, "యథామధులిటపుష్ప" మనియు లిఖింపఁబడియుండెను. నేనసుదినము నీపుస్తకమును నియమపూర్వకంబుగఁ జదువుచుంటినిగదా? నేఁడీపత్త్రి మెచటినుండివచ్చెనని యోజింపసాగితిని.

తుదకు నేనేమియు నిశ్చయింపఁజాలనైతిని. త్వరితముగ నాకవరునుజించి జాబువెడలించి చదువనారంభించితిని. రెండుమూఁడు పంక్తులు చదివినంతనే నా క్రోధాగ్ని ప్రజ్వలితంబయ్యెను. నేను తిరస్కారపూర్వకంబుగ నాయుత్తరమును జించి శతాధికఖండములను గావించి గాలియందుఁ జిమ్మివైచితిని. ఆ యుత్తరమువలన నామనస్సునందెట్టి యుద్వేగము జనించెనో యయ్యది తిరిగి యుపశమింపలేదు. ఏ హృదయమునుండి యీ గరళోద్గారము వెడలెనో—ఏహస్తమీ యక్షరములను లిఖించియుండెనో— ఏమూర్తి యీ కృత్యములను గావించియుండెనో—ఆ మూర్తి — ఆ హస్తము—ఆ హృదయము, భవిష్యమందు నన్నెదియో యొక భీషణవిపత్తియందుఁ జిక్కఁజేయకమానదని నాకుఁ దోఁపఁదొడంగెను. ఆ యుత్తరము రమేశుని ప్రేమపత్త్రికయని మా పాఠకమహాశయులు తెలిసికొనియుందురు. దానియందతఁడు దన సౌజన్యము—అనురాగము—రసికత—కావ్యజ్ఞానంబుల సుందరచిత్రపటమును దన సంకీర్ణహృదయానుసారము

సంపూర్ణముగఁ జితిగ్రించియుండెను.

నే నతిశయచింతాతురనై పుస్తకమును బల్లపయి నునిచితిని. "మాగృహమునకు రమేశుని యాగమనము దినదినము నధికమగుచు న్నది. దీని పరిణామ మెటులఁ దేలునో? అతఁడు దన కార్యసిద్ధికై నన్నే యాపదయందేనియుఁ జిక్కఁజేయఁడుగదా?" యని యోచింప సాగితిని.

అంత మెట్లపయి నెక్కి వచ్చుచుండిన బూటులసవ్వడి నాకు వినిపించుటచే రమేశుఁడే వచ్చుచుండవలయునని నేను తలంచితిని. నా శంకను నివారించుకొనుటకై వ్యగ్రతాపూర్వకంబుగ ద్వారమువైపు నకు వీక్షింపసాగితిని. కాని, యాతఁ డంబికాచరణమిత్రుఁడు. ఆ మహాశయుని గాంచినంతనే నేను ప్రఫుల్లచిత్తనైతిని. బాబూమహాశ యుఁడు విద్యాంసుఁడును వినోదియు సచ్చారిత్రుఁడునై యుండెను. వానిపలుకులు మిగుల ననుభవైక వేద్యములు- ప్రమాణయుక్తములు వానిమాట లెంతకాలము వినినను, విన గుతూహల మొదవుచుం డును. అతఁడు బ్రహ్మధర్మావలంబకుఁడు. కాని, వాని హృదయమం దుక్తవిషయాభిమానములేదు. బ్రహ్మధర్మమునం దనేక దోషములు ను నభావములును గలవని యాతఁడు స్పష్టహృదయంబుతో—నిష్ప క్షపాతబుద్ధితో స్వీకరించుచుండును. అతఁడు గమలాకిశోరుని మిక్కిలి ప్రశంసించుచుండును. నాతండ్రిగారును నవ్యసామాజికులును గమలా కిశోరునియందు ద్వేషభావముగలిగి యుండిరి. బాబూమహాశయుఁడు కమలాకిశోరుని విచారములను మననజేయుచు వానియెడల సానుభూ తిని జూపుచుండును. అతఁడు సరాసరిగ నాతండ్రిగారి కచ్చేరిచావడి లోనికేగెను. కొంతసేపయిపిదప నేనును గచ్చేరీచావడి లోనికేగి వానికి సాదరాభివందన మొనర్చితిని. అతఁ డధికప్రీతి నన్ను దనసమీ పమున నొకకుర్చీపయిఁ గూర్చుండుట కాజ్ఞాపించెను. పిదప బాబూ

మహాశయుఁడు నా తండ్రిగారితో, "రాఁబోవు యాదివారము ముఖ్యోపన్యాసకులెవరగుదురో మీరెఱుంగుదురా?" యని ప్రశ్నించెను.

తండ్రిగారు విశాదనొందిన స్వరంబుతో, "లేదు. నేనెఱుంగ" నని పలికెను.

అంత నతఁడు స్మితాననుండై, "పండిత కమలాకిశోర త్రిపాఠీ" రాఁబోవురవివారమున ముఖ్యోపన్యాసకుఁడగుటకు సమ్మతించి యుండె" ననెను.

తండ్రిగారు:—ఆశ్చర్యము! అతఁడు మిమ్మెచటఁ గలసికొనెను?

"మార్గమందు మేమిరువురముఁ దారసిల్లితిమి. అభివందనమున కుత్తరువొసంగి నేను వానిని రాఁబోవు రవివారమున ముఖ్యోపానకుఁడగుటకుఁ బ్రార్థించితిని. అతఁడెట్టి యాటంకమును బలుకక సహర్షంబుగ నా ప్రార్థనను స్వీకరించెను. ఇపుడు వాని వాస్తవమైన మతం బెయ్యది యో బోధపడఁగల"దని బాబూఅంబికాచరణమిత్రుఁడనెను.

తండ్రిగారు—మీ రనుచితకార్యమొనరించితిరి. రాఁబోవు మాసము మొదటి తేదీనుండి మేము కమలాకిశోరుని గర్వమంతయు నాశమొనరింపనుంటిమి. మీరు వానికిట్టి విధంబుగ నగ్రస్థాన మొసంగి గౌరవించుచుంటిరి. మంచిది. "బ్రహ్మధర్మానురాగిని" మొదటినంచికయందే చిత్రగుప్తుఁడను గల్పితనామంబుతో మన సమాజరహస్యంబుల వెల్లడించుచున్నవానివయి మిగులఁ గఠినంబగు సమాలోచనము జరుగును. మఱియు రమేశబాబు సతతము బొంబాయినగరమున నివసించుచుఁ బూర్వోక్తమాసపత్రికసంపాదన మొనరించుచుండు" ననెను.

అంబికాబాబు:—పరులుమనలను బరిహాసించుటకామాసపత్రిక యధికోపకరణముగాఁగలదు. దానివలనమనసమాజమందలిదోషములు మఱుఁగువడియుండుటకు మాఱుగ వానియంతటయవి యే వెల్లడికాఁగలవు. చ్ఛందగుప్తుని బోలు లేఖకుని సమాలోచనమువలనఁ బ్రత్యాలోచన

ము లిఖించుట సాధ్యమగు పనిగాదు. అయినను నేను మీ ప్రియత్న ములను జెడ్డవిగాఁదలంపను. పరమాత్ముఁడు మీ ప్రిత్నములయందోడ్పడుఁగాక! ఇఁక నేను సెలవుగైకొనియెద".

ఇవ్విధంబునఁ బలికి బాబూమహాశయుఁడు లేచినిలచెను. మఱియు నా తండ్రిగారివలన వీడుకోలును బడసి వెడలిపోయెను.

ఏసమయంబున రమేశచంద్రుని పత్త్రికావిషయికవిచారణ నా మానసంబును గలఁతపఱచుచుండెనో యా సమయంబుననే యుం బికాచరణమిత్రుని యకల్పితాగమనమువలన నావిచారశృంఖలము విచ్ఛిన్నంబయ్యెను. నేను గొంత సుఖమతినైతిని. బాబూమహాశయుఁడు వెడలినతోడనే కమలాకిశోరునిస్మృతి నా హృదయమందుఁ దట్టెను. నేనధిక ప్రిఫుల్లితనైతిని. కమలాకిశోరుని సందర్శించుటకు నా మానసమాతురము నొందసాగెను. ఆనాఁడును మఱునటిదినమునను నే కారణవశంబుననో వానిని సందర్శింప నేగనైతిని. మూఁడవనాఁడు రవివారము. తన్మూలంబున నాల్గవదినము సోమవారమునాఁడు కమలాకిశోరుని సందర్శించుటకు నిశ్చయించుకొంటిని.

నాఁడు రవివారము. అధిక ప్రిసన్నతతోడను, నుత్సుకతతోడను సాయంకాల మైదుగంటలెపుడుకొట్టునాయని ప్రితీక్షించుచుంటిని. ఐదుగంటలు కొట్టినతోడనే నేను నా తండ్రిగారివెంట సమాజమందిరమున కేగితిని. మందిరము విశేషరీతి నలంకరింపఁబడినను సామాజిక బృందమధికముగ నుండుటవలన నదిసహజముగ శోభాయమానంబుగ నుండెను. కమలాకిశోరుఁడు ముఖ్యోపాసకుఁడని యెఱింగియే నాఁడు విస్తారదర్శకులును గూడియుండిరి. నిత్యనియమానుసరణి బాలికామణులు మృదుమధుర కంఠస్వరంబులతో నీశ్వరస్తవము గావింపఁబడినపిదపఁ గమలాకిశోరుఁడుపన్యాసవేదికపయి నిలిచెను. అతఁడు దన మధురయోజస్వినీ గంభీరస్వరంబుతో నుపన్యాసమును బ్రారంభించెను.

అతఁడు లేచినిలిచినతోడనే దర్శకబృందమందు నిస్తబ్ధతవ్యాపించెను. మఱియు నుపన్యాసము పరిసమాప్తినొందుదనుక నెవరును, "ఊఁ" యనియయినను బలుకలేదు. ఎవరునుగునికిపాటుపడలేదు. ఉపన్యాసము మధ్య నెవరును లేచి వెలుపలకు వెడలలేదు. వాని యుపన్యాసమెల్లర కు నత్యంతప్రియకరమయ్యెను. విగ్రహారాధకులును, దాని నిందితులు ను, నాయుపన్యాసమును—నుపన్యాసాచాలకుని ప్రశంసింపఁదొడంగిరి. కమలాకిశోరుని వక్తృత్వశక్తి—వర్ణనశైలి-మనోహరభాష నాలించి యెల్లరు పరితుష్టులైరి. వానియుపన్యాసము నాలించియుఁ దద్విషయ మగుఁ బ్రజల ప్రశంసనాలించియు నాహృదయ ముప్పొంగఁదొడంగె ను. ఆనాఁడు మందిరమునుండి గృహమున కేగినపిదప నేనేయయోగ్యుని ప్రతిమను నాహృదయమందు నెలకొల్పియుండలేదనుదలంపు వొడము టవలన నా కధికాభిమానము జనించెను. మఱునాఁడవశ్యము వానిని సందర్శించి నామనోభీష్టమును వెల్లడించుటకు నిశ్చయించుకొంటిని. వానిసమ్ముఖమున కెటులేగుదును? వానితో నెటుల సంభాషింతును? నా మనోగతభావమెటుల విన్నవింతునను విషయముల యోజనయం దా రాత్రియంతయు జాగరణమందే కడపితిని. ప్రభాతంబయినపిదప నేను శయ్యను బరిత్యజించి ప్రాతఃకాలీనకృత్యములను నిర్వర్తించుకొ నుటకు వాటికలోని కేగితిని. తత్తరుణంబున నాకస్మికముగ నా తండ్రిగారిని నాతల్లి గదియందుఁగాంచి, యధికాశ్చర్యము నొందుచు నే నాగదిలోనికి వెళ్లితిని. ద్వారములోపల పాదమిడినంతనే హృదయ విదారకంబగు దృశ్యంబును గాంచితిని. నానోట నొక భయంకర సీత్కారము వెడలివచ్చెను.

ఆ హృదయాభీలదృశ్యమును దిలకించి నేనొక క్షణకాలమట్లు నిస్తబ్ధనై నిలచిపోతిని. ఆ భయానకదృశ్యమును గాంచినంతనే నా యంతఃకరణమున నొక ఘోరాఘాతము దవిలెను. నాశిరము దిరగఁ

దొడంగెను. నేను మానమునూని క్రిందఁ జతికిలఁబడితిని. దుఃఖావేగమువలనఁ గంఠావరోధము జనించెను. నే నేమియుఁ బలుకఁజాలనైతిని. కొంతసేపయినపిదప నేనొకొక యక్షరము గలుపుకొని, నాయనగారు! మాయమ్మ కేమయ్యెనని పలికితిని.

నాతల్లి—పరమపూజ్యురాలగు నాజనని—యత్యంతాసన్నమరణయైయుండెను. తండ్రిగారొక కౌచ్ పయిఁ గూర్చుండి తనయంకసీమ నామెశిరము నిడుకొని ప్రాణోత్క్రమణ సమయమును నిరీక్షించుచుండిరి. తల్లి నావైపున కూర్ధ్వదృష్టి నిగుడించెనుగాని, యేమియుఁ బలుకఁ జాలదయ్యెను. నేను నాజనకుని చరణసాన్నిధ్యమున గూర్చుండి పూర్వోక్తప్రశ్నమును గావించితిని. నాప్రశ్న నాలించినంతనే నా తండ్రిగారిహృదయము దుఃఖపూరితమయ్యెను. వారినేత్రములనుండి యవిరళాశ్రుధార ప్రవహింపఁదొడంగెను. నాతండ్రిగారు కాతరస్వరంబుతో, "లవంగ! ఈమె విషముగ్రోలినది. రమారమి యర్ధరాత్రిసమయంబున నేకార్యవశముననో మీతల్లి గదివెలుపలకువచ్చినది. ఆ సమయంబుననే రమేశుఁడు మెట్లపయినుండి క్రిందికిదిగి పోవుచుండుట నీమె కాంచినది. ఈమెకు నీపయి శంకజనించినది. నిన్నుఁ గులటగఁ దలంచి క్రోధాతిరేకంబున—లజ్జాతిశయంబున విషపాన మొనరించినది. నేనాభ్రమను నివారించితిని. కాని, యిప్పుడీమె ప్రాణములు దక్కుట కష్టతర" మనెను.

తండ్రిగారి పలుకులనాలించి నాయంతఃకరణమున దుఃఖముతో పాటు సంతాప ముత్పన్నంబయ్యెను. రమేశునిపయి నాకనివార్యంబగుఁ గ్రోధ ముప్పతిల్లెను. వాఁడంతరాత్రి కాలంబున మాగృహమున కేచెడుగు తలంపుతోడనో—నీచకామనతోడనో వచ్చియుండవలెను. అట్టితలంపు నాహృదయమందుఁ దట్టినతోడనే నా శరీరము కంటకమయంబయ్యెను. నామానసంబున నత్యంత దుస్సహవేదనము పుట్టెను.

నేను నాతల్లిక్రోవ్ముఁన నామస్తకమిడి కాతరస్వరంబుతో,అమ్మా! నేను నిరపరాధిని, క్షమింపుము" అని వేడితిని.

తల్లిస్థితి యత్యంత శోచనీయమయి యుండెను. రమేశుని బోలు దుశ్చారిత్ర్యపురుషుఁడు రాత్రికాలంబున—పదిరెండుగంటల వేళ తన యింటనుండి వెడలుటనుగాంచి నాతల్లి హృదయమందు భ్రమ లజ్జాక్రోధంబు లావిర్భావమగుట సహజము—సమంజసము. విష మును గ్రోలుటయందును నామె దోషమెద్దియులేదు. ఏలయన, నవు డామె పరవశత్వమునొంది యుండెను. ఎద్దానిని నిజమగు సంసారసుఖ మని వాకొనుచుందురో,-ఎయ్యదిగృహమేధియొక్క వాస్తవికగృహస్థధర్మ మని వచియించుచుందురో-ఎద్దానిని నిజంబగు సమాజసుబంధమనినుడు వుచుందురో యట్టి సుఖధర్మసుబంధముల కించిన్మాత్రాంశమయినను మాగృహమందు లేకుండుటచే నాతల్లిమానసము తొలుతనుండియు నశాంతిజ్వాలల కాహుతి యగుచుండెను. ప్రజల దృష్టియందు మా గృహము సుఖశాంతినికేతనముఁగ దృగ్గోచరంబగుచుండినను, నాకు గాని, నాతల్లికిగాని, తండ్రికిగాని యట్టి సుఖశాంతులెన్నఁడును లభించి యుండలేదు. మా ముప్వురమానసంబు లేపదార్థాభావమువలన నిరం తరము సంభ్రమ మొందుచుండెడివియో, యావస్తువెయ్యది? ప్రియ పాఠకపాఠికలారా! ఇపుడు కొలఁదిగొప్ప కొల్పోయినపిదప మాకది బోధపడెను. అయ్యది "ధార్మికశిక్ష" ధర్మము! ధర్మమని, వయికధి కముగఁ బలుకుచుండెడివారముగాని ధర్మముయొక్క వాస్తవికతత్త్వ మెయ్యదియో మే మెఱుంగము. కావుననే మాకింత శీఘ్రముగ నధో పతనము సంఘటిల్లెను.

ఏసమయంబున క్షమాయాచనకయి నాతల్లి పవిత్రహృద యము నామస్తకమిడితినో, యపుడు నా యంతరంగమున సహస్ర వృశ్చికము లొక్కమాఱుగ దంశ మొనరించినటుల ఘోరవేదన

గలుగఁదొడంగెను. బాల్యావస్థయందేవక్షస్థలి నా శిరము నునిచి దుగ్ధరూపామృతమును బానమొనరించి యుంటినో, నేఁడాహృదయ మందు భీకర భుజంగిని సదృశ్యంబగు నామస్తకము నునిచి నా పరమ పూజ్యురాలగు తల్లిని హననమొనరించుచుంటినిగదాయని నామనస్సు నకుఁ దట్టెను. నా దేహవల్లి యందగ్నివర్షమువర్షించి నట్లయ్యెను. నే నధిక శోకాకుల దుఃఖాభిరనైతిని. నాదేహము దగ్ధమయ్యెను. అంత లో నమృతము వర్షించినది. నాతల్లియింక క్షణకాలముమాత్రమే నా సహచరి. ఆమె ప్రాణప్రయాణ సన్నాహములు జరుగుచుండెను. ఆమె జీవనప్రదీపము నిర్వాణముగానుండెను. అధిక కష్టముతో—నత్యంత క్షీణస్వరంబుతో, "నీదోషమెద్దియులేదు. నీవు మంచి నడవడికఁగలిగి ప్రవర్తింపు"మని నాతల్లి పలికెను.

ఈపలుకులు నాతల్లియంతిమశబ్దము లయినప్పటికి నీ వచనముల వలన నాహృదయమునకుఁ గొంతశాంతి చేకూరెను.

ఇవ్విధంబున బలికి నాప్రియజనని పవిత్రాత్మ యీ నశ్వర జగతిని త్యజించి విశ్వతేజమందు లీనమయ్యెను.

ఎనిమిదవప్రకరణము.

దారుణనిరాశ.

నాతల్లి మాసంబంధమును ఖండించి స్వర్గలోకమునకుఁ దరలి పోయెను. ఇట మా సుహృద్గణము మమ్ములను బరిత్యజింపఁ దొడం గెను. తల్లి మరణించినతోడనే మాగృహమునం దెకొంచెము పవిత్ర త—కీర్తి—సుఖ శాంతులు గలవో యవియన్నియుఁ దమంతదాము విలీనమయ్యెను. మాయింట దాసదాసీజనంబులును బాచకులును ద్వారపాలకులును వెనుకటి తీరుననే యుండిరి. కాని, తల్లి స్వర్గవాసిని

యైనతోడనే మాహాత్మ్యమును శాస్త్రీయముగఁ జూడఁ దొడంగెను. వైజ్ఞానికదృష్టిఁ బ్రసంగతములను బరికించి బ్రహ్మసర్వావలంబకుల కేవిషయము మాశ్చర్యకరముగఁ బ్రతిభాసించెను. గృహమునందిట్టి యాకస్మిక పరివర్తనము నాతండ్రిగారి హృదయమునకు మిక్కిలి విలక్షణ పరిభావమును బొందఁజేసెను. శుద్ధాచరణ మనఁబెట్టిదియో గూఢతత్త్వ మవశ్య మిమిడియుండెనని వారికిఁ దోఁచఁదొడంగెను. నా తండ్రిగారు మిక్కిలి విద్యావ్యసనులు. తత్కారణంబున నాదినములలో వారివిషయజిజ్ఞాస ననేక గ్రంథముల నధ్యయనము నొనరించిరి. తత్కాలము నుండియే వారి స్వాభావికమగు భక్తిభావంబులు, వర్తనము మున్నగు సమస్తవిషయములయందు మార్పు చూపట్టఁదొడంగెను.

తండ్రిగారి ధర్మమతము వేఱు. తల్లి మతమన్యము. కాని, వారిరువురియందు మతద్వేషము గలిగియుండినను, వ్యక్తిగతద్వేషమించుకైనను లేదు. తండ్రిగారికి నాతల్లియందు నిశ్చలప్రేమ గలదు. ప్రియపత్నీ వియోగమువలన వారిహృదయము విదీర్ణమయ్యెను. "నా ధర్మాచరణము వేఱై యుండినను, నన్నామె పూజ్యనీయునిగఁ దలంచుచుండెను. నాపై నామెకుఁ బ్రగాఢానురాగము గలదు. ఆర్యలలనామణుల హృదయంబులెట్టి యుచ్ఛభావంబులతోఁ గూడియుండునో యిందువలన బ్రకటమగుచున్నది. మాయిరువురి మతములు ద్వివిధములయినను మాకు గృహకలహపరిభాషయే తెలియ" దని మా తండ్రిగారు పేమారు పలుకుచుండెడివారు. నా తల్లియందలి సహనశీలతయే యిందులకుఁ గారణము. పతిని దైవముగ భావించి వానిని సేవించుట, వాని యాజ్ఞను బ్రతిపాలించుట — ఆర్యలలనామణులకుఁ బ్రథమమైనట్టియు సత్యమైనట్టియుఁ గర్తవ్యములు. ఇట్టితలంపే నా తల్లియుఁ గలిగియుండెను. నా తండ్రిగారిమతముయెడల నామె యెంత తిరస్కారభావము గలిగియుండెడిదియో యంతకంటె నధికానురా

గము వారిపై నామెకుఁగలదు, అధికబుద్ధిశాలు రిది యొక గొప్పవిషయ ముగఁ దలంపరు. కాని, ఏ యోజనాపరులు—ఏవి వేదులు—ఏమనోవిజ్ఞానాచార్యులుగలరో వారికీ విషయకాఠిన్యము ననుభవమునకుఁ దేకమానరు. తల్లి మృత్యువువలనఁ దండ్రిగారిహృదయమునం దెంత గాఢాఘాతము దవిలెనో యీది వచింపఁదరముగాదు. నాతండ్రిగారు పదునైదు దినములవఱకు నింటనుండి వెలుపలకు వెడలలేదు. వారికి నాతల్లి సద్గుణములు — అనురాగము — పాతివ్రత్యము — నిజసేవల స్మృతి గలుగు నప్పుడెల్ల వారి మానసము దుఃఖ నిమగ్నమగుచుండెడిది. వారినేత్రములనుండి యనర్గళాశ్రుధారలు ప్రవహించుచుండెడివి. ఆసమయంబున దండ్రిగారి స్వాంతనభారము నాపైనను నన్నూఱడించు భారము నాతండ్రిగారిపైనను బడుచుండెను. అట్టిసంకటమువలన నేనుకూడ నొక నెలదినములువఱకు గృహమునుండి వెలుపలకు వెడలలేదు.

తల్లిమరణకారణమున నా హృదయమునం దెట్టి యవస్థ జనియించియుండెనో దానిని జిత్రించుటకు నా లేఖినియందు శక్తి చాలదు. నా స్వాభావికము—నడవడిక—నాతల్లియిచ్ఛకు విరుద్ధమయియుండినను నాపై నామెకు నిస్సీమప్రేమగలదు. నాతల్లిమరణమునకు నేనే కారణభూతురాలనను విషయ మెప్పుడు జ్ఞప్తికివచ్చుచుండెనో యప్పుడు నాకధికగ్లానియు నత్యంతక్షోభముఁ గలుగుచుండెను. నా సుఖసౌందర్యసంపదలకు లక్షలకొలఁది ధిక్కారములనొసంగియుంటిని. నాజీవన మసహ్యముగను భారముగను దోఁచెను. ఆరమేశునిపయి నాకనివార్యంబగుఁ గ్రోధముజనించెను. నాకు వాని నామముచ్ఛరించుటకుఁ గూడ జెడుగాఁదోపసాగెను. నాతండ్రిగారును బత్నీవియోగమునకు రమేశుఁడే ముఖ్యకారణుఁడని వానిని దిరస్కరింపసాగిరి. ఏదినమున నాతల్లి మా బాంధవ్యమును ఖండించివైచెనో యాదినముననే రమేశుఁడు "విశ్వాధ

ర్మానురాగినీ" పత్రికాసంపాదనమునకు బొంబాయినగరమునకు వెడలి యుండెను. తత్కారణంబున నాతండ్రిగారితో వాని సమావేశము మరలఁ గలుగదయ్యెను.

కాలగతి యపరిహార్యమైనది. సుఖవంతుఁడుగాని దుఃఖితుఁడుగాని, చింతితుఁడుగాని, నిశ్చింతుఁడుగాని, దరిద్రుఁడుగాని విద్వాంసుఁడుగాని, భోగిగాని యోగిగాని, యేకదేశావస్థయందుండినను, అదివారినందఱను సమానముగఁ దనవెంట నీడ్చుకొనిపోవును. మృత్యుపర్యంతము దాని వెనుదీయుశక్తి యెవరికిని గలుగదు. ఎవఁడేనియుఁ గొంతసేపు నిలచి కాని, రెండడుగులు వెనుకకువైచికాని, మరల దానిని వెంబడించుటకుఁ దలంచిన నటు లొనరింపఁజాలఁడు. మన యాయువునుండి యొక నిమిషకాలమేనియు గూడబెట్టఁదలంచిన నయ్యది సాధ్యముగాదు. ముందు మార్గము వికటముగ నెఱింగి "నేను రా"నను వచనమును విననేవినదు. దానివెంట నిస్తబ్ధతతోఁ జనుటకంటె మేలుగలదు. ఒకప్పుడది మనలను నందనవనంబున విహరింపఁజేసిన, మఱియొకతఱి తప్తమరుభూమికీడ్చు. ఒకతేప సుఖశైలశృంగ మధిష్ఠింపఁజేసిన మఱియొకసారి దుఃఖసాగరమందు మునుకలు వేయించును. ఎంతని వర్ణింపఁదగు! కాలపరిభ్రమణమువలన ప్రాణుల పరిస్థితులయందు క్షణక్షణము బరివర్తనముగలుగుచుండును. నాపరిస్థితి పరివర్తనమునకుఁ గారణ మా కాలమే! తొలినాఁడు నాతల్లికయి శిరమువ్రక్కలు జేసికొంటిని. మఱునాఁడు కేవలము గన్నీటిని బ్రవహింపఁజేసితిని. మూఁడవనాఁడొకప్పుడు కన్నీటిని విడచిన మఱియొక సమయంబున స్వస్థతనొందియుంటిని. మఱికొన్ని దినములు గతించినపిదపఁ దల్లి స్మరణగలిగిన కన్నులనీరు మాత్రము నింపుచుండెడివాఁడను. ఇప్పుడెక నిట్టూర్పుతోఁ బనికడచిపోవుచున్నది. ఇదియంతయుఁ గాలముయొక్క మహేంద్రజాలము. దానిసహవాసమున గొన్నినాళ్లకు జననీవియోగజనితదుఃఖమును విస్మృతినొందఁగలిగితిని.

మఱియు నాభావిజీవన మానసమునకుఁ గూర్చి విచారింపఁదొడంగితిని.

తల్లి మరణించినపిదప సాధారణముగ నొక నెలదినములింటి యందే కడిపితిని. అటుపిదపనుండియు నాహృదయమున విహారశోకయాత్ర సుఖకరమగుటకే యుపాయము నవలంబింపవలయునను ప్రశ్న పలుమాఱులు పుట్టుచుండెను. తల్లిమరణదుఃఖమువలన నాచిత్తము క్లాంతమును దుర్బలమునై యుండెను. కర్తవ్యకరంబుగ నేనేయుపాయమునుదలంచిన నదియే నాకసుఖకరముగఁ బ్రతీతముగాఁదొడంగెను. నావివాహప్రశ్న యీసమయంబున నత్యంతవికటరూపమును దాల్చియుండెను.

అప్పుడప్పుడు తండ్రిగారీవిషయమున నన్నుఁ బ్రశ్నింపఁగోరుచుందురు. కాని, రమేశునిపై నాకుఁ బూర్ణంబగు ఘృణత్వముదయించి యుండుటచే స్పష్టరూపంబున నన్నుఁ బ్రశ్నింపఁజాలకుండిరి. నే నంత దనుకఁ గమలాకిశోరునియందలి యాశను విడువనైతిని. నా దౌర్భాగ్యవశంబున నతఁడు నన్ను స్వీకరింపకున్న నాజీవితమంతయు బ్రహ్మచర్యవ్రతమందుఁ గడపవలయు ననుకొంటిని. తల్లిమరణానంతర మొకమాసము గతించినపిదప నేను కమలాకిశోరుని సందర్శించుటకుఁ బెక్కుసారులు తలంచితిని. కాని, నిష్కారణముగ వాని సమీపమునకేగుట నా కనుచితముగఁ దోఁపఁదొడంగెను.

నేనొకనాఁడు రెండుజాములవేళ కచ్చేరిచావడియందొక వాలు కుర్చీపయిఁ బరుండి వైద్యగ్రంథమును జదువ నారంభించితిని. అంతఁ దపాలవాఁడరుదెంచి తపాలిచ్చి వెడలెను. ఉత్తరములను వార్తాపత్రికలను బల్లపయి నిడి నూతనముగఁ జూపట్టుచుండిన మాసపత్రికపైగల యావరణము నత్యంత యుత్కంఠపూర్వకంబుగఁ జించితిని. హిందీ సాహిత్యమందు నాకధికానురాగము గలదు. తన్మూలంబున వార్తాపత్రికలను మాసపత్రికలను నధికాభిరుచితోఁ జదువుచుందును. కవరును జించి కొంచెమంత నది రమేశచంద్రుని "విశ్వధర్మానురాగిని"

యైన మానపత్రిక. దాని [illegible] గాఁ జూ పట్టుచుండెను. ముద్రితమై [illegible] పత్రి మును ద్రిప్పినంతనే [illegible] మానపటము నాకు దృగ్గోచరంబయ్యెను. [illegible] ఆ చిత్ర మును గాంచినంతనే నా [illegible] నా యంతఃకరణము [illegible] దేశ స్నేహదాయకంబగు [illegible] మునఁ బొడతెంచెను. నే [illegible] నా పత్రికపై పునఃపునఃఁ జూడఁదొడంగితిని.

ఆ మనోహర పత్రికను [illegible] నాయంబులను — వారి బిఱుదములనువిచారించి యెవరా [illegible] రో, వారికి సంపాదకమహాశయుఁ డొక [illegible] యు విద్వాంసుఁడని [illegible] సంపాదకుని తుదారాంతఃకరణపరిచయముగలిగి [illegible] గాం చినంతనే [illegible] మానపటము నా పుస్తకమునుండి చించి [illegible] బార వైచితిని. మఱియు దానిని [illegible]! నీ క్షుద్ర హృదయ స్వరూప [illegible] నిది యీ పుస్తకమునందుంచుటకుఁ దగియుండ [illegible] పలికితిని.

ఆ మానపత్రికను గాంచినంతనే [illegible] నాకు జ్ఞప్తికి వచ్చెను. పెద్దపెద్ద [illegible] మనోజ్ఞము లుగఁ జూపట్టుచు, [illegible] కురూపతి దృష్టిపాతంబగు కరణి [illegible] స్థితియు నట్లుండెను. దాని [illegible] — [illegible] — నామముల తునుక [illegible] అక్షరముల

మఱియు నాభావిజీవన యానమునుగూర్చి విచారింపఁదొడంగితిని.

తల్లి మరణించినపిదప సాధారణముగ నొక నెలదినములింటి యందే కడిపితిని. ఆయవధియందు నాహృదయమున విహారోకయాత్ర సుఖకరమగుటకే యుపాయము నవలంబింపవలయునను ప్రశ్న పలుమాఱులు పుట్టుచువచ్చెను. తల్లిమరణదుఃఖమువలన నాచిత్తముక్లాంతమును దుర్బలమునై యుండెను. తత్కారణంబున నేనేయుపాయమునుదలంచిన నదియే నాకుసుఖకరముగఁబ్రతీతము గాఁదొడంగెను. నావివాహప్రశ్న యానమయంబున నత్యంతవికటరూపమును దాల్చియుండెను.

అపుడపుడు తండ్రిగారీవిషయమున నన్నుఁ బ్రశ్నింపఁగోరుచుందురు. కాని, రమేశునిపై నాకుఁ బూర్ణంబగు ఘృణాత్వముదయించియుండుటచే స్పష్టరూపంబున నన్ను బ్రశ్నింపఁజాలకుండిరి. నేనంతదనుకఁ గమలాకిశోరునియందలి యాశను విడువనైతిని. నా దౌర్భాగ్యవశంబున నతఁడు నన్ను స్వీకరింపకున్న నాజీవితమంతయు బ్రహ్మచర్యవ్రతమందుఁ గడపవలంచుచుంటిని. తల్లిమరణానంతర మొకమాసము గతించినపిదప నేను కమలాకిశోరుని సందర్శించుటకుఁ బెక్కుసారులు తలంచితిని. కాని, నిర్హేతుకముగ వాని సమీపమున కేగుట నాకనుచితముగఁ దోఁపఁదొడంగెను.

నేనొకనాఁడు రెండుజాములవేళ కచ్చేరీచావడియందొక వాలుకుర్చీపయిఁ బరుండి వైద్యగ్రంథమును జదువ నారంభించితిని. అంతఁ దపాలవాఁడరుదెంచి తపానిచ్చి వెడలెను. ఉత్తరములను వార్తాపత్రికలనుబల్లపయినిడి నూతనముగఁజూపట్టుచుండిన మాసపత్రికపైగల యావరణము నత్యంత యుత్కంఠ పూర్వకంబుగఁ జించితిని. హిందీ సాహిత్యమందు నాకధికానురాగము గలదు. తన్మూలంబున వార్తాపత్రికలను మాసపత్రికలను నధికాభిరుచితోఁ జదువుచుందును. కవరునుజించి కాంచునంత నది రమేశచంద్రుని "విశ్వధర్మానురాగిని"

యను మానపత్రిక. దాని ముఖపత్రము మిగుల మనోహరముగఁ జూపట్టుచుండెను. ముద్రణము దేటగను బహుశ్రద్ధముగ నుండెను. ముఖపత్రమును ద్రిప్పినంతనే సంపాదకుఁడగు రమేశచంద్రుని ఛాయాపటము నాకు దృగ్గోచరంబయ్యెను. మానపత్రిక — మానచిత్రము. ఆ చిత్రమును గాంచినంతనే నా హృదయమునందధిక క్రోధాగ్ని యుదయించెను. నా యంతఃకరణము కోపసంతాపములతో నిండిపోయెను. క్రోడనే స్వేదధారాయుతంబగు నా ముఖము క్రూరత్వముచే నా హృదయపు రూపమువలెఁ బొడతెంచెను. నే నత్యంతతీక్ష్ణ తిరస్కారపూర్వకదృష్టి నా పత్రికపై పునకుఁ జూడఁదొడంగితిని.

ఆ మనోహర పత్రికను — లేఖకుల నామంబులను — వారి బిరుదములను విచారించి మొదట నా సంపాదకుని విశేషము నవలోకింతురో, వారికి సంపాదకమహాశయుఁ డొక మహాభగవద్భక్తుఁడును సజ్జనుఁడనియు విద్వాంసుఁడనియు దోఁచకమానదు. కాని, మొదట నా సంపాదకుని యుదాంతఃకరణపరిచయముగలిగియుండురో నా చాతని చిత్రమును గాంచినంతనే క్రోధభ్రాంత్యములను బ్రదర్శింపక మానరు. నేనా ఛాయాపటము నా పుస్తకమునుండి చించి తిరస్కారపూర్వకముగ భూమిపయిఁ బారవైచితిని. మఱియు దానిని నా కాలితో నూని — "నీచుఁడా! నీ క్రూరహృదయ స్వరూపము నీ చిత్రమునందుఁ బ్రతిఫలించుచుండిన నిది యీ పుస్తకమునందుండుటకుఁ దగియుండదు" అని నేను పలికితిని.

ఆ మానపత్రికను గాంచినంతనే మాలగిరి వ్యాపారము నాకు జ్ఞప్తికి వచ్చెను. పెద్దపెద్ద మొత్తముల పత్రికలు దవ్వులకు మనోజ్ఞములుగఁ జూపట్టును, సమీపించి కాంచునంతట మనోహరత్వము బహులగ కురూపత దృష్టిపాతంబగు కరణి సంపాదకమహాశయుని స్థితియు నట్లుండెను. వాని చిత్రము — పత్రికా బాహ్యస్వరూపము — నామముల తునకలు రెండునుమూఁ డాంగ్లభాషావర్ణమాలాక్షరముల

విభూషితులగు విద్వాంసుల వ్యాసములనుగాంచి—సంపాదక మహా శయుఁడు బృహస్పతి కాకపోయినను వాని సమకక్షు విద్వాంసుఁడని తప్పకతలంతురు. కాని, వానిహృదయ పటలమును విప్పిగాంచునెడ "వ యోముఖ విషకుంభ"మని సహజముగ వారినోట వెలువడకమానదు. ఆపత్రిక నాచేతియందున్నంతవఱకు నాచేయి వడవడ వడఁక సాగెను. అంత నొక యగ్రలేఖపయి నాదృష్టి పడెను. ఆటుగాకుండిన నేనా పత్రికను బాఱవైచి యుందును. రమేశుని చిత్రపటమును జించినతో డనే "చంద్రగుప్తుని ప్రమాద"మను శీర్షిక కన్పట్టెను. ఈ వాక్యమును జదివినంతనే నా హృదయ మందిరమందుఁ గమలాకిశోరుని మనోహర ప్రతిమ చిహ్నితమయ్యెను. నేను నామానసంబున నా ప్రతిమకు భక్తి పూర్వకముగఁ బ్రణామము నాచరించితిని. చిత్రగుప్తుఁడను నామ మ న్యవ్యక్తిది కాదనియు నాప్రియుఁడగు కమలాకిశోరుని కల్పితనామమని యుఁ బాఠకమహాశయు లెఱింగియే యుందురు.

ఆమహానుభావుని విషయమున నానీచుఁడు తనభుజంగిని సదృశం బగు లేఖనితో నేవిధమున మషీవిషమును గ్రక్కియుండెనో దాని నెఱుంగుటకునాకు సహజముగఁ గోరికపుట్టెను. నేనత్యంతసూక్ష్మదృష్టి నాలేఖను జదువ నారంభించితిని. ఆలేఖయందు చిత్రగుప్తునిపయి నశ్లీలా సభ్యతాపూర్ణ శబ్దంబులను గుప్పించియుండెను. చిత్రగుప్తుఁడు మిక్కిలి సౌమ్యమయినట్టియు—సభ్యతాపూర్వక మయినట్టియు భాషయందు నిరాక్షేప నిష్పక్షపాతబుద్ధి మాబ్రహ్మధర్మము నధిక్షేపిం చుచు విమర్శించి యుండెను. రమేశుఁడు సరిగా దానికి వ్యతిరేకమార్గ మనుకరించెను. రమేశునిలేఖను జదివిన ప్రతిధీశాలియు నీలేఖ కేవలము నిందా ప్రయోజనమాత్రమే యనియు, లేఖకుఁడేవిధము చేతనైన జంద్రగుప్తుని న్యూనతపఱచుటకుఁ బ్రయత్నించుచుండెననియుఁదలంపక మానఁడు. నా హృదయమందుఁ గమలాకిశోరుని విషయముననే

పూజ్యబుద్ధిగలదో యది యాలేఖను జనవృటవలన గొంచమైనను న్యూనత నొందలేదు. మఱియు వానిపయి నాకధికశ్రద్ధాభక్తులు వృద్ధి యయ్యెను. ఇదియునుగాక పత్రికయందలి యితర వ్యాసములనుగూడఁ జదివితిని. కాని, యవియన్నియు ఘృతకోశాతకీ న్యాయమును బూర్ణ రూపంబున సార్థక పఱచుచుండెను.

ఏయే మహాశయు లాపత్రికయందు వ్యాసములను వ్రాసి యుండిరో వారి ఛాయాపటములు దానియందుఁబ్రకటింపఁబడియుండుట చే యా పత్రికయందలి యధికోల్లేఖనీయమగు విషయము. అధునిక కాలమందు మాతృభాషహిందీ మిగులహీనస్థితియందుఁగలదు. విద్వాం సులు ననుభవశాలురు నగు లేఖకుల యభావమొకటియు, రెండవది, ఏపదియిరువదిమంది లేఖకులు గలరో వారు స్వార్థత్యాగభావముతో భాషాసేవఁజేయ నెఱుంగకుండుటయు,మూఁడవది;స్వార్థపరత్వము వారి ప్రతినాళమునందును బూర్ణరూపంబుననిండియుండుటయు ముఖ్యకారణ ములు. మఱియు వారు ప్రతిష్ఠాసంపాదనమందెటుల మత్తులయియుందు రన; నొక చిన్న పుస్తకమును రచియించి, తోడనే దానియందుఁదమ ఛాయాపటమునుబ్రకటించుచుందురు. వారలీతలంపుతోడనే గ్రంథరచ నకుఁగడంగిరనుట తేటతెల్లమగుచుండును. హిందీభాషాలేఖకులందఱట్టి వారని, నాపలుకులందలి తాత్పర్యముగాదు. కాని, యధిక సంఖ్యాకు లగు లేఖకులు మితిమీఱిన కీర్తిసంపాదనాసక్తులుగనుండిరని నేనునిశ్చ యపూర్వకముగఁ దెలుపఁజాలుదును.

హిందీసాహిత్య లేఖకులయట్టి లాలసను ధూర్తుఁడగు రమేశచం ద్రుఁడు పూర్ణముగ నెఱింగియుండెనని నేనూహించితిని. ఎందుచేతనన, నతఁడు స్వయముగఁ గీర్తిలోలుపుఁడు. తన్మూలమున బత్రికా గ్రాహకుల సంఖ్య వృద్ధిపఱచుటకును, దాని నుత్తమోత్తమ లేఖలచే విభూషితమొనరించు తలంపుతోడను లేఖకుల ఛాయాపటములను బ్ర

చదివెడు నిర్వాహకపద్ధతి నారంభించెను. ఆపత్రికను మదివఱకవలోకించి ప్రాణహీనంబగు దేహమునకు త్రిప్పియాకర్షణ గలిగియుండునో యదియే యీమాన పత్రికయందును గలిగియున్నదని నేను నిశ్చయించుకొంటిని. నిక్కముగ నాపత్రిక నా మనోరంజకమగు పుస్తకంబై జూచుట కధిక సామగ్రి కలదు. ఈవిషయమునందు నిప్పుడటిని దాచుకొని, యాపుస్తకమును నా తండ్రిగారి పుస్తకములను వెదకుటకై బోవుచుంటిని. అంతఁదటాలున నా మానసికస్థితి నింకొకమారు మార్పుజెందించెను. ఆపత్రికయందుఁజిత్రిగుప్తుని కమలాకిశోరుని ప్రాణ కేతనమగు నుండెను. నే నీ నెపమునా ధారముగఁగొని కమలాకిశోరుని సందర్శించుటకుఁ దలంచితిని. కాని, కమలాకిశోరుఁడే చిత్రిగుప్తుఁడని నిదర్శనములు నాయొద్ద నేమియు లేకుండుటచే నాయుత్సాహభంగమాయెను. నేనధిక విపత్తునందుఁ జిక్కుకొంటిని. కాని, యాసమయమందె నా దృష్టి టేబిలుపయినుండిన యొక కార్డు పయిఁబడెను. దానిని జదివినంతనే నా కా విచారము తొలఁగి పోయెను. ఆకార్డు రమేశచంద్రుఁడు నాతండ్రిగారిపేర వ్రాసి యుండెను. దాని యందిటుల గలదు. "నేను నానెపయందు విశ్వధర్మానురాగిని మొదటిసంచికను బంపుచుంటిని. ఆసంచికయందు చిత్రిగుప్తుఁడను కమలాకిశోరుని సమాలోచనను యధాశక్తి ఖండించియుంటిమి ". ఇటులఁజదివి నే నధికప్రసన్నుడనైతిని. ఆకార్డును, బత్రికను దీసికొని తక్షణమే కమలాకిశోరుని సందర్శించుటకు బయలు దేరితిని.

అంతకుఁబూర్వమొకటి రెండుమారులు కమలాకిశోరుని గలిసికొనుటకుఁబోయి యుంటిని. ఆసమయంబున నా మానసంబున నెట్టి యవస్థ జనించియుండెనో యట్టి సంకటమే మరల నీ మారును నా స్వాంతమును వేధింపసాగెను. అనేక కళంకలు నా హృదయధామమందుఁ దలసూపఁదొడంగెను. ఒకప్పుడాశాసుందరోద్యానము దృగ్గోచరమగుచుండిన మఱియొకటి నిరాశా సాంద్రనీహార భూమి చూపట్టు

చుండెను. ఏతాదృశంబగు మానసిక ద్వివిధావస్థయందుఁజిక్కి నేను కమలాకిశోరుని గృహద్వారముచెంతకుఁజని నిలువఁబడితిని. తొలిసారి కనిపించిన ద్వారపాలకుఁడే నేఁడును నాకు నమ్రతాపూర్వకంబుగ నమస్కరించి, నా యాగమన వృత్తాంతము తన యజమానునకు సూచించుట కేగెను. అనతికాలములోనే యతఁడు క్రమ్మఱివచ్చి నన్ను కచ్చేరీ చావడిలోనికిఁదోడ్కొని వెళ్లియొకకుర్చీనిజూపికూర్చుండుఁడ నెను నేనుకచ్చేరీచావడిలోని కేగినంత నే కమలాకిశోరుని సందర్శనలాభముగలుగునని తలంచి కొలఁదిగ భీతిల్లితిని. కొంచెము హర్షిత చిత్తయునైతిని. కాని, వానిదర్శనము నాకుఁగలుగలేదు. కచ్చేరీచావడికిఁ జేరి పుస్తకాలయ మొకటి కలదు. అచటఁ గమలాకిశోరుఁ డేకాగ్రచిత్తంబుతో నేమియో వ్రాయుచుఁగూర్చుండియుండెను. ద్వారపాలకుఁడరిగి నేను కచ్చేరి చావడియందుఁ గూర్చుండియుండుట మరల వానికిసూచించెను. ఆసమాచారము వినినతోడనే యతఁడు సంకుచితుఁడయి కుర్చీనుండి లేచి కచ్చేరిచావడిలోనికరుదెంచి నాకు సాదరాభివందన మొనరించి "లేఖనమున నిమగ్నుఁడనై యుండుటవలన నా రాకయందుఁగొంత విలంబమయ్యెను. దయతో క్షమించెదరుగాక" అనెను.

"కమలాకిశోరునకు నేనేమి యుత్తరము నొసంగవలయును? ఏవిధంబున వానితో సమముగ నావినీతభావమును వ్యక్తీకరింపవలయు?" నని యోజింపఁ దొడంగితిని. వాని సందర్శనము లభింపనంతవఱకు నేను వానితో నిటుల సంభాషింతు, నిటులఁ బ్రశ్నింతు, నని తలంచుచుండెడిదానను. కాని, నేఁడతఁడు సాక్షాత్కరించినను వానితో నేమియుఁ బలుకఁజాలనైతిని. తుదకు నామనస్సునకుఁ గొంతధైర్యమును గూర్చుకొని సాహసపూర్వకంబుగ నిటులఁ బలికితిని—"అటులఁ దమరు వచియింపఁదగదు. నారాకవలన మీకార్యమందుఁ గొంత విఘ్నము గలిగినది. అందువలన నన్నే మీరు మన్నింపవలయు"నని పలికితిని.

"కాదు. కాదు. నాకార్యముకంటె మీదర్శన మధికమూల్య వంతముగఁ దలంతును. తమరు మాగృహమునకు విచ్చేసి నన్ను గృతార్థునిగ నొనరించుట కెట్టి శ్రమను గైకొంటిరో తదర్థమనేక ధన్యవాదములనుగావించుచుంటి"నని కమలాకిశోరుఁడు నుడివెను.

కమలాకిశోరుని వినమ్రభావము—మధుర భాషణములవలన నేనధికప్రమోదచిత్తనయితిని. వాని నిష్కపటహృదయాంతరాళము నుండి వెడలిన మధురశబ్దములు నాపయి నింద్రజాలమును విస్తరింపఁ జేసెను. అక్కారణంబున నేను కొంత లజ్జావశీభూతనయి—సంకోచ వశంబునఁ గొంతసేపటివఱకు నవనతవదననై కూర్చుండియుంటిని. క్రమ క్రమముగ నాయంతరంగమున ధైర్యసాహసము లుత్పన్నంబయ్యెను. తలనుపై కెత్తి తెఱచియుండిన ద్వారమార్గమున వానిపుస్తకాలయము ను బరికింప సాగితిని. పుస్తకాలయమందు నాలుగై దద్దపు బీరువాలు గలవు. వానియందు సంస్కృతము, హిందీ, బంగాళీ, మరాటీ, ఆంగ్ల భాషాపుస్తకములు వరుసలుదీర్చి సవరింపఁ బడియుండెను. అవి పెక్కు విషయ గ్రంథములు. కుడ్యములపయిఁ గొన్ని ఛాయాపటములును జిత్రపటములును గలవు. వానియందుఁ గర్మయోగి శ్రీకృష్ణభగవానుఁ డరదము నధిష్ఠించి యుండుటయుఁ గర్తవ్యపరాఙ్ముఖుఁడగు నర్జునుఁడు భూమిపయి నిలిచి ముకుళితహస్తుఁడయి శ్రీకృష్ణచంద్రుని యుపదేశవాక్యములను ధ్యానపూర్వకముగ నాలించుచుండుటయుఁ జిత్రింపఁబడియుండిన యాచిత్తరువు మిగుల దర్శనీయము. మఱియు రెండు పటము లుల్లేఖనీయములు. అందొకటి రామకృష్ణపరమహంస స్వాములవారి చిత్రము. రెండవది, రామతీర్థస్వాములవారి ప్రతిబింబము. ఈపటములు మూఁడింటిపయినను తెల్లనిగులాబి పూదండ లలంకరింపఁబడి యుండెను. అందువలన నీమూఁడు పటముల కనుదినము పూజ జరుగుచుండెనని నేను స్థిరపఱచుకొంటిని. కమలాకిశోరుని పుస్త

మెఱుంగులకయి శ్రీకృష్ణభగవానుని పటమువైపునకు నావ్రేలితో సం కేతించుచుఁ గౌతూహలపూర్వకంబుగ, "నీతఁడు తమ యారాధ్యదేవ తయయి యుండనోపు" నంటిని.

కమలాకిశోరుఁ డాచిత్రపటమునకు సాదరాభివందన మొనరించి "ఔను! ఎవరీ జగతినుండి నిరాశాచిత్తులగుచుండిరో—ఎవరి పురుషా ర్థము క్షీణించుచుండెనో—ఎవరీ సంసారమును మాయాజాలముగఁ దలంచి తమ కర్తవ్యపథచ్యుతులగుచుండిరో—యట్టివారిని నిజకర్మ వీరులుగ నొనరించునట్టియు, వాస్తవికకర్తవ్యజ్ఞానమును బోధించునట్టి యుఁ గర్మయోగి భగవానుఁడు శ్రీకృష్ణపరమాత్మ నాయారాధ్య దేవత" అని పలికెను.

ఆహా! ఈవాక్యము లెంత గాంభీర్యముగను నర్థసంపూర్ణముగ నున్నవి? మరల నేను విస్మయవ్యంజక స్వరంబుతో—"తమకు సమాజ మందిరమున బ్రహ్మధర్ములగు కాలంబున విగ్రహారాధన మెన్నఁడు జేయ కుందునని ప్రతిజ్ఞాపత్రముపయి సంతకము చేసియుంటిరికదా! అపుడు బహుశః తమ రీవిషయమును మఱచియుందురని" నేను పలికితిని.

కమలాకిశోరుఁడు—"నాకు బాగుగజ్ఞప్తియందుఁగలదు. కాని యాత్మోన్నతికై నేను జేయు ప్రయత్నములలో నదియొకటి. నేను బ్రహ్మధర్ముఁడనయిన పిదప నది యాత్మోన్నతికి మార్గముగాదనియు, నవనతిమూలమనియుఁ దెలిసికొంటిని. ఓపరమపితా! నేను పాపిని. పా పాత్ముఁడ. శక్తిహీనుఁడనని తన హీనత నొకకల్పితేశ్వరుని సమ్ము ఖమున బ్రకటించుట హాస్యాస్పదమని నాయభిప్రాయము. వేదములు, ఉపనిషత్తులు, భగవద్గీత మున్నగు గ్రంథములయందు నీశ్వరుని నిరా కారత్వము సిద్ధాంతీకరించఁబడి యుండెను. సమస్తబ్రహ్మాండమును దన తేజమందుఁ జైతన్యమును జాగ్రతయుఁ గలిగింపఁజాలునట్టిశక్తి సమా వేశ మావిచారమందుఁ గలదు. మన యాచార్యు లాత్మనే పర

మాత్మయని వివరించియుండిరి. కాని విశ్వధర్ములు తమ్ము బతితులు గను గాపురుషులుగను స్థిరపఱచుచుండిరి. నాపలుకులు తమకుఁ జెడు గఁ దోఁచినను మంచిగఁ దోఁచినను మీ బ్రహ్మధర్మము సంసారవాస సలకును నీచప్రవృత్తులకును బూర్ణోత్సాహమును గలిగించు" ననెను.

కమలాకిశోరుని విద్యాపారీణతయు నుచ్ఛభావములను గాంచి నేను మిగుల విస్మితనైతిని.

నేను:—అగుచో, తమరు బ్రహ్మధర్ములకుఁ బ్రతిద్వంద్వులని పలుకక దీరదు.

కమలా:—వారి మతముపై నాకు ద్వేషము గలదు. కాని, యేవ్యక్తి విశేషముతోడను గాదు.

నేను:—తమరు చిత్రగుప్తుఁడను కల్పిత నామముతోఁ దఱచుగా వేఱ్వేఱు మాసపత్రికలయందు బ్రహ్మధర్మమునకు విరుద్ధము గ లేఖలను వ్రాయుచుంటిరని బ్రహ్మధర్మగణమునకుఁ దమ పయి నధికాసూయగలదు. చిత్రగుప్తుఁడు తమరే యగుదు రా? యని నేను ప్రశ్నించితిని.

కమలా:—ఔను. నేనే చిత్రగుప్తుఁడను సాంకేతిక నామముతో లేఖ లను వ్రాయుచుంటిని. కాని, తన్మూలంబున వార లసూయా పరులు కాఁగూడదు. నేను వారిధర్మమందలి యనేక దోష ములను జనసామాన్య సమ్ముఖమున నునిచి వారి యయోగ్య తను బారదోలుటకుఁ బ్రయత్నించుచుంటిని. దీన వారు నా పయి నసూయాభావమును వహించుచున్నారు. వారి ధర్మమం దాత్మోన్నతిమాత్ర మెంతకలదో దీనివలన నూహింపఁదగు. నా టీకాత్మకంబగు యొకలేఖ నాధారముగఁ గొని కతిపయ సమాజసదస్యులు నాపయి నభియోగమును గొనితెచ్చుటకుఁ గోరుచుండిరని నేనువినియుంటిని. కాని యట్టి చట్టము లేకుంచుట

వలన వారు విఫలమనోరథులయిరి. ఇయ్యది బ్రహ్మధర్మలకుఁ బ్రశంసాయోగ్యంబగు కార్యమేమో తమరే యోజింపుఁడు.

కమలాకిశోరుఁ డత్యంత గాంభీర్యముగను నమ్రతాపూర్వకముగను వార్తాలాపములను గావించుచుండెను. వాని వచనంబు లందెట్టి కల్పితములును లేవు. అంతయు స్పష్టహృదయుంబుతో వచియించుచుండెను. నేను వానియొద్దకు వాని ధర్మమతము నెఱుంగుటకే యేతెంచి నటు లతఁడు భావించుచుండెనని వాని సంభాషణశైలినిబట్టి నే నూహించితిని. నేను వచ్చియుండిన విషయమే వేఱుగఁగలదు. నా సౌందర్యమువలన—నావీణావినిందితకంఠస్వరమువలన—నాయభినయము వలన—నాపరిధానావలోకనమువలన—వాని హృదయము చలించుననియు, నా కౌశలము సఫలత నొందుననియుఁ దలంచితిని. కాని, వానియందుఁ జాంచల్యము లేశమయినను దృష్టిగోచరము గాదయ్యెను. అద్దియునుగాక వాని వ్రసంగధోరణి మఱియొక వైపునకుఁ బఱగిడుట గాంచి నేను చింతాగ్రస్తనైతిని.

నేను—"బ్రహ్మధర్మానురాగిని" పత్రికయందు మీ యాలోచనమునకే ప్రత్యాలోచనము బ్రచురింపఁబడి యుండెనో దానిని తమరు చదివియుంటిరా?

కమలా—నేఁడే యాపత్రిక నాకుఁజేరినది. నేనావిషయమును జదివియుంటిని. భాషాద్వ్యష్టినిగాని విమర్శనాద్వ్యష్టినిగాని నేనాలేఖను సమాలోచనాత్మకమగు లేఖయని నుడువఁజాలను. దానియందు, నేను లిఖించియుండిన యంశముల ఖండనము కించిన్మాత్రమయినను జేయఁబడలేదు. కేవల మశ్లీలాసభ్యతా సూచకశబ్దంబుల నన్ను న్యూనతబఱచుటకుఁ బ్రయత్నింపఁబడియెను.

నేను—తమరు దానికిఁ దగుప్రత్యుత్తరము వ్రాయుదురని తలంచెదను.

కమలా—లేదు! లేదు! నేను దానిపయి నేమియు వ్రాయను. ఈశ్వ

రుఁడు నాకట్టి క్షుద్రప్రయత్నముల వైపునకు లక్ష్యమిడకుండ దగిన సహనశీలతోఁ బ్రసాదించియుండెను. ఇద్దియుఁగాక బ్రహ్మ ధర్మానురాగిని పత్రికాసంపాదకుఁడెట్టి యనుదారనీచప్రకృతి గలవాఁడో యదియు నీలేఖవలనఁ దెలిసికొంటిని.

నేనేవిషయమునుగూర్చి ప్రస్తావింపవలసి యుండెనో యాధోరణి మఱియొక వైపునకుఁ బరుగిడుచుండుటఁగాంచి నేను దానిని మరలించుటకుఁ బ్రయత్నించితిని. కాని, మరలించువిషయ మేటుండ నది క్రమక్రమముగా నధిక గంభీరస్వరూపమును దాల్చెను. ఒక్కమాఱుగ విషయమునుమఱల్చి నామనోరథమునుబ్రకటించుటకుఁదలంచితిని. కాని, అదియు నా కసంగతముగ—ననుచితముగఁ దోఁచెను. కొంతసేపటి వఱకు నూరకుండి నేను వానితో "బ్రహ్మ ధర్మమందుఁ దమకుఁ జైతన్యోత్పాదకము ద్యోతముగాకుండిన దాని ధర్మతత్త్వము సర్వజన మాన్యతను బడయుచున్నదనియైనను దమ రంగీకరించెదరా" అని ప్రశ్నించితిని.

"దాని ధర్మతత్త్వము సర్వజన సమ్మతమయినది. అందులకు నే నంగీకరించెదనుగాని, దాని శృంఖలములు సముచితరీతిని బద్ధమొనరింపఁ బడలేదు. ఆ శృంఖలములను సముచితరీతి బంధించుటయు బ్రహ్మధర్ములు వైదిక ధర్మానుయాయులగుటయు నొకటే విషయంబగు. బ్రహ్మధర్మగణ "మాత్మోన్నతి! ఆత్మోన్నతి" యని పలువరింతిరు. కాని వారు స్వయముగ దేనియున్నతిని గోరుచుండిరో యట్టి యాత్మపరిచయము వారికిఁ గలుగదు. తొలుత వారలాత్మపరిచయము నొందుటకుఁ బ్రయత్నింప వలయును. తదుపరి దాని యున్నతికయి పాటుపడవలయును. సహజముగ దాని నెఱుంగుట కాత్మయట్టి సరళ పదార్థముగాదు. దానికయి ఘోర పరిశ్రమయు నపరిమేయ కష్టమును నసీమ వ్యవసాయముల యావశ్యకత గలదు. ఆత్మను దెలిసినంతనే

వారు పరమాత్మను దెలియ సమర్థులగుదురు. అప్పుడే వారికి వాస్త వికోన్నతి చేకూరఁగలదు.

సుధాపరిపూర్ణంబులగు కపులాకిశోరుని వచనంబుల నాలించి నేను ప్రఫుల్లితమతినైతిని. వానివిచార మెంత సుగమమయినదియోయంతి యే సత్యమును నుత్సాహపూర్వకమునై యుండెను. వాని వాక్యములు విగతజీవిపై నమృత రసవిధంబున బరిణమించుట సంభవము. వాని వచనములందలి ప్రత్యక్షరమును నాకుఁ దథ్యముగఁ దోఁచఁదొడంగెను. వేలకొలఁది సంవత్సరములు గష్టించి యనుభవజ్ఞులయిన మహాపురుషు లేయాత్మోన్నతి మార్గమును సర్వసాధారణులకు వెల్లడించి యుండిరో మఱియు నేపథము ననుసరించిన మనుజునకు నవజీవనము సంప్రాప్తిం చునో—కర్తవ్యజ్ఞాన బోధ గలుగునో యామార్గము స్వల్ప సంఖ్యా కులకుఁ హితకరముగఁ దోపలేదు. వారలు కేవలము రెండుగంటల కాల మవధియందు నూతన ధర్మమును సృష్టించి వైచిరి. ఇటులఁ దెలుపుదురు:—"బ్రహ్మధర్మ మూలోత్పాదకు లొక యాది వారమునాఁడుసి కారునకుబటులు దేరియిటునటు క్రిస్మ్తఅం మనొక చర్చికి (Church) బోయి చేరుకొనిరి. దాని నిర్మాణమును నలంకారమును దదితరవిషయము లన్నింటిని గాంచి వారు మిగులఁ బసన్నులయిరి. వారలట్టి విధంబుననే సువ్యవస్థిత సమయానుకూలాధునిక పద్ధతుల ననుసరించి యైహిక సుఖమునందు విఘ్నము నాపాదింపఁజాలని యొక ధర్మసంస్థాపనమును గావింప నిశ్చయించుకొనిరి. మఱుచటి రవివా రమున బ్రహ్మధర్మ మూలబంధమును జేసిరి." భగీరథ ప్రయత్నములను గావించి ధర్మసంస్థాపనమును గావించిన శ్రీకృష్ణభగవానుఁడు—మహా త్మ గౌతమబుద్ధుఁడు—శంకరాచార్యులు మున్నగు వారెక్కడ? ఒక వారముదినములలో ధర్మక్రాంతిఁ జేయసమకట్టినట్టి మా బ్రహ్మధర్మ లెక్కడ? యని తలంచితిని.

నా రూపయౌవనముల ప్రభావము కమలాకిశోరునిపయిఁ గొంచెమైనను బరిణామమును గలిగింపకుండుటనుగాంచి, ప్రజలు నా రూపప్రశంస నేలసేయుచుండిరని తలంచితిని. లోలోపల నాపయి నేనధికాసూయతఁ జెందితిని. నారూపము కమలాకిశోరుని చిత్తమును జలింపజేయఁజాలనిచో ప్రజ లసత్యులు—అనృతవాదులు. నారూప యౌవనములు వ్యర్థములని తలంచి నేనొక్కమాఱుగ విషయాంతర మొనరించితిని. కమలాకిశోరునిపయి నేనొక తీవ్రకటాక్షమును బఱచి "బ్రహ్మధర్మములతోఁ దమకు వ్యక్తిగతద్వేషములేనిచో నాకానొక యనుతప్త బ్రహ్మధర్మి బాలికను వివాహమును గావించుకొనుటకు సంసిద్ధులగుదు గా?" అని ప్రశ్నించితిని.

కమలాకిశోరుఁడు నా కటాక్షప్రహారమువలన సంకుచితుఁడయ్యెను. వానికి మిక్కిలి విస్మయముగలిగెను.

కమలా—వివాహమునకుఁబూర్వము వధూవరు లిరువురి మైత్ర్యము నితాంత మావశ్యము. నిజమునకు యోజింప వివాహ మొక ధర్మబంధనము. సంఘముతోడను దానికి గభీరఘనసంబంధము గలదు. సమాజసంస్కృతిని వృద్ధిపఱచుటకే యీబంధనము ప్రతిపాదింపఁబడుచున్నది. వివాహమైహిక సుఖమందలి యొక యంగము. ఆత్మోన్నతితో దానికి మిక్కిలితక్కువ సంబంధము కలదు.

నేను—ఏదియెటులుండినను నే నీకారణంబుననే తమ సాన్నిధ్యమున కేతెంచితిని. తమ పాదసేవకురాలినగు నాశతోడనే నేఁటిదనుక నవివాహిత దశయందుంటిని. ఇపుడు నన్ను స్వీకరింపుఁడు. నన్నుఁ గృతార్థురాలినిగ నొనరింపుఁడు. నేను మనోవాక్కాయ కర్మంబుల నత్యంతహర్షముతోఁ దమ మతానుసారముగ వర్తించుచుఁ దమయాజ్ఞను సదా పాలించుచుందును.

నాయభిలాష నాలించి కమలాక్షిశోరుఁ డత్యంతాశ్చర్యాన్వితుఁ డయ్యెను. నా మనోభావ మిటులుండునని కల్పనయైనను వానికిఁ గలిగియుండలేదు. అతఁడు మిగుల సంకోచశీలుఁడయి విస్మయకారక దృష్టి నావైపునకుఁ గాంచెను. కమలాక్షిశోరుఁడు మందస్మితవదనంబుతో, "మూఁడువత్సరములకుఁ బూర్వ మీప్రసంగము వెడలియుండిన మిమ్ముద్వాహ మొనరించుకొనుట కెట్టి యాటంకమును గలుగకుండెడిది. నేనిపుడు వివాహితుఁడను. తమయాజ్ఞను బాలించుట కసమర్థుఁడను. దీనివలన బ్రహ్మధర్మములతోడ నాకు వైరభావముగలదని తలంపరాదు. నేనింతదనుక నవివాహితుఁడనయియుండిన మిమ్ముఁ బరిణయంబాడి నా భాగధేయమునెంతదో యభినుతించియుందు" ననెను.

కమలాక్షిశోరుని వాక్యముల నాలించినంతనే నాహృదయము విదీర్ణమయ్యెను. శరీరము కంటకమయంబయ్యెను. వాని వాక్యములు నా హృత్పల్లవమందు నిశితశరముభంగి నాటెను. నేను దారుణ నిరాశావిహ్వలచిత్తనైతిని. నాఁటివఱకు నాశాసామ్రాజ్యమందు నేను స్వచ్ఛందపూర్వకముగ భ్రమణ మొనరించుచుంటిని. కాని, నాఁడా సామ్రాజ్యమందు ఘోర విప్లవము జనించెను. నేను సర్వవిధంబుల నిరాశ్రితనైతిని. హృదయమందు విచారశక్తి డిందుపడెను. నేనున్మత్తప్రాయనైతిని. నా యాలోచనీయావస్థయందు మఱియొక గురుతర ఘటనావిశేషము సంఘటితమయ్యెను. మున్ను నేను గాంచియుండిన యా యపూర్వలావణ్యశాలిని నాసమీపమునకరుదెంచి నిలచెను. ఆమె యతులనీయ రూపరాశిని—సహాస్య ముఖమండలి యందలి యమాయకత్వమును—పవిత్ర ప్రేమదృష్టిని గాంచి నేను హతబుద్ధినైతిని. "నీవు నాపతితో నిట్టి హీనప్రస్తావ మేలసేయుచుంటివని యాదేవి నన్ను శపించుటకరుదెంచి యుండలేదుకదా" యని నేను భీతిల్లితిని. ఆమె మమ్ములను సమీపించినతోడనే తన పతివైపునకుఁ బరి

క్షించి, మృదుమధుర స్వరంబుతో, "దేఁనీరు సిద్ధముగ నున్నది. తెమ్మనెదరా?" యని వినీతభావ మెుఱయ బలికెను.

కమలాకిశోరుఁడు :—"మంచిది" యని బదులుపలికెను.

కమలాకిశోరునినోట నాపలుకు వెడలినతోడనే పదునేడేండ్ల ప్రాయముగల బాలుఁడొకఁడు బహుమూల్యమగు పాత్రియందుఁ దేఁనీరు గొనితెచ్చి నాసమ్ముఖమున నునిచెను. ఆబాలుని గాంచినంతనే నా హృదయము కంపింపఁ దొడంగెను. కన్నులయెదుటఁ గాఱు చీఁకటులు క్రమ్ముకొనెను. కరములు వడవడ వడంకసాగెను. నాకుఁ జనుత్కారమగు స్థితి యొదవెను. కొంతతడ వింకను నటులనూర్చుండి యుండిన నన్ను బిచ్చిదానిగఁ దలంపకమానరు. వెంటనే నన్ను నేను సంబాళించుకొని కంపితకరంబుతోఁ బాత్రినెత్తి తేఁనీటిని గ్రోల సాగితిని. ఏవిధంబునో తేఁనీటినిద్రాగి యా దంపతులవలన వీడుకోలును బడసి యచటినుండి బయలుదేరితిని. పాఠక మహాశయులారా! ఆబాలుఁడెవరు? వానినిగాంచి నాకట్టిస్థితి యేలకలిగె? ఆతఁడు వేఱెవ్వఁడును గాఁడు. నాతండ్రిగారివలన వెడలగొట్టఁబడిననిరపరాధయగు గోపాలుఁడే! వానిని గాంచినంతనే నా కట్టిభీతి యేలజనించెనో దానిని మీరు స్వయముగ యోజింపఁ గలరు.

తొమ్మిదవ ప్రకరణము.

పాపమూర్తి పరిత్యక్తము.

కమలాకిశోరుని వలన వీడుకోలుఁబడసి నేను నిలయాభిముఖనైతిని. సాయంకాలమయ్యెను. నేనేమియు భుజించలేదు. తిన్నఁగా నాశయ్యను సమీపించి మేనువాల్చితిని. నా హృద్గత నిరాశను నవిరామాశ్రుధారారూపంబున నేత్రములనుండి వెడలించి నా హృద్బా

రమును దెలిసికొనుచుటకుఁ బ్రయత్నించితిని. నే నన్నిదినంబులవఱకుఁ గమలాక్షి కోసని వివాహమాడి, వానితో నిటులఁ "బ్రేమయుక్తవ్యవహారములను జేయుదును—నీవిధంబున నా గృహరాజ్య మేలుకొందు." నను యోజనలతోఁ గాలము గడపుచుంటిని. కమలాక్షికోసఁడా కోరికల నన్నింటి నొక్క త్రుటిలో భంగపఱచి నన్ను నిరాశాకూలంకషమున బడఁద్రోసెను. వాఁడంత సుందరుఁడేల కావలయును? సుందరుఁడే యగుగాక! నాకు వానిసందర్శనమేల కలుగవలయును? వాని దర్శనలాభమే గలుగకుండిన నేను వానిని మోహించి యుండనుగదా! నేనువానిపయి ననురాగము నెలకొల్పి యుండనుగదా! ఇందు వానిదోషమధికముగ గలదు. నేను వివాహితుఁడనని తొలుతనే వాఁడేల చెప్పఁడయ్యెను? అట్లు తెలిపియుండిన నాహృదయక్షేత్రమునఁ బ్రేమబీజమును నాటి యాశాజలమును జిలుకరింపకుందును గదా? కాదుకాదు. దీనియందు వానిదోషమేమికలదు? విధాత వానికట్టి సుందర స్వరూపమును బ్రసాదించియుండిన వాఁడేమి సేయఁగలఁడు? వాఁడు తొలుతనే తనకు వివాహము జరిగియుండెనని చాటించుటకు లవంగలత తన్నుగాంచి మోహించియుండెనని వానికిఁ గొంచమైనను దెలియునా? అయ్యో! నేను వానియుదంతము నెఱుంగకయే వానిపయి మోహాసక్తనగుట నాదియే దోషము. విధాత నానుదుట నేమి లిఖించియుండెనో యెవరెఱుంగుదురు?

ఇట్టి విచారమందు నాహృదయము సంతప్తమయ్యెను. నేను దురంతపరితాపమువలన నా వస్త్రములనన్నింటిని గన్నీటఁ దడిపివైచితిని. కాని, నిరాశావహ్ని యుపశమిల్లలేదు. ఆసమయంబున నా సౌందర్యము—విద్యాపారీణత—సంపత్తి—తద్విషయాభిమానము నాకు స్మరణ గలిగెను. నేనట్టి యభిమానప్రేరితనయి నా ప్రణయకాంక్ష—ప్రేమయాచకుఁడు—రమేశచంద్రునకును వాని సమతుల్యులగు మఱి

కొందఱు నవయువతులకును దిరస్కారపూర్వకముగ నుత్తరువుల నొసంగియుంటిని. ఆ విషయములన్నింటిని తలంచి నాహృదయము విదీర్ణమయ్యెను. కమలాకిశోరునియందలి యనురాగము నాహృదయమందు గాఢముగ నెలకొల్పి నాతండ్రిగారి యాజ్ఞనుల్లంఘించితిని. నేనిపుడు వారికి నా మోమెటులఁ జూపఁగలను? ఇటులఁ దలంచినంతనే నాహృదయము జర్జరీభూతము గాఁదొడఁగెను. ఆరాత్రి యంతయుఁ దల్లడిల్లుచుఁ గడపితిని. కాని నిద్దురపట్టదాయెను. ప్రభాతం బయ్యెను. సహస్రరశ్మి యుదయించెను. వాని ఖరతరకిరణజాలము నాకు నిస్తేజముగఁ దోఁప సాగెను. విహంగముల కలకలారవంబుల నాలించి నాతో పాటి పక్షులును విలపించుచు నాకు సానుభూతిఁ జూపుచున్నవని తలంచితిని ఆ దినమున ప్రతివస్తువును ప్రకృతికి విరుద్ధముగ నాకుఁ దోఁచెను. నేను దురంతదుఃఖ నిమగ్న మానసనైతిని. అనేకుల చరిత్ర సృష్టిచిత్రమును నా సమ్ముఖమున నునిచికొని సుఖమార్గమును శోధింప సాగితిని. కాని, చిత్తస్థైర్యము లేమింజేసి నేనేమియు నిశ్చయించుకొన జాలనైతిని.

క్రమక్రమముగ మధ్యాహ్నసమయం బయ్యెను. తండ్రిగారు కచ్చేరికి వెడలియుండిరి. భాస్కరభగవానుఁడు తన ప్రఖరకిరణజాలంబుల నీసంసారప్రపంచమును దహించుచుండెను. అట్టి సుయోగముగని నిద్రాదేవి యింటియందలి సేవకులందఱిపయినను దన మహాత్మ్యమును విస్తరింపఁజేసెను. ఎక్కడివారక్కడనే నిద్రించుచుండిరి. గృహమందు నలువైపుల నిస్తబ్ధత వ్యాపించియుండెను. గడియారము యొక్క టిక్ టిక్ శబ్దము తదితరదినములకంటె ద్విగుణితతీవ్రముగఁ గొట్టుచుండినటుల బోధపడుచుండెను. కడచిన రేయియంతయు జాగరణమందుఁ గడపి యుండుటవలన నపుడు నిద్రపట్టునని తలంచి శయ్యపైఁ బరుంటిని. కాని, నిద్దురపట్టదయ్యెను. పెక్కువిధంబులగు తలంపు

లు నాహృదయమందు తలచూపఁదొడంగెను. నాకత్యంతమనోవ్యాకులము జనించెను. తల్లిజీవించియుండిన నేనిట్టి దురంతకష్టముల ననుభవింపవలసియుండునాయని నామానసమును బలుమాఱులు ప్రశ్నింపఁదొడంగితిని. నేనీ విచారమందు నిమగ్నచిత్తనై యుంటిని. నెమ్మదినెమ్మదిగా నాతల్లి లీలాస్వరూపము నాకు దృగ్గోచరంబయ్యెను. ఆరూపమునుగాంచి నేను మిగుల భీతిల్లితిని. నాదృష్టి నావైపునుండి మరలించి మఱియొకవైపునకుఁ బ్రసరింపఁజేసితిని. ఆ వంకనుగూడ నామెస్వరూపమే! నేను విహ్వలచిత్తనైతిని. క్రమముగ నాస్వరూపము స్పష్టరూపంబునదృశ్యమగాఁదొడంగెను. నాతల్లి యత్యంతక్రోధపూర్ణదృష్టి నా వైపునకుఁ జూచుచుండుటను బరికించితిని. భయాతిరేకమున నొక భీషణసీత్కారము నానోట వెడలెను. నేనధిక సంభ్రమచిత్తనయి యాగదివిడచి కచ్చేరీచావడిలోని కేగితిని.

అచట నే నొకకుర్చీలోఁ గూర్చుంటిని. మేజాబల్లపయినుండిన నొక వార్తాపత్రికనుదీసి చదువనారంభించితిని. నేనొక శీర్షికనంతయుఁ జదివితిని, కాని, దానిభావమింతయైననాకు గ్రాహ్యమునకురాదయ్యెను కోపపూరితనయి నేను దానినిపారవైచితిని. అచటనే-ఆకచ్చేరీచావడియందే—ఇటునటు పచారు చేయఁదొడంగితిని. తటాలున నాకొక యాలోచనఁ దోఁచెను. నేను తత్క్షణమొక బీరువాయొద్దకుఁ బోయితిని దానిని తెఱచి పుస్తకాకారమందుఁగల యొకడబ్బాపయి నాచేయి వైచితిని. ఆసమయంబున నాయిచ్ఛావివేకముల కేతువుల సంగ్రామ మారంభమయ్యెనో యయ్యది వర్ణనాతీతము. నాహృదయము తటతట గొట్టుకొనదొడంగెను. నాచేయి వడవడ వడంకసాగెను. ఒకమాఱు నలుదెసలఁ బరికించితిని. నేనొక డబ్బా నాబీరువానుండి వెడలించియేయుంటినికదా! నేనుమిగులవ్యగ్రతతోదానినిదెఱచితిని. బ్రౌండుండ్లకు మాఱుగ దానియందెట్టిని కాగితములతోఁజుట్టఁబడిన యొక

కాగితములకట్ట కనిపించెను. నేను దానిని మరల నావిధముననే దానియం దుంచివైచితిని. రెండవడబ్బాను తెఱచి కొంచునంత నందుఁజంద్రకాంత శిలావినిర్మిత సుందరప్రతిమ యొకటి చూపట్టెను. ఆవిగ్రహము మిగులఁ జిన్నది. నేనా మనోహర ప్రతిమగాంచి మిగుల విస్మితనైతిని. "తల్లి ప్రతిస్వరూపమును నిర్మింపఁజేసియు నాతండ్రిగారు నాకు దీనిని జూపకుండుటకుఁ గతంబేమి" అని చింతించితిని. తల్లి యొక్క హాస్యపరిపూర్ణశాంతయుత గంభీరమూర్తినిగాంచి నాహృదయము దుఃఖసంకలితమయ్యెను. నయనంబులనుండియనర్గళాశ్రుధారలు ప్రవహింపసాగెను. కుర్చీ నావలకుఁజఱపి నేను క్రిందఁ గూర్చుంటిని. తల్లిప్రతిమను నాయొడిలోనుందుఁ బెట్టుకొని యనుతాపజన్యాశ్రుజలంబులతో, నామె చరణకమలముల కభిషేకమొనరించితిని. విశుద్ధాంతఃకరణంబుతో, "అమ్మా! నన్ను క్షమింపు"మని యెన్నిమాఱులో వేఁడియుంటిని. ప్రార్థించియుంటిని. నాయశ్రుపాతము-క్షమాపణాయాచనము--వ్యర్థముగాఁబోలేదు. కొంతసేపటికి నా దుఃఖభారమించుక తేలికబడెను. నాకుఁ గొంచెము బాగుగఁ దోఁచెను. నేనధిక భక్తిశ్రద్ధల నాతల్లికి సాదరముగఁ బ్రణమిల్లితిని. మరల నొకమాఱు క్షమార్పణను బ్రార్థించితిని. పిదప నాప్రతిమ నా డబ్బాయందిడి బీరువాయం దుంచివైచితిని.

వాస్తవముగ నాసమయమందు నా చిత్తవృత్తియందొక మహత్తరపరివర్తనము గలిగెను. పరమపూజ్యురాలగు నాతల్లి చరిత్రముతో నా చారిత్ర్యమును దులజేసినమీఁదట నాకు మిక్కిలి లజ్జయు గ్లానియు వొడమెను. నాహృదయమందుఁ దల్లియొక్క సదాచరణానుసరణేచ్ఛ యుత్పత్తిల్లెను. శుద్ధాచరణము—పవిత్రవ్యవహారము—పాతివ్రత్యముల మహిమను దెలియఁజాలితిని. విగ్రహారాధనమందొక గూఢతత్త్వముగలదని నేనప్పుడు తెలిసికొంటిని. తల్లివిగ్రహమును

దర్శించినతోడనే నా యనుతాపమంతయు నుపశమిల్లెను. నాకు భావి జీవనమార్గము దృగ్గోచరము గాఁదొడంగెను.

కమలాకిశోరుఁడు నన్నుఁ జేపట్టనిచో నాజన్మమవివాహిత దశయందుఁ గడపుటకును, వైద్యశాస్త్రమభ్యసించి నాజీవితము పరోపకారమందు వ్యతీతమొనరించుటకును నిశ్చయించుకొనియుంటిని. తత్పరీక్షోత్తీర్ణనయినపిదప స్త్రీలకు బిడ్డలకు ధర్మార్థమౌషధశాలను స్థాపించుటకునుసంకల్పించుకొంటిని. మఱియుఁ గమలాకిశోరునియందు హృత్తియుండిన ప్రేమను విభజించి దానిని మానవసంసారమందలి జీవమాత్రులకుఁ బంచియిచ్చుట, వారిని ప్రేమించుట, సదావారి క్షేమమందుఁ దత్పరచిత్తనై మెలంగుట, యివి యన్నియు నా జీవితమందలి యేకమాత్రోద్దేశ్యముగ నెంచితిని. ఎప్పుడట్టి విధంబున నాహృదయము నుండి వివాహకాంక్షతొలఁగి పరోపకారమహాకాంక్ష యుదయించె నోయప్పుడు నాహృదయమునకుఁ గొంతశాంతియు స్వస్థతయుఁ దేలికయు గలిగెను. అస్తోన్ముఖుండగు సూర్యభగవానుని పీతకరప్రకర పతితంబున నమస్తసృష్టియుఁ బీతవసనాసుందరిఁబోలి లావణ్యశాలినిగ నాకు దృగ్గోచరంబగుచుండెను. అట్టితరుణంబుననే తండ్రిగారు కచ్చేరీనుండి తిరిగివచ్చిరి. వారు క్రిందటిదినమున నప్రసన్నులుగను జింతాయుతులుగను జూపట్టిరి. కాని, నాఁడు వారిముఖకమలము ప్రసన్నప్రపూర్ణముగను జింతారహితముగను జూపట్టుచుండెను. ఇదియంతయు నా పరిపర్తితమానసిక వికారప్రభావమై యుండెను. తండ్రిగారు వస్త్రలనుమార్చి కుర్చీలోఁ గూర్చుండినతోడనే "నాయనగారు! మెడికల్ కాలేజీయందుఁ బ్రవేశించుగడువు సమీపించుచున్నది. వారమువది దినములలో నేను బొంబాయికేగవలసియుండు" నని పలికితిని.

నాఁడు తపానుండివచ్చిన యుత్తరములను జూచుకొనుచు, "రాఁబోవువారమున నాకధిక కార్యములెవ్వియులేవు. రేపటిసోమవా

రము ట్రియినుమఁ బోవుదము. నీవు ప్రయాణసన్నద్ధవుగమ్ము" అనెను.

ఇవ్విధంబున బలికి తండ్రిగారొక సమాచారపత్రికను విప్పి చదువ నారంభించిరి. నేనచటినుండి తిన్నగా పాకశాలకుఁబోతిని. పాచకునితో నాకు హితకరమగు భోజనపదార్థములను సమకూర్చుటకు నాజ్ఞాపించితిని. నా మానసిక పరివర్తనమును గాంచి పాచకుఁడు మిగుల విస్మితుఁడయ్యెను. నాఁటిదనుక వానితో వంట సంబంధమగు ప్రస్తావమెన్నఁడు జేసియుండలేదు. యజమానుని పుత్రిక స్వయముగ నాజ్ఞాపించుటఁగాంచి యతఁడన్య దినంబులకంటె నాఁడధిక రుచికరంబులగు భోజన పదార్థములను సిద్ధపరచెను. వంట సిద్ధంబగుట నెఱింగి తండ్రిగారి కాసూచన నొసంగుటకు నేను కచ్చేరీ చావడిలోని కేగితిని. నే నచటి కేగు సమయంబున నా స్వభావపరివర్తన విశేషోదాహరణము స్వయముగ నాకు దృగ్గోచరంబయ్యెను. మాగృహంబున శివసేవకుఁడను బాలుఁడొకఁడు గలఁడు. వాఁడా సమయమున కాచపాత్రమును దీసికొని కచ్చేరీ చావడినుండి తిరిగి వచ్చుచుండెను. ఆకస్మికముగా నాపాత్ర వానిచేతినుండి జారి క్రిందఁబడెను. అది తుత్తునియలయి నలుదెసలఁ జెదరెను. నౌకరులవలన నేపాటినష్టము సంభవించినను నేను వారిపయి మిగులఁ గోపించుచుందును. శివసేవకుఁడత్యంత భయ విహ్వాలుఁడగుటనుగాంచి నేను వానితో "భీతిల్లకుము! చెదరియుండిన గాజుముక్కలను సావధానముతో నేఱి వెలుపలపార వేయుము. అటుకానిచోఁ బాదములయందుఁ గ్రుచ్చుకొను"నని పలికితిని.

నా సానుభూతి సూచకవాక్యములను విని శివసేవకుఁడు మిగుల విస్మితుఁడయ్యెను. శివసేవకునకే కాదు— స్వయముగ నాకుగూడ నధిక విస్మయము గలిగెను. నా ప్రకృతియందలి యీ మహత్పరివర్తనము కేవలము మాతృదేవీ చరణాభిషేక జనిత పుణ్యాలబ్ధ సుఖదాయక

పరిణామమును తెలిసికొంటిని. ఆనాఁడు నేను నాతండ్రిగారును సహపంక్తిని గూర్చుండి భుజించితిమి. ఇతర దినములందు ముందుగ నేనో నా తండ్రిగారో భుజించుచుండెడివారము. సహపంక్తి నెప్పుడు మేమిరువురము నొక్కమాఱుగ భుజించియుండలేదు. నాఁటిపరివర్తనమువలన నాతండ్రి గారికిని సేవకులకును మిగుల ప్రమోదము గలిగెను. వారి యానంద మును గాంచి నా యంతఃకరణము నిర్మలమయ్యెను. నాఁటి రాత్రి నాకు గాఢముగ నిద్దురపట్టెను. తదితర దినములయందు నాకుఁ బెక్కుదుస్వప్న ములు చూపట్టుచుండెడివి. కాని, యానాఁడొక స్వప్నమయినను బొడ కట్టలేదు. మఱుచటిదినము ప్రభాతంబున సృష్టియంతయు నుల్లసితము గను గర్తవ్యపరత్వముగను గోచరించెను. నా పాఠ్యపుస్తకములను దుస్తులను తదితరావశ్యక పదార్థములను సమకూర్చుకొనఁ దొడంగితిని. నేను బొంబాయియందలి నా చెలికత్తియలకు నాయాగమన స మాచారము లేఖమూలమునఁ దెలుపఁబఱచితిని. పట్టణమందలి నా చెలులనుండి వీడుకోలుఁ బడసితిని. ఆనాఁడు ప్రవాస సన్నాహ మందు దవిలియుండు కారణంబున నాదిన మతిత్వరితముగ గడ చిపోయెను. మఱుచటిదినము సాయంకాలంబున నియమితసమయంబున నేనును నాతండ్రిగారును రైలుస్టేషనుయొద్దకుఁ బోయితిమి. మఱియు బండి నెక్కి బొంబాయికిఁ బయనంబైతిమి.

ఏ సమయంబున ధూమశకటము స్టేషనువదలి వేగవతియగు ప్రవంతి విధంబునఁ బరుగులెత్తఁ దొడఁగెనో, యప్పుడు నాకుఁ గలిగిన యానందము కల్పనాతీతము. నేనంతకుఁబూర్వము పెక్కుమా ఱులు రైలుప్రయాణముగావించియుంటిని. కాని, యీయాత్రయందుఁ బరోపకార గూఢతత్త్వము సన్నివిష్టమయియుండిన కారణంబున నాకాయాత్ర మహాయాత్రసదృశంబుగ దోఁపఁదొడంగెను. తండ్రి గారి వదనమండలమందుఁ బ్రసన్నత విరాజమానంబై యుండెను.

నాతోడనే కాదు. అన్యప్రవాసులు తోడను నాతండ్రిగారు ప్రేమ పూర్వకంబగు వార్తాలాపములను గావించుచుండిరి. ఒకటి తరువాత నొకటిగ మూఁడు స్టేషనులను వెనుకవైచి సాయంకాల సమయమున "బోరీ బందరు" స్టేషనుయొద్ద పొగబండి నిలిచెను. తండ్రిగారి స్నేహితుఁడొకఁడు మమ్ముఁ గొనిపోవుటకు స్టేషనుయొద్ద వేచియుండెను. వాని బండినెక్కి మేము "చౌపతి" యందుఁగల వాని బంగళాను శీఘ్రముగఁ జేరుకొంటిమి. తేఁనీరు పానీయంబుల యాగత స్వాగతంబులు నడచినపిదప మా తండ్రిగారును వారి స్నేహితుఁడును నిష్టాగోష్ఠి సలుప నారంభించిరి. అతఁడు మాతండ్రిగారి బాల్యమిత్రుఁడు. బాల్యంబున వారిరువురు నొకచోటఁ జదువుకొని ఎల్. ఎల్. బి. పరీక్షయందొక్కమాఱుగ నుత్తీర్ణులయియుండిరి. అతఁడు బొంబాయి హైకోర్టునందొక ప్రఖ్యాతుఁడగు న్యాయవాది. వారిరువురి మధ్య మిగుల విపర్యయము గలదు. మాతండ్రి బ్రహ్మధర్మావలంబకుఁడు. అతఁడు సనాతన ధర్మావలంబకుఁడు. ఎపుడేనియు వారిరువురు నొకచోట సమావేశమయినచోఁ దఱచుగ "ధర్మ" మను విషయమును బ్రధానముగఁగొని మిగుల వితండ వాదమును జేయుచుందురు. తండ్రిగారి మిత్రుఁడు హిందూమతమునే బ్రహ్మధర్మమని సిద్ధాంతీకరించుచుండును. ఏ ధర్మమందు—ఏ జాతియందు—ఏ దేశమందు నన్నీశ్వరుఁడు సృజియించెనో, ఆ ధర్మము,—ఆ జాతి—ఆ దేశము నాకు శ్రేష్ఠతరమను యభిప్రాయము ప్రతిమానవునకుఁ గలిగియుండు టత్యావశ్యకము. భగవద్భక్తి – పరోపకారము – భూతదయ – యివి యిహలోకమందలి మానవమాత్రుని కర్తవ్యములు. వాస్తవమందు "హిందూమత" మొక జాతివిశేషము. సహభోజ్యతమూలమున, జాతిభేదమును నశింపఁజేయఁ బ్రయత్నించుట దానినివృద్ధిపఱచుటయే యగును. "ప్రజలు నన్ను సర్వశ్రేష్ఠునిగ దలంచుచుండిరను యోజన యెవరికి గలిగియుండెనో వాఁడే

కులీనుఁడు. ప్రజలు తన్ను శ్రేష్ఠునిగఁ దలంచుట లేదని పలుకుచు, విలపిం
చుచు, నెవఁడు సంచరించుచుండెనో వాఁడధముఁడు. ప్రతిభ—శుద్ధాచర
ణము—భూతదయ—శరీరమునందీమూఁడు గుణములు గలుగకుండిన శ్రే
ష్ఠభావ ముత్పన్నము గాఁజాలదు. ఆచరణమువలన శూద్రుఁడు బ్రా
హ్మణుఁడును, బ్రాహ్మణుఁడు శూద్రుఁడగుచున్నాఁడు. అట్లగుట,
ప్రతిమానవుఁడు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రుఁ డగును.
బ్రహ్మముఖమునుండి బ్రాహ్మణుఁడును బాహువులనుండి క్షత్రియుఁడు
ను నూరువులనుండి వైశ్యుఁడును పాదములనుండి శూద్రుఁడు నుత్పన్ను
లయినటులఁ జెప్పుదురు. కాని, వాస్తవమందు దాని యర్థమును స్వ
ల్పజనులు మాత్రమె యెఱుంగుదురు.

సర్వసాధారణుల యందెవఁ డుచ్ఛ విచారమును బ్రసారమొ
నరించునో వాఁడే బ్రాహ్మణుఁడు. ఎవఁడనాథలను భయగ్రస్తులను
దుఃఖితులను సంరక్షించునో వాఁడే క్షత్రియుఁడు. వ్యవహారమందు
స్వార్థపరత్వముతోపాటు పదార్థసాధన మెవఁ డొనరించునో వాఁడే
వైశ్యుఁడు. ఎవఁడు సర్వ శరీర భారమును వహించునో, యనఁగా, సేవ
కావృత్తినే తన జీవనయాపనమందలి ముఖ్యమార్గముగఁ దలంచునో
వాఁడే శూద్రుఁడు. వర్తమాన కాలమందాంగ్లశాసనము మనభా
రతవర్షమున కత్యంతశుభదాయకమును బరమావశ్యకము నైయున్నది.
స్వధర్మ—స్వజాతి—స్వదేశోన్నతి కాంక్షుల కీయవసరము చేయి
జార విడుచునది కాదు.

తండ్రిగారిమిత్రుని మతమును బైన వివరించియేయుంటిని. అది
యునుగాక యాతఁడు మిక్కిలి పరోపకారి. అస్పృశ్యజాతుల స్పర్శాస్ప
ర్శసమస్యకంటె వారి యున్నతియందును విద్యాప్రదానమందును ధ్యా
నముంచుట వర్తమానకాలమున కత్యంతావశ్యకముగఁ దలంచుచుండె
ను. ఆజాతులయందు మద్యపానాదిదుర్వ్యసనములవలన నేయర్థములు

వాటిల్లుచుండెనో వానిని దొలఁగించుటయో, వాని మహాత్మ్యపూర్ణోపదేశము. అతఁడీ విషయమున నెప్పుడు వాదప్రతివాదముల నొనరించుచుండునో యపుడు నాతండ్రిగారు నిరుత్తరులగుచుండురు. ఈసమయంబున వారిరువురిలో దీర్ఘవితండవాదము జరిగెనుగాని, మాతండ్రిగారీపర్యాయము పట్టుదలయు దురాగ్రహమును జెందలేదు. దానికి బదులుగఁ బెక్కువిషయములను స్వీకరించుచు వానిని సమర్థించుచువచ్చిరి. తండ్రిగారి స్వభావపరివర్తనమును గని వారిమిత్రున కధికాశ్చర్యము జనించెను. కాని, యాతఁడేమియుఁ బలుకలేదు.

ఆసజ్జనుని నామము చింతామణి. వారిపరివారమందు నలువురును జులుమాత్రముగలరు. అతఁడు-అతనిభార్య-ఇరువురుపుత్రులు. పుత్రులిరువురు కృషివిద్య నభ్యసించుట కమెరికాకుఁ బోయియుండిరి. ఒకబాలుఁడు బి. యె. పరీక్షయందుత్తీర్ణుఁడయి యుండెను. రెండవబాలుఁడు ఎం. ఏ పరీక్షయందుఁగడతేఱియుండెను. మాతండ్రిగారాబాలురనింగ్లాండునకుఁబంపి బారిష్టరీగాని, సివిలియనుపరీక్షగాని చదివించుటకు సలహానొసంగియుండిరి. కాని, వారిమిత్రుని కావిషయము రుచియింపకుండెను. భారతవర్షము కృషిప్రధానదేశము. కావున నవయువకులు కృషివిద్యయందలి నూతనప్రణాళిక నభ్యసించి భారతదేశ మున్నతికిఁ దేవలయునని చింతామణిగారి యభిప్రాయము. వానిభార్య పేరు యమునాదేవి. ఆమెకూడ పతితో సమానముగ సదాచరణియుఁ బరోపకారిణియునైయుండెను. పుత్రులిరువురువిదేశమందుగలరు. గృహమందామె యొంటరిగ నుండెను. నన్ను సహచరిణిగఁ బడయుటచే నామెకు మిగుల నానందముగలిగెను. ఆమె నన్ను తన పుత్రికవిధంబున బ్రేమింపఁదొడంగెను. మెడికల్ కాలేజీయందు నన్ను బ్రవేశపెట్టి తండ్రిగారు నాగపురమునకు వెడలిరి. తండ్రిగారు వెడలినపిదప నేనొక యపరిచితపరివారమందుండి యేవిధంబున గాలము గడపుదునా,

యను చింత నన్ను వేదింపఁదొడంగెను. కాని, యమునాదేవి వాత్స ల్య ప్రేమ స్నేహసమ్మిళిత వ్యవహారములు నాచింతను శీఘ్రముగనే యడంచివైచెను. నేను వారిగృహమును స్వగృహముగ భావించి సుఖపూర్వకముగ నివసించుచుంటిని.

నేను బొంబాయినగరమున దృఢచిత్తముతోనుండిన—సదాచ రణసంపన్నవయి యుండిన—సత్సాంగత్యమున మెలఁగుచుండిన నాజీ వన మవశ్యము సుఖమయంబయి యుండెడిది. కాని, విచారకరము! నా దౌర్భాగ్యవశంబున నా నిజంబగు యథోపతన మా మహాక్షేత్ర మందే ప్రారంభమయ్యెను. నాయాశాలత నిర్మూలంబయ్యెను. తత్కా రణంబుననే యిపుడుకూడ నెవరేనియు బొంబాయినగరము పేరెత్తినం తనే నా శరీరముకంటకమయంబగుచుండును. ఏనాఁడు తండ్రిగారు క్రి మ్మఱి నాగపురమునకేగియుండిరో మఱియు నేదినమున నేను ప్రప్రథ మమున కాలేజీ కేగితినో, యానాఁడొక విలక్షణఘటనము సంఘటిత మయ్యెను. అట్టిఘటన సంఘటించునని నేను కలనేనియుఁ దలంచియుం డలేదు. కాలేజీకిఁబోయి నేను బెంచిపయిఁ గూర్చుండియుంటిని. కొంత సేపటికి రమేశచంద్రుఁడరుదెంచి నాసమీపముననున్న మఱియొక బల్లపయిఁ గూర్చుండెను. నావలెనే వానిచేతియందుఁగూడ వైద్యగ్రం థములుగలవు. అధ్యాపకుఁడరుదెంచి బోధన మొదలుపెట్టినమీఁదట నతఁడును దనపుస్తకమును దెఱచి చూడనారంభించెను. ఆపాపమూర్తి యింకను వెంటాడించుటఁగాంచి నాకు మిక్కిలి భీతిజనించెను. ఆదురి తాత్ముఁడగు రమేశుని సందర్శనము నాకెన్నఁడును గలుగదనియు, గలిగినను సాధారణరీతినగునదనియు నా నమ్మకము. కాని, నాయాశ నిరాశయందుఁ బరిణమించెను. ఆ నాఁటినుండియుఁ బ్రతిదినము వాని సందర్శనము కాలేజీయందు నాకుఁ గలుగఁదొడంగెను. దౌర్భాగ్య మన నిట్టిదియేకదా!

పదియవ ప్రకరణము.

పయోముఖ విషకుంభము.

రమేశచంద్రునితో సహాధ్యాయిసిరూపంబున సమావేశము గలుగజేయుటకై వచ్చిన యాతని యాగమనము వైద్యవిద్యాభ్యాసమునకై యిచ్చటికి వచ్చినట్టి మహాభాగ్యపూర్ణముగఁ దలంచుచుంటిని. కాని నే నతనిని సందర్శించితినో యాక్షణమందే యాపాపమూర్తిని గాంచుటచే నా హృదయమునందంకితమైన యనేక విచారతరంగములు ఉప్పొంగఁజొచ్చెను. ఏ రమేశుఁడిట్టి ప్రయాసమును బడయుటకు సంపాదించెనో నాఁడే యిప్పుడు డాక్టరికయి యిటులఁ బ్రయాసపడుచుండెనో యని యాలోచింపఁదొడంగితిని.

ఏమన్నఁ గని కాలంబున బాల్యమిత్రులగు నా జనని యకాల మృత్యువాతఁ బడెనో, వాఁడు వైద్యవిద్యాభ్యాసము గావించుట యందేదియో యొక గురుతర హేతువుండక మానదు. డాక్టరయి పేరు ప్రఖ్యాతుల నార్జించుటకుఁ దగిన యోగ్యత వానికుండలేదు. ఇదియునుగాక వైద్యాభ్యాసమందు వాని కాసక్తి యేమిలేదు. అయినప్పటికి వాఁడు నియమిత రూపంబున నియమిత కాలమందుఁ గాలేజీయం దుపస్థితుఁడగుచుండుట నా దృష్టియం దెటులు హాస్యాస్పదముగను నాశ్చర్యజనకముగ నుండెనో యటులనే భయాస్పదమునై యుండెను. "రమేశచంద్రుఁ డేమనోరథముతోడ నీ కార్యమవలంబించె" ననుప్రశ్నము తలఁచుచు నా హృదయము కలఁతబొందెను. కాలేజీయందుఁ బ్రవేశించిన మొదటిదిన మింకను ప్రశ్నమును బరిష్కరించుకొనుటయందే కడపితిని. సాయంకాలము కాలేజి విడచిన పిదప నేనింటివైపునకు బయలుదేరితిని. రమేశచంద్రుఁడును మార్గమధ్యమందే యుపద్రవమేనియు గలిగింపఁడు గదా యని శంకించితిని. కాని, వాఁడటులొనరింపలేదు. కాలేజీనుండి

వెలుపలికి వెడలి యొక యద్దెబండిపయి నాకొఱకు వెడలిపోయెను. నేను చింతామణిగారు పంపియుండిన బండియందు గూర్చుండి యింటికే గితిని. తదనంతరము నాలుగైదు దినములవఱకు నాయమ నాతో నేమియుఁ బలుకలేదు. కాని, పిదప నస్వాభావికత్వము ననుసరించి నాతో సాధారణప్రశ్నములను గావింపఁ దొడంగెను. నేను—"సరియే. ఔను. కాదు." అని యీమూఁడుశబ్దములతో [illegible] ప్రశ్నలకుత్తరమొసంగి నావెంట విడిపించుకొనఁ [illegible] నధికమొద్దియుఁ బలికెడిదానఁగాను. నా [illegible] యాతఁడును నధిక వార్తాలాపములను గావింప [illegible].

విద్యార్థి జీవనమువంటి సుఖప్రదజీవనము మఱల లభించుట కష్టమనువిషయము నిర్వివాదాంశము. [illegible] నాజీవనమును సత్సాంగత్యము లభించిన [illegible] స్వల్పకాలావధియందే విస్మరణము గలుగుటకు ననేక సంఘటనలు మానవుని జీవితమందుఁ దటస్థించుచుండును. కాని, విద్యార్థిజీవనమునందలి ఘటనలు సాధారణముగ విస్మృతిగఁ గావు. ప్రథమమున నేనెప్పుడు కాలేజీకే గుటకు నారంభించితినో యప్పుడు కొన్ని దినములవఱకు నాకు [illegible] గష్టముగఁ దోఁచెను. సహాధ్యాయినులలో విశేషపరిచయము కలిగినపిదప నావిద్యార్జనకాలము నాకతిసుఖకరముగఁ బోవఁ దొడఁగెను. ఆకాలంబున మెడికలుకాలేజీయందుఁ బెక్కండ్రు స్త్రీలు [illegible] నుండిరి. కాని, నా తరగతియందున్న బాలికలు [illegible]. వారిలో హిందువులు నలుగురు, ఆనలుగురిలో [illegible] బాలికతో నాకు విశేష పరిచయమును స్నేహమును గలిగెను. ఆమె బి. ఏ. పరీక్షయందుఁ గడతేఱియుండెను. ఆమె ధనవంతురాలు గాదు. కాని, సుగుణముల విలాసవతియుఁ గలుపుఁగోలుతనము గలదియు నై యుండెను. ఆమె నిష్కపటహృదయమునుండి వెడలు పలుకులు [illegible]—

మధురంపుఁ దేటలు. ఆమె పాఠశాలకు సఖులతో హాస్య పరిహాసములయందే ప్రొద్దుపుచ్చుచుండెడిది. కాని, నిరంతర మామె యుపాధ్యాయుల ప్రశ్నములకు సదుత్తరములొసంగుచుండుటఁ జూచుచుండెడివారము. ఆమె విశేషరూపవతి కాదు, కాని తత్కాలానుగుణ్యమగు (uptodate) దుస్తులను శృంగారించుకొనుచుండు కారణంబున మిక్కిలి సొగసుగఁ జూపట్టుచుండెను. ఆమె గృహము కళాశాలకు మిక్కిలి సామీప్యమున "చౌపతి" తోఁ జేరియుండిన "గిరిగామ్" యందలి తోఁటయందామె నివసించుచుండెను. ఆమెతో నాకుఁ బరిచయముగలిగిన యొకటిరెండు మాసములవఱకు నొకరికొకరము మానసన్మానములను గావించుకొనుటయందు మిగుల శ్రద్ధవహించి యుంటిమి. కాని, తదనంతరము పరిచయమును బ్రేమయుఁ బ్రగాఢమయినకొలఁది మా యిరువురియందు మిగుల సరళప్రవర్తనముగలుగ నారంభించెను. మాయిరువురము నొకరింటికి మరియొకరి రాకపోకలు వృద్ధిపొందుచువచ్చెను. క్రమక్రమముగ మేమిరువుర మత్యంతగూఢభావములను గూడ నిస్సంకోచ భావముతోఁ బ్రకటించుకొనఁ దొడంగితిమి. ప్రతి రవివారము స్వైరవిహారమునకయి సముద్రతీరమునకుఁ బోవుచుండెడివారము. ఆ సమయంబున తార తనపరిస్థితిసంబంధమగు విషయములను నాతోఁ జెప్పుచుండెడిది. నేనుగూడఁ బ్రకటించుటకు యోగ్యమగు విషయములను నామెకు వివరించుచుంటిని. ఇవ్విధంబున నామెపయి నతిశయ గాఢప్రేమ నాకుఁ గలిగెను. ఆమె నాదృష్టియందు మిగుల వినయసంపన్నగను సరళ స్వభావగను దోఁపదొడంగెను. ఆసమయంబున నైతికాదేవీస్వరూప మెటులుండునని నన్నెవరేనియుఁ బ్రశ్నించినఁ దప్పక తారాదేవిదెసకు వ్రేలెత్తి చూపక మానజాలను.

తారయందు నాకట్టి భక్తివిశ్వాసములు గలిగియుండినను నామె యింటి కేగుటకు నాకుఁ గొంచెము సంకోచము గలుగుచుండెడిది.

కారణంబేమన, నామె తననిలయమున నొంటరిగను స్వతంత్రపూర్వకగను వసించుచుండెను. ఆమె యార్థికస్థితి సాధారణంబగు కతంబునను బొంబాయినగరమున నామెకెట్టి బాంధవ్యులును లేకుండుకారణంబునను, నామెనిన్నహాయమయి యద్దెయింటియందునివసింపవలసివచ్చెను. అట్టిహితురాలి గృహమునకుఁ బోయివచ్చుట యనుచితము గా నుండినను—నేహానియు లేకుండినను చింతామణిగారు కోపింతురేమో యనుభీతి నాకుఁ గలదు. వారియింట నేను నివాసమేర్పఱచుకొని మూఁడునాలుగుమాసములు గతించెను. అందువలన నాదంపతుల స్వభావము నాకు బాగుగ పరిచయమయ్యెను. వారిరువురు నన్నుఁ బుత్రికావిధంబున వాత్సల్యభావముతోఁ జూచుచుండిరి. తదనుసారముగ నాకుఁ దగిన వసతులనొసఁగుచుండిరి. వారు నన్ను "నీవింతయాలస్యముగనేల వచ్చుచుంటి"వని ప్రశ్నించుటకు సహా సంకోచించుచుండిరి. తన్మూలంబునఁ దండ్రిగారు నన్ను యథేచ్ఛగా నుంచుటకు వారికి తప్పక సూచించి యుందురని నేనూహించితిని. వారికి నాపయిఁ బ్రీతికలదు కాని భక్తి లేదు. బహుశః నాయందు స్త్రీసులభసద్గుణంబుల పూర్ణాభావమే వారికి నాయందుఁ గలిగిన విరక్తికి గారణమయి యుండవలెను. ఎవరిగృహంబున నేనునివసించియుంటినో వారికినాపయిగ్రిమముగనశ్రద్ధగలిగియుండుటనెఱింగినాకుమిక్కిలివిషాదముజనించెను. అట్టితరుణంబున నాకుఁ దారతోఁజెలిమిగలుగుటచే నేనును దారయు నొకే గృహంబున స్వతంత్రపూర్వకముగా నివసించుచు విద్యాభ్యాసమొనరించుచుండిన నెంత శ్రేయముగ నుండునని, యోజింపఁదొడంగితిని. విద్యాభ్యాస ముచితరీతి జరుగఁగలదు. హృదయవిషాదము తొలఁగగలదు. ఎప్పుడేనియుఁ బ్రసంగవశంబున నేనీయభిప్రాయము తారకుఁబ్రకటించిన నామె నాయెదుట స్వాతంత్ర్యావస్థ మనోహారచిత్రపటమును జిత్రించుచుండెడిది. నేను చింతామణిగారిగృహమును త్యజించుట కత్యంతాతురత నందసాగితిని. ఒకనాఁడీ విషయము బాగుగ నిశ్చయించు

కొని తండ్రిగారికుత్తరము వ్రాసితిని. తత్క్షణమే తండ్రిగారు బ్రీతిపూర్వకముగ దమయనుమతినొసంగిరి. చాలును! ఇంకేమి కలదు? మూడునాల్గుదినములలో నొక మంచి యింటిని బాడుగకుఁ గుదుర్చుకొని నేనును దారయుఁ గలిసి యందు నివసింపఁదొడంగితిమి.

స్వేచ్ఛావస్థయందు మేమిరువుర మొక మాసము సుఖపూర్వకముగఁ గడపితిమి. తార సహవాసమున నా చదువు బాగుగ జరుగుచుండెను. మఱియు నధ్యాపకుఁడు నన్ను లక్షించి "యామె యుఁ దారవిధంబున జాణయైన బాలికయని" ప్రశంసింపఁదొడంగెను. ఆవిస్తుతి నాలించి నేనధిక ప్రమోదచిత్తనయితిని. ఆశ్రేయస్సంతయుఁ దార దిగఁదలంచి, నే నామెనుగూడ నుల్లసింపఁజేయఁదొడంగితిని. ఆ సమయంబున నాపరిస్థితివయి నాకధికాభిమానము బుట్టెను. పరీక్షాపర్యంతము నిట్టి విధంబుననే మేమిరువురము గలిసి యుండవలయునను కోరిక వృద్ధియయ్యెను. తారాదేవి శుద్ధాచరణమునందంతదనుక నాకణుమాత్రమయినను సందేహము కలుగలేదు. నేనామెను ప్రత్యక్ష నైతికాదేవియనియే తలంచుచుంటిని. అట్టి దేవినికటమున—నా హృదయ దౌర్బల్య మువశమిల్లునని యూహించి యవసరముగలిగినపుడెల్ల నాహృదయ పేటికను దెఱచి యామెకుఁ జూపసాగితిని. ఆసమయంబులఁ దార నాతో నేసానుభూతి వచనంబులబలుకు చుండెడిదో యందుఁ గల్పితము లేశమయినను నాకు హృద్గోచరము గాకుండెను. ఏ తారపయి నాకట్టివిశ్వాసముగలదో యాపె నన్నుఁ దన మాయాజాలమునఁ జిక్కించుకొని యవినీతిమార్గమున బడఁద్రోసి నాసర్వనాశ మొనరించునను గల్పన యయినను నాకపుడుఁ గలుగలేదు. "అయ్యో! తార! తుదకు నీవే నాయెడల విశ్వాసఘాతుక మొనరించి నిరంతరము నాజీవనము కళంకమండితముగను నశాంతిమయంబుగను జేసివైచితివికదా!" యని వెతనొందసాగితిని.

ఒకనాఁడు రవివారమున బొంబాయినగరమందొక మహిళాసభ

కూడెను. ఆసభయందు పాల్గొనుటకయి నేనును దారయు నాహ్వానిం పఁబడితిమి. మేమిరువురము నచటికేగితిమి. ఆసభ యేకారణమున సమావేశమయ్యెనో నాకు జ్ఞప్తిలేదు. కాని, యా నాఁటినుండియే నా వాస్తవిక యధఃపతనము ప్రారంభమయ్యెను. తత్కారణమువలననే యా రవివారపుస్మృతి నాకింతవఱకు బాగుగఁ గలదు. ఆనాఁడు మేమి రువురము బండినెక్కి యా సభకుఁబోయి వచ్చినను నది వేసవికాలపు దినములగుటచే నాకధిక క్లేశము గలిగెను. సాయంసమయమున నాకు శిరోపీడనము ప్రారంభమయ్యెను. బాధను నివారించుకొనుట కనేక చికిత్సలను గావించితిని. కాని, ప్రయోజనమేమియుఁ గలుగ దయ్యె. ఆదినములలో తారాదేవి సహోదరీవాత్సల్యమున నన్నుఁ బ్రేమించుచుండెడిది. నా సుఖమువలన నామెకు సుఖమును, నాదుఃఖ మువలన నామెకు దుఃఖమును గలుగుచుండెడిది. నాశిరోవేదనమును గాంచి యామె మిక్కిలి కలఁతనొందెను. మఱియు నామె మనసార నాకు శుశ్రూషను జేయుచుండెను విదేశమందు నచటఁ దనవారు లేకుం డిరో యచటఁ దార కేవలము నాయందలి ప్రేమాతిశయంబున నటు ల క్లేశపడుచుండుటను గాంచి నాహృదయము కృతజ్ఞతతోనిండి పోయెను. నాశిరోపీడన ముపశమింపకుండుటను గాంచి యామె మిగులవిహ్వలచిత్తయయ్యెను. మఱియొకయౌషధమును గ్రోలుటకయి యామె నాకొసంగెను. నేఁటిదనుక నెప్పుడైనను నా సమక్షమం దామె తెఱవకుండెనో దానినుండియొక సీసాను వెడలించెను. కొంతయౌషధ ము నొక కాచపాత్రమునం బోసి త్రాగుటకు నాకొసంగెను. దాని నుండి యొకవిధంబగు వాసన వెడలుచుండెను. దానిని గ్రోల నామన స్సునందుఁ గొంచెము సందేహముప్పుట్టెను. కాని, నాసందేహమును దారకు వెల్లడింపఁజాలనైతిని. ఆయౌషధమును సేవించుటవలన నాశిరో వేదన ముపశమిల్లెనో లేదో నాకు జ్ఞప్తిలేదు. కాని దానిని గ్రోలిన

పిదపఁ గొంత సేపటికి నాకన్నులు మూఁతలువడెను. నేను నిద్రించితిని.

ఉదయమున లేచి కాంచునంత నా శిరోపీడన మంతరించియుండెను. నాప్రకృతియు నితరదినములవలెనే స్వస్థతగలిగియుండెను. ప్రాతఃకాల భోజనాదికములు దీరినపిదప మేమిరువుర మొక చోటఁ గూర్చుండి విద్యాభ్యాసమును జేయఁదొడంగితిమి. ఆ సమయంబుననే నాకు గత దినపు టౌషధపుసంగతి స్మరణకువచ్చెను. నేనామెతో, "సఖీ! నిన్నటిదినమున నీవు నాకొసంగియుండిన యౌషధముపేరేది?" అని ప్రశ్నించితిని.

తార మందస్మితవదనయై "దానితో నీకేమిపనిగలదు?" కుడిచియుఁ గూరలచవులడుగనేల? "నీశిరోపీడన ముపశమిల్లెనా లేదా? దానిని మాత్రము వివరింపుము!" అనెను.

"శిరోవేదనతగ్గినది — అందువలననే దానిపేరు నెఱింగియుండిన నగత్యముగలిగినపు డుపయోగింపనగునని నిన్నుఁ బ్రశ్నించుచుంటి నని" నేను బలికితిని.

తార:—ఆ యౌషధమెంత శ్రేష్ఠమయినదియో యంతియే చెడుగయినది. దానినధికముగ నుపయోగింపరాదు, అటుకానిచో, శిరోపీడనము గలుగకుండినను దాని నుపయోగించు కోరికపుట్టుచుండును.

తారపలుకుల నాలించి నాసందేహము మఱియు దృఢమయ్యెను. శిరోపీడనము గలిగినను నీవు మద్యపానమొనరించుట మంచిది కాదని నాయాత్మ నాకు బోధించెను. నేనామెతో—"సఖీ! నీ వుచితకార్య మొనరించితివికావు. నాశిరోపీడన ముపశమిల్లకుండినను నే నీవిషయము దొలుతనే యెఱింగియుండిన దానినెన్నటికిఁ గ్రోలియుండ" నని పలికితిని.

అంత తార నావెన్నుజఱచి " అహహా! నీవు బాగుగఁ బలికితివి! ఆంగ్లవైద్యశాస్త్రానుసారము బ్రాందితఱచుగ నౌషధమందు

గలిపి ప్రయోగింపఁబడుచున్నది. మద్య మెంతచెడుగయిన పదార్థ మో యంతమంచిపదార్థము. ఉచితసమయమం దుచిత పరిమాణమున దానిని సేవించుటవలన నొక యుత్తమౌషధమువలె నుపయోగించును. అల్ప ప్రమాణముగ నియమితరూపంబున మద్యసేవన మొనరించెడు వ్యక్తి నిరంతరము పుష్టిగలిగి నిరోగియయియుండునని డాక్టరుల యను భవము. నేనుగూడ నౌషధరూపంబున దీని నుపయోగించు టనుచిత ముగఁ దలంచుటలేదు" అనెను.

తారవాక్యముల నాలించి నేను నిస్తబ్ధనైతిని. తార కథనము నాకొకప్పు డుచితముగను మఱియొకతఱి ననుచితముగను దోఁపఁ దొడంగెను. తుదకు నేనావిషయమును విచారపూర్వకముగ మీమాంసను గావించి, వారుణీదేవి నారాధించుట కేవలమనుచిత మేకాదు, మహాపాతకమనియు నిశ్చయించుకొంటిని. ఆ నావశ్యకంబగు ప్రయోగ మొనరించి సాత్వికమనోవృత్తిని తామసిగ నొనరించుట, విచారశక్తినిగోల్పోవుట, పాతకముగాకుండినను మఱియేమికాఁగలదు? ఏ సురాపానంబువలన మనుజుల యుచ్చమానసికభావములు నశించునో, ఎయ్యది సంఘాతఃపతనమునకును రాష్ట్రదుర్బలతకును గారణభూతము గునో యట్టి మద్యమును పాతకాధిష్టాత్రిదేవియని యెవరు బలుకకుందురు? నేనొకమా ఱీసురాజాలమునఁ జిక్కియుండినను దానిసేవనమువలన నాకు మిక్కిలి పశ్చాత్తాపము గలుగఁదొడంగెను. కాని, నా యభిప్రాయము దారకు వెల్లడించనైతిని.

ఇట్లుండ రెండవశనివార మరుదెంచెను. నాహృదయోద్వేగము కొంత యుపశమిల్లెను. ప్రతి శని యాదివారములు, సెలవుదినములగు కారణంబున నాదినంబుల మేమిరువుర మన్యసఖుల యింటి కేగి కూర్చుండెడివారము. లేక, వారు మాగృహమునకు విచ్చేసెడి వారలు. ఒకశనివారము మేమిరువురమునొక్కక్రైస్తవసఖి మందిరమునకు

నామె యాహ్వానముం బడసి కూర్చుండఁ బోతిమి. ఏవిషయమును గూర్చి నేను భీతిల్లుచుంటినో యా విషయమే యచట మరల నా సమ్ముఖమ్మునకు వచ్చెను. మాయిరువురి యాదరాతిథ్యమున కా క్రైస్తవ సఖి ఏ యేపదార్థములను సమకూర్చి యుంచెనో వానియం దారక్తవర్ణముగల తరళ పదార్థమును గలదు. దానిని గాంచినంతనే నా చిత్తమునకు వ్యాకులతయు వ్యగ్రతయు జనించెను. అనమయంబున నే నీ ప్రసంగమునుండి విముక్తినొందుట కనేక ప్రయత్నములను గావించితిని. కాని, యవి యన్నియు వ్యర్థములు. వారిరువురి మోహన శక్తియే తుదకు విజయమందెను. ఆ దినమున నేననిచ్ఛా పూర్వకముగ బాటిలు (Bottle) నందునివసించుదేవి నారాధించితిని. నాకు మదిరాపానమం దత్యంతవిముఖత్వము గలిగియుండిన కారణంబున నది యుదరస్థమయిన తోడనే తత్తరపాటు గలిగెను. వారిరువురు నా వెన్ను నిమురుచు నన్ను మిగుల బుజ్జగింపఁ దొడంగిరి. నోటిరుచిని పరివర్తన మొనరించుటకుఁ గొంచెము మిష్టాన్నము భుజింప నొసంగిరి. కొంత సేపయినపిదప నాకు మిక్కిలి యానందము గలిగెను. నేను సౌఖ్య సోపానములపయి నెక్కి పోవుచుండినటుల దోఁప దొడంగెను. ఉత్తేజక ద్రవ్య సేవనమువలన నాకు మిగులనుత్సాహముగ దోఁపఁదొడంగెను. నేను నాసఖు లిరువురితోడను బిగ్గఱగ నవ్వుచు వార్తాలాపములను గావింపఁ దొడంగితిని. చాలసేపటివఱకు నచటనేయుండి నేను దారయు నాక్రైస్థవసఖివలన సెలవుగైకొని వడసియామె బండిపయినెక్కి మా నివాసమునకు మగుడిపోయితిమి.

రాత్రి యయ్యెను. శయ్యపయిఁ బరుండినతోడనే నాకు నిదుర పట్టెను. క్రైస్థవసఖి యింటియందుఁ గడచిన విషయమును బర్యాలోచించి నా యొనర్చిన కార్యములందలి యుచితానుచితములను దర్శించి నిశ్చయించుకొనుటకు నేనాసమయంబున నశక్తురాల

నైతిని, తత్కారణంబున దండ్రిను నిజంబగు సుషుప్తిగఁ దలంచి యుం టిని. ప్రాతఃకాలంబున లేచిన పిదప నాకు మిగుల మాంద్యముగఁ దోఁచెను. రాత్రియంతయు జాగరణయందు గతించినటుల నాకు మనో గోచరంబయ్యెను. స్నానానంతరమునఁ గొలఁదిగ నారగించిన పిదప నా హృదయము కొంత స్వస్థపడెను. నేను గావించిన కార్యము లుచిత ములా యనుచితములా యని సావధాన చిత్తముతో విమర్శింపఁ దొడంగితిని:—"మితమగు మద్యపానమందు పాతకమించుకేనియు లేదు." ఇట్టివిధంబగు విలక్షణయాలోచన నా హృదయమందు జనించెను. నేను మరల నిటుల యోజించితిని:—ఏ తారయందు నాకింత విశ్వా సము గలదో—ఎవరు నాకంటె విద్యావతియో,—అసమాన శేముషీ దురంధరయో,—దూరదర్శినియో, యామెయే, మద్యపాన మునం దెట్టిదోషము ననౌచిత్యమును బాతకమును లేనటులఁ దలంచు చుండ నేను బాతకముగఁ దలంచుట కేవలము నామూర్ఖతయు నజ్ఞా నమును గాని వేఱొండుకాదు. ఏ క్రైస్తవసఖి మమ్మాహ్వానించి యుండెనో యామెకూడ సుశిక్షితయు సభ్యయు శ్రీమతియు నై యుండెను. ఆమె సమయానుసరణి నిశ్శంక భావంబుతోఁ జేతియందు సురాపాత్రమును ధరించుచుండ మద్యము చెడుగయినదని తలం చుట కేవలము నాయవివేకము. ఇవ్విధంబున యోజించుచు నేనునా గదియందుఁగూర్చుండియుంటిని. అంతఁ దారయరుదెంచి, లవంగా! "ని న్నటిదినమున మనమే సఖియింటి కేగియుంటిమో యామెను నేఁటి సా యంకాలము మనయింటికిఁ బిలువ నూహించుచుంటిని. ఇందు నీయభి ప్రాయమేమి" యని నన్ను బ్రశ్నించెను. నేను సందిగ్ధ మానసనైతిని. నేనామెను బిలుచుట కియ్యకొనకుందునేని తార మానసము నొచ్చు ననియు, నంగీకరించినచో గతదినంబు భంగి మరల బాటిలు నందుండు దేవి నారాధింపవలసివచ్చు" ననియు శంకించుచుఁ దారతో "పిలిచినంత

మాత్రిమున నెట్టిహానియుఁ గలుగదు. ఒకరి గృహమునకు మఱియొకరు వచ్చుచుఁ బోవుచుండుట వలన బరిచయ మధికమయి స్నేహగ్రంథి దృఢ పడును. కాని, దయయుంచి యాతిథ్యమునకయి మదిరము నుప యోగింప కుందువుగాక” యని పలికితిని.

తార నా చుబుకమునుబట్టి యాడించుచుఁ, గొంచెము హేళన తిరస్కార వ్యంజక స్వరంబుతో— సెబాసు! నీవు బాగుగఁబలికితివి! వైద్యవృత్తి నవలంబించువార లిట్టివిధంబున నొక తుచ్ఛ పదార్థమునకు భీతినొందిన నెటుల నడచును? ఏవస్తువుయొక్క గుణముగాని, యవ గుణముగాని, దాని యుపయోగముపయి నాధారపడి యుండును. ఉదాహరణమునకయి “విషము”నుగూర్చి పర్యాలోచింతము. దానిని సేవించుటవలనఁ దత్క్షణమే మృత్యువు సంభవించుచున్నది. దానినే నియ మిత పరిమాణమున నౌషధమందు కలుపుటవలన నది యామృత తుల్య ముగ గుణకారిణి యగుచున్నది. ఇట్టిస్థితియే మద్యమునకుఁగూడఁ గల దనితలంపుము. శ్రేష్ఠంబగుమద్యమునుబ్రతిదినమునియమపూర్వకముగ సేవించుటవలన బ్రకృతి నుత్తమరీతి నునుచును. అధికముగ సేవించు టవలన నదియే జీవనాశ మొనరించును. నాకథనమందలిసారాం మేమనిన “ఏ మనుజుఁడేనియు నే వ్యసనమునకును వశీభూతుఁడు కాఁ గూడదు.”

ఇటులఁబలికి తార క్రైస్తవసఖిపేర, సాయంకాల సమయమున నిచ్చేయుట కుత్తరమును వ్రాసి దానినొకసేవకునివలననామెయొద్దకుఁ బుత్తెంచెను. తార యిట్టివిధంబున నా యనిష్టసాధనప్రయత్నముల బ్రారంభించెను. ఇంతదనుక నేనామె స్వభావమును గుర్తింపఁజాలనై తిని. ఆమె నన్నుఁ బాగుగ ప్రేమించుచున్నదనియు నాశుభకాంక్షిణి యనియు నా సంపూర్ణవిశ్వాసము. వాస్తవమం దామె నన్ను వ్యసనా ధీననుగఁ జేయు దలంపుతోడనే యా కపటజాలమును బన్నియుండెను.

నేను దొంగతనముచేసి నా మిత్రుని హింసించియుండిన—మద్య
ముతో సహా సమస్త నేరములును—నా కపటకౌశలమంతయు
వ్యర్థమయి పోయినది. కాని నేను దానిని ననుభవించుటయే నా
నుదుట వ్రాయబడి యున్నది. నేను సంపాదించినదంతయు నావలెనే
నిష్ఫలమునకు పరిణమించెను. ఎవతె నా సర్వస్వమును నాశ
మొందించెనో యామెయే నానావిధకష్టానుభవముల నునిచి యా
మెను నా పరమశత్రువుగా నెంచి చంపి వేసితిని.

నాదేవాంగనాతుల్య యగు నా యువతి పేదవారమగు మా క్రైస్తవసఖియు
మా గృహమునకు వచ్చెను. ఆమె మాకొఱకు వ్యాపారాది వివిధభక్ష్య
ముల నామెయు స్వహస్తములను గావించినది. ఏదేని నే నత్యంత
భయాగ్రస్తుఁడనగుచుంటినో యా దివ్యమూర్తి ప్రాణములందిమా మద్యదూష
లాడుచుండెను. నిన్నటిదినము మొదలుకొని యిరువదినాలుగుగంటల
యినను గాలేదు. నేను నా కామెపైనింక నా హృదయమందిరము
న స్థానమొసంగితిని. మానవుఁడెంత సుశిక్షితుఁడయినను—ఎంతసద్వి
వేకియయినను—ఎట్టి మహాదర్శియయినను—ఎంతటి యుక్తాయుక్తపరి
జ్ఞాతుఁడయినను—సదాచారసంపన్నుఁడయినను, వానియందు మనో
ధైర్యము లేనిచో—వాని విద్యాదులన్నియు వ్యర్థములగుచో, నతఁడొకా
నొకప్పుడు మహాభయంకర మగు పాపములందుఁ జిక్కుకొనక మానఁ
డు. అందుకు జ్వలంతోదాహరణము స్వయముగ నేనే. సాధారణ
విద్యావంతుఁడుగాని విద్యావిహీనుఁడుగాని, యెవఁడు సదాచారిగ దృష్టి
గోచరుఁడగుచుండునో యతని మనోధైర్యమే కాని వేఱొండు కాదు!
నేను బాగుగ సుశిక్షితను. మద్యపానమునకు బోలు భయంకరపదార్థ మీజగతి
లేదని నాకుఁ దెలిసియుండినను సఖుల ప్రోత్సాహమువలన—హృద
య దుర్బలకారణంబున, వారితోపాటు నేనును సురాదేవి నారాధిం
చుటయందు నిమగ్నమానసుండనైతిని. ఏసఖివలన నాకుఁ బ్రగాఢప్రేమ

గలదో, — ఎవతె నాకుత్తమ శ్రేణి [illegible] దోడగట్టుచుం డెనో, ఎవతెను నైతికాదేశపరాఙ్ముఖ [illegible] నుంటినో యామెయే యీకృత్యములన్నియు [illegible] జేయు చున్నదను లాంఛన మామెయం [illegible] సందేహించుట యు నసమంజసమే కాక, పాపహేతువు [illegible] భావించుచుంటిని. అట్టి విధంబున వారిరువురపయి నా [illegible] సముల లో నేను పూర్ణరూపంబున సురాసేవ [illegible] నాయంతట నేనే సురాపానమునకయి [illegible] నా సఖుల నుపహారమునకయి [illegible]. ఇన్నినాళ్లకు లవంగలత నా మాయాజాలమున [illegible], నా మనోరథము సఫలీకృతంబగుటకు [illegible] సందేహము లేదని యుం దార నిశ్చయించుకొనెను.

ఒకనాటివృత్తాంతము:— సాయంకాలమయ్యెను. భాస్కరభగ వానుఁడంతకుఁ బూర్వమే యస్తాచల [illegible] జేరిపోయి యుండెను. అంధకారము నలుగడల తనసామ్రాజ్యమును విస్తృతి నొనరించుకొ నెను. నేను, దారయు నాగది యందుఁ గూర్చుండి యిష్టాగోష్ఠిఁ బ్రసం గించుచుంటిమి. అంతఁ దటాలున దార లేచి నిలిచెను. మఱియు మూఁడునాలుగు బ్రాందిసీసాలను దీసికొని నాగదిలోనికి వచ్చెను. మ దిరమును గాంచినంతనే నా హృదయము [illegible] వికసించెను. ప్రసన్నమనంబు తోఁ దార చేతియందలి సీసాలనందుకొని గ్లాసులోనికి వెలువరించి గ్లాసుపయి గ్లాసును ఖాళీచేయసాగితిని. దారయుఁ గ్రోలుచుండెను గాని, యధికముగఁ గాదు. ఆమె నాకే యధికముగఁ ద్రావించుచుండె ను. క్రమక్రమముగ స్మృతి తప్పవలెనుఁ దొడఁగుచుంటిని. చైతన్యశూ న్యనయి భూమిపయిఁ బడనుంటిని. అంత దార నన్ను [illegible]పట్టుకొని పర్యంకముపయి బరుండబెట్టెను. అనంతరము [illegible] భంగపాటు

నరకలోకమయినదో యీ వేశ్యాగృహము దెలిపెను. రాత్రియంతయు నట్టి స్థితియందే కడచిపోయెను. తెల్లవారెను. నాకుఁ దెలివిగలిగినంత నే నానేత్రములు లోన ఘోరమైన దృశ్యమును గాంచినవి. భయసంతాప కారణంబున నానోట నొక భయంకర సీత్కారము వెడలెను. పక్క నుండి లేచి నేను రక్తస్నాతుండై రమేశచంద్రుని పాపమూర్తిని గాంచితిని. కటకటా! కలలో నాలకించిన యీ వచనమును సార్థకపఱచుకొ నెనుగదా! దానిఁ జింతించి యాగితిని.

పండ్రెండవ ప్రకరణము.

నా శోచనీయావస్థ.

ఎవనిని నా హృదయపూర్వకంబుగఁ దిరస్కరించుచుంటినో— ఎవనినామ సంస్మరించుటయైన పాతక సంస్మృతము గాకుండెనో, యట్టివాని నాశయ్యాతలంబున నెట్టిస్థితిలోఁ గాంచినంతనే నాహృదయమం దెట్టి దారుణ సంతాపము జనించియుండెనో దానిని పాఠకులు స్వయముగ నూహింపఁగలరు. ఆ దినమును గురించి నేఁటికి బెక్కువత్సరము లయి యుండినను నాకా దినము జ్ఞప్తి కలుగునపుడెల్ల నా దేహము పులకాంకిత మగుచుండును. రమేశచంద్రుని యీ నింద్య కృత్యమువలన నా హృదయమున నధికోద్వేగ సంతాపము లుత్పన్నంబయ్యెను. నా మైకమంతయు నంతరించెను. నేను వెఱ్ఱిదాననైతిని. నా చతుర్త్కారావస్థను గాంచి— నా భయంకర సీత్కారము నాలించి— రమేశుఁ డజ్ఞాన శూన్యుఁడయ్యెను. మఱియు నతిరయంబున శయ్యనుండి లేచి తాను విడిచియుండిన వస్త్రములను వేవేగ ధరించి మాఱుపలుకక నచటి నుండి పలాయనుఁడయ్యెను. నిక్కువం బరయ నతఁడచట నిలిచి యుండినను నేను వాని కెట్టియెగ్గును గలిగింపఁజాలనుగదా! వాని పాపకృత్యము

వాని హృదయమును భయభ్రాన్తముగఁ జేసినదానను. నా సంతప్తరూపమును గాంచినంతనే వాని ముఖకమలము కంపించెను. అతఁడు మిన్నక చోరుని భంగి జారిపోయెను. తదనంతరము నాదృష్టి తారవైపునకుఁ బ్రసరించెను. ఆమెపై నాకెంతయో నిర్వ్యాజప్రేమగలదు. ఆమె యాచరణ మొకతామరపూవుభంగి పవిత్రముగను నిర్మలముగను బోధపడుచుండెను. తత్కాలమునందు నామెపై నసూయాభావమును గలిగి యుంటినో యదియంతయును నాకిపుడు స్పష్టముగఁ దెల్పెను. నిజముగను మోహింపనామె నిశాచరికంటె నధిక మనోహర—స్వర్గీయస్వాంత. శర్కరావగుంఠిత విషగుళికఁబోలిన యామె డాంబికాచరణములవలన నేనామెను మూర్తీభవించిన నైతికదేవియని తలంచుచుంటిని. కాని, "గోముఖవ్యాఘ్ర"మను నార్యోక్తి యామెయందు బూర్ణరూపంబున జరితార్థమగుచుండెను. ఆమె సంభాషణము—వక్త్రము—హసనము—ఎంత మధురములు! ఎంత సరళములు! ఎంత చమత్కారయుతములు! ఆమె వినయశీలము—శాలీనత—సౌజన్యము నెవ్వరుంజూచి మోహముగ్ధులు గాకుందురు? కాని యీ సమస్తగుణంబులు లోకవంచనార్థంబులగు రంగుల పూతపెట్టి నటుల కృత్రిమములు. ప్రియపాఠక! శిష్టసఖులనుండి దూరవర్తినులయి—సావధానచిత్తలయి మెలంగుట సర్వదా శ్రేయస్కరము. ఎవరు బహిరంగమందు హృదయమధుర వచనంబుల గల్పించుటయందుఁ జతురులగుదురో, జాగ్రత్త! వారి హృదయంబులు ఘోరకలుష సంకలితములయి యుండునని గ్రహింపుఁడు. నా వంటి స్త్రీ సుశిక్షచే, నేత్రములు గలిగియుండియు నంధనై యామెయొక్క కుటిలమనోభావంబుల నర్సించుట నా దౌర్భాగ్యవిశేషముగాక, వేఱేమిగాఁగలదు! దానికిఁదగు ప్రతిఫలము నాకు లభించెను. నా జీవితావధియందుఁ దిరిగి యుద్ధరింపఁ బడఁజాలనట్టి పాపపంకమందు నన్నామె కూలఁద్రోసెను.

తారా రమేశచంద్రులకుఁ బూర్వమునుండియుఁ బరిచయము

గలదు. వారిరువురుఁగలసి నాపైఁ గుట్రలను బన్నుచుండిరి. కాని, నేనహోరాత్రములు తారతోఁగలిసిమెలసియుండుచుండినను, నాకాజాడ యిసుమంతయైనను దెలియదయ్యెను. దీన, నామె యెంతటిధూర్తురాలో యూహింపనగును. రమేశుఁడటులఁ బారిపోయినపిదప నా కనివార్యంబగు క్రోధ ముదయించెను. నా కోపమంతయుఁ దారపైఁ బ్రయోగించు తలంపుతో నేనామెను బిగ్గఱగాఁ బిలచితిని. కాని, యామె నాయెదుటకు రాదయ్యెను. నాకోప మినుమడించెను. నేను మరలఁ గోపపూరిత స్వరంబుతో, "తారా! తారా!!" యని బిగ్గఱగ నఱచితిని. ప్రత్యుత్తరము లేదు. నేను క్రోధావిష్టునై యుండుటెఱింగి యామె పలుకుట లేదనియు నరుదెంచుట లేదనియుఁ దలంచి రోషాకలిత చిత్తంబున గంపించుచుఁ జంచలపాదవిక్షేపంబుల దార గదిలోని కేగితిని. ఆశ్చర్యము! తారగాని యామె సామానులుగాని యచట లేవు. నా క్రోధ మాశ్చర్యరూపమున మార్పునొందెను. ఆగది పరిశుభ్రముగఁ దుడిచియుండెను. తుదకొక కాగితపుముక్కయైన నచటఁ జూపట్టకుండెను. తార యాగదియందు లేకుండుటగాంచి నావయి నేనప్రసన్నునైతిని. నాభాగ్యముపై లక్షలకొలఁది దోషముల నారోపించితిని. నేనేమియుఁ జేయఁజాలక యూరక వెక్కి వెక్కి యేడ్వ నారంభించితిని.

దుఃఖ పరితాపంబుల నేనెపు డలయికనొందితినో యపుడు నా హృద్ద్వారము గొంత తేలికపడెను. "ఇఁక దురపిల్లుటవలని ప్రయోజనమేమి? గతమునకయి వగవనేల? ఆగతమును యోజించుకొ"మ్మని నామానసము నాకుఁ బ్రబోధింపఁ దొడంగెను. నేను నాగదిలోనికి మగుడిపోయి వాలుకుర్చీలోఁ బరుంటిని. ఎట్టెట్టులనో నా హృదయమును దృఢపఱచుకొని, పలుతెఱంగుల యోజింపసాగితిని. మఱియు "నిపుడేమి సేయఁదగు"నని నా హృదయమును బలుమాఱులు ప్రశ్నింపఁ దొడంగితిని. ప్రత్యుత్తరము:—"ఇఁక నేమి సేయఁ గలవు

ఇప్పుడు రమేశుని శరణు చొచ్చుటకంటె నితరోపాయ మెద్దియు లేదు." నే నెవనిని హృదయపూర్వకముగఁ దిరస్కరించు చుంటినో— ఎవని ముఖము వీక్షించుట నాకుఁ జెడుగాఁ దోఁచుచుండెనో – ఎవని యోగ్యత నా యోగ్యతకంటె న్యూనముగఁ దలంచుచుంటినో—ఎవఁడు దుష్టుఁడో— నీచుఁడో—నిర్దయుఁడో— విషయలంపటుఁడో—ధూర్తుఁడో వానికి శరణు చొరవలయునా! కటకటా! ఎంత యవమానకరము—క్లేశదాయకము—మర్మవేదన పాతము! నేనావిషయముల వర్ణించుటకు నా లేఖినియందు శక్తి చాలదు. ఏ రమేశు నొకనాఁడు నా చరణ సాన్నిధ్యమున ప్రేమభిక్షను బ్రార్థింపఁ దిరస్కరించి యుంటినో యట్టి వాని సమ్ముఖమున శిరము వంచి—కాదు కాదు—వాని చరణములను కమలములభంగి కోమలములుగను—మృదులములుగను దలంచి నా కరద్వయంబున నదిమిపట్టు యోజన నాఁడు నా హృదయమందు బుట్టెను. శోకము—పరితాపము. అయ్యో! ఇది నాయదృష్ట చమత్కారము కాదుగదా! ఛీ! కాదు కాదు. ఉచ్ఛృంఖల మనోవృత్తి బోధనవలన గలిగిన దుఃఖదాయక పరిణామము—జాతి నిబంధన ముపేక్షించిన దారుణ ప్రతిఫలము. నాకు సరళార్జవము గలుగుటకయి—యోగ్యంబగు ప్రాచీన ప్రథానుసరణకయి—నాతల్లి యెన్నెన్నియుపదేశవాక్యములను బలికియుండెనో యవియన్నియు నిరర్థకము లయ్యెను. నూతన సమాజమందలి యాధునికప్రథల ననుసరించుటవలన—నవీన నాగరకతా సంపర్కమువలన—నాకెన్నఁడేనియు వంచన గలుగునని నాకపుడు తోఁచదాయెను. తత్కారణంబున నాతల్లి సదుపదేశముల నాలించి మిన్నకుండెడిదానను. ఇంతియ కాదు. నాతల్లి తన సంకీర్ణ హృదయానుసారముగ—సరళయాలోచనవలన—నా సుఖమార్గమును గంటకాకీర్ణముగఁ దలుచుచుండెకదా యని లోలోన నవ్వుకొనుచుండెడిదానను. ఔర! తొలుత నుండియు నా తల్లి యాదేశానుసా

ముగఁ బ్రవర్తించియుండిన నిస్సందేహముగ నేఁడు నాకిట్టి దుర్దశ గలిగియుండకయుండునని యపుడుపశ్చాత్తాపసంతప్త మానసనైతిని.

అట్టి క్లేశజనకపరిస్థితియందుఁ బదిగంటలెపుడుకొట్టెనో నాకుఁ దెలియదు. గడియారమువంకఁ గాంచునంతఁ బదిగంటలుదాఁటి పైగా బదునైదునిమిషములయ్యెను. కాలాతీతమునుగాంచి మానసికవేదన వలన సంతప్తచిత్తనై యుండినను సుస్నాతనై వేగమేభుజించి కాలేజీ కేగితిని. అచట సహాధ్యాయినీసఖుల వార్తాలాపములవలనను – హాస్యాళ లాపములవలనను నాహృదయపీడనము గొంత యుపశమిల్లెను. అంతఁ దారయు రమేశుఁడును వచ్చిచేరిరి. ఆనాఁడు తారతో నేనేమియుఁ బలుకలేదు. ఆమెను గాంచినంతనే నాకనివార్యంబగు క్రోధముప్పతి ల్లెను. కాని, వివశనై మిన్నకుంటిని. ఆనాఁడొక ప్రొఫెసరుని ప్రయోగ (Practical) వ్యాఖ్యానము జరుగునై యుండెను. దాదాపురెండు గంటలగునది కావ్యాఖ్యానము పరిసమాప్తినొందెను. మేమందఱముఁ (విద్యార్థవిద్యార్థినులము) కాలేజీనుండి వెలుపలకు వెడలితిమి. నేనునిలిపి యుంచినయద్దెబండిపయి నెక్కుచుంటిని. అంతనొకవిలక్షణదృశ్యము నాఁ కంటఁబడెను. రమేశుఁడును కాలేజీనుండి వెడలివచ్చి తత్క్షణమొకబండి నద్దెకుఁ గుదుర్చుకొని యందుఁ దారాసమేతుఁడై యొకవైపునకు వెడలి పోయెను. ఆదృశ్యమును దిలకించినంతనే నాకధికాశ్చర్యము జనించెను. అయ్యది నాకుఁ గొంచెము చెడుగుగనుదోఁచెను. కాని, నేనేమి సేయ గలను? ఏతార నాసఖిరూపంబున మెలంగుచుండిననాఁడు రమేశచంద్రు నిపై నధికఘృణత్వమును బ్రదర్శించుచుండెడిదో, యాతారయే నాఁడు రమేశుని వెంట నొకబండియందుఁగూర్చుండి వెడలుటగాంచినాహృదయ మందనేకవిచారములు మొలకలెత్తసాగెను. నేనివ్విధంబున యోజించి తిని:—ఏతార నాసమక్షమున రమేశునితో నొక వచనమైనను బలికి యుండదో,—యింతియు కాదు—వాని వైపునకుఁ దన కటాక్షవీక్షణ

మయినను బ్రసరింపఁజేసియుండదో? యిట్టి తార నేఁడు చిరపరిచితు రాలివిధంబున రమేశునివెంట బండియందుఁ గూర్చుండి పోవుచున్నది!

తత్కారణంబున నేను బొంబాయినగరమున బాదమిడిన నాఁటి నుండియు వారలు నాపైఁ గుతంత్రములను బన్నుచుండిరని నేను స్థిర పఱచుకొంటిని. మంచిది! ఆ విషయమటుండ నిండు. ఇటు వినుండు! "తారతో రమేశున కెప్పుడట్టి సంబంధము నంత స్నేహబంధనమును గలదో నాకిపు డెచట నేనియు నాశ్రయము గలదా? రమేశుఁడు నన్ను జేపట్టునా? ఇట్టివిధంబగు ప్రబలశోకాగ్నివలన దందహ్యమానమానసనయి—కుశంకాపరివృతనయి—చింతలతో—తర్కంబులతో—నాహృదయమును జర్జరీభూతముగావింపఁదొడంగితిని. నేను మిగుల నిరాశాచిత్తనైతిని. మరల నేనిటుల దలపోసితిని:—ఇపు డవివాహితనుగ నుండుటయే శ్రేయోదాయకము. రమేశుఁడు నన్ను వివాహ మొనరించుకొన సంసిద్ధుఁడయినను నేను వానిఁబరిణయమాడను. అట్టి యధమునకు భార్యనై మెలంగుటకంటెఁ గమలాకిశోరునకు దాసినై యుండుటయే శ్రేయస్కరము. అకటా! కమలాకిశోరుఁడు తన చరణసరోరుహంబున స్థాన మొసంగియుండిన నా జీవన మెంత శాంతిమయంబయి యుండెడిది! నాకెంత సుఖములబడియుండెడిది! ఇట్టివిధంబగు నుద్వేగానుతాపంబుల నాహృదయము నిండిపోయెను. అట్టిపరిస్థితియందు మానవుఁడు సుఖమార్గశోధనమునకయి వేగిరించిన నది వాని స్వాభావికమునకు విరుద్ధంబని యెవరు వచియింపగలరు? మానవుఁడు నిరాశాపీడితుఁడయి యగాధజలరాశియందు మునుఁగుచుండెను. వాని జీవనము లోపించుటయందెట్టి సందేహమునులేదు. అట్టి తరుణంబున వానికొక జీర్ణతృణఖండమేనియుఁ జేజిక్కిన వానియందు జీవనశక్తి వచ్చిచేరును. అటులనే యిపుడు నాస్థితియుఁగలదు. నిరాశ నన్ను దాసీననుగ జేసియుంచినను, విద్యార్జనమును సుఖేచ్ఛ నడుమనడుమ నన్నుత్సాహపూరితనుగఁ జేయుచుండెను. నేఁడెనిమిదిదినములదనుక నే

నత్యంతోద్వేగ జనితపరిస్థితియందుంటిని. తదనంతరము నాకానాఁటి విషయమెప్పుడు జ్ఞప్తికివచ్చుచుండెనో యప్పుడు రెండుగంటలకాలము గన్నీటిని బ్రవహింపఁజేయుచుఁ గూర్చుండియుండెడిదానను. తండ్రిగారు నన్ను దోడ్కొనివచ్చి చింతామణిగారిగృహమందు విడచిపోయిరి. నేను వారియింటనే యింతదనుక నివసించుచుండిన నాకిట్టి విడంబనమేలగలుగు? కాని, దుఃఖముననుభవింపుమనియే యా విధాత నానుదుట లిఖించియుండెను. చిన్ననాఁటినుండియు స్వాతంత్ర్యావస్థయందు మెలంగియుండుటచేఁ జింతామణిగారి ప్రాచీనహిందూకుటుంబ సంఘసంఘటనము నాకసహ్యమయ్యెను. నేను నాపాదములపయి స్వాతంత్ర్యకుఠారముతో మోదుకొంటిని. మానూతనమతమందలి స్వాతంత్ర్యావస్థయందును బ్రాచీనశైలిహిందూసమాజాచరణములందును నాకపుడు విపర్యయము దోఁపసాగెను. ప్రమాదము వాటిల్లినపిదప మంచిచెడ్డల యోజనవలన బ్రయోజనమేమి? "చేయికాలిన పిదప నాకుల బట్టె"నను సామెత నాయెడల పూర్ణరూపంబున జరితార్థ మయ్యెను. వాస్తవమందు నేను జ్ఞానసంపన్నురాలను. నాయందు వైదుష్యము-రూపము-యౌవనము-సౌందర్యమాది సమస్తమోహసామగ్రియుఁ గూడియుండినకతన నేనధికగర్వపూరితమతినై యుంటిని. ఆ మోహరూపకుఠారంబున నాహృదయమును మాటువఱచి, యెల్లరను మూర్ఖులనుగఁ దలంచుచుంటిని. అంద అధర్మప్రవర్తనులనియు నేనొక్కతెనే ధర్మాధర్మవిచక్షణదక్షననియుఁ దలంచుచుంటిని. సారాంశమేమన, నీజగతియందే సారపదార్థముగలదో యది నేనేయనియు నన్ను మించి వేఱొక పదార్థములేదనియు నేనుగర్వపడుచుంటిని. ఎచట నిట్టి యభిమానము-దురాగ్రహము—సంకుచితబుద్ధిగలిగి యుండునో యచటఁ బవిత్రత-శాంతి-సంతోషంబుల యభావముగలిగియుండిన నందేమి యాశ్చర్యముగల్గదు?

మయినను విస్మరింపఁజేసియుండదో? ఇట్టి తార నేఁడు చిరపరిచితురాలివిధంబున రమేశుని వెంట బండియందుఁ గూర్చుండి పోవుచున్నది!

తత్కారణంబున నేను బొంబాయినగరమున బాదమిడిననాఁటి నుండియు వారలు నాపైఁ గుతంత్రములను బన్నుచుండిరని నేను స్థిర పఱచుకొంటిని. మంచిది! ఆ విషయము పోటుంచుఁడు. ఇటు వినుఁడు! "తారతో రమేశున కెపుడట్టి సంబంధము నంత స్నేహబంధనమును గలదో నా కిపుడెచట నేనియు నాశ్రయము గలదా? రమేశుఁడు నన్ను జేపట్టునా? ఇట్టివిధంబగు ప్రబలశోకాగ్ని వలన దందహ్యమానమానసనయి—కుశంకాపరివృతనయి—చింతలతో—తర్కంబులతో—నాహృదయమును జర్జరీభూతముగాఁ జింపఁదొడంగితిని. నేను మిగుల నిరాశాచిత్తనైతిని. మరల నేనిటుల దలపోసితిని:—ఇపు డవివాహితనుగ నుండుటయే శ్రేయోదాయకము. రమేశుఁడు నన్ను వివాహ మొనరించుకొన సంసిద్ధుఁడయినను నేను వానిఁ బరిణయమాడను. అట్టి యధమునకు భార్యనై మెలంగుటకంటెఁ గమలా కిశోరునకు దాసినై యుండుటయే శ్రేయస్కరము. అకటా! కమలా కిశోరుఁడు తన చరణసరోరుహంబున స్థాన మొసంగియుండిన నా జీవన మెంత శాంతిమయంబయి యుండెడిది! నాకెంత సుఖము లబ్బియుండెడిది! ఇట్టివిధంబగు నుద్వేగానుతాపంబుల నాహృదయము నిండిపోయెను. అట్టిపరిస్థితియందు మానవుఁడు సుఖమార్గశోధనమునకయి వేగిరించిన నది వాని స్వాభావికమునకు విరుద్ధంబని యెవరు వచియింపగలరు? మానవుఁడు నిరాశాపీడితుఁడయి యగాధజలరాశియందు మునుఁగుచుండెను. వాని జీవనము లోపించుటయందెట్టి సందేహమును లేదు. అట్టి తరుణంబున వానికొక జీర్ణతృణఖండమేనియుఁ జేజిక్కిన వానియందు జీవనశక్తి వచ్చిచేరును. అటులనే యిపుడు నాస్థితియుఁ గలదు. నిరాశ నన్ను దాసీననుగ జేసియుంచినను, విద్యార్జనమును సుఖేచ్ఛ నడుమ నడుమ నన్నుత్సాహపూరితనుగఁ జేయుచుండెను. నేఁడెనిమిదిదినములదనుక నే

నత్యంతోద్వేగ జనితపరిస్థితియందుంటిని. తదనంతరము నాకానాఁటి విషయమెప్పుడు జ్ఞప్తికివచ్చుచుండెనో యప్పుడు రెండుగంటలకాలము గన్నీటిని బ్రవహింపఁజేయుచుఁ గూర్చుండియుండెడిదానను. తండ్రిగారు నన్ను దోడ్కొనివచ్చి చింతామణిగారిగృహమందు విడచిపోయిరి. నేను వారియింటనే యింతదనుక నివసించుచుండిన నాకిట్టి విడంబనమేలగలుగు? కాని, దుఃఖమునను భవింపుమనియే యా విధాత నానుదుట లిఖించియుండెను. చిన్ననాఁటినుండియు స్వాతంత్ర్యావస్థయందు మెలంగియుండుటచేఁ జింతామణిగారి ప్రాచీనహిందూకుటుంబ సంఘసంఘటనము నాకసహ్యమయ్యెను. నేను నాపాదములపయి స్వాతంత్ర్యకుఠారముతో మోదుకొంటిని. మానూతనమతిమందలి స్వాతంత్ర్యావస్థయందును బ్రాచీనశైలిహిందూసమాజాచరణములందునునాకపుడు విపర్యయముదోఁపసాగెను. ప్రమాదము వాటిల్లినపిదపమంచిచెడ్డల యోజనవలన ప్రయోజనమేమి? "చేయికాలిన పిదప నాకుల బట్టె" నను సామెత నాయెడల పూర్ణరూపంబున జరితార్థమయ్యెను. వాస్తవమందు నేను జ్ఞానసంపన్నురాలను. నాయందు వైదుష్యము-రూపము-యౌవనము-సౌందర్యమాది సమస్త మోహసామగ్రియుఁ గూడియుండి నకతన నే నధికగర్వపూరితమతినై యుంటిని. ఆ మోహరూపకుహరంబున నాహృదయమును మాటుపఱచి, యెల్లరను మూర్ఖులనుగఁ దలంచుచుంటిని. అంద అధర్మప్రవర్తనులనియు నేనొక్కతెనే ధర్మాధర్మవిచక్షణదక్షననియుఁ దలంచుచుంటిని. సారాంశమేమన, నీజగతియందే సారపదార్థముగలదో యది నేనేయనియు నన్ను మించి వేఱొక పదార్థములేదనియు నేనుగర్వపడుచుంటిని. ఎచట నిట్టి యభిమానము-దురాగ్రహము—సంకుచితబుద్ధిగలిగి యుండునో యచటఁ బవిత్రత-శాంతి-సంతోషంబుల యభావముగలిగియుండిన నందేమి యాశ్చర్యముగలదు?

విద్యార్జనమునకు మించిన సుఖము దేనియందును లేదని నేను దలంచియుంటిని. తత్కారణంబున నేను దత్తచిత్తనయి విద్యాభ్యాసము నొనరించుటకు నారంభించితిని. ప్రథమమాసమందు నేనధికముగ జదువఁజాలనైతిని. నేనుజదువుటకు నారంభించినతోడనే నాహృదయమందు ఖేదోద్వేగము లొక్కుమ్మడి నిండిపోవుచుండెను. నేత్రము లశ్రుపూరితములు గాఁదొడంగెను. గతవిషయములను విస్మృతిజెందుటకు నేను బహువిధప్రయత్నములను జేయసాగితిని. కొన్నివిషయములయందు నాకు సఫలతచేకూరెను. రెండవమాసమున నాచదువు కొంచెము బాగుగ జరిగెను. మూఁడవమాసమున నాపఠనము వెనుకటితీరున నేజరుగసాగెను. నాకీ సంసారప్రపంచముతో నెట్టి సంబంధము లేదని తలంచి నాసఖుల యింటికిఁ బోవుటగాని, వారిని నాయింటికిఁ బిలుచుటగాని, యేవినోదములనుబరిగించుటగాని మానుకొంటిని. నాపఠనమందిరమునే నాసంసారముగ భావించితిని. నేను-నాపుస్తకములు-నాచదువు యివియే నాసకలప్రపంచము. క్రమక్రమముగ నా నియమము నాకధిక సుఖకరముగ దోఁపసాగెను. సుఖానుభవమం దప్పుడప్పుడు వ్యాఘాతముగూడ వాడముచుండెడిది. వ్యాఘాతాధికాంశము తత్కాలమే తొలఁగిపోవుచుండెను. నాతండ్రిగారు తొలుత నాలుగైదుదినముల కొకయుత్తరమును వ్రాయుచుండెడివారు. కాని, యది క్రమముగ పదునైదు యిరువది దినములలోనికిమారెను. దానియందలి వృత్తాంతములును తంతిసమాచారము విధంబున సంక్షేపముగ రెండుమూఁడుపంక్తులలో ముగియుచుండెను. దానియం దెంత ప్రేమ స్రవించుచుండెనో యంత నిస్పృహత యుఁ బ్రకాశించుచుండెను. తొలుదొల్త నా తండ్రిగారివర్తనము నా మానసమున కెట్టి పరిణామమును గలిగించియుండలేదు. కాని, నిరంతర మట్టి విధంబగు లేఖలే నాకుఁ జేరుచుండుటవలన నాశిరము చిటచిటలాడఁదొడంగెను. తండ్రిగారి ప్రకృతియందేదియో పరివర్తనము దప్ప

క గలిగెనని నేనూహించితిని. ఎప్పుడీ నిన్ను లిఖితలేఖ నాకుఁ జేరెనో యప్పుడు నా యనుమానము దృఢరూపమునుదాల్చెను.

ప్రియులవంగా!

నేను కుశలముగనుంటిని. గతరవివారమున బాబూ అంబికాచరణమిత్రునిపత్ని విషమజ్వరమువలన మృతినొందినది. దానికై శోకించుట వ్యర్థము. కారణంబేమన, సారపదార్థము విద్యమానంబైయున్నది. మంచిది! ఏదియెటులుండినను, నీ యారోగ్యవిషయమున బాగుగ శ్రద్ధబూని యుండుము.

ఇట్లు,
ప॥ నా.

ఇవియే నాతండ్రిగారి యుత్తరమందలి సమాచారము. అంబికాచరణమిత్రుని భార్య మరణమువలన నాకు మిక్కిలి ఖేదముజనించెను. "దానికై శోకించుట వ్యర్థము. కారణంబేమన, సారపదార్థము విద్యమానమైయున్న" దని నాతండ్రిగారు లిఖించియుండిరి. దానియర్థమేమి? సారపదార్థమనఁగా బాబూమహాశయుఁడు విద్యమానుఁడై యుండెననియా! అతఁడు జీవించియుండిన, వానికిఁ బెక్కుభార్యలు లభింపఁగలరు. లేక, వానిగృహమందాతఁడొక్కఁడే సారపదార్థమనియుఁ దక్కినవారంద అసారపదార్థములనియు, నసారపదార్థములలో నొకపదార్థము వెడలిపోయినమాత్రమున నే సారపదార్థమున కెట్టి కొఱఁతయుఁ గలుగదనియు మాతండ్రిగారియభిప్రాయమై యుండవలెను.

నాతండ్రిగారితలఁపు నాకు సమంజసముగ దోఁచలేదు. "సారపదార్థము వెడలనిమ్ము! అసారపదార్థము వెడలనిమ్ము! దేనికో యొకదానికిమృత్యువుసంభవించినది. మృత్యువుమిగులభయంకరమైనది. మృత్యువుసంభవించుటమంచిదికాదు" ఇట్టి యోజనలిప్పుడెప్పుడేనియు జ్ఞప్తిగలిగిన నాకుమిక్కుటముగనగవుపుట్టుచుండును. వాస్తవమునునాతండ్రిగారాత్మ

వినాశముపయి నస్పష్టవివేచన మొనరించియుండిరి. సదాచరణము వలన నావిర్భవించు నీతిధైర్యముల యభావమువలన—కువాసనానీచ ప్రవృత్తుల సంసర్గమువలన—నశ్వరాత్మపయి వివేచన మొనరించుట మాని నేను మృత్యువుయొక్క కరాళస్వరూపమును నిరీక్షింపఁదొడంగితిని. మా బ్రహ్మధర్మమాత్మోన్నతికై సంస్థాపింపఁబడియున్నది. బ్రహ్మధర్మమందిరమందలి కార్యక్రమమంతయు నాత్మోన్నతికొఱకే కావింపఁబడుచుండెనని మేము జనసామాన్యమందు మిక్కిలి యభిమానపూర్వకముగఁ బ్రచారము జేయుచుండెడివారము. కాని, వాస్తవమందాత్మోన్నతియని దేనిని వచియింతురో, యావిషయము నాకే కాదు, మాసమాజమందలి గొప్పగొప్ప యుపదేశకులకు—మహామహోపాధ్యాయులకు సహితము దెలియదు. ఇంతయేల? మాలో నెవ్వరును దానిపరిచయమును సంపాదించుటకుఁ బ్రయత్నించియుండలేదు. శరీరసంరక్షణము మనధర్మము. ఐహికసుఖకల్పన మన ధర్మసంహిత. మఱియు నశ్వరసుఖప్రాప్తి. ఇదియే ప్రాప్తి-ఇదియే మనధ్యేయము. మా బ్రహ్మధర్ముల కెపుడేతాదృశస్థితిగలదో యపుడు నా లక్ష్యమాత్మవైపునకుఁ బోక మృత్యువైపునకుమరలుట సహజము. ఎవరి యాచరణము విశుద్ధమైనదో వారు మృత్యువునకుఁ గొలఁదిగమాత్రమే భీతిల్లుదురు. లేక, భీతిల్లకుందురు. కాని, ఎవరు పతితులో—ఎవరు ప్రజాహింసకులో—ఎవరనీతిపథగాములో వారు మృత్యువు నామమాలించినంతనే భయకంపితులగుచుందురు. నాతండ్రిగారి లేఖనంబు కాని, నేనాత్మ వివేచనను విడచి మృత్యువునుగూర్చి విచారింపఁ దొడంగితిని. భయాతిశయంబున నాగుండియలు తటతటఁ గొట్టుకొన సాగెను. నా పాపకృత్యములు నా కన్నులయెదుట లాస్యము జేయఁ దొడంగెను.

క్రమక్రమముగ నావిచారములన్నియు నష్టప్రాయములయ్యెను.

నాకు సదాచరణమునందుఁ బ్రీతి యెక్కువాయెను. ఆ సదాచరణ విచారమువలన నాహృద్గత యందు ... కలిగెను. మఱియు నా స్వాంతమునకు శాంతియు స్వస్థతయును లభింపలేదు. అట్టి శాంతి ప్రాప్తి వలన సదాచరణముపై నా శ్రద్ధాసక్తి పొడకట్టెను. నేను సదాచరణ పూర్వకముగఁ బ్రవర్తించుటకుఁ బ్రయత్నింపఁ దొడంగితిని. కాని, యందు నాకుఁ బూర్ణసఫలత కలుగ లేదు. జీవకాలమందఱము నీసంసార ప్రపంచమునందుఁ బ్రయాణమునందు ఈ ప్రవాసము ప్రారంభింపఁబడిన పిదప నది సమాప్తి నొందునంతవఱకు మన కా ప్రవాసమునుండి విముక్తిలాభము గలుగదు. మానవవివేకములు రెండును మనమార్గమందలి రెండు దివ్వెలు. ఆ దీపముల ప్రకాశమున మన కరములను బట్టుకొని నడుపుటకు మోహాంధకారము — భవితవ్యమనెడు నిరువురు పథికులు గలరు. మానవవివేకరూప దీపప్రకాశమున మన మేగుచుండిన మార్గము సంపూర్ణముగ తెలియుచుండెనని వెనుకకు మరలుట కెప్పుడు తలంతుమో యప్పుడా పథికు లిరువురు మాయిచ్ఛకు విరుద్ధముగ నామార్గమునననుసరించుటకుఁ బ్రబోధింతురు. మఱియుఁ బెక్కు విషయములందు మనలను మోసపుచ్చుచుందురు. అప్పటివఱకు నామానసము మోహాంధరూపంబగు భాగమువలన నావరింపఁబడియుండెను. ఇపుడది భవితవ్యతయొక్క దనప్రభావమును జూపనారంభించెను. కొన్నిదినములు కడచినపిదప భవితవ్యతాయొక్క స్వరూపము నాకుఁ బాగుగ దృగ్గోచరము గాఁజొచ్చెను. నేనొక మహద్విపత్తియందుఁ జిక్కుకొంటిని. నా హృదయక్షేత్రమందు దినదినాభావములు నుద్వేగజనక విచారముల వర్ణనాతీతంబగు రణక్రీడయను ఘోషిల్లఁదొడంగెను. అట్టి సంకటమునుండి విముక్తిబడయుటకు శ్రేయమగుపాయము ననుసరింపవలయునని యహర్నిశములు తలపోయఁదొడంగితిని. కాని, నే నేమియు నిశ్చయించుకొనఁజాలనైతిని. నేనొకనాఁడు కొంత యోజించుకొని

యమూల్యవస్త్రాభరణాలంకారములను ధరించి బండియందెక్కి కూర్చుం టిని. ఆ బండివాఁడు గుఱ్ఱపు కళ్లెమును బట్టుకొని, "ఎచటికిఁ బోవలయు" నని నన్ను బ్రశ్నించెను. "జాలకేశ్వరము-బ్రహ్మధర్మకార్యాలయ" మని నేను బదులుపలికితిని.

బండి బయలుదేఱెను. మఱియు నిరువదినిమిషములలో బ్రహ్మధర్మకార్యాలయమునొద్దకుఁ బోయి నిలచెను. బండి నిలపియుంచుటకు బండివానికి బోధించి నేను తిన్నఁగాఁ గార్యాలయములోని కేగితిని. కార్యాలయము బాగుగ నలంకరింపఁబడియుండెను. అదియొక కార్యాలయమువలె జూపట్టుటలేదు. దానియందలి యలంకారములను గాంచినమాత్రముననే యదియొకవిలాసప్రియుని కచ్చేరీచావడియనితోఁపక మానదు. ఆసమయంబున నచటఁ దారదక్క-నితరులెవ్వరును లేరు. ఆమె యొక వాలుకుర్చీలోఁ గూర్చుండి ప్రసిద్ధోపన్యాసకర్తయగు రైనాల్డ్సు విరచితంబగు నొక నవలను జదువుచుండెను. నే నొక్కమాఱుగ విచ్చేయుటనుగాంచి, యామె మిగుల విస్మితయయ్యెను. ఆమె తత్క్షణము కుర్చీనుండిలేచి తన యానందమును బ్రకటించుచు నాతో, "సఖా! దయచేయుము! చాలకాలమునకుఁ బిదప దర్శనమొసంగితివి? ఈదీనురాలి గృహమును భవచ్చరణపరాగమువలన బవిత్రమొనరించితివి! ఇది నా మహాద్భాగ్య" మని పలికెను.

ఇవ్విధంబున బలికి నాకుఁ గూర్చుండ నొక కుర్చీని జరిపెను. ఆకార్యాలయపు పైయంతస్థునందుఁ దారామెహెరచంద్రులు నివసించుచుండుట నే నెఱుంగని విషయముగాదు. కాని, తారపలుకుల నాలించినంతనే నాకధిక కోపము జనించెను. ఏగృహమును నాదిగా నొనరించుకొనుతలంపుతో నచటి కేగియుంటినో, యాయింటిపైఁ దనయధికారమును వెల్లడించుటనుగాంచి నామానసమున నధికోద్వేగసంతాపము లుదయించెను. నేను నామనోగతభావముల నధికకష్టంబున మనస్సునందే యడచిపట్టి

కుర్చీలోఁ గూర్చుండినపిదప నవ్వుచు నామెతో, "నేను నీపత్రికం పనకుఁ బాత్రురాలను గాను. రమేశబాబు గృహమునందు గలఁడా? నేను వాని తోఁ గలసికొనుట కేతెంచితి" నని పలికితిని.

తార శంకాన్విత స్వరంబుతో—నేఁడు రమేశబాబుతోఁ గల సికొనుటకు నీవేల తలంచుచుంటివి? అవసరమేమి నీకుఁ గిట్టునుకదా? యనెను.

"ఔను! ఇప్పుడిట్టి దేదియు లేదు! నే బాపమును వానికి విశదీకరించుటకే వచ్చియుంటి" నని నేను బదులు పలికితిని.

తార ముఖమునందు చిరునవ్వుతో, "అలాగునా! వారింటలే" రనెను.

తార నవ్వుచు నిట్లనగ నేనధిక కోపావిష్టనైతిని. నేనత్యంత కోప సూచక స్వరంబుతో;—"తారా! నీ హృదయమింకను దనియకుండెను. నాశిరముపై విపత్తులు దెచ్చి యిప్పుడిట్టి విధంబుగఁ బలుకుచుం టివి! ఇయ్యది యేటి న్యాయము! నీగౌరవమును గాపాడుకొను యోజన నీకు లేదు. కాని, నా మానసంరక్షణంబుద్దినైన రమేశబాబెచటఁ గలఁడో వివరింపు" మని పలికితిని.

తార కొంచెము లజ్జాశీలయయి, "నిజముగ వారిచట లేరు. పత్రికా భారమంతయు నాకువిడచి యేదియో యావశ్యకమగు కార్య వశంబున నాగపురమున కేగియుండిరి. వారచటనుండి రెండుమూఁడు మాసములకుఁగాని మగుడి రాఁజాల" రనెను.

తార వచనముల నాలించినంతనే నేనచట నొక్క తృటికాలమైనను నిలువక శీఘ్రముగ వెలుపలకేగి బండియందుఁ గూర్చుంటిని. మఱియు వెంటనే నానివాసమునకుఁ బోయి చేరితిని. బండివానికి బాడుగ యేకాక బహుమతియు నొసంగెదనని యాశగొల్పి బండి నిల్పియుంచితిని. తత్క్షణము నాకగత్యమనితోఁచిన సామానులన్నింటిని సమకూర్చుకొని

గృహమునకు దీసికొనిపోవుచు బండి నెక్కి కూర్చుంటిని. ఆ బండివాఁడు నన్ను రైలుస్టేషనునొద్ద దింపెను. నేను నాగపురమునకేగు రైలుబండి దొరకెను. నేను ధూమశకటముపై నాగపురమునకుఁ బయనమైతిని. నామనస్సు తీరిక లేని తంతివిధంబున నాకంటె ముందుగ నచటికిఁ జేరుకొనెను. తండ్రిగారు నన్నెట్లు పరిగ్రహింతురో — ఈశ్వరుఁడు నన్ను స్వీకరించునో లేదో! అతఁడు నన్నుఁ జేపట్టునో, నా రహస్యమంతయు వెల్లడియగును. ప్రజలు నన్ను దూషింతురు. ఇట్టివిధంబులగు పెక్కు తలంపులు నాహృదయమును జొచ్చి నన్ను వేధింపసాగెను. ధృతగామి యగు రైలువలెనే నా హృదయాందోళనమును గలదు.

యథాసమయమునకుఁ బొగబండి నాగపురస్టేషనుకుఁ జేరి నిలచెను. నేను బండిదిగి యతిత్వరితముగ గృహమునకుఁ జేరితిని. తండ్రిగారికి నాపై నధికాసూయ గలుగుట స్వాభావికము. కాని, వారేమియుఁ బలుకలేదు. యోగక్షేమములను బరిశీలించినపిదపఁ గొంతవఱకిష్టాగోష్ఠి సల్పి నాతండ్రిగారు తమ కార్యములందు నిమగ్నులైరి. వారు నా పయి నప్రసన్నులై కాననీకుండుటయే నాకధిక హర్షము జనించెను. కాని, దినక్రమమున నాతండ్రిగారు మున్నుపోలె సంతోషజనకముగను బ్రేమపూర్వకముగను వార్తాలాపములను గావింపకుండుట చే నాకంతగ బ్రమోదము గలుగకుండెను. ఒకటి రెండు నాళ్ల యనుభవమువలన దండ్రిగారి వర్తనమం దధిక పరివర్తనము గలిగియుండుటఁ దెలిసికొంటిని. వారు మిగులఁ దామసస్వభావులు. కాని, యిప్పుడత్యంతశాంతివృత్తి నవలంబించియుండిరి. నాతండ్రిగారిపయి నసంతుష్టులగుచుండెడి దాసదాసీజనంబులిపుడు వారియెడల విలక్షణభక్తియుతులయి యుండిరి. గృహమందలి విలాససామగ్రులెవ్వియు నిపుడు జూపట్టలేదు. మఱియు దేనికారణంబున సాత్త్వికశాంతివృత్తు లభివృద్ధికాఁగలవో యట్టి పదార్థములచ్చటచ్చటఁ జూపట్టుచుండెను. హిందూసాధుజనవర్యుల చిత్రపటము

లు గోడలకు వ్రేలాడగట్టఁబడియుండెను. ముఖ్యముగ తండ్రిగారు నివసించుట కేర్పఱచుకొనిన స్థానమునుగాంచినంతనే పవిత్రవిశుద్ధమనోభావము లుదయింపకమానవు. మఱియు నదియొక గృహత్యాగి మహాపురుషుని వాసస్థానమనియుఁ దోఁపకమానను. అట్టి పరివర్తితగృహస్థితిని గాంచియు—తండ్రిగారి స్వభావపరివర్తనమును గాంచియు నారహస్యభేదనవిషయమున నాకమితభయము గలుగఁదొడంగెను. తండ్రిగారు న్యాయస్థానమున కేగుటయు నొకవిధముగ నిలచియుండెను. రవివారమునాఁడు సమాజమందిరమున కేగుటయు మానుకొనిరి. అనుదినము సాయంసమయమున వెలుపల కేగి దాదాపు తొమ్మిదిగంటలగుసరికి వారు గృహమునకు మగుడివచ్చుచుండిరి. నాగపురమున కేతెంచినపిదప నాలుగుదినములవఱకు నే నేమిసేయవలయునను యోజనయందు దవిలియుంటిని. ఐదవనాఁడు నిలుకడనొంది యుండఁజాలనైతిని. తండ్రిగారు వెలువలకు వెడలినపిదప రమేశబాబును బిల్చుకొని వచ్చుట కొక సేవకుని బుత్తెంచితిని. అతఁడరుదెంచునో, రాకుండునో, యను చింత నాకగ్గలమయ్యెను. అతఁడేతెంచినతోడనే వాని నొకకుర్చీయందుఁ గూర్చుండబెట్టినగుచు వినమ్రభావంబుతో, "నాసందేశమాలించినంతనే యరుదెంచి నన్ను మిగుల ననుగ్రహించితిరి. ఇఁక నాప్రార్థనను మన్నించి నన్ను ధన్యాత్మురాలినిగ నొనరింపుఁ" డని పలికితిని.

రమేశుఁడు సందేహవ్యంజక స్వరంబున, "నీ ప్రార్థనారూపం బెట్టిదో యెఱుంగకయే నేను నీకెట్టుల వచనమీయఁజాలుదు"? ననెను.

రమేశునిపలుకులయందు సరళతలేదు. అధికారగౌరవప్రీతుని భంగి నిష్ఠురుఁడై వార్తాలాపముల గావింపఁదొడంగెను.

నేను:—రమేశబాబూ! మీరేకార్యాచరణమువలన బ్రశంసకుఁ బాత్రులగుదురో, దేనియోగమున యశముప్రబలునో యట్టి కార్యాచరణమునకు గడంగుట సముచితము. కాని, సరళప్రయత్నము

అనువీఁడి వంచనవలన నన్ను మీచేతియందుఁ జిక్కించుకొంటిరి. అయ్యది యోగ్యమగు కార్యముకాదు. మంచిది! గతమునకై యోజింపనేల? ఆ విషయమటులుండనిండు. మీరు గెలుపొందితిరి. నేనోడితిని. ఇఁక మీరు నన్ను వివాహమాడుఁడు. మనమిరువురము బద్ధానురాగులమై మన గృహరాజ్య మేలుకొందము.

రమేశుఁడేమి ప్రత్యుత్తరమిచ్చునోయని నేనధికాతురముతో వాని మోమువంకఁ బరికింపఁదొడంగితిని. కాని యాతఁడేమియు బదులుపలుకక నిశ్చేష్టితుఁడయి కూర్చుండియుండెను. వాని మౌనవృత్తిని గాంచి నాకు ఘోరతరమగు మానసికవేదన గలుగఁదొడంగెను. నాకనివార్యంబగు క్రోధముప్పతిల్లెను. కాని, కార్యార్థినగుటచే నేను వినీతభావంబున నవ్వుచు—"బాబూమహాశయా! చేపట్టుఁడు! మీకోరికయే ఫలించినది! నన్ను మీయర్ధాంగినిగఁ గైకొనుఁడు. సంసారసుఖములఁ గొల్లగొనుఁడు—మీరేమి యోజించుచుంటిరి? మీరిట్టి సంబంధమునకై పలుమాఱులు నన్ను బ్రార్థించియుంటిరికదా? ఇపుడాలోచింప నగత్యమేమి"? యని పలికితిని.

రమేశుఁడు కొంచెము కోపసూచకస్వరంబుతో—"నీవిపుడిటులేల పలుకుచుంటివనియే నా యోజన. నే నీవిషయమున పెక్కుమాఱులు నిన్ను బ్రార్థించియుంటి నిక్కువము. కాని యన్నిమాఱులును శుష్కప్రత్యుత్తరమునే యొసంగుచు వచ్చితివి. నన్నవమానపఱచితివి. నాపయి ఘృణత్వమును బ్రదర్శించియుంటివి. తత్కారణంబున నేను నిరాశాచిత్తుఁడనయి నీపైఁగల వాంఛను విడచివైచితిని. ఇపుడు నామానసము విద్యావిషయమున దవిలియున్నది. ఇపుడు నా హృదయధామమున నీకొఱకు లేశమాత్రమైన స్థానమును మిగిలియుండలేదు. కాని, ఏ రమేశుఁడు నీకత్యంత యప్రియముగను దిర

స్కారపాత్రుఁడుగను దోఁచుచుండెనో యట్టివాని నిపుడు వివాహము వరించుకొనుటకేల యుద్యుక్తురాలవగుచుంటివో కొంచెము వివరింపఁ గలవా?" అనెను.

రమేశుని యభిమాన తిరస్కారయుక్తవచనంబులు నా హృదయమందు నిశితశరములభంగి నాఁటెను. నాక్రోధాగ్ని మరలఁ బ్రజ్వలితంబయ్యెను. కాని, తత్క్షణంబున నాకు శాంత్యవలంబనము దక్క వేఱేయుపాయమును బొడకట్టకుండెను. తత్కారణంబున నా మానసోద్రేకము నడచిపట్టి నాక్రోధము నుపశమింపఁజేసికొంటిని. ఆనీచుని—అధూర్తుని—ఆస్వార్థపరాయణుని నోటనుండి, "నా ధ్యానమంతయు విద్యార్జనమువైపునకుఁ గల" దనుపలుకు వెడలుటతోడనే యట్టి దుఃఖపరిస్థితియందుఁగూడ నాకు నగవుపుట్టెను. అది వెల్లడికాకుండగ వానిసమక్షమున నడచిపెట్టవలసివచ్చెను. నానేత్రము లశ్రుపూరితములయ్యెను. నేనధిక కాతరస్వరంబున—రమేశ బాబూ! నన్ననుగ్రహింపుఁడు! నా యపరాధములను మన్నింపుఁడు. గతవిషయములను మఱచిపొండు. మీపలుకులను దిరస్కరించిన ప్రతిఫలము నాకుఁ బూర్ణరూపమున లభించియున్నది. నా వాంఛితమిదియే! నన్ను మన్నింపుఁడు. నాప్రతిష్ఠను గాపాడుఁడు. కరములనుజోడించుచుంటి. ప్రార్థించుచుంటి."నని పలికితిని.

నా కాతరోక్తుల నాలించి యెంతటి పాషాణహృదయమైనను ద్రవింపకమానదు. కాని, యానీచునికఠినహృదయము మించుకేనియుఁ జలింపదయ్యెను. నాపై వానికికరుణగలుగదాయెను. అతఁడు మ్రోడువలెఁగదలక మెదలక నిశ్చింత గుర్చియందుఁ గూర్చుండియుండెను. నా యనుకంపనీయస్థితిఁగని వానిముఖమున జిరునగవు రేఖలేర్పడెను. అకటా! ఇది యెట్టి హృదయవిదారకదృశ్యము! రమేశుఁడవశ్యము సంతోషప్రదంబగు యుత్తరువొసంగునని నాకధికాశగలదు. కాని, యతఁడాశావ్యం

జకంబగు పలుకొక్కటియైనను నుడువఁడయ్యెను. తుదకు నేసహనమోపఁ
జాలనై కుర్చీనుండిలేచి వాని పాదములనుబట్టుకొని—"బాబూమహా
శయా! నేను నీ పాదాక్రాంతనగుచుంటిని. నమస్కరించుచుంటిని.
నా యపరాధములను క్షమించి నన్ను గాపాడుఁడు. నన్నుద్ధరింపుఁడు.
నన్ను స్వీకరింపుఁడు. నా సర్వస్వము మీ చరణముల కర్పించితిని.—
ధారపోసితిని. మీరు నాయెడ లొనరించిన ఘోరయపరాధము
నకు— దారుణాన్యాయమునకు— బ్రతిఫలముగ నాకీ దానమొ
సంగుఁడు. నాప్రతిష్టను గాపాడుఁడు. నామానమును సంరక్షిం
పుఁడు. మీరే కదా నాయధోగతికి గారణభూతులరు. ఇపుడు మీరే
కాని యుద్ధారకులుగందు. మీ హృదయమందింకను బూర్వాప
మానజనితక్రోధానలము రగులుచుండిన—దొలుత నన్ను పరిణ
యంబాడి పిదప మీ యిచ్ఛవచ్చిన నన్ను దండింపుఁడు.

ఇవ్విధంబున బలుకుచు రమేశచంద్రుని పాదములనునాచేతులఁ
తో గట్టిగాఁ బట్టుకొంటిని. పైఁటచెఱఁగున నాముఖము మాటుగుపఱచు
కొని గోలుగోలున దురపిల్లసాగితిని. ఈమాఱు రమేశునకు నాపై
దప్పక దయగలుగునని నా సంపూర్ణవిశ్వాసము. కాని యటులఁ గా
దయ్యెను. కాలమెల్లరకు నొక్కతీరున గడవదుకదా! ఒకనాఁడీ రమే
శుడేఁ నా చరణములను బట్టుకొని వివాహభిక్షనర్థించియుండెను. నేని
పుడట్టి రమేశుని పాదములపైఁబడి నన్ను వివాహమొనరించుకొనుట
కుఁ బ్రార్థించుచుంటిని. కటకటా! ఇదియెంత దౌర్భాగ్యవిశేషము!
అదృష్టకోపము! ఛీఁ! అయ్యదికాదు. నా స్వేచ్ఛాచారోచ్ఛృంఖల
మనోవృత్తి ప్రతిదండనదుష్పరిణామము. నే నొకనాఁడెవరిని నాపాద
ముల నెట్టివైచితినో నాఁడువానిచరణములను బట్టుకొనుటవలననాహృద
యమందెట్టి వేదనగలుగుచుండెనో దానిని శబ్దరూపంబున లిఖించుటకు
నా లేఖినియందు శక్తిజాలదు. ఆసమయమున నా మానసిక క్లేశము

నకుఁ బరిమితిలేకుండెను. లోకనిందాభయంబున - అనిచ్ఛాపూర్వకంబుగ నేను సమస్తాభినయముల నటించియుంటిని. రమేశుఁడు నాయెడలొనరించిన దారుణాపరాధమునకుఁ బ్రతిక్రియగ వాని కంఠముత్తరించినను దోషమావంతయుఁ గలుగదు. కాని, నే నేమిసేయఁగలను? నాకట్టి సామర్థ్యమెచటఁగలదు? సమయానుసరణి నా మడిమలపైనాని వాని సమక్షమున వివాహాభిక్షను వేఁడవలసినదాననైతిని. ఇదియంతయు మా నూతన సమాజదోషము! నవనాగరికతాసంసర్గ ప్రభావము! ఇట్టి చమత్కారము మా సంఘమందుదక్క నన్యసమాజములం దెన్నటికి దృగ్గోచరముగాఁజాలదు. ప్రాచీనసమాజబంధనము జెడుగాదలంచెడు సంస్కరణప్రియుల కుటుంబములయందే తఱచుగ నిట్టిఘటనలు సంభవించుచుండునని జ్ఞప్తియందిడవలెను. రమేశుఁడు తప్పక నన్నుఁ జేపట్టుననునాశ నాకుఁ గలదు. కాని, నీచునిహృదయమందు దయాసంచారమెటుల గలుగును? ఎవఁడు తనసంఘమును నిర్లక్ష్యించునో—ఎవనికి తనధర్మముపై నభిమానముగలుగదో—ఎవనికి విశ్వబాంధవ్యకల్పనయైనను లేకుండునో, బాగు! అట్టి వాని హృదయమందు నా ప్రతిష్ఠప్రశ్నమెటు లుదయింపఁగలదు? తుదకానీచుఁడు—కఠినాత్ముఁడు తన ప్రకృత్యానుసారముగ నన్ను దనపాదముల నెట్టివైచెను. మఱియు వికృతహాస్యమొనరించుచు, "లవంగలతా! ఒకమాఱు నీపాదములతో నెట్టివైచిన యీ రమేశుడెంతదనుక నా విషయమును విస్మృతినొందఁడో—నిన్ను పరిణయం బాడఁడు. మఱియు నిన్నిట్టి విపదావస్థయందుఁ గాంచుటయే వానికిసంతోషజనకము. నీవు మఱియొకమార్గమున నీప్రతిష్ఠను గాపాడుకొనుటకుఁ బ్రయత్నింపఁ దలంపకుము! జాగ్రత్త! పోలీసువారు దానిని బరిశోధింపక మానరు. ఈ విషయమును మాత్రము నీవు బాగుగ జ్ఞప్తియం దుంచుకొను టుత్తమ" మనెను.

రమేశుని దర్శనోద్గారముల నాలించి, నాహృదయమందు దారుణ నిరాశయు దురంతసంతాపము సుత్పన్నంబయ్యెను. నేను వాని చరణ సమీపమునుండి లేచి నిలచితిని. అపుడు వానిని దోరించి నేనును జెప్పుటకుఁ దలంచితిని. కాని, యటులొనరించుటకు నేను నితాంత మసమర్థురాలను—అబలను. క్రోధాతిశయంబున నానేత్రము లెఱ్ఱబాఱెను. అనర్గళాశ్రుధారలు నా నయన యుగ్మమునుండి ప్రవహింపఁ దొడంగెను. నామోము జేవురించెను. నా కంఠధ్వనియందు క్రోధకాతరతలు సమ్మిళితము లయ్యెను. నేను మిక్కిలి నిరాశాచిత్తనై కోపసూచక స్వరంబున, రమేశా! నేను నీ విడంబనా ప్రతిఫలము నీ కొసంగజాలకుండినను, పరమ న్యాయమూర్తి యగు పరమేశ్వరుఁడు నిన్ను క్షమించునని తలంపకుము. నీ కించుకేనియు దైవభీతి గలిగియుండిన సరళమార్గంబున నన్ను స్వీకరింపుము. నా విపత్తికి మూలకారణుఁడవీవె. నన్నిపుడు తృణీకరించిన, నీవు పశువృకంబు సదృశ నీచాత్ముఁడవనియుఁ బతితుఁడవనియుఁ బాపాత్ముఁడవనియుఁ బ్రపంచ మెఱుంగఁగలదు. నీకు లోకాపవాదమందు లక్ష్యముండిన, నేను నీ కెంత యప్రియముగఁ దోఁచుచుండినను, నన్నుఁ జేపట్టుట నీ కర్తవ్యము—పరమ ధర్మము................................"

నా వాక్యము పరిసమాప్తినొందక పూర్వమే నాతండ్రిగారు మాగదిలోనికి విచ్చేసిరి. వారినిగాంచి మేమిరువురము జకితులమైతిమి. నాశరీరము కంటకమయంబయ్యెను. తనూలత కంపింపఁదొడంగెను. నాతండ్రిగారి దేహముపైఁ జొక్కాయిమాత్రము గలదు. తత్కారణంబున వారు వెలుపలినుండి మగుడివచ్చి చాలసేపయియుండెనని నేను నిశ్చయించు కొంటిని. మా యిరువుర సంభాషణమువలన నా తండ్రిగారికి నా రహస్యమంతయుఁ దెల్లమయ్యెను. అట్టి శోచనీయావస్థయందు నా తండ్రిగారు నన్నేమనియెదరోయని నేను మిగుల

భీతిల్లితిని. నేను మంత్రిత ముగ్ధవలె స్థిరముగ నిలచియుంటిని. తండ్రి గారేమి వచియింతురో యని నేను ప్రతీక్షించుచుంటిని అంత నాతండ్రి గారు గంభీర స్వరంబుతో,—"లవంగా! ఏనీచుఁడు కైతవంబున నిన్ను ప్రతారించి పాపపంకమునఁ బడద్రోసియుండెనో, యట్టివానిని వివాహ మాడుటకేల ప్రయత్నించుచుంటివి? వాని సహవాసమువలన నీకెన్నఁడు సుఖము చేకూరఁజాలదు. కేవలము విడంబన మాత్రమే యగును. నీవిఁక వానినామమును విస్మృతినొందుము."

ఇవ్విధంబున బలికి నాతండ్రిగారు రమేశునిలక్ష్యించి, "పొమ్ము! రమేశా! వెడలిపొమ్ము. నీ దుష్కర్మజనితఫలము నీశ్వరునిపై మోపుచుంటిని. నేను స్వయముగ నీ కెట్టిహానియుఁ గలిగింపఁబ్రయత్నింపను. అన్నిట నాపరమేశ్వరుఁడే కర్త"యని పలికెను.

రమేశుఁడు మాటాడక యచటినుండి వెడలిపోయెను. అకటా! నే నేమిసేయుదును? నేను నాతండ్రిగారి పాదములపయిఁబడి పసిపాప వలె వెక్కి వెక్కి యేడ్వసాగితిని.

పండ్రెండవ ప్రకరణము.

ఢిల్లీ దర్బారు.

ప్రౌఢవివాహమును నేను ద్వేషింపను. కాని, దానికెద్దియైనియొక కాలపరిమితి యుండవలెనని నాయభిప్రాయము. నూతనసంస్కరణ ప్రియులగు మా సామాజికురాండ్రిరువది ముప్పదియేండ్ల ప్రాయము వఱకవివాహితదశయందుండుచుండిరి. దానివలన హానియే కాక, లాభ మిసుమంతయు లేదు. ఎచటఁ బునర్వివాహ నిరూఢిగలదో, యట్టి ఖండాంతర సంస్కరణప్రియదేశములయందు సైతము ప్రతివత్సరము వందల కొలఁది శిశుహత్యలు జరుగుచుండుట మనము వినుచున్నారము. తనూ

లంబున నిచటఁగూడ నట్టి యనర్థదాయకంబులగు సంఘటనలు జరుగుచుండుననిన నందేమి యాశ్చర్యముగలదు?

ఆసమయంబున గళంకరూపమునుండి బయటఁ బడుటకు రెండు మార్గములుమాత్రము నాకు దృగ్గోచరంబయ్యెను. మొదటిది:-భ్రూణహత్య. రెండవది:- ఆత్మహత్య. అవి రెండును బలుకుటయందెంత సరళములో యాచరణమం దంతకష్టతరములు. ప్రతిమానవునకుఁ బ్రఖ్యాతియందుఁ బ్రీతిగలిగియుండుట సహజము, కాని, ప్రాణముల కంటె నధికముగ గాదు. అప్పుడప్పుడు నా మానసంబున నాత్మహత్య గావించుకొను యోజన పుట్టుచుండెడిది. ఖ్యాతి కంటెఁ బ్రాణములధిక ప్రియకరములగు కారణంబున నా విచారము పుడే-తత్కాలమే—యంతరించిపోవుచుండెను. ఒకప్పుడు భ్రూణహత్య నొనరించియే మానసంరక్షణమును గావించుకొనుటకు వాంఛజనించుచుండెను. ఆ క్షణముననే "పోలీసువారు దానిని బరిశోధింపక మానరను రమేశుని వాక్యములు నా హృదయమందుశరాఘాతముభంగి నాటుచుండెను. వేయేల! మానసంరక్షణార్థ మేయుపాయము ననుసరింపవలయునో యీదినాఁడెదో(చకుండెను. అట్టియోజనలయందుఁగొన్ని దినములు, ఛీ!ఁ గొన్నిగంటలుండిన నేను తప్పక యున్మత్తనై పోదును. కాని, నా భాగ్యవిశేషమున నట్టి దుస్థితి నాకుఁ గలుగలేదు. నేనా చింతయందు దత్తచిత్తనై నా భాగ్యమునుగూర్చి విచారింపఁదొడంగితిని. అంత నంబికాచరణమిత్రుని కంఠస్వరము నా వీనులఁబడెను. రాత్రిసమయంబున దాదాపు తొమ్మిదిగంటలవేళ తండ్రిగారును బాబూమహేశయుఁడును నేకాంతమున వార్తాలాపముల గావించుచుండుట నెఱింగి నాకధికాశ్చర్యము జనించెను. నాకధికజిజ్ఞాస యుత్పన్నంబయ్యెను. నేను నెమ్మదినెమ్మదిగా నా గదిద్వారముచెంత కేగి వారి సంభాషణము నాలింపఁదొడంగితిని. నేను వారి వార్తాలాపమందు విని

వ మాటలివి:—

తండ్రి:—దానిముఖ్యకారణము, వర్తమానకాలమం దున్నతిప్రాప్తికి సుఖసాధనము. ఆధునిక శిక్షణాపద్ధతియే యీటులఁగలదు. లోభమోహాసామగ్రులనే తమ సర్వస్వముగఁ దలంచుచున్నారు. తత్కారణంబున వారిహృదయములు మోహరూపకుహేళికచేఁ గప్పబడుట సంభవము. ఏదియెటులుండినను నిపుడు తత్సంబంధమగు విచారములతో నేమియుఁ బ్రయోజనములేదు. రమేశుఁడామెను కైతవంబున దన మాయాజాలమందుఁ జిక్కించుకొనెను. ఇపుడామె యవస్థ యత్యంతశోచనీయముగనున్నది. ఆమె యాత్మహత్య గావించుకొనునను భీతి నాకుఁగలదు. నేనీ సంసారప్రపంచమునుండి విరక్తినొందియుంట మీరెఱుంగని విషయముగాదు. లోకనిందనైపునకు లక్ష్యమిడను గాని, లవంగలతకుఁ దొడరియుండిన విపత్తికిఁ గారణభూతుఁడను నేనేకదా యనుచింతమాత్రము నన్ను వేదించుచున్నది. నేనామెనొక యాదర్శసుశిక్షితస్వాతంత్ర్యప్రియగ నొనరించుటకుఁ బ్రయత్నింపకుండిననామె కిట్టి సంకటము చేకూరియుండదు. ఆమెకిట్టి యధోపతనము వాటిల్లియుండదు. ఇయ్యదియే కారణము. నే నిందులకై మిమ్ముఁ బ్రార్థించుచుంటిని.

బాబూమహాశయుఁడు:—మీరు నాకుఁ బరమమిత్రులు. మీప్రఖ్యాతి నాప్రఖ్యాతిగను మీనింద నానిందగను దలంచువాఁడను. నేను మీగౌరవమును గాపాడుతలంపుతో మీయభీష్టమును నెరవేర్ప సంసిద్ధుఁడను. మీయాజ్ఞ యెట్టిదైనను గేవలము మీకోరికపయి నేను దానికి సమ్మతించుచుంటిని. ఆమెతో నాకెన్నఁడు పత్నీత్వవ్యవహారము గలిగియుండదనిమాత్రము జ్ఞప్తినిడవలెను. మంచిది. చాలరాత్రియైనది. సెలవుగైకొనియెదను.

ఇట్లు పలికి యాబాలాచరణమిత్రుఁడు తన గృహమునకు వెడలిపోయెను. నాతండ్రిగారు వానిని సాగనంపుటకు ద్వారము వఱకు వెడలియుండిరి. వానిరుక్తి సంభాషణామువలన నా మానసం రక్షణార్థము నా తండ్రిగారే యుక్తిని యోజించియుండిరో దానిని నేను సహజముగఁ దెలిసికొంటిని. బాబూ మహాశయుఁడా యుద్ధ్యనే పత్నివిహీనుఁడయ్యెను. తత్కారణంబున నన్ను వానికొసంగి యుద్వాహమొనరించుటకు నాతండ్రిగారు స్థిరపఱచియుండిరి. నేను సౌందర్యసంపన్నురాలననిగాని నవయౌవనవతిననిగాని, ధనాఢ్యురాలనిగాని నన్ను వివాహమాడుటకతఁ డంగీకరించియుండలేదు. పత్నీకృతజ్ఞ దనమిత్రుని గౌరవమును గాపాడుటకు, వారసంబంధములు నెఱింగియుండియు నాసంబంధమున కిష్టపడెను. వాని మనోధైర్యమును—లోకనిందా సహనశీలతను గాంచి నేను ముగ్ధనైతిని. గాని స్వార్థపరిత్యాగము—నిస్స్వార్థమిత్రప్రేమయను నివి రెండును నాకు వానిపై నధిక పూజ్యబుద్ధిని జనింపఁజేసెను. కాని, నేను వానితో వివాహసంబంధమున బద్ధనగుటనాకుఁబ్రియమనుగ దోఁచలేదు. బాబూ మహాశయుని వృద్ధావస్థయందుఁ గలఁడు. నేను యౌవనావస్థనుంటిని. నమ్మకముగాని యట్టియుద్వాహమువలన నే నెటులఁ బ్రసన్నురాలనగుదును? నేను మిగుల నిరాశాచిత్తనైతిని. "కేలుఁగేలు కీలించి నాపతివెంట విహరింపఁబోవుదును! బండినెక్కి వాయుసేవనార్థ మేఁగుదును! సభాసమావేశములయందుఁ బాల్గొందును, నేనిది సేయుదు నది సేయుదునను విచార ముక్తాఫలంబుల నేహారమును గుంఫితమొనరించుచుంటినో, యది బాబూ మహాశయుని నాపతియను దృష్టితోఁ గాంచినంతనే తెగి యాముత్యము లన్నియు నలుదెసలఁ జిందిపోయెను. అకటా! నను బోలు సంస్కారణప్రియయు సుశిక్షితయునగు విలాసవతి కిట్టి దుర్దశ గలుగుట సమంజసమగునా!

నేనట్టి విచారములచేతను నిమగ్నమానసనై యుంటిని. అంత నాతండ్రిగారు బాబూమహాశయునితోగూడి నా సమీపమునకు వచ్చి చేరిరి. తండ్రిగారిని నాయెదుటఁ గాంచినంతనే గతవిషయము లన్నియు నాకు జ్ఞప్తికివచ్చెను. నే నమితశోకంబున విహ్వలనై తండ్రిగారిని బిగ్గరఁ గౌగలించుకొని విలపింప దొడంగితిని. నా శోచనీయావస్థనుగాంచి నాతండ్రిగారికి [illegible] జనించెను. వారిహృదయము దుఃఖపూరితమయ్యెను. నన్ను దమహృదయమునకుఁ జేర్చికొని "లవంగా! ఊరడిల్లుము! ఊరడిల్లుము!! నీవబల నొనరించిన ప్రమాద పరిమార్జనమునకై నీ వెంత శోకక్లేశంబుల ననుభవించుచుండినను ననుభవింపకుండినను దాని పరిమార్జన మత్యావశ్యకము. లోకాపవాద విముక్తికై బాబూ [illegible]చరణమిత్రునితో నీ వివాహసంబంధమొనరించుటకు స్థిరపఱచియుంటిని. అదితక్క మఱియొం డుపాయ మెద్దియు నాకుఁ గోచరింపదాయెను. నీ వాసంబంధము నంగీకరించుట విధియయియున్న" దనెను.

నేను గన్నులనీరు గార్చుచు "నాయనగారు! నేను మీ యాజ్ఞాధీనను. నే నధికాపరాధినని యెఱింగియుండియు నాపై నింత కరుణఁబూని యుంటిరి. మీ యపత్యవాత్సల్యము నిరుపమానము. నేను జన్మజన్మాంతరములయందుఁ గూడ నీ ఋణమునుండి విముక్తిని బడయఁజాలను. దౌర్భాగ్యవశంబున నేను మఱియొకని పుత్రికనైయుండిన నతఁ డొక్కక్షణమాత్రకాలమయిన నన్నుదనగృహమున నుంపకుండును. ఇటుల నన్ను గరుణించియుండఁడు. నే నధిక మేమి పలుకఁగలను? నే నీపుడమి జన్మించునపుడెల్ల మీకు తనయనై పుట్టునటుల ననుగ్రహించుగాక యని యాపరమేశ్వరుని ప్రార్థించుచుంటిని.

ఇవ్విధంబున బలికి దురంతదుఃఖపూరితహృదయనై బిగ్గరగ విలపింపసాగితిని. నా దీనాలాపంబుల నాలించి నా తండ్రిగారిహృదయ

ము విదీర్ణమయ్యెను. వారి నేత్రములశ్రుపూరితంబులయ్యెను. ఏమియుఁ బలుకఁజాలరైరి. నాతండ్రిగారు చాలసేపటివఱకు నా కన్నీటిని దుడుచుచుఁ గూర్చుండియుండిరి. నేను గొంత యుపశమిల్లినపిదపఁ దండ్రిగారు లేచి తమ గదిలోనికేగిరి.

ఒక రవివారము నా వివాహముహూర్తముగ నిశ్చయింపఁబడెను. వివాహవిధి బ్రహ్మధర్మరీత్యానుసారముగ సమాజమందిరమున జరుగవలసియుండెను. రమేశుని యెడల నాకధికభీతి జనించెను. ఆతఁడు మావివాహమందే విఘ్నమేనియు నాపాదింపఁదుకదాయని శంకించితిని. కాని, యటులజరుగలేదు. వాని పత్నియినియగు తార తంతివార్తనంపి వానిని బొంబాయినగరమునకుఁ బిలిపించుకొనియుండెను. తార మిగుల జతురురాలు. నేను నాగపురమున కరుదెంచుటనెఱింగి, నేనేయుక్తినైన రమేశుని నా మాయాజాలమున జిక్కించుకొని వివాహమొనరించుకొందునను భీతి యామెకుఁ గలిగెను. తత్కారణంబున నామె యెద్దియో యొక యావశ్యకకార్యనెపమున రమేశుని దనసమీపమునకుఁ బిలిపించుకొనెను.

నియమితసమయంబున నమూల్యవస్త్రాద్యలంకారముల నలంకరించుకొని నేను సమాజమందిరమున కేగితిని. బాబూమహాశయుఁడును వచ్చి సమాజమందిరమున వేచియుండెను. ఆహ్వానింపఁబడిన సజ్జనులరుదెంచినపిదప నొకమహాశయుఁడు ప్రౌఢవివాహమునుగూర్చి చక్కఁగ నుపన్యసించెను. విశేషించి మాయిరువుర మానసికధీరతను బ్రశంసించెను. వధువు ప్రాంతీయబ్రాహ్మణపుత్రికయనియు వరుఁడు బంగాళీకాయస్థకులజుఁడనియు, నీ వివాహ మన్య వివాహములకంటె విశేష మహత్త్వపూర్ణమయినదనియుఁ, బలుమాఱులు వెల్లడించుచు దర్శకులకు మాపరిచయమును గలిగించెను. ఆ మహాశయుని యుపన్యాసము పరిసమాప్తినొందినతోడనే యొక వృద్ధసామాజికుఁడు మేమిద్దఱమ

న్యోన్యానురాగబద్ధులమై ప్రవర్తించుటకు పదేశ మొసంగి నా దక్షిణకర మునదనచేతఁబట్టుకొని బాబూమహాశయుని హస్తమం దర్పించెను. చాలును! మావివాహమైనది. మాయిరువురిపైఁ బుష్పవృష్టికాఁదొడంగెను. పెద్దపెద్ద పుష్పహారములు మా మెడలయందుఁ బడఁదొడంగెను. కరతాళ ధ్వనులు పిక్కటిల్లెను. సమాజమందిరము వెలుపల మధురనినదంబుల వాద్యంబులు మ్రోగఁదొడంగెను. ఆహా! ఆ సమయదృశ్యమెంత సంతోషజనకమైనది! మనోహరమైనది! వాస్తవముగాఁ దు వివాహమున నిర్బ్యాదియే యని యెల్లరకుఁ దోఁపసాగెను. కాని, వధువునగు నేనుగూడ నటులనే తలంచియుంటినా? లేదు. లేదు! ఏసమయంబున నా యారక్తవర్ణ కోమలకరము బాబూహాశయుని కఠోరశ్యామవర్ణకరమం దర్పింపఁబడెనో యపుడు నా హృదయమందు సహస్రవృశ్చికము లొక్కమారుగ దంశ మొనరించినటులఁ ఘోరవేదన గలిగెను. నా నయనంబు లశ్రుపూరితములయ్యెను. నేను భావిసంసారసుఖమునుండి హతాశనైతిని.

వివాహవిధి పరిసమాప్తినొందినపిదప నాహ్వానిత స్త్రీపురుషులు తేఁనీరు నల్పాహారంబులఁ దమ యుదరపూజలను గావించిరి. మాకుఁ బరమమిత్రులగు వారలు మా వివాహస్మరణచిహ్నరూపముగ మాకుఁ గొన్ని కానుకలనొసంగిరి. దాదాపెల్లరు వెడలినపిదప నేనును బాబూమహాశయుని వెంట వానిబండి నెక్కి వానిగృహమునకు వెడలితిని. ఆ నాఁటినుండియు నేను గృహిణీపదము నలంకరించితిని. ఏసమయంబున నే నాగృహమున యజమానురాలిరూపంబున బ్రవేశించితినో యపుడు నా హృదయసాగరమునుఁ బలువిధంబులగు విచారతరంగములు విజృంభింపఁదొడంగెను. వాస్తవమునకు నేను పవిత్రంబగు గృహిణీపదమునకు యోగ్యురాలనుగాను. నేను యజమానురాలినగుట కాగృహమందుఁ బ్రవేశించితినా? లేదు! లేదు!! నాకళంకపరిమార్జనము కైయుక్తగృహప్రవేశ మొనరించుటయే నాముఖ్యోద్దేశ్యము. బాబూమహాశయుఁడును

సన్మానములచే స్వీకరించియుండెను. నూతన గృహప్రవేశమయిన పిదప నన్ను సాగనంపుటకు మార్గమందుఁ గలసికొనిన మిత్రబృందము మరల వెడలిపోయెను. బాబూమహాశయుఁ డెట్టిది సుశిక్షితయు స్వాతంత్ర్యప్రియయునగు యువతి నివసించుటకు సర్వదా యోగ్యమైనదో యాగది వైపునకు సంకేతించి, “ప్రియలవంగలతా! ఈగది నీవు నివసించు నది. ఇచట నిత్యవ్యవహారమునకు నుపయోగపడు సమస్త పదార్థములు సమకూర్పఁబడియున్నవి. నీకింక నేపదార్థమైనను నావశ్యకమగునెడల యది నాకు సూచింపుచుండవలయును.”

ఇవ్విధంబునఁ బలికి బాబూమహాశయుఁడు తనగదిలోనికి వెడలిపోయెను. నేనుగూడ నాగదిలోనికరిగి పరుంటిని. బాబూమహాశయుఁడొక సుప్రసిద్ధుఁడగు బారిష్టరు. వానికి ధనాభావమేలగలుగు? వాని గృహము బాగుగ నలంకరింపఁబడియుండెను. నాగదియు నపూర్వశోభావంతమయినది. ఆ మందిరమందుఁ బెద్దపెద్ద బిల్లోరి యద్దములు—అలమారులు—పర్యంకములు—బల్లలు—కుర్చీలు, ఎలెక్ట్రిక్ పంకాలు—గడియారములు మున్నగు సుఖోపభోగయుక్తంబులగు సమస్త పదార్థములుగలవు. కాని, మానసికవ్యథకారణంబున నత్యంతమృదుతరతూలికాశయ్యయు, నాకుఁ గంటకపూర్ణంబుగఁ దోఁపసాగెను. బాబూమహాశయుఁడు నాయెడ లెటులఁ బ్రవర్తించునను ప్రశ్నము నాహృదయమందుఁ బలుమాఱు లుదయింపసాగెను. ఆప్రశ్నమును బరిష్కరించుకొనుటయందే నే నారాత్రియంతయుఁ గడపితిని. వేకువయ్యెను. పిదప నేమి జరిగినను బాబూమహాశయుఁడు నన్నొక ఘోరవిపత్తినుండి యుద్ధరించెకదాయను తలంపుచే నాచిత్తము మిగుల సంతుష్టి నందియుండెను. అపుడు నా హృదయమునకుఁ గొంతస్వస్థత యొలవడుటచే నాకుగాఢముగ నిద్రపట్టెను. ఉదయము మూఁడుగంటలు కొట్టెను. ఏడుగంటలయ్యెను. కాని, నాకు నిద్రాభంగము గలుగదాయెను.

దాదాపదున్నర గంటలకు ఎలెక్ట్రిక్ గంట "గణ గణ" మని మ్రోగెను. నేనుఁ దుల్లిపడిలేచి కూర్చుంటిని. వెంటనే ద్వారమును తెఱచి కొంచెమంత బాబూమహాశయుఁడు ప్రాతఃకాలీనకృత్యములను నిర్వర్తించుకొని ద్వారముకడ నిలిచియుండెను. నను గాంచినంతనే నా ప్రేమమాలికయి నాకు మిక్కిలి లజ్జఁ గలిగెను. నేను గొంచెము వినతమస్తకనయి నిలుచుంటిని. నన్ను ముగ్ధానందచిత్తనుగ నెఱింగి బాబూమహాశయుఁడు నాతో, "స్వప్నభంగమొనర్చినందులకు మన్నించెదరుగాక! ఆంగ్లేయసభ్యతానుసారము మధుమాసము (Honey moon_ శోభనమైన మొదటిమాసము) నవయుగ్మపర్యటనమునకై ఢిల్లీకేగుటకు నిశ్చయించియుంటిని. ఆస్థానంబున "ఏకత్రిమాసవ్యవస్థితి" యనునట్లు నవయుగ్మపర్యటనము జరిగును. ఢిల్లీదర్శనమునఁ బాల్యాపూటయు నగును. నా కచటినుండి యాహ్వానపత్రిక యరుదెంచి యున్నది. ఇందు మీ యభిప్రాయమేమి?" యని నన్ను ప్రశ్నించెను.

శాంతహృదయులకుఁ బ్రవాసమొక యుత్తమౌషధమని నేను బలుమాఱులు వినియుంటిని. తత్కారణంబున నేను వినమ్రభావముతో "నేను మీ సేవకురాలను. నాయభిప్రాయమును బ్రశ్నించుటకంటె నన్నాజ్ఞాపించుట యుచితము. మీ యభిమతమునకు భిన్నముగఁ జరియించువానను గాను. ఢిల్లీ కెప్పుడేగవలసియుండు" నని చిఱునగవులొలయఁ బలికితిని.

"నేఁడే! మధ్యాహ్నము రెండుగంటలబండికి మీ రన్నివిధంబులసంసిద్ధులుకండు. సామానులన్నియు మూటలుఁగట్టి సిద్ధపఱచుటకు సేవకుల కెఱింగించియుంటిని. మీరు నొకరిద్దరు పరిచారికల సహాయంబున మీ మందసమును సవరించుకొనుఁడు"

ఇవ్విధంబున బలికి నా పతిమహాశయుఁడు తనగదిలోనికి వెడలి నియమానుసారము దైవప్రార్థనము గావింపఁదొడంగెను.

బాబూ మహాశయుఁడు నాకుఁ బతియై యుండినను వారు నాతో సంభాషించు ప్రతిశబ్దమందును నధికాదరణము—స్నేహము—నమ్రతయు దీపించుచుండెను. మముఁబోలు స్వాతంత్ర్యప్రియులును—విదుషీమణులునగు స్త్రీలయెడలఁ బతులిట్టి విధంబుననే సగౌరవముగఁ బ్రవర్తింపవలయునని పెక్కు—రుపడఁతులు గర్వితమతులయి వాకొని యుండిరి. కాని, నిక్కువంబరయ దానియందుం దణుమాత్రమును సుఖము లేదు. సుహృదయులని తలంచి పతులు దమ ప్రియపత్నులకుఁ బలువిషయముల నాజ్ఞాపించుచుందురు. భార్యలు మిగుల నుత్సుకతతోఁ—బ్రేమపూర్వకంబుగ వారి యాజ్ఞలను బ్రతిపాలింతురు. దీనియందెట్టి సుఖముగలదో—ఎట్టి యానందముగలదో—అట్టి సుఖానందములు మా నూతనసంఘస్త్రీపురుషుల కలభ్యములు. నేనీ విషయమును స్వానుభవముచే నొక్కి—వక్కాణించుచుంటిని. పత్ని నాజ్ఞాపించు భర్త—ఆమెను బానిసగదలంచు పతి, పశుప్రాయుఁడని నా సఖులు కొందఱు పలుకుచుండెడివారు. కాని, దానియందు సత్యాంశము లేశమైనను లేదు. భక్తి శ్రద్ధావిశ్వాసంబులఁ బతికి సేవాశుశ్రూషలను జేయునట్టి పడఁతి కెట్టి సుఖశాంతు లలవడునో యట్టి సుఖశాంతులు, పతిని దన యొత్తిడియందునిచి వానిని దన యాజ్ఞాధీనునిగ నొనరించు భార్యకు లభింపఁజాలవు. స్త్రీగాని, పురుషుఁడుగాని, తమ యభిమానమందు మత్తులయియుండిన దానియందేమి సారము గలదు? సంతోషముగలదు? విద్యావిహీనులగు జనసమాజమందలి స్త్రీ పురుషులయందిట్టి యభిమానయుక్త వ్యవహారము సంభవింపదని నేను బలుకుటలేదు. కలుగును. కలుగవచ్చును. కాని యట్టి యభిమానయుక్త వ్యవహార సంశోధనావృత్తి మా నూతన సంఘమందే ప్రబలియున్నదని నేను నిస్సంకోచభావముతోఁ బలుకఁ జాలుదును.

బాబూ మహాశయుఁడటులఁబలికి వెడలినపిదపఁ నేను దొలుత నిత్య

కృత్యములను దీర్చుకొని తదుపరి ఢిల్లీకేగు సన్నాహములను గావింప సాగితిని. నా యాజ్ఞయందుఁగల పరిచారికల సాయంబున నావశ్యక మగు వస్తువులతో నా పేటిక నింపితిని. పిదప భోజనాది కృత్యము లనుండి తీరికఁగని సరియగువేళకు మేమందఱము రైలుస్టేషనున కేగితిమి. మఱియు ఢిల్లీకిఁబోవు రైలులో రెండవతరగతి పెట్టె యందుఁ గూర్చుంటిమి. మేము బండియందుఁ గూర్చుండుట తడవుగా గంటమ్రోగెను. సర్పసదృశంబుగఁబూత్కరించుచు నాధూమశకటమా స్టేషనునుండిబయలుదేరెను.ఆపెట్టెయందు నేనును బాబూమహాశయుఁడు నుగాక వానిమిత్రులు మఱిముగ్గురు గలరు. వారలందఱు బ్రహ్మధర్ములు. ఆమిత్రులు నల్వురు ఢిల్లీదర్బారు సంబంధమగు ప్రసంగమును గావించుచుండిరి. నే నొంటరిగ నొక కిటికీయొద్దఁ గూర్చుండి ప్రకృతి శోభను దిలకింపసాగితిని. క్రమక్రమముగఁ గొన్ని స్టేషనులను వెనుక వైచి ధూమశకట మొక పెద్ద స్టేషనుయొద్ద పదునైదు నిమిషములు నిలచెను. అచట మేమెల్లరము బండిదిగి పానీయంబులను గ్రోలితిమి. మరలఁ బండినెక్కితిమి. బండికదలుటకు సంసిద్ధముగ నుండెను. అంత నొక పాకివాఁడు చిరిగియుండిన మలిన వస్త్రములను గప్పుకొని త్వరితగతిమాపెట్టెయొద్దకు వచ్చెను. మఱియుఁ దలుపులు తెఱచియుండు టనుగని పెట్టిలో నెక్కుచుండెను. పాపమది రెండవతరగతి పెట్టెయని వాఁడేమెఱుంగును? వాని కావిషయ మెఱింగించుట ద్వారమునొద్దఁ గూర్చుండియుండిన పండిత లక్ష్మీకాంతుని కార్యమై యుండెను. కాని, యాతఁడటులొనరింపక వర్తమానకాల సైనికోద్యోగులభంగి, "డేమ్ ఫూల్" యెచటికి వచ్చుచుంటివని యా నిస్సహాయుని తెమ్ముపై బూటుకాలితోఁ దన్నెను. వాఁడు "దమ్మ"ని ప్లాటుఫారముపై వెలికిల గాఁ బడెను.

పండిత లక్ష్మీకాంతుఁడు తన యధికారగౌరవములరీతి నగ

పఱచెను. కాని, పాపమా పాకివాఁడు భూమిపైఁ బడినతోడనే కన్నులు చిఱుతలుగ్రమ్మ మూర్ఛాగతుఁడుగా నుండెను. అంత నాకస్మికముగ మొదటితరగతి పెట్టెనుండి యొక సజ్జనుఁడు క్రిందికిదిగి యా పాకి వానిని లేవనెత్తి వానిని దన పెట్టెలోనికిఁ దీసికొనిపోయెను. అధికానందకరంబగు విషయ మొకటికలదు. ఆ సజ్జనునివెంట వాని భార్యయుఁ గ్రిందికిదిగి నిస్సహాయుఁడగు పాకివానిని లేవనెత్తుట యందామె తన భర్తకుఁ దోడ్పడెను. ఆస్త్రీపురుషు లిరువురను గాంచినంతనే నేను మిగుల విస్మితయు లజ్జితయు నైతిని. ఆసజ్జనుఁను మఱియెవరు నుగారు. కమలా కిశోరుఁడే! సతీపతుల దయాదార్యదాక్షిణ్యములనుగాంచి నా హృదయము ద్రవీభూతమయ్యెను.

పండిత లక్ష్మీకాంతుఁడొక మహారాష్ట్ర యువకుఁడు. బ్రహ్మధర్ముఁడయినపిదప నతఁడు తన పూర్వనామమును బరివర్తించుకొని పండిత లక్ష్మీకాంతుఁడనుపేరఁ బరఁగుచుండెను. ఆతఁడు విద్యావంతుఁడు. కాని, ప్రజల సమక్షమున దన విద్యాపాండిత్యము వెల్లడించుటకు నిరంతర మాశాతత్పరుఁడై యుండును. ఘృణిత—పదదళిత—అస్పృశ్య — అనార్యజాతుల నుద్ధరించి వారి నభివృద్ధికిఁ దెచ్చుటకు బొంబాయి నగరమునం దొకసంస్థ నెలకొల్పఁబడి యుండెను. దాని శాఖయొకటి నాగపుర పట్టణమందును గలదు. దాని కా మహాశీయుఁడొకముఖ్యసంచాలకుఁడుగను సంరక్షకుఁడుగనునాయకుఁడుగను నెన్నఁబడుచుండెను. సభాస్థలియందుపన్యాసములనొసంగుసమయంబున నస్పృశ్యానాథజాతులనుద్ధరించుటకుఁ దానవతరించినటుల బలుమాఱులతఁడు ప్రజలకు బోధించెడువాఁడు. కాని, యతఁడు తన కర్తవ్యమును బ్రతిజ్ఞను నెటులఁగాపాడుకొనుచుండెనో యావిషయము పైసంభవమునుబట్టి మాపాఠకులకువిదితమైయుండును. పండితులుగారి యమానుషకృత్యమునుగని బాబూ యంబికాచరణమిత్రుఁడు మిగుల నప్రసన్నుఁడయ్యెను.

అంబికాచరణమిత్రుఁడు సహింపలేక వాసిరే, "పండితులుగారు! మీరస్పృశ్య—అసభ్య—అనార్యజాతుల యున్నతినిగోరు పక్ష పాతులును నాయకులునుగదా? మీరిట్టి యత్యాచారమును నన్యాయ మును జేయఁదగునా? మీవంటి సజ్జనులనుండి యా జాతులు విముక్తిఁ బడయుటకు మఱియొక సంస్థను స్థాపించు నావశ్యకము శీఘ్రముగ గలుగఁగలదని" దనెను.

బాబూ మహాశయుని తిరస్కార సూచకవాక్యముల నాలించి పండితులుగారు మిగుల లజ్జితులగుచు రుద్ధకంఠంబున, "బాబూ మహా శయా! వాని వసనములెంత మలిన భూయిష్టముగను దుర్గంధమయం బుగ నుండెనో మీరును గాంచియుంటిరికదా! నేనేకాదు. ఎంతటి మూర్ఖుఁడేనియు వానిని దనచెంతఁ గూర్చుండఁబెట్టుకొనుట కిచ్చగింపఁడు. ఇద్దియుఁగాక వాఁడు సెకండుక్లాసు కేరేజీయందుఁ గూర్చుండఁ జాలఁ" డనెను.

బాబూ మహాశయుఁ డధికోద్రేక పూరితుఁడై, "వానికట్టి జ్ఞానసంపద గలిగియుండిన మీవంటి సుద్ధారకుల—యవతార పురుషుల యావశ్యకమేమికలదు? మీరు కేవలము బరిశుభ్ర వస్త్ర ధారులనే యాదరించునెడల దారిద్ర్య ప్రపీడితయుఁ గృషిప్రాధా న్యయునగు నీ భరతవర్షమువంటి దేశమం దనతికాలములోనే లక్షల కొలఁది యస్పృశ్యజాతులను మీరు నిర్ణయింపఁ గలరని నేను నిరు పాయుఁడనై పలుకవలసివచ్చును. మహాశయా! అసభ్య—అయో గ్య—అస్పృశ్య దేశబాంధవులను దమ హృదయముతోఁ జేర్చు కొను నంతటి సహనశీలత మీకెంతదనుక నలవడదో యప్పటివఱకు మీ పరిశ్రమయంతయు వ్యర్థము. మఱియు మీరొక ప్రసిద్ధ దాంభి కులుగను వంచకులుగను బరిగణింపఁ బడుదురు. అట్టి మలినవస్త్ర ధారులగు యజ్ఞానుల సమూహముతోఁ గలసియుం డునలవాటు

మొదట మీకాశలవడవలసి యున్నది. మీకుఁ గర్తవ్యంబేమన, "మీరీ పెట్టెనుండి దిగి వానిని మూఁడవతరగతి పెట్టెయందుఁ గూర్చుండ పెట్టవలయును. లేదా, బండి కదలిపోవుననుభీతి కలిగియుండిన మొదట మీ పెట్టెయందే వాని కాళ్ళయొసంగి పైస్టేషనునందు వానిని మూఁడవతరగతి పెట్టెయందుఁ గూర్చుండఁ బెట్టవలెను. మీరు వానిని బడఁతన్ను టుచితకార్యముకాదు. అట్టి దారిద్ర్య ప్రపీడితులగు దేశసహోదరులయెడ మీ హృదయమందు ఘృణత్వమునకుబదులుగ దయయు సానుభూతియు నుత్పన్నము గావలయును. వారిని మిక్కిలి సామీప్యమున గూర్చుండఁ బెట్టుకొని వారికి హితోపదేశములొనరించుట మీవిధియై యున్నది. "నిమ్నజాత్యుద్ధరణ"మని పైకధికముగ బలుకుచుందురు. కాని, వారు మీసమీపమున కేతెంచినంతనే క్రిందఁగూలునటులఁ బడదన్నుదరు. ఇయ్యది మీకెట్టిన్యాయమో నేనూహింపఁ జాలకుంటి" ననెను.

బాబూమహాశయుని భాషణము నాలించి పండితమహాశయుఁడు నిస్తబ్ధుఁడయ్యెను. వానినోట నొకశబ్దమైనను వెడలలేదు. బాబూ మహాశయుఁడు మరల వానితో "మీరటులఁ బడదన్నిన వానిని లేవనెత్తి తన పెట్టెలోనికిఁ దీసికొనిపోయిన యానజ్జనుని మీ రెఱుంగుదురా? యని ప్రశ్నించెను.

పండితులుగారేమియుఁ బ్రత్యుత్తర మిడలేదు. కాని, వాని మూఁడవ సహచరుఁడు, "మేమెఱుంగము. ఆ మహాశయుఁడెవ"రని బాబూ మహాశయుని ప్రశ్నించెను.

అతఁడు కమలాకిశోరు త్రిపాఠీ. సనాతన ధర్మావలంబకుఁడు. చిత్రగుప్తుఁడను నుపనామముతో బ్రహ్మధర్మమందలి యనేక దోషములను లోపములను నాతఁడే ప్రపంచమునకు వెల్లడించుచుండెను. తయారన మంతయు నీశ్వరుఁడు గేవలము బ్రహ్మధర్ములకే

గుర్తుకు యిచ్చినటుల మీరలు సగర్వముగఁ బలుకుచుందురు.

సనాతన ధర్మావలంబకులు తమ దయా విజ్ఞాపన మొనరింపకయే యెట్టివిధంబున గర్తవ్యపాలనమొనరించుచుండిరో కమలాకిశోరుని కార్యమువలన మీకు బోధపడి యుండును.

బాబూ మహాశయుఁ డట్టివిధంబున పతిత—అస్పృశ్యజాతుల యుద్ధారక విషయమున బెక్కు యుపదేశముల నొసంగెను. కాని, ఆ యుపదేశ వాక్యములవలన బండితులుగారు స్వల్పలాభ మేనియుఁ బడయగలరని నేను దలఁపను. కారణం బేమన, సతఁడు తన ప్రమాదమునుగుర్తించి పశ్చాత్తాపము నొందునట్టి మనుజులలోనివాఁడు కాఁడు. అతఁడు మాత్సర్యశీలుఁడును దురాగ్రహియునై యుండెను. క్రమముగ నావితండవాద మంతరించెను. మఱియొక చర్చ వెడలెను. ఢిల్లీకిఁ జేరువఱకు నుల్లేఖనీయంబగు విషయమెద్దియు దొడరియుండలేదు. ఢిల్లీకిఁ జేరినపిదపఁ బగలంతయు దర్బారు సమారంభమును గాంచుటయందు వ్యతీతమయ్యెను.

ఒకనాఁటి వృత్తాంతము:—ఆనాఁడూరేగింపుదినము. ఆవుత్సవమును గాంచుటకు స్త్రీలకై ప్రత్యేకింపబడినస్థానమందు బాబూమహాశయుఁడు నన్ను గూర్చుండఁబెట్టి తాను దర్బారుమండపములోనికేగెను. ఊరేగింపు మహా వైభవముతోఁ బయలుదేరెను. ఆస్థానమంతయు జనసంకీర్ణముగను కోలాహలసంజనితమునై యుండెను. ఊరేగింపు మేము కూర్చుండిన స్థానమును దాఁటిపోయినపిదప నేను బసకేగుటకు సిద్ధపడితిని. కాని, జనసంకులకారణంబున మార్గములభింపమి నాకధిక ప్రయాసము బొడముచుండెను. నేను మహాసంకటమందుఁ జిక్కితినికదాయనికలఁతనొందసాగితిని. అట్టిసమయంబుననొక సౌందర్యశాలిని నన్నుసమీపించి, "మీరిటులఁదొట్రు పడుచుంటిరేమి? దారిమఱచితి రా? నావెంట రండు. మీబసకుఁ జేర్చెద" ననెను.

ఆమె వచనములవలన నాభయమంతయు బాసిపోయెను. నేను కృతజ్ఞాసూచకస్వరంబుతో, "సోదరీ! నీవటులొనరించిన నాకుమహోపకారము జేసినదాన వగుదు" వని పలికితిని.

"ఇందుపకారమేమికలదు? మీరును మేము నొక ప్రాంతవాసులముగ దోచుచున్నది. మిమ్మొకటి రెండుమారులు నాగపురమందుఁ గాంచినటుల జ్ఞప్తికలదు. అట్టియెడ మీకొఱకు నేను గొంత శ్రమ గొనవలసివచ్చినను నదియొక గొప్పవిషయము గాఁజాలదు."

ఇవ్విధంబున బలికి యాయువతి మిగులఁ బ్రీతి నా కరముబట్టుకొని తనవెంటఁ దోడ్కొనిపోయెను. కొంతదవ్వున నామె బండి నిలచియుండెను. మేమిరువుర మాబండి నెక్కి కూర్చుంటిమి. నెమ్మదినెమ్మదిగాజనసమూహమును దొలఁగించుకొనుచుఁ బరదేశీయులకొఱకువరుసలు దీర్చి నెలకొల్పియుంచిన గుడారములయందొక పెద్దగుడారమునొద్దకుబోయిబండినిలచెను. బండి యచటనిలచినతోడనే యొక సజ్జనుఁ డాడేరానుండి వెడలివచ్చి బండితలుపులను దెఱచి కరావలంబనమొసంగి యాయువతిని క్రిందికిదింపెను. ఆ దాంపత్యప్రేమమునుగాంచి నేను మిగుల లజ్జించితిని. ఆమెను నేనెచటనో కాంచినటులఁ దోచుచుండెనుగాని, యా సజ్జనునిగాంచినంతనే యామె యెవ్వరో నాకు జ్ఞప్తికివచ్చెను. ఆ సజ్జనుఁడు కమలాకిశోరుతివారీ. ఆసుందరాంగి వాని సహధర్మిణి. ఆ యువతి బండిదిగి నాతో, "దయచేయుఁడు! కొంచెము తేఁనీటిని ద్రాగి పోయెదరుగాక" యని పలికెను.

నేనామెతో, "నన్ను క్షమింపుఁడు! డేరాయందు నారాకకై ప్రతీక్షించుచుందురు" రని పలికితిని.

ఆమె యెట్టి యాటంకమును బలుకక, నన్ను మాడేరాయొద్దకు జేర్చివచ్చుటకు బండివాని కాజ్ఞాపించి నన్ను వీడ్కొల్పెను. ఈ స్వల్పావధిలోనే కమలాకిశోరుఁడు బాబూమహాశయునితో నాకు వివాహము

జరిగినసందర్భమున తనప్రసన్నతను వెల్లడించెను. మాఁడేరామును నచటికి సమీపముననే కలదు. తత్కారణంబున నేను శీఘ్రముగనే మాఁడేరాను జేరఁగలిగితిని.

దర్బారు సమారంభము సమాప్తినొందినపిదప నాగ్రా, ప్రయాగ, కాశీ, జబ్బల్పూరు మున్నగు సుప్రసిద్ధపట్టణములఁ దిరుగుచు బాబూ యంబికాచరణమిత్రుని వెంట నాగపురమునకు దిరుగివచ్చితిని. మూఁడునాల్గుమాసములు గతించినపిదప నే [illegible] ప్రసూతనై బాబూమహాశయున కొకసుందరపుత్రరత్నలాభ మొనఁగూర్చితిని. తదనంతరము కొన్నిదినములపిదప నాగపురమునుండి కదలి మరల బొంబాయినగరమునకుఁ బోయిజేరితిని. మఱియు నచటఁ బ్రసిద్ధ వైద్యవిద్య నభ్యసింపసాగితిని.

పదమూఁడవ ప్రకరణము.

ప్రాయశ్చిత్తము.

పుత్రముఖసందర్శనమువలన నానందముకంటె బహుళముగ నాకు ఖేదము జనించెను. ఆ పుత్రరత్నము నా పాపకృత్యస్మారకచిహ్నము. ఆబాలుని నేనెప్పుడు ధాత్రికి నప్పగించితినో, యప్పుడు నా శిరమునుండి కొండంతభారము తొలఁగినట్లు నాకుఁ దోఁచెను: నా మానసమునకుఁ గొంతస్వస్థతయు శాంతియు చేకూరెను. పుత్రప్రాప్తివలన బాబూమహాశయునకు హర్షముగలిగెనో లేదో యన్నది భగవంతునకే యెఱుక. ప్రసూతనయినపిదప నాదేహము దుర్బలమయియుండు కారణమున గొన్నిదినములు దనుక నాగపురపట్టణమందు నివసింపవలసివచ్చెను. ఈ యవధియందిచ్చగలుగకుండినను నొకటిరెండుమారు లా పసిపాపను—నిరపరాధియగు బాలుని నా కళంకితంబగు యొడి

లోనికిఁ దీసికొనవలసివచ్చెను. ఆసమయంబున నా హృదయమందు మర్మాంతకవేదన పుట్టెను. శరీరము కంటకమయంబయ్యెను. నేత్రము లనుండి యశ్రుధారలు దోరముగ బ్రవహింపసాగెను. ఎట్టిధంబుననో యధికకష్టంబున నాదినములనుగడపి బొంబాయినగరమునకు వెడలుట కు నంబికాచరణమిత్రుని యాజ్ఞను వేడితిని. అతఁడు నా ప్రార్థన నంగీకరించి యనుజ్ఞనొసంగెను. నేను బొంబాయినగరమున కేగితిని. బొంబాయినగరమందు నేను నివసించుచుండెడి గృహద్వారమును దెఱచి నంతనే నా విలాసముగల యనేక పత్త్రములును గార్డులును దొలుత నా దృష్టిఁబడెను. వానినన్నింటి నేతి యొకబల్లపయి నునిచితిని. వంటకత్తె సాయంబున గృహమంతయుఁ దుడిచి శుభ్రపఱచితిని. తదనంతర మావంటకత్తె గృహసంబంధమగు కార్యముల నొనరించుచుండెను. నేనొక కుర్చీలోఁగూర్చుండి జాబులను జదువ నారంభించితిని. ఆ కాగితములయందు, "బ్రహ్మధర్మానురాగినీ" పత్రికయొకటి గలదు. నేను దానిని విస్మయపూర్వకంబుగ విప్పి గాంచునంత, "ఆ దర్శవివాహద్వయ" మన శీర్షిక మొదటనే నాకుఁ జూపట్టెను. అ సంచికయందు నా ఛాయాపటమును నంబికాచరణమిత్రుని ప్రతిస్వరూపమును దారారమేశచంద్రుల చిత్రములును గలవు. ఆ లేఖయందు మా నలువుర సంక్షిప్తపరిచయము నొసంగఁబడియుండెను. మఱియు మానలువుర మనోధైర్యమును వివాహవివరములను నిష్కపటభావమున బ్రశంసింపఁబడియుండెను. రమేశుని లేఖినివలన లిఖింపఁబడిన నాప్రశంసా సంబంధమగు విషయములను గాంచినంతనే నా కధికాశ్చర్యముజనించెను. రమేశుఁడు మరల నన్నిటులఁ బ్రశంసించుటయందేదియో యొక గురుతరహేతువుండక మానదని నేను యోజించితిని. కాని, యా హేతు వెట్టిదో నేను నిశ్చయించుకొనజాలనైతిని. మఱుచటిదినము కాలేజీయందుఁ దారారమేశు లుపస్థితులగుట నేను గాంచితిని.

సెలవు దినములయందుఁదక్క వారిరువురెన్నఁడు కాలేజీకరుదెంచుట మానలేదు. నాకు వారితో నెట్టి సంబంధమును లేదు. వారితోడనే కాదు. అధికావశ్యకంబగు విషయములయందుదక్క నాకెవరితోడ నెట్టి ప్రమేయమును లేదు. మిగులశ్రద్ధతోఁ జదువుకొనుట-నియమితసమయమునకుఁ గాలేజీకేగుట-యివియే నా దైనికకార్యక్రమము. ఐదువత్సరములకుఁబిదప నేను ఎల్. ఎమ్. అండు ఎస్. పరీక్షయందుఁ బ్రశంసాపాత్రముగఁ బ్రథమశ్రేణియం దుత్తీర్ణనయితిని.

పరీక్షోత్తీర్ణనయినపిదప నాచింత తొలఁగిపోయెను. ఇఁక భావిజీవనచింతమాత్రము నామానసమును గలంచి వైచుచుండెను. తద్విషయమున బెక్కుయోజనల నొనరించితిని. కాని, యేమియు నిశ్చయించుకొనజాలనైతిని. నేను బ్రత్యేకముగ నొక స్వాతంత్ర్యౌషధాలయమును దెఱవఁగలను. కాని, దానిని నడపఁజాలుదునో లేదోయని నాకు మిక్కిలి శంకవొడమెను. ఇతరౌషధాలయమున నుద్యోగము చేసి పరతంత్రతతోఁ గాలముగడపుట నాకనుచితముగ దోఁచఁదొడంగెను. అంబికాచరణమిత్రునకు భార్యనై వానికి దవ్వున స్వాతంత్ర్యపూర్వకముగ నివసించుచుండుటవలన లోకనిందకుఁ దావొసంగిన దాననగుదునని నేను మిక్కిలి బెగడొందితిని. తద్విషయమున నా తండ్రిగారియొక్కయు-పతిమహాదయునియొక్కయు నభిప్రాయముల నెఱుంగుటకు వారిరువురకు సవిస్తరముగ నుత్తరములను వ్రాసితిని. మఱియు నాయుత్తరములయందు యోగ్యమగువిధంబున ధనసహాయము చేకూరిన పిదప నేనొక స్వాతంత్ర్యౌషధాలయమును స్థాపించుట కభిలషించుచుంటిననియు సూచించియుంటిని. ఉత్తరములను బంపియుండినను నాహృదయము స్వస్థతనొందలేదు. వానికిఁ బ్రత్యుత్తరము లేమివచ్చునోయని నా మనోవ్యథ యినుమడింపసాగెను. మఱియు నటుల వ్యథనొందుటకుఁ గారణములేకపోలేదు. గతమైదువత్సరములనుండి నేను వారికి వ్రాసిన

యుత్తరముల కేవ ప్రత్యుత్తరముల నిచ్చుచు నేనే వారలో బాలుని బట్టి వారియున్న పను నన్ను బంకిమూఁ దలంచు మనోవేదనల నేను స్పష్టముగఁ దెలిసికొనియుంటిని. తండ్రిగారు పరమవిశ్వాసనీయముగనుండిరి. నాలుగై దుమాసములు గడచినను వారియొద్దనుండి యుత్తరము నాస్పటయే దుర్లభముగనుండెను. ఎప్పుడేనియు నొకయుత్తరము వచ్చినను రెండు మూఁడుపంక్తులలో నది సమాప్తినొందుచుండెను. నేను పరీక్షోత్తీర్ణ నైన సంవత్సరమున ఁ రమేశుని యానందమును వారు లేఖలమూలముగ వెల్లడింతురని నే నధికాశతోనుంటిని. కాని, ఎన్నినాళ్లైన వారియొద్దనుండి ప్రత్యుత్తరమే లేనందున నిరుపాయుఁడనై మరల నేనే వారికి జాబులను వ్రాయవలసినవాఁడనైతిని.

ఒకనాఁడు నా తండ్రిగారియొద్దనుండిగాని, బాబూమహేశుని యొద్దనుండిగాని ప్రత్యుత్తరమువచ్చుననుదలంపుతోఁ దపాలావానిరాకకై నే దురుచూచుచుఁ గూర్చుండియుంటిని. అంతనొక్క యువకుఁడు నాగదియందుఁ బ్రత్యక్షమయ్యెను. నాఁటి కైదువత్సరములనుండి యేరమే శునితో నేనొకశబ్దమైనను బలుకకుంటినో యట్టివాని నాకస్మికముగ నాగదియందుఁ గాంచి నేనధికవిస్మితుఁడను భయగ్రసితుఁడనైతిని. రమేశుఁడరుదెంచినది తడవుగ నతఁడొకలేఖ నాచేతికందిచ్చి, "నీవు డాక్టరీ పరీక్ష నుత్తమతరగతియం దుత్తీర్ణుఁడవగుట నెఱింగి మిగుల నానందించుచుంటిని. నీకష్టము—పరిశ్రమ—అధ్యయనముల నభినందించుచు, నిన్ను బ్రశంసించుచు నే నీలేఖను లిఖించియుంటిని. దీనిని "బ్రహ్మధర్మానురాగినీ" పత్రికయందుఁ బ్రచురింప సమకట్టుచుంటిని. ఇందు నీ యాటంకమెద్దియు లేదుకదా?" యని నన్ను బ్రశ్నించెను.

రమేశునిపలుకుల నాలించినంతనే నాకధికాశ్చర్యము జనించెను. ఏలయన, గతమూఁడునాల్గువత్సరములనుండి యీ పత్రికాప్రచురణము నిలచియుండెను. రమేశచంద్రుఁడు సురాదేవి కత్యంతప్రి

యాభక్తుఁడయ్యెను. శారదయు వానితోఁ గలసియుండి వేఱొకస్థానమున నివసించుచుండెను. నేను గొంత శంకాసూచక స్వరంబుతో:—

"మీపత్రికాప్రచురణము నిలచియుండెగదా?" యని పలికితిని.

"ఔను. ఇంతదనుక నిలిపియుంచితిని! ఇపుడు కొందఱు బ్రహ్మ ధర్ములు ధనసాహాయ్య మొనరించెదమని వాగ్దానముల నొసంగి యుండుటచే నేను మరల నాపత్రికను బ్రచురింప నుంటిని. నీవు కూడ గొంత తోడ్పడుట మేలు. కనీస మొక నూరురూప్యముల యినను నీవలన లభింపవలయు" నని రమేశచంద్రుఁడు బదులు పలికెను.

నేను గొంతసేపటివఱకు నిస్తబ్ధుఁడనై—"మీరు పత్రికను నిలిపి యుంచుటయే శ్రేయోదాయకమని నాతలంపు. కారణంబేమన, నీ పత్రికవలన సంఘమందు విశ్వబంధుత్వము వ్యాపించుటకు మాఱుగ విరోధ ముత్పన్నంబగుచుండెనే యట్టిదానిని బునరుద్ధరించుటవలని బ్రయోజనమేమి? పిదప మీ యిష్టము. నాకు దానియెడల మిక్కిలి యసూయతో జనించియున్నది. తత్కారణంబున నే నాపత్రికకుఁ దోడ్పడఁజాల" నని పలికితిని.

నా తిరస్కారసూచక వాక్యముల నాలించి రమేశుఁడు మిగుల నసంతుష్టుఁడయ్యెను. అతఁడు నా చేతినుండి తన లేఖ నూలాగుకొని కోప సూచకస్వరంబుతో, "కానిమ్ము! ఏ విధంబున నీ బొంబాయినగర మందు నివసించెదవో కనుగొందును గాక!"

ఇవ్విధంబునబలికి రమేశుఁడు కోపోద్రేకయుతుఁడై గంపించుచు నచటినుండి వెడలిపోయెను. అప్పటినుండియు నేనెప్పుడు కృషిసంబంధ మగు యోజనలయందు దత్తచిత్తుఁడనగుచుందునో యప్పుడు రమేశుని వాక్యములు నన్ను భయకంపితునిగ జేయుచువచ్చెను. కారణంబేమన, నొకరికి మేలొనగూర్చుటకంటెఁ గీడొనరించుట సులభసాధ్యమగు

కార్యమని నేనెఱుంగుదును.

పూర్వోక్తవిషయము గడచిన రెండుదినములకుఁబిదప నొక నాఁడు తపాలావాఁడరుదెంచి నాకు రెండుజాబుల నొసంగిపోయెను. ఆజాబులు రెండింటిపైనను నాగపురపుతపాలుముద్రలుగలవు. నాకమితానంద ముదయించెను. త్వరితముగ నేనొక కవరుజించి చదువనారంభించితిని.

ప్రియమహాశయా!

మీ కృపాయుతలేఖ మాకుఁ జేరినది. మీ తండ్రిగారొకవిధం బుగ వానప్రస్థాశ్రమమును స్వీకరించియుండిరి. వారు తమసంపత్తినంత యు మాకు స్వాధీనపఱచియుండిరి. వారి దానపత్రమందు లిఖించి యుండినవిధంబున వారిగృహ మిపుడు, "ఆధ్యాత్మగ్రంథనిలయ" మను పేరఁ బరఁగుచున్నది. ఆ మందిరమందుఁ వివిధభాషలయందలి యాధ్యాత్మగ్రంథములు జేర్పఁబడియున్నవి. కర్మయోగి శ్రీకృష్ణపరమా త్ముని ప్రస్థరవినిర్మిత సుందరప్రతిమ యొకటి దానియందు స్థాపింపఁ బడినది. గ్రంథసంగ్రహణమందు దాదాపిరువది వేలరూప్యములు వెచ్చిం పఁబడినవి. మఱియుఁ బది వేలరూప్యము లాసంస్థపోషణమునకై బ్యాంకి యందు మూలధనముగ నుంచఁబడినవి. మిగతసంపత్తినంతయుఁ బలు విధోపయుక్తసంస్థలకు దానమొసంగఁబడెను. ఆ దానశాసనమందు మీవిషయమున నేమియు వ్రాయఁబడియుండలేదు. మీతల్లిగారి యాభరణములన్నియు మీ కొసంగవలయునని మాత్రము తెలిపియుం డిరి. కావున, మీ రొకపర్యాయ మిచటికరుదెంచి యీ యాభరణము లను దీసికొనివెళ్లుఁడు.

ఇట్లు

మీ క్షేమాభిలాషులు,

మీ తండ్రిగారి సంపత్తియొక్క ట్రస్టీస్

ఆయుత్తరమందు ముగ్గురు ప్రఖ్యాతపురుషుల సంతకములు

గలవు. ఆజాబు చదివినంతనే నాశిరమున నశనిపాతమైనట్టుల తోఁచెను. నే నేకమాత్రపు సంతతినై యుండియు నాతండ్రిగారి విపులసంపత్తియం దణుమాత్రమేనియుఁ బడయఁజాలకుండుట నా దురదృష్ట విశేషముగాక మఱియేమగును?

"లవంగలతా! ఇయ్యది నీ దౌర్భాగ్యవిశేషముగాదు—ఇది నీదోషము. నీవు నీవర్తనమును గళంకితమొనరించితివి. తత్కారణంబున నీ వెల్లరకుఁ దిరస్కారపాత్రురాలవైతివి. అట్టి పరిస్థితియందు నీకెవరును దోడ్పడకుండిన నందాశ్చర్యమేమికలదు? నీ తండ్రిగారు నీకే కొలఁది గొప్ప సహాయము జేసియుండిరో దానిని సంస్మరింపుము. అయ్యదియే నీకై యధికముగఁ దలంపుము. ఇద్దియుఁగాక నీతల్లి సకలాభరణములు నీకొసంగఁబడుచుండెను. దానిని స్వల్పముగఁ దలంపకుము. వాస్తవమందు నీవా పవిత్రాలంకారములఁ బడయుటకు యోగ్యురాలవుకా" వని నా యంతరాత్మ నాకుఁ బ్రబోధింపసాగెను.

తండ్రిగారి యపారసంపత్తియొక్క ట్రస్టీలజాబువలన నేనొక్కమాఱుగ నిరాశాచిత్తనుగాలేదు. నాతల్లి యాభరణములు కనీసమైదువేలరూప్యముల విలువగలిగియుండునని నే నెఱుంగుదును. తల్లి మరణకాలంబున దన యలంకారములను నా వివాహసమయంబున నాకొసంగు నుద్దేశ్యముతోడనే నాతండ్రిగారి యధీనపఱచియుండెను. దౌర్భాగ్యవశంబున నాకువివాహము జరుగనేలేదు. "ఆఁ! ఆఁ! అనృతమేల భాషించుచుంటివి? అంబికాచరణమిత్రునితో నీకు వివాహము జరిగియుండలేదా? ఛీ! మిన్నకుండుము. అది నా వివాహమా? ఔను! కావుననే నేనా భూషణములను విక్రయించి నాకృషికై వినియోగించెద" నని నాలో నేను వితర్కించుకొనుచు రెండవయుత్తరమును విప్పితిని. దానియం దీదిగువనుదహరించిన విధంబున లిఖింపఁబడియుండెను.

శ్రీమతి..................."

మీరు దయతో వ్రాసిన లేఖ చేరినది. మీరు పరీక్షం సాఫల్యముగ డాక్టరీయం దుత్తీర్ణులగుట నెఱింగి నేనమితానందమందితిని. మీరిప్పుడొక స్వాతంత్ర్యౌషధాలయమును స్థాపింపఁగోరుట సంతోషవిషయము. పరాత్పరుఁడు మీకుఁ దోడ్పడుఁగాక! ఔషధాలయమును దెఱచుటకయి మీరు నన్ను ధనసహాయము నర్థించుచుంటిరి. కలకత్తాయందలి మెడికల్ కాలేజీకి నా సమస్తసంపదను ధారపోసి యుంటిననియు నేనిపుడు ధనహీనుఁడననియు దెలుపుటకుఁ మిగులఁ జింతిల్లుచుంటిని. ఇద్దియుఁగాక మీరు నాకిదివఱకు వ్రాసియుండిన యుత్తరములలో నొక్కదానివలననైన మీరొకప్పుడు నా సాహాయ్యమర్థింతురను తలంపైనను నాకు గలిగియుండలేదు. అటు కాకున్న, మీకొఱకుఁ దొలుత నేకొంత యేర్పాటు గావించియుందును. అయినప్పటికి, బొంబాయి బ్యాంకికి వేయిరూప్యముల చెక్కు నంపుచుంటిని. దానివలన గొంతకార్యమును నడుపుకొనుఁడు.

ఇట్లు,

మీ హితకాంక్షితుఁడు,

అం. చ. మిత్ర.

బాబూమహాశయుఁడు నన్నొక్కమాఱుగ నిరాశాచిత్తనుగ జేయకుండినను, నా హృదయము మధికోద్విగ్న పూరితమయ్యెను. గత మైదువత్సరములనుండియు నేనొక యుత్తరమునైనను నా పత్నీత్వమును వెల్లడించియుండలేదు. అట్టి స్థితియందు నాకుఁ దోడ్పడుటకు బాబూమహాశయునికేమి యావశ్యకముగలదు? నా యాచరణమువలన దండ్రినిఁ బతిని నసంతుష్టులనుగఁ జేసియుంటిని. కాని, వారిరువురు నుచితరీతి నాకు సహాయమొనర్చియుండిరి. తత్కారణమున నేను వారిపై రుష్టనుగాక సంతుష్టను గావలసియుంటిని. ఇదేంష్టవఱకు విద్యాభ్యాసమొనరించుచుంటివలన నేను బాబూమహాశయు నెడఁబాసి దవ్వున

గా

నుంటిని. మంచిది! అనృత్యాది ద్రవ్యము పశ్చాత్తాపము లేక నేను వానిసేవయందు మనస్థితుఁ గాలవలయుట ధర్మము. కాని, నే వానిలోఁ జరింప కుండుటయేకాక యింకను వానికి సహాయ మొసంగుటకే ప్రయత్నించుచుంటిని. ఎవరట్టి వికటపుసమయంబున సమలక్షణ రోగధైర్యమును బ్రదర్శించి నా మానసంరక్షణ మొనరించియుండిరో వారి మేలు నింకటి విస్మృహాతయా! ఇట్టి విధంబుగను పెద్ద విచారము నా హృదయమునుఁ దలఁచఁదొడంగెను. దేవుఁడా! ఇట్టి మోహపుఁ దలంపనే నాకుఁ బోఁచి యుండినఁ దదనుసారము వర్తించుటకుఁ దేను ప్రయత్నించియుందునేమో!

బొంబాయి నగరమునుబోలు బహుళైశ్వర్య సమన్వితంబగు పట్టణమందు స్వాతంత్ర్యపూర్వకంబుగ నొక యౌషధాలయము స్థాపించుట ననుబోఁటి పడఁతికి కఠినకరమగు కార్యము.

ఆ యుద్యమప్రారంభమునకు మూఁడునాల్గువేలరూప్యముల యావశ్యకము గలదు. అంత యధికధనము నాయొద్ద లేని కారణంబున నాకృషి నాకుఁ గష్టసాధ్యముగఁ దోఁపఁదొడంగెను. తల్లి యాభరణములను విక్రయించుట యుచితముగ నొకటఁ దలంచితిని. కాని, నిరుపాయనై బాబూ మహాశయుఁడు పంపియుండిన వేయిరూప్యముల తోడనే యొక యౌషధశాలఁ దెఱచితిని. ఔషధాలయమునకు బాడుగ క్రిందను ఔషధమూల్యములక్రిందను తదితరోపకరణములకై గొన్నట యందును, వేయిరూప్యములను వెచ్చించితిని. ఇదియుఁగాక మూఁడు నాలుగువందలవఱకు ఋణముగూడ జేసితిని. వ్యాపారము సన్నియు దీని మూఁడునాల్గుమాసములలో ఋణవిముక్తనగుదునని నా యాశ. కాని, నాయాశ నిరాశయందుఁ బరిణతమయ్యెను. క్రమక్రమముగ నా ఔషధాలయమునకు రోగగ్రస్తులధికముగ నేతెంతురని నిశ్చయించుకొని యుంటిని. కాని యా కృషియం దనుభవహీనమగు కారణంబున నట్టుల గాఁదయ్యెను; ఋణము పెరుఁగుచువచ్చెను. ఈస్థితికి ప్రతీకారవిధి

యావశ్యకము. పలాని, డాక్టరుదొరసానిగారు చికిత్స జేయుటయందు మిగుల దక్షురాలని ప్రజలకు వెల్లడికావలయును. ఇద్దియుంగాక కొన్ని దినముల వఱకు చేతియందలి రొక్కమును వెచ్చించి రోగపీడితుల కుచితముగం జికిత్సలను జేయుచుండిన గొంత కాలమునకైన నాయుద్యమము బాగుగ నడచును. కాని, నే నన్ని తెఱంగుల నిస్సహాయురాలనైయుంటిని. దాన, నేనధికహాని బొందవలసివచ్చెను. తుదకు రమేశుని శాపవాక్యములు నా యెడల సార్థకములయ్యెనని యే చెప్పవచ్చును. ఆదుష్టుండు నాపైం బెక్కు నిందారోపణములను గావించుచు జనసామాన్యమునకు నాపై నసూయగలిగించుచుండెను. కాలేజీయందు నేనొక కుశాగ్రబుద్ధిగల విద్యార్థినిగం బరిగణింపంబడియున్నను డాక్టరీవృత్తియందుం నేను బ్రఖ్యాతిం బడయంజాలనైతిని.

నా వృత్తియందు సఫలతబడయంజాలకుండుటకుం గారణమేమి? నా శీలతాభావమేకదా! శీలసంవర్ధనము మానినీమణులప్రథమ-పవిత్ర కర్తవ్యము. జనసామాన్యమందు దననిపుణతను విస్తరింపం జేయందలంచిన శీలత్వములేనిదే యది సఫలీకృతము గాంజాలదు. తానెంత విదుషీమణియైనను నింగ్లాండునందుం బరీక్షోత్తీర్ణయై యెన్ని డిగ్రీలను సంపాదించియుండినను శీలతాభావమెన్నటికి సుయశమును జేకూర్పం జాలదు. కేవలమట్టి స్వభావాభావమువలననే నాస్థితి నాంటెటులం బరివర్తనమునొందెనో యద్దాని పునరుక్తిగావించుట యనవసరము. నాకుం గలిగియుండిన విద్యారూపగుణగర్వాతిశయంబున నేనన్యస్త్రీలనుమిగుల దిరస్కారదృష్టినిం జూచుచుండెడిదానను. కాని, తుదకు నన్నీశ్వరుండెల్లరకుం దిరస్కార పాత్రురాలినిగ నొనరించెను.

ఆసమయంబున నాయవస్థ వర్ణనాతీతముగ నుండెను. నాకష్టపరంపరల కంతము లేకుండెను. నాకు సహాయము—సలహా—ధైర్యమును జేయువారును జెప్పువారును లేకుండిరి. అన్ని తెఱంగుల నేను

నిరావలంబను-నిరాశ్రితను-నిరుపాయనైతిని. తండ్రిగారి యాశ్రయమున కేఁగుదమన్న వారు విరక్తులయి యుండిరి. ఇఁక నంబికాచరణమిత్రుఁడుగ లేఁడు. వానిసమీపమున కేఁగుటకు నాకుసాహసముగలుగకుండెను. అట్టి పరిస్థితియందు ధనాభావమువలన నా యౌషధాలయము నడవని చో నెటులనైన నుద్యోగము సంపాదించుకొనుటయే సముచితంబని తలంచి యాయోజన మనస్సునం దిడుకొని యుంటిని. ఒకనాఁడు నేనొక వార్తాపత్రికను జదువుచుంటిని. దానియందు "ఎల్. ఎమ్. అండ్ ఎస్. పరీక్షోత్తీర్ణయైన లేడీ డాక్టరు యావశ్యకత" యను ప్రకటనమువయి నాదృష్టి పడెను. నే నతియాతురత తోడను నుత్సుకతతోడను నా ప్రకటనమును జదువ నారంభించితిని. ఒక ధనశాలియగు సజ్జనుఁడు బొంబాయినగరమున నొక ధర్మవైద్యశాలను స్థాపించినటులను, దాని కొక లేడీడాక్టరు యావశ్యకత గలదనియుఁ దెలిసికొంటిని. తత్కాలమే నేనొక అప్లికేషను వ్రాసి నాయోగ్యతాపత్రము సహితముగ నా యౌషధాలయపు ముఖ్యకార్యదర్శికిఁ బంపితిని. ఈశ్వరుని కృపాతిశయంబున నాప్రార్థన మంగీకరింపఁబడెను. నేను తత్క్షణము నా వైద్యశాల నెత్తివైచి యా ధర్మవైద్యశాలయం దుద్యోగము చేయ నేగితిని. ఆ యౌషధాలయమందు స్త్రీవిభాగమునకు నేను ప్రథమ లేడీ డాక్టరుగా నియమింపఁ బడితిని. ఔషధములను గలిపియిచ్చుటకిరువురు స్త్రీలును నన్యకార్యములకయి మఱియొక స్త్రీయు నిరువురు శాలురును నా యధికారమందుఁ గలరు. ఆ యౌషధాలయము మిగులఁ బెద్దది. దానియందు స్త్రీపురుషబాలురను వివక్షతలేక యెల్లరు జికిత్సలను బడయఁగలరు. స్త్రీపురుషుల యౌషధాలయములు రెండు నొక యావరణమందే కలవు. కాని, వేర్వేఱుగ నుండెను. నా యధికారమందుఁగల యౌషధాలయమందు స్త్రీలును బిడ్డలును మాత్రమే చికిత్సలను బడయఁగలరు.

పురుష విభాగమందలి ప్రధాన డాక్టరు గా శాంతమందలి యొక సజ్జనుఁడు. వానికి స్త్రీవిభాగముపైన నధికారము గలదు. అంతఁ డింగ్లాండునకేగి గొప్పగొప్ప డిగ్రీలను సంపాదించి యుండెను. మఱియు భరత ఖండమందలి యొక సుప్రసిద్ధుడగు భిషగ్వరునియొద్ద నాయుర్వేదాధ్యయనమును జేసియుండెను. అతఁడు మిగుల శిష్టాచారుఁడు—శాంతి స్వభావుఁడు—నిరోగ్యుఁడు. పురుషవిభాగమం దాతఁడే కాక మఱి ముగ్గురు డాక్టరులు గలరు. నావలెనే యధికారమునకు లోఁబడి పని సేయుచుండిరి. ఆ యౌషధాలయమునందుఁ జికిత్సలను బడయు రోగపీడితులు మిగుల సంతుష్టులగుచుండెడివారు. ఔషధాలయమందలి యుద్యోగులెల్లరు సత్ప్రవర్తనులును బరోపకారతత్వమర్మజ్ఞులునై యుండిరి. అందఱికంటెఁ బ్రధాన డాక్టరున కధికప్రఖ్యాతి గలదు. అది వాని మార్దవము—దయ—ప్రకృతి—కర్తవ్య పరాయణతల పరిణామము. బొంబాయి నగరమందెల్లెడల వాని ప్రఖ్యాతి ప్రబలుచుండెను. ఔషధములుఁ గొనుటకు వచ్చు ప్రతివారితోడను మిగుల నమ్రతతోఁ బ్రవర్తించుచుండవలయునని మాకెల్లరకుఁ దఱచుగా నుపదేశించుచుండెడివాఁడు. వాని యాజ్ఞ నాకును యుచితముగఁదోఁచెను. నేను దదనుగుణ్యముగఁ బ్రవర్తించుటకు నిరంతరముఁ బ్రయత్నింపఁ దొడంగితిని. నేను ధర్మవైద్యశాలయందుఁ బనిచేయుటయొక గొప్పసౌభాగ్యవిషయముగ నాకు భాసించుచుండెను. నిర్వాహయోగ్య ధనార్జనమును జేయుచు దీనదుఃఖితుల యాశీర్వాదము లయాచితముగఁ బడయఁజాలుట నామహాద్భాగ్యము గాకుండిన మఱియేమి కాఁగలదు? అట్టివిధంబున బ్రజలకు సేవాశుశ్రూష లొనరించుచుండుటచే నా హృదయమం దేశాంతిసంతోషము లుత్పన్నంబులగుచుండెనో యవి యపూర్వములు. మానసిక క్లేశమువలన నాహృదయమత్యంత జర్జరీభూతమైయుండెను. కాని, యిప్పు డా యౌషధాలయమందుఁ

బనిసేయుచుండుటచేఁ గ్రమక్రమముగ నా మానసమునకు శాంతిలాభముగలుగఁ దొడంగెను. పాపక్షాళనమునకయి యిట్టియుత్తమమార్గము చేకూర్చఁగదా యని నేను దేవునకు పలుమారు మ్రొక్కసాగితిని. ఎవరి కృపావిశేషమున నా యీయవస్థాంతరము వెలువడెనో—నాకిట్టి యీయమూల్యలాభ మొదవుచుండెనో—వారి సత్ప్రవర్తనమునకు నా మానసంబున వేనవేలు ధన్యవాదముల నర్పించుచుంటిని. కాని, యీయుదారహృదయమహాభాగుని నామమెవ్వరికి? కొన్ని దినములు గడచెను. నెలలు గతించెను. కాని, నేను దెలిసికొనఁ జాలనైతిని. ఇతరోద్యోగుల కవశ్యము తెలిసియుండును. కాదు కాదు. ప్రధానడాక్టరునకుఁ దక్క తదితరులెవరికి వారినామము దెలియదనియే నే నూహించితిని.

* * * * * * *

నాఁడు రవివారము. శోభావంతమగు సాయంతనసమయము. సమయసుందరతను గాంచి నేను నా వాంఛను నిల్పఁ జాలనైతిని. వాయుసేవనార్థమును—మనోవిశ్రాంతినిబడయుటకును నేను "క్వీన్సు గార్డెను" వైపు పదుబయలు దేరితిని. చాలసేపటివఱకు నచట నంచరించుచుంటిని. తుదకుఁ బరిశ్రాంతనయి యొక సోఫా పయి గూర్చుంటిని. అచటినుండి జనసంతతులమును గోలాహల పరిపూర్ణమునగు రాజబాట బాగుగఁ గానవచ్చుచుండెను. నేనచట గూర్చుండియే యుంటిని. అంత నొకసజ్జనుఁడు భార్యాసమేతుఁడై యీమార్గమున నేగుచుండుట నేను గాంచితిని. వానివెంట నైదారేండ్ల ప్రాయముగల యొక సుందరాంగుఁడగు బాలుఁడు గలఁడు. ఆబాలుఁడు డాపుహస్తపు నంగుష్ఠమును బట్టుకొని నడచుచుండెను. మఱియు నొకవత్సరము ప్రాయముగల సుందర బాలుఁడొకండుఁగలఁడు. వాని నొకసేవకుఁడు తన భుజముపై నెక్కించుకొని యీ దంపతుల వెంట నేగుచుండెను. ఆ యువతి యసమాన సౌందర్యశాలిని. ఆమె ముఖమండలిపయిని మనోజ్ఞభవ్యంబులగు శోభా

పవిత్రతలు దీపించుచుండెను. ఆనజ్జనుఁడు మిగుల సుందర స్వరూపుఁడు. తేజస్వి. గభీరుఁడు. ఆతఁడు వేఱెవరునుగాదు. పం. కమలాకిశోరుఁడే! ఏసమయంబున నా సమ్ముఖమునుండి యా సుఖముగ్ధ పరివారము వెడలుచుండెనో యా సమయమున నాకా సుఖముకంటె స్వర్గసుఖము హేయముగ దోఁపఁ దొడంగెను. వారి స్థితిని గాంచినంతనే పవిత్రులను — సదాచార సంపన్నులను భగవంతుఁ డే విధంబున బరిపాలించునో, సదాచార దూరుల కెట్టిదుఃఖ మొడఁగూర్చుచుండునో, యాచిత్రము తత్కాలముననే నాహృదయపటమున చిత్రితమయ్యెను. నేనెంతయేనియు పరళతా పూర్వకంబగు యనురాగమును బ్రదర్శించి నన్ను వివాహమాడుటకు వానిని సానునయముగఁ బ్రార్థించియుంటిని. కాని, యతఁడు ధన్యతముఁడు. అతఁడేకపత్నీ వ్రతమును స్మరించి నా వైపున కొకపర్యాయ మేనియుఁ గుదృష్టిఁ బరికింపఁడయ్యెను. అట్టి సత్పురుషున కక్షయ సుఖప్రాప్తి గాకమఱుండిన మఱియెవరికి లభింపఁగలదు? నేనుగూడ వ్యర్థముగ నతి సుఖేచ్ఛయందుఁ జిక్కక, తల్లి యాదేశానుసారము వివాహమొనరించుకొనిన నే నిట్టిక్లేశమును గళంకము నేల పొందవలసి వచ్చును?

కమలా కిశోరుఁడును వాని పరివారమును నా దృక్పథమునుండి మఱుగుపడిన పిదప నేనట్టి యుద్వేగ జనిత స్థితియందు సోఫానుండి లేచితిని. తోఁటనుండి వెడలి గృహమునకు మగుడిపోవుటకు బాడుగ బండికై వెదకఁదొడంగితిని. అంత నొక విలక్షణఘటనము నాకంటఁ బడెను. మలినఖండ వస్త్ర ధారిణియగు నొకతె మార్గస్థుఁడగు నొక యాంగ్లేయుని సమీపించి భిక్ష యాచింపఁదొడంగెను. ఆ యాంగ్లేయుఁడదలించుచు వెడలిపోవుచును చుండెను. కాని, యాస్త్రీ యాచించుట మానదయ్యెను. వానిని పలుమాఱులు వేడుచు బాధింపసాగెను. ఆ భిక్షుకురాలి పరాధ్యమునుగాంచి యా యాంగ్లేయుఁడు కుపితుఁడై దన

చేతియందలి విలాస దండముతో దానిపైఁ బున మోదెను. ఆఘాతము వలన విహ్వలచిత్తయయి యా భిక్షుకురాలు గోలుగోలున దురపిల్ల సాగెను. అది కన్నీటిని దుడుచుకొనుచు నచటినుండి కదలి నా సమీపమున కేతెంచి నన్ను యాచింపఁ దొడంగెను. నాకు దానిపై మిగుల జాలి వొడమెను. దాని కేద్దియేనియు నొసంగు తలంపుతో నా జేబునందుఁ జేయిపెట్టితిని. అంతలో నాస్త్రీ నన్నాశీర్వదించినది. నే నా యాశీర్వచనముల నాలించినంతనే యాకంఠస్వరము మున్నొచటనో వినియుండినటుల నాకుఁ దోపసాగెను. నా కధికశంక వొడమెను. నేను బాగుగ దాని ముఖమువైపునకు నిదానించి చూడసాగితిని. నేను దానిని గుర్తించితిని. నాకింకను దానిపై నధికకరుణ జనించెను. నా జేబునుండి యర్ధరూపాయిని వెడలించి, "నీ పేరేమి" యని ప్రశ్నించితిని.

ఆస్త్రీ చాలసేపటివఱకు నిస్తబ్ధయయి నిలచెను. తన నామము వెల్లడించుట కామె కిష్టము లేకుండెను. కాని, ధనలోభము నామె సంవరణము జేసికొనజాలక, "రేణుక" యని బదులు పలికెను.

నేను:—ఆనృతమాడకుము! నిజమును వచియింపుము. నీ పేరేమి? నీవు నిక్కమగు నామమును దెలిపిన నీకొకరూప్యము లభింపఁ గలదని పలికితిని.

నాపలుకుల నాలించినంతనే దానినోట మాటలూరెను. అది కన్నులనీరు నింపుచు నా నామము. "తార" యని బదులువలికెను.

ఆమె దైన్యావస్థనుగని నేనధిక వ్యధిత నైతిని. ఆమెకొక రూప్యమొసంగి, "నీవు నన్నెఱుంగుదువా?" యని మరలఁ బ్రశ్నించితిని.

నాపలుకుల నాలించినంతనే యామె మిగుల విస్మితయయ్యెను. మఱియు నిదానించి నా మోమువంకఁ బరికింపఁదొడంగెను. నన్ను గుర్తించినతోడనే యామెకు దుఃఖము పొంగి పొరలివచ్చెను. ఆమె నా చరణ

ములవంబు దనశిరమునిడి, “లవంగలతా! నే ననంతాపరాధిని. నన్ను క్షమింపుము. నా పాపకృత్యములకుఁదగు ప్రాయశ్చిత్తము నాకు లభించియున్నది. నన్ను మన్నింపుమని పలుమఱు నిన్ను వేఁడుచుంటిని. దాన, నా యవసాన కాలమందైనను నా హృదయమునకుఁ గొంత శాంతి చేకూరఁ గల” దనెను.

నేను గొంతదిగ వెనుకకుఁ దొలఁగి, “తారా! ఎవరు నీ కృత్యములకిట్టి ప్రతిఫలము నొసంగి యుండెనో, యా సర్వశక్తియుతుఁడును బరమ న్యాయమూర్తియునగు పరాత్పరుని క్షమార్పణను వేఁడుకొనుము. వాని దివ్యనామ సంస్మరణమువలన నీకు శాంతిలభింపఁగలదు. మంచిది! మఱియైదు రూప్యముల నొసంగుచుంటిని. తీసికొనుము. ఈశ్వరుని శరణు వేఁడుము.

ఇవ్విధంబున బలికి మఱి యైదు రూపాయిల నామెకొసంగి నేనొక యద్దెబండిపై నాగృహమునకుఁబోయి చేరితిని.

గృహమునుచేరి విశ్రమించుటకొఱకు పర్యంకముపయిఁ బరుంటిని. తార కొదవియుండిన కారుణ్య జనకస్థితి—దైన్యావస్థ నా కన్నెదుటఁ బొడకట్టఁ దొడంగెను. నేను విహ్వాల చిత్తనైతిని. ఏ సమయంబున దార వీఁపుపై వేత్రాఘాతము దగిలెనో యపుడామె హృదయమెంత వ్యథనొంది యుండెనో యను విచారమే నా మానసమున బలుమాఱులు బుట్టుచువచ్చెను. ఆమె యవస్థ యత్యంత శోచనీయమై యున్నది. అట్టి దుస్థితి ననుభవించుటకుఁ దగిన కృత్యములనే యామె గావించియుండెననుట కెట్టి సందియమును లేదు. ఆమె పయి నాకెంత విశ్వాసము గలిగియుండెడిది! కుతంత్రములను బన్ని యామె నా సర్వనాశ మొనరించునని కలనేనియుఁదలంపనైతిని. కాని, తుద కామె నన్ను బూర్తిగవంచించి, నా సుఖమయ జీవనమును గలుష పూరితముగను నశాంతిమయంబుగను జేసివైచెను. నిక్కంబరయ నే

నామెకుఁ బ్రత్యుపకార మొనరింపకుండుట కంత శక్తిహీనురాలను గాను. కాని, యీపరమేశ్వరుఁడు దయాంతరంగుఁడయి నాకట్టి హేయబుద్ధి నుదయింపఁ జేయఁడయ్యెను. మఱియు నవసరము గలిగి నపుడెల్ల నా హృదయాక్షేత్రమందుఁ గోధమనెడి నూతనాంకురమునకు బీజమును నాఁటుచువచ్చెను. ఈశ్వరునియందున్యాయము లేదు. గానినెయొద్ద పాపపుణ్యంబుల లెక్కయే లేదు. ఇట్టి విధంబులగు ప్రలాపము లప్పుడప్పుడు బ్రహ్మధర్మానురాగిణీ పత్రికయందు వెలువడుచుండెడివి. కాని, యవి యన్నియు మిథ్యలని నేఁడు దెలిసికొంటిని. నేనట్టి యశాంతిమయక్లేశముల ననుభవించుచుంటినో, యవి నా ప్రత్యక్ష పాప ఫలితములు. నన్నొక ఘోరవిపత్తియందుఁ జిక్కఁజేసి తార యధికసుఖము ననుభవించుచుండెనని నే నూహించితిని. కాని, యదియు మిథ్యయయ్యెను. ఈశ్వరుఁ డామెకగత్యముగు దానికంటె నధికదండన మొసంగియుండెను. నిస్సహాయురాలగు తారభిక్షావృత్తివలన నుదరపోషణము జేసికొనుచుండెను. ఇంతియకాక పైపెచ్చు ప్రజల వేత్రాఘాతములకు గుఱియగుచుండెను. తార కాదవియుండిన యీ విచిత్రగతిని గాంచి, యామె దైన్యావస్థనుదలంచి నాహృదయము సహజముగఁ బ్రకాశమానమయ్యెను. నానేత్రములు దెఱవఁబడెను. ఏ పరమాత్ముని చైతన్యజ్యోతివలననీప్రపంచము—ఈబ్రహ్మాండము ప్రకాశమానమగుచుండెనో యా సచ్చిదానందుని శరణుజొచ్చుటకంటె నితర తరుణోపాయము లేదని నాకు పరిజ్ఞానము గాఁదొడంగెను. దీనులు—దరిద్రులు—అంధులు—అనాథులు—అంగహీనులు మున్నగు నశక్తజనులపై దయగలిగియుండుటవలననే జీవనసాఫల్యము గలుగఁ గలదని నేను నిశ్చయించుకొంటిని. నాయెడ నత్యంతాపరాధ మొనరించియుండిన తారకు నాఁడుకోలఁది గొప్పయుపకార మొనర్చి నామానసము మిగుల సంతుష్టియు స్వస్థతయు నొందెను. ఆ నాఁటినుండియు

నట్టి సుఖప్రాప్తికయి యత్నించుటకుఁ గృతనిశ్చయనై తదనుసారము దీనులకు—దుఃఖితులకు యథాశక్తి సాయపడఁదొడంగితిని.

కారకారణమున నాకు సర్వనాశమొదవెను. ఆనాఁడామె యవస్థనుగాంచి, పరోపకారగూఢతత్త్వమును నేను గ్రహింపఁగలిగితిని. ఆ నాఁటినుండియు నౌషధశాలయందలి నా కార్యప్రణాళికయందధిక వ్యత్యాసము సంభవించెను. నేను రోగగ్రస్తుల నధికశ్రద్ధఁ జూడఁదొడంగితిని. నా స్వాంతవ్యయమును గొంతతగ్గించి యనాథదీనులకు సాయపడ నిశ్చయించుకొంటిని. అనతికాలములోనే పలాని యౌషధాలయమందలి లేడీడాక్టరు మిగుల దయాళువనియుఁ గడుజాగరూకతతో రోగులకుఁ జికిత్స జేయుచుండెననియు, నానగరమందును జుట్టుపట్టుగ్రామములయందును నాప్రఖ్యాతి ప్రబలెను. ఇఁక నేమికలదు? ఔషధాలయమందు వ్యాధిగ్రస్తులసంఖ్య వృద్ధికాఁదొడంగెను. అట్టి యభివృద్ధినిగాంచి, మా యౌషధాలయపు బ్రధాన డాక్టరధిక ప్రసన్నుఁడయ్యెను. ఎవరి యుదారబుద్ధి నాయౌషధాలయము స్థాపింపఁబడెనో—ఎవరి నామము నాకంతదనుకఁ దెలియదో యా సజ్జనునకుఁ గలిగిన సంతసమునకు మేరయే లేకుండెను.

నేను దారను గలసికొనిన యాఱుమాసములకుఁబిదప మధ్యాహ్నము మూఁడుగంటలవేళ నే నౌషధాలయమందుఁ గూర్చుండి నేమియో వ్రాయుచుంటిని. అంత నాకస్మికముగ శస్త్రచికిత్సాలయమున కరుదెంచుమని బ్రధానడాక్టరు నాకు కబురంపెను. నేను వెంటనే శస్త్రప్రయోగ సమయోచితంబులగు వస్తువులను దొడిగి యా గదిలోనికేగితిని. అచట నేనొక భీషణదృశ్యమును బరికించితిని. ఒక మనుజుఁడు ట్రాంబండిక్రిందఁబడి మిక్కిలి గాయబడియుండెను. వాని వెన్నెముకలు నుగ్గయియుండెను. అతఁడొక మంచముపైఁ బడియుండి యంత్యసమయమును బ్రతీక్షించుచుండెను. వాని సమీపమున నొక

నైరోపియన్ పోలీసు యినస్పెక్టరు నిలుచుండి వైద్యశాలడాక్టరుతో నా దుర్ఘటన మిటుల వర్ణించుచుండెను:—

"ఇతఁడు సారాయి మైకమువలన మత్తుఁడయి యూఁగాడుచు రోడ్డువయిని బోవుచుండెను. అంత నొకటాంగాబండి వీనిమీఁదుగా వెడలిపోయెను."

ఇంతమాత్రపు సమాచారము నెఱింగించి యాయినస్పెక్ట రచట నుండి వెడలిపోయెను. తదనంతరము నేను వానికిఁ గ్లోరోఫారం వాసన జూపించి మూర్ఛాగతునిగ నొనరించితిని. వైద్యశాలడాక్టరు వాని కాహ స్నస్థానమున శస్త్రప్రయోగమును గావించెను. విధిపూర్వకంబుగఁ జికిత్సనంతయు జరపి వానిగాయములపైఁ గట్టుకట్టెను. మఱియొక డాక్టరు సాయంబున నతఁడు వేఱొకగదిలోనికిఁ గొనిపోఁబడెను. అంతదనుక నతఁడు మూర్ఛావస్థయందేకలఁడు. కొంతసేపటికి వానికిఁ జైతన్యము గలిగెను. అతఁడు నేత్రములదెఱచి విస్మయకారకదృష్టి నలుదెసలఁ బరికింపఁదొడంగెను. వానికిఁ దెలివికలిగెను. కాని, జీవించు నాశలేదు. వానివస్త్రములన్నియుజినిగి మలినభూయిష్ఠములైయుండెను. వానిశిరోజములు శ్మశ్రువులు బాగుగఁ బెఱిగియుండెను. వానిదేహమునుండి యొకవిధంబగు దుర్గంధము వెడలుచుండెను. వానిశరీరము కంపించుచుండెను. ఘోరయాతాంతివలనను, దారుణవ్యధవలనను వానిహృదయము విదీర్ణమగుచుండెను. వానికత్యంతశోచనీయావస్థ గలుగుచుండెను. ఒకప్పుడు తెలివిగలిగిన మఱియొకప్పుడు మూర్ఛాగతుఁడగుచుండెను. వానిస్థితిని బరికించి నాహృదయము దుఃఖపూరితమయ్యెను. ఒకపర్యాయ మతఁడు చాలసేపటివఱకు నిస్తబ్ధుఁడైపడియుండెను. మరల నొక్కమాఱుగఁ దుళ్లిపడి విలపింపఁదొడంగెను. అతఁడధిక ప్రయత్నమున నొక్కొకమాట గలుపుకొని, "మీరు నన్నేల కాపాడితిరి? నా జీవనము నా కత్యంతభారమైనది. నేనాత్మహత్యకుఁ బ్రయత్నించితిని.

కాని, నే నిపుడధికవ్యథకుఁ బాలైతిని. నన్ను గాపాడఁ బ్రయత్నింపకుఁడు. అయ్యో! నాకు విషము నొసంగుఁడు. నాకు శీఘ్రముగ నంత్యము కాఁగలదు."

ఇవ్విధంబున బలుకుచు దీర్ఘనిశ్వాసలను బరిత్యజింపఁదొడంగెను.

వానిపలుకులనాలించి నాకు మిక్కిలి కరుణజనించెను. కాని, వానికి విషమొసఁగుటకు గాని, శీఘ్రముగ స్వస్థతఁగూర్చుటకుగాని మేమసమర్థులము. ఆమనుజుఁడు పలుమాఱులు నా మొగమువంక దిలకింపసాగెను. నేను చాలసేపటివఱకతఁడు నావైపున కటులేల పరికించుచుండెనని తలపోయసాగితిని. కాని యేమి కారణమును నేను దెలిసికొనఁ జాలనైతిని. అపుడతఁడు నా విస్మయవ్యంజక ముఖమును గాంచి నన్నధికకాలము దనుక సందేహమందుఁ జిక్కఁజేయలేదు. అతఁడు కాతరస్వరంబుతో, "లవంగలతా! నీవు నన్ను గుర్తింపఁజాలకుంటివి. ఎవఁడు నీ కనంతాపరాధముల నొనరించియుండెనో-యానీచరమేశుఁడు వీఁడే. నీవు వీనిని క్షమించెదవా? ఈశ్వరుఁడు నా కృతపాపముల కెట్టి యుచిత దండనమొసంగియుండెనో దానిని నీవు ప్రత్యక్షముగఁ గాంచుచుంటివికదా" అనెను.

రమేశుని వచనంబులనాలించి నేనును డాక్టరును నధికాశ్చర్యాన్వితులమైతిమి. డాక్టరు వానిఱొమ్మపైఁ జేయియునిచి, "రమేశా! నీవు మెడికల్ కాలేజీయందుఁ జదువుచుండిన కాలమున నీవిషయమున నేనేభవిష్యద్వాణిని బలికియుంటినో యది నీకిపుడు తార్కాణమయ్యెఁగదా? సురాసేవితుల నెచటనైనను సురక్షితులనుగఁ గాంచియుంటిమా?" అనెను.

రమేశుఁడు కనులుమూసి చాలసేపటివఱకు మిన్నకుండెను. అతఁడు మరల, "లవంగలతా! నన్ను క్షమింపుము. క్షమించితివని నీ నోట బలుకుము. అపుడు నాకు శాంతిలాభ మొదవఁగలదు. నే నధిక

ముగ మాట్లాడజాలను. అశక్తుఁడను. అవసానకాలంబున నాకు శాంతి ప్రదానమొనంగుము. ఇయ్యదియే నాప్రార్థన" మనెను.

రమేశచంద్రునట్టి కారుణ్యజనితపరిస్థితియందుఁ గాంచి నాహృదయము ద్రవీభూతమయ్యెను. నాకు వానిపై మిక్కిలి దయగలిగెను. వానియపరాధములు క్షమ్యములు గాకుండినను,-విస్మృతినొందశక్యము గానివైయుండినను నేను వానిని క్షమింపక నిలువఁజాలనైతిని.

నేను:- రమేశబాబూ! నేను నీయపరాధములను క్షమించితిని. నీవిపుడు పరమన్యాయమూర్తియునంతర్యామియునగుపరాత్పరునిసంస్మరింపుము. ఎవరు నీయపరాధముల కనురూపదండన మొసంగియుండెనో—యాతఁడే నీకు శాంతిని జేకూర్పఁగలఁడని పలికితిని.

రమేశుని నేత్రములనుండి యశ్రుజలము ప్రవహించుచుండెను. అతఁ డధికకష్టంబున-"నిపుడంత్యసమయమందుఁ గమలాకిశోరుని సందర్శనముగూడ నాకు లభించిన నేను వానినిగూడ క్షమార్పణను వేఁడుకొందును. బ్రహ్మధర్మానురాగినీపత్రికయందు వానిని మిగుల దూషించియుంటి" ననెను.

రమేశుని వచనంబులనాలించి డాక్టరు మిగుల విస్మితుఁడయ్యెను. "భగవంతుని కృపావిశేషమున నీవింకను బదిపదునైదునిమిషములు జీవించియుండిన వారి సందర్శనలాభము నీకిపుడు కలుగగలదు. తన వితరణగుణమువలన నీధర్మశాలను స్థాపించిన కృపాఫలిత మాయుదారచేతస్కునిదే. మఱియు నాగపురమందలి యొక సజ్జనుఁడు కొంతవ్యవధిలో నీయౌషధాలయమందలి రోగగ్రస్తుల ఫలవివరణ మెఱుంగుట కేతేరనుండెను. వారివెంటఁ గమలాకిశోరమహాశయుని శుభాగమనమును గలుగును."

డాక్టరు వచనములనాలించి నేనుగూడఁ జకితనైతినని నుడువ నగత్యము లేదు. అన్నిదినములవఱకు నాకా యౌషధాలయాధికారి

నామము దెలియదాయెను. ఒకటిరెండుమాఱులు లావిషయమును దెలిసికొనుటకుఁబ్రయత్నించియుంటిని. కాని నాప్రయత్నములన్నియునిష్ఫలములయ్యెను. అట్టి పరిస్థితియందు నౌషధాలయాధ్యక్షుని చిరపరిచితనామము నాలింప నాకు మిక్కిలి సుఖసంతోషము లొదవెను. మా పాఠకులు విస్మృతిఁ జెందియుండరు:—"కమలాకిశోరుఁడెపుడు నా ప్రార్థన నమాన్యతగావించెనో యపుడు తుదకు నేను వానికి దాసినై యుండిన నదియు నా సౌభాగ్యమే యని తలంచితిని. ఇపుడు నా మనోరథమేదియో యొకరూపంబున బూర్ణమొందుటనుగాంచి నాకధిక హర్షముజనించెను. నే నుల్లసితను గాఁదొడంగితిని. అంతఁ గమలాకిశోరుని శుభాగమనమయ్యెను. వాని వెంట నిరువురువృద్ధసజ్జనులును నే డెనిమిదియేండ్ల బాలుఁడొకఁడును గలరు. ఆ వృద్ధపురుషులిరువురిలో నొక మహాభాగుఁడు కాషాయాంబరములను ధరించియుండెను. రెండవ వృద్ధుఁడు సాధారణవస్త్రములను దొడిగియుండెను. కాషాయవస్త్రధారియగు వృద్ధుఁడే తెంచినతోడనే రోగుల గదులయందుఁ బ్రవేశించెను. వానియనుచరులు వానిని వెంబడించిరి. వారలు రోగుల సమీపమున కేగి వారి వ్యాధిసంబంధమగు ప్రశ్నములను గావింపఁదొడంగిరి. రోగపీడితులతో ధైర్యప్రదంబులును సంతోషదాయములునగువచనంబుల బలుకుచు వారికి నాశఁగొల్పుచుండిరి. మఱియు భగవంతుని వాస్తవికస్వరూపమును వర్ణించి యాదయామయుని ధ్యానమందుఁ దత్పరులై యుండుట కుపదేశమొసంగుచుండిరి. రోగుల ప్రకృతికిలాభమొదవునట్టి ఫలమును వారి జ్ఞానబోధనావితరణమువలన గలిగింప సాగిరి.

ఇట్టివిధంబున నొక్కొక వ్యాధిగ్రస్తుని వృత్తాంతమును దెలిసికొనుచు నావృద్ధమహాశయుఁ డనుచరసమేతుఁడై రమేశుఁడు శాంతి ననుభవించుచు నంతిమసమయమును బ్రతీక్షించుచుండినగదిలోనికే తెంచిరి.

రమేశచంద్రుని విపన్నావస్థను దిలకించి, యెల్లరదేహములు గగుర్పా టునొందెను. వారలుశయ్యను మిక్కిలి దాపించి వానిని బాగుగఁజూడ దొడంగిరి. ప్రధానడాక్టరును సమీపమునసేకలఁడు. అతఁడు రమేశు నితో, "రమేశబాబూ! ఇటుచూడుము. పండితకమలాకిశోరుత్రిపాఠీ మహాశయులు విచ్చేసియుండిరి" యనెను.

రమేశుఁడధికకష్టముతన దనదృష్టి కమలాకిశోరునివైపునకుఁ బ్రసరింపఁజేసి, "త్రిపాఠీమహాశయా! నన్ను క్షమింపుము. బ్రహ్మధర్మా నురాగినీపత్రికయందు మిమ్ముబోలు నుదారచేతస్కధర్మపరాయణ వ్యక్తిపయి వ్యర్థముగ సమాలోచనములను గావించియుంటిని. నాకు ఘోరసంతాపము గలుగుచున్నది. ననుబోలు నీచుని—మరి తాత్మునినోట వెడలు దురాలాపములు ఫలప్రదములు కాఁజాలవు. అయినను నిరంతరము మీకు క్షేమముల నొడఁగూర్ప నీశ్వరుని బ్రార్థించుచుం టి" ననెను.

రమేశచంద్రుని పలుకులనాలించియు వానిశోచనీయావస్థను బరి కించియుఁ గమలాకిశోరుని నేత్రములశ్రుపూరితములయ్యెను. అతఁడు రమేశుని మస్తకమున దన చేయినునిచి, "సోదరా! మిన్నకుండుము. భగవంతుని ధ్యానింపుము. ఆ దయామయుఁడే నీ యపరాధములను మన్నింపఁగలఁడు. నా తలంపునందు నీవు నాకెట్టి యపరాధమును గావింపకుండినను నీ సంతోషార్థము నేను నీ యపరాధములను క్షమిం చితి" ననెను.

కమలాకిశోరుని వాక్యము తుదిగొనినంతనే కాషాయవస్త్రధా రియగు వృద్ధుఁడు రమేశునితో, "రమేశబాబూ! నీవు నన్ను గుర్తించితివా? నేను నాగపురమందలి పద్మనాభుఁడను వకీలును. కాని, నన్నిపుడు గృహత్యాగియగు సన్న్యాసిగఁదలంపుము. నీవు సన్మార్గమున బ్రవర్తించుటకును సదాచారసంపన్నుఁడవయి మెలంగుటకును నే నెన్ని

[illegible] ధ్యానించుచుంటివి. కాని, నీ చింతయైనను నీపలుకుల పై ధ్యానముంచకపోతివి. ఇటువంటి నీకిట్టి దుస్థితి సంభవించినది. ఈశ్వరుఁడే [illegible] నిను [illegible] ముకానొకవిహంగము పేరనీయు మానవు[illegible] కార్యము సర్వమునీయు నీవు తలచుచుంటివి. కాని యీశ్వరుని [illegible] సర్వప్రాణులను బలిపెడి యెంత సూక్ష్మ [illegible] తెలిసికొనలేవో [illegible] తెలిసియుండును. మంచిది! గతము [illegible] ఈశ్వరుని ధ్యానించుచుయుండే నీకు క్షేమము [illegible] అనెను.

[illegible] దుఃఖించియుండెను. ఆత నతిథి [illegible] “పెద్దలు మహాశయులారా! నన్ను క్షమింపుఁడు, నే [illegible] మిమ్మెల్లర నిచటఁ గాంచినంత మఱియు గత పు [illegible] స్మృతిగోచరమగుచున్నవి. నా హృదయ మంతయు ఘోరమగు శాంతి [illegible] చున్నది. దేనివలన యీ శాంతి తొలఁగిపోవునో — [illegible] — మోక్షపథమున దగ్గిఱగుఁడనుగాఁ జాలుదునో యట్టి [illegible] నన్నను గ్రహింపుఁ” డనెను.

[illegible] విని యెల్లర హృదయములు కరుణారస ప్రపూరితములయ్యెను. అప్పుడు సాధారణ వస్త్రధారియగు రెండవ వృద్ధ సజ్జనుఁడు [illegible] “[illegible]! మనస్సును జలింపనీయకుము. హృదయమును [illegible] ధైర్యము [illegible]. నేను నీకొక హితమును బోధించెదను. దానివలన నీ హృద్గత యీ శాంతి తొలఁగిపోఁగలదు. నీవు [illegible]. [illegible]! నీవు నా పలుకులను మన్నించుటకు సంసిద్ధముగ నుంటివా? యని” ప్రశ్నించెను.


[illegible] కంపిత్వదృష్టి నా వృద్ధుని వైపునకుఁ బరికించి,— “ఎవరు? [illegible]? అహా! మీరా? మీ [illegible] నాకధిక [illegible] గలవు! నేను మీ యాజ్ఞను పాలించెద” ననెను.

బాబూ యంబి [illegible] —
నీవవసానకాలమందు [illegible]
డవేని మా యొల్లరసమక్షమున [illegible] స్వీకరి[illegible]
ఆమె నీవలన వంచింప[illegible]
తనకరముతో నీపాదముబను వేష్టించి[illegible]డెను. [illegible]
స్వీకరింపవైతివి. తత్కారణంబున [illegible]
యుండెను. ఇపుడు [illegible]
అప్పుడే మీరాయిరువురను సుఖశాంతు[illegible].

బాబూమహాశయుని వాక్యము[illegible]
తము గలిగెను. రమేశుని [illegible]
గ దృగ్గోచరము గాఁదొడంగెను. [illegible]
ననమర్థుఁడగుచుండెను. అతఁ[illegible]
త—మే” యనెను.

అంత బాబూమహాశయుఁడు [illegible]
నీవుగూడ నా ప్రార్థనను [illegible]. నా [illegible]
చితములుగావు. [illegible]
దికాదు. నీకుఁ బతిగను కోరిక నాకు [illegible]
త్తలంపయినను నావ్యాదయము[illegible]
మితిమీరిన కారణంబున—నీ మానసు[illegible]—నీ [illegible]
నగుపతినగుట నాకు సంభవించెను. నీవు [illegible]
వానిని నీవు పతిగా స్వీకరింపుము. [illegible]
రము సుఖవంతులము కాఁగలము!

ఇవ్విధంబునబలికి బాబూమహాశయుఁడు [illegible]
రమేశుని చేతియందిడెను. ఆసమయంబున నాస్థితి “[illegible]
[illegible]ధుని” భంగి యయ్యె[illegible]



ముసకుఁ జూపితిని.—రమేశుని చేతికందిచ్చితిని. కుశలుఁడగు చికిత్సకుఁడు శరీరమందు నాటుకొనియుండిన కంటకము నెట్టియుక్తి వెడలించునో, యట్టి విధంబుననే బాబూమహాశయుఁడు మదీయహృదయ పీడిత కంటకము నొక్కమాఱుగఁ బెకలించివైచెను. ఆసమయంబున నేనొక మహాయంత్రిణమునుండి విముక్తిబడసినటుల నాకుఁదోఁచెను. నానేత్రములనుండి యనర్గళాశ్రుధార ప్రవహింపఁదొడంగెను. బాబూమహాశయుఁడు తమవెంటనుండిన బాలుని నా నికటమునకుఁ గొనివచ్చి, "యీబాలుఁడు నీ పుత్రుఁడు. మధుసూదనుఁడు. నేఁటిదనుక నేను వీనిని నా పుత్రునిగభావించి పాలించితిని. పోషించితిని. పిన్ననాఁటినుండియు వీనిని శాంత—సుశీల—ధర్మ—విద్యా—కర్తవ్యపరాయణునిగ నొనరించుతలంపుతో, నీమధ్యనే కమలాకిశోరుమహాశయుని యధీనపఱచి యుంటిని. ఇఁక నీవు వీనిని సంరక్షించుకొను" మనెను.

పుత్రుని గాంచినంతనే నా హృదయము దుఃఖ ప్రపూరితమయ్యెను. దేహము పులకించెను. ఉదరజాతుఁడగు నిజపుత్రుని కేవలము లోకనింద భీతిచే—నేఁటిదనుక వాని వైపునకుఁ గృపాకలితాపాంగములనైన నేను బరికించి యెఱుంగ. వాని నాకస్మికముగ నా యంతికమునగాంచి, వాత్సల్యప్రేమ నధీరనైతిని. నిశ్శంకమనస్కనై వానినెత్తి నా హృదయముతోఁ జేర్చుకొంటిని.

కాషాయ వస్త్రధారియగు వృద్ధుఁడు నా జనకుఁడేయని మా పాఠకులు తెలిసికొని యుందురు. నా తండ్రిగారి ప్రశాంత వేషమును గాంచియు, పీయూషపరిపూర్ణవచనంబులనాలించియు, నేనుజాగ్రితనొందితిని. భక్తిశ్రద్ధావేశంబున నానేత్రము లశ్రుపూరితములయ్యెను. నేను వారి చరణములపై నా మస్తకమునిడి. "నాయనగారు! నన్ను క్షమింపుఁడు ...మీరు సకల ప్రయత్నములను నా పాపక్షాళనమునకయి—"

ఇఁక నే బలుకజాలనైతిని. నా కంఠము రుద్ధమయ్యెను.

విర్ధంబులని బోధించియుంటివి. కాని, నీ వించుకయినను నాపలుకుల పై ధ్యానముంచవైతివి. తుదకు నీకిట్టి దుస్థితి సంభవించినది. ఈశ్వరుఁడే పదార్థమును గాదనియుఁ బాప మొకానొకవిహంగము పేరనియు మనము భావించు కార్యమే సత్యమనియు నీవు తలంచుచుంటివి. కాని యీశ్వరుని సమక్షమున పాపపుణ్యంబులను దెలిపెడి యెంత సూక్ష్మ మగు లెక్కఁగలదో యిపుడు నీకుఁ దెలిసియుండును. మంచిది! గతము గడచిపోయెను! ఇప్పుడీశ్వరుని ధ్యానించుటయందే నీకు క్షేమము గలదు" అనెను.

రమేశుని యుపదేశవాక్యములు మిక్కిలి బాధించియుండెను. ఆత డధిక వ్యాకులత్వముతో, "వకీలు మహాశయా! నన్ను క్షమింపుఁడు. నే నధికముగఁ బలుకఁజాలను. మిమ్మెల్లర నిచటఁ గాంచినంత మఱియు గత పాపకృత్యము లొక్కటొక్కటిగ నాకు స్మృతిగోచరమగుచున్నవి. నాహృదయ మంతయు ఘోరయశాంతి యుదయించుచున్నది. దేనివలన యశాంతిఁ దొలఁగిపోవునో — పాపము నశించునో — మోక్షపథమందగ్రేసరుఁడనుగాఁ జాలుదునో యట్టి యుపదేశమొసంగి నన్ననుగ్రహింపుఁ" డనెను.

రమేశునివాక్యములను వినిన యెల్లర హృదయములు కరుణారస ప్లావితములయ్యెను. అపుడు సాధారణ వస్త్రధారియగు రెండవ వృద్ధ సజ్జనుఁడు వానితో, "రమేశచంద్రా! మనస్సును జలింపనీయకుము. హృదయమునందు దుర్బలతను జేరనీయకుము. నేను నీకొక హిత మును బోధించెదను. దానివలన నీహృద్గత యశాంతిఁ దొలఁగిపోఁగలదు. నీవు సుఖవంతుఁడవగుదువు. ఏమి! నీవు నా పలుకులను మన్నించుటకు సంసిద్ధముగ నుంటివా? యని" ప్రశ్నించెను.

రమేశుఁడు కించిత్తీక్ష్ణదృష్టి నావృద్ధుని వైపునకుఁ బరికించి,—"ఎవరు? బాబూ అంబికాచరణమిత్రులా? అహో! మీరా? మీపయి నాకధిక భక్తివిశ్వాసములుగలవు! నేను మీయాజ్ఞను బాలించెద" ననెను.

బాబా యంబికాచరణములకు దండప్రణామము సంక్షిప్తస్వరంబుగ— నీవవసానకాలమందు నిక్కముగ వాస్తవికసుఖశాంతుల నర్థింపుచుండ వేని మా యెల్లరసమక్షమున బహిరంగముగను నిశ్చయముగ స్వీకరింపుము. ఆమె నీవలన వంచింపఁబడి తన ప్రాణము నొసంగియున్నను తనశిరముతో నీపాదములను వేష్టించియుండెను. కాని నీ వామెను స్వీకరింపవైతివి. తత్కారణంబున భగవంతుఁడు ఇక్కట్టి దండన మొసంగియుండెను. ఇపుడు సత్యాంతఃకరణముతో నీ వామెను స్వీకరింపుము. అప్పుడే మీ యిరువురకు సుఖశాంతు లబ్బఁగల నమ్మకము.

బాబామహాశయుని వాక్యములనాలించిన మాకెల్లరకును విస్మితము గలిగెను. రమేశుని నిస్తేజముఖమందు [illegible] నేత్రములగ దృగ్గోచరము గాఁదొడంగెను. అతఁడు సంభాషించుటకు మరల నసమర్థుఁడగుచుండెను. అతఁ డస్పష్టస్వరంబుతో, "నాకు-సం-మ్మ-త-మే" యనెను.

అంత బాబామహాశయుఁడు నావైపునకుఁ దిరిగి, "లలితా! నీవుగూడ నా ప్రార్థనను మన్నింపుము. నా పలుకులెంతమాత్రము ననుచితములుగావు. మనము గావించుకొనియుండిన వివాహము నిజమైనది కాదు. నీకుఁ బతినగు కోరిక నాకు స్వప్నమందేని ములేదు. అట్టి తలంపయినను నాహృదయమందెన్నఁడుదయించి యుండలేదు. కేవలము మిత్రప్రేమ కారణంబున—నీ మానసరక్షణార్థము—నీ తండ్రి ప్రార్థనమేరకు నగుపతినగుట నాకు సంభవించెను. నీవు సత్యస్వరూప పతి గనుగొనుము. వానిని నీవు పతిగా స్వీకరింపుము. దాన, నీయాత్మకు శాంతి కలుగును. మేమిర్వురము సుఖవంతులము కాఁగలము!

ఇవ్విధంబునబలికి బాబామహాశయుఁడు నా కరమును బట్టుకొని రమేశుని చేతియందిడెను. ఆ సమయంబున నాస్థితి "కింకర్తవ్యతాప[illegible]ధుని"భంగి యయ్యెను. మూర్ఛితముగ్ధతోడంగూడిన నాశరీరము కంపిం

దునకుఁ జూపితిని.—రమేశుని చేతికందిచ్చితిని. కుశలుఁడగు చికిత్సకుఁడు శరీరమందు నాటుకొనియుండిన కంటకము నెట్టియుక్తి వెడలించునో, యట్టి విధంబుననే బాబూమహాశయుఁడు మదీయహృదయ పీడిత కంటకము నొక్కమాఱుగఁ బెకలించివైచెను. ఆసమయంబున నేనొక మహాయంత్రణమునుండి విముక్తిబడసినటుల నాకుఁదోఁచెను. నానేత్రములనుండి యనర్గళాశ్రుధార ప్రవహింపఁదొడంగెను. బాబూమహాశయుఁడు తమవెంటనుండిన బాలుని నా నికటమునకుఁ గొనివచ్చి, "యీబాలుఁడు నీ పుత్రుఁడు. మధుసూదనుఁడు. నేఁటిదనుక నేను వీనిని నా పుత్రునిగభావించి పాలించితిని. పోషించితిని. చిన్ననాఁటినుండియు వీనిని శాంత—సుశీల—ధర్మ—విద్యా—కర్తవ్యపరాయణునిగ నొనరించుతలంపుతో, నీమధ్యనే కమలాకిశోరుమహాశయునీ యధీనపఱచి యుంటిని. ఇఁక నీవు వీనిని సంరక్షించుకొను" మనెను.

పుత్రుని గాంచినంతనే నా హృదయము దుఃఖ ప్రపూరితమయ్యెను. దేహము పులకించెను. ఉదరజాతుఁడగు నిజపుత్రుని కేవలము లోకనింద భీతిచే—నేఁటిదనుక వాని వైపునకుఁ గృపాకలితాపాంగములనైన నేను బరికించి యెఱుంగ. వాని నాకస్మికముగ నా యంతికమునగాంచి, వాత్సల్యప్రేమ సధీరనైతిని. నిశ్శంకమునస్కనై వానినెత్తి నా హృదయముతోఁ జేర్చుకొంటిని.

కాషాయ వస్త్రధారియగు వృద్ధుఁడు నా జనకుఁడేయని మా పాఠకులు తెలిసికొని యుందురు. నా తండ్రిగారి ప్రశాంత వేషమును గాంచియు, పీయూషపరిపూర్ణవచనంబులనాలించియు, నేనుజాగ్రితనొందితిని. భక్తిశ్రద్ధావేశంబున నానేత్రము లశ్రుపూరితములయ్యెను. నేను వారి చరణములపై నా మస్తకమునిడి. "నాయనగారు! నన్ను క్షమించుఁడు...మీరు సకల ప్రయత్నములను నా పాపక్షాళనమునకు——

ఇఁక నే బలుకజాలనైతిని. నా కంఠము రుద్ధమయ్యెను.